R.N.I. No. APTEL 06225 / 1 / 1 / 99 - TC

## యోగః కర్మసుకౌశలం

మీ ఇళ్ళల్లో ఉన్నటువంటి పనులు మానుకుని ఆధ్యాత్మిక ఉపన్యాసాలు వినండి అని చెప్పడం, ఆధ్యాత్మిక విద్య యొక్క ఉద్దేశ్యం కాదు.

ఆధ్యాత్మిక విద్య మనకేం తెలియజేస్తుందంటే, మీరు చేసే పనులు ఇదివరకు చేస్తున్న దానికంటే ఇంకా చక్కగా, పొరపాట్లు లేకుండా, శ్రద్ధతో, సమర్థతతో మిగిలిన వాళ్ళకి ఎక్కువ సుఖాన్ని కలిగించేటట్లు శాంతిని, ఆనందాన్ని కలిగించేటట్లు చెయ్యమని బోధిస్తుంది.

అంతేకాని ఆఫీసులు ఎగగొట్టి చేసే 'సాధన' ఎన్నడూ ఆధ్యాత్మిక విద్య అనిపించుకోదు. అందుకని మనం అది ముందు గమనించుకోవాలి.

ఒక కుర్రవాడు తన గురువుని అడిగాడట, "నేను పరీక్షల ముందు మూడునెలలు భగవద్గీత పారాయణం చేశాను. అయినా పరీక్ష తప్పాను. దీనికేమంటారు గురువుగారు" అన్నాడట. అపుడు గురువు అన్నాడు, " అందుచేతనే తప్పావురా, పరీక్షల ముందు నీవు చదువ వలసినవి పాఠ్యగ్రంథాలు కాని, భగవద్గీత కాదు. భగవద్గీత ఏం బోధిస్తుంది? నీ కర్తవ్యాన్ని నిన్ను నిర్వహించమంటుంది. అది మరచిపోయి భగవద్గీత చదివితే ఎలా?"అన్నాడట.

అందుచేత ఎవరైనా సరే చేయవలసింది ఏమిటంటే ఎవరి ఉద్యోగం వాళ్ళు సక్రమంగా చేయడం. ఇంట్లో భార్యగాని, భర్తగాని వాళ్ళ వాళ్ళ విధులని సక్రమంగా నిర్వహించుకోవాలి. పిల్లవాడుగా ఉన్నప్పుడు తల్లిదండ్రులకు చేయవలసిన కర్తవ్యాలు ఉంటాయి. సోదరుడుగా ఉన్నప్పుడు మిగతా సోదరులకు చేయవలసిన కర్తవ్యాలు ఉంటాయి. ఇటువంటి వాటి నన్నింటినీ సక్రమంగా నిర్వహించేటట్లుగా చేసేవే, ఆధ్యాత్మిక విద్యను ఉపదేశించే భగవద్గీత, బైబిలు మున్నగు పవిత్ర గ్రంథాలు. ఆఫీసు మానివేసి, సినిమాకి వెళ్ళేవాళ్ళకి ఆధ్యాత్మిక విద్య పనికిరాదు.

జీవితంలో పనిచేసుకుంటున్నటువంటి వాళ్ళకి, అంతకంటే ఉత్తమ జీవితాన్ని ప్రసాదించేదే ఆధ్యాత్మిక విద్య అంతేగాని ఇహలోకంలో దివాలా తీసిన వాళ్ళ కోసం కాదు.

అలాగే ఇహలోకంలో తన విధులను సక్రమంగా నిర్వర్తించుకోలేని దుర్బలుడికి ఆత్మవిద్య అంటే ఏమి అర్థం అవుతుంది?

- కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య

From:
Swarnayugamu, Near: Nataraj Theatre, Bhimavaram - 534 002, W.G. Dt. Ph. 35911 (R).

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక



సంపుటి - 1 ఏప్రిల్ 2000 సంచిక - 1



మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.

విషయ సూచిక

1. స్వర్ణయుగ పునరాగమనం 3
2. డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి (మాష్టారి) సంక్షిప్త పరిచయం 4
3. నిజతిరుమల దేవస్థానము సప్తఋషి ఆశ్రమము 6
4. చేతనత్వ విజ్ఞానము 13
5. వేదిక్ వాస్తు విజ్ఞానము 15
6. వాస్తు మూఢనమ్మకం కాదు, ఒక అద్భుతమైన విజ్ఞానము 20

## కృతజ్ఞతలు

గత సంవత్సర కాలంగా మాష్టారి సందేశాలు, కార్యక్రమ వివరాలు సమాజంలోకి వెళ్ళటం లేదని ఆవేదన చెంది, తిరిగి మాష్టారి మార్గదర్శనాన్ని సమాజానికి అందించాలనే కోరికతో శ్రేయస్ పబ్లికేషన్స్ ద్వారా పత్రికను ప్రారంభించటానికి కారకులైన శ్రీ మారెళ్ళ కామరాజు (మాష్టారి నాన్నగారు), శ్రీ మారెళ్ళ విశ్వనాధ ప్రసాద్, శ్రీమతి విజయ దంపతులు (మాష్టారి సోదరులు, వారి ధర్మపత్ని), శ్రీ ఎమ్. ఇంద్రసేనారెడ్డి, శ్రీ వై. హెచ్. శేషు ప్రసాద్ మరియు హైదరాబాద్ సభ్యులకు కృతజ్ఞతలు.

శ్రేయస్ పబ్లికేషన్స్, హైదరాబాద్

గమనిక

### విశ్వకర్మ హోమ్ లైబ్రరీ సభ్యత్వము నుండి స్వర్ణయుగము సభ్యత్వమునకు మార్పు

విశ్వకర్మ హోమ్ లైబ్రరీ సభ్యులకు నమస్కారము.

అనేక వ్యవస్థాపరమైన మరియు సాంకేతిక కారణాల వలన విశ్వకర్మ హోమ్ లైబ్రరీ సభ్యులకు గత సంవత్సరంలో పుస్తకాలను అనుకొన్న విధంగా పంపించలేక పోయాము.. ఈ కారణం వలన మరియు అనేక మంది చందాదారులు పత్రికగా నడపటం వలననే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది అని తెలియజేస్తుండటం వలన స్వర్ణయుగము పత్రికను శ్రేయస్ పబ్లికేషన్స్ ద్వారా హైదరాబాదు నుండి ప్రారంభిస్తున్నాము.

అందుచేత విశ్వకర్మ హోమ్ లైబ్రరీ సభ్యుల యొక్క చందాను స్వర్ణయుగము పత్రిక చందాగా మారుస్తున్నాము. సభ్యుల యొక్క చందా బేలన్స్ వివరాలను తెలియజేస్తున్నాము. చందా పూర్తయిన సభ్యులు, చందాను రెన్యువల్ చేయించి స్వర్ణయుగము పత్రిక యొక్క అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

శ్రేయస్ పబ్లికేషన్స్, హైదరాబాద్

From :-
☎ 231755.
P. SITA RAMUDU,
8-3-5. R.T.C. Depot Back Road,
BHIMAVARAM - 534 203.

స్వర్ణయుగము

విడి ప్రతి: రూ. 15.00

సంవత్సర చందా: రూ. 120.00

చందా పంపించవలసిన అడ్రసు:

శ్రేయస్ పబ్లికేషన్స్,
శ్రీనిలయము, ప్లాట్ నెం. 1, ఆంధ్రా బ్యాంక్ కాలనీ,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 36
ఫోన్ నెం. 4065523.



# స్వర్ణయుగ పునరాగమనం
## (వుయ్ డిక్లేర్ స్వర్ణయుగము)

21వ శతాబ్దాన్ని ఉజ్జ్వల భవిష్యత్తుగా పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య పేర్కొంటే, మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఈ కాలాన్ని స్వర్ణయుగముగా డిక్లేర్ చేస్తున్నారు.

ఈ స్వర్ణయుగము యొక్క ముఖ్య లక్షణాలు ఏమంటే,

**భూమిపై స్వర్గావతరణ! వేదసంస్కృతి పునర్జాగరణ!! శాంతి, సుఖము, సంపద అందరికీ!!!**

మానవీయ విలువలు నానాటికీ దిగజారుతూన్న ఈ తరుణంలో, ఈ కాలాన్ని పై మూడు లక్షణాలు కలిగియున్న స్వర్ణయుగముగా భావించటానికి బహుశా మన మనస్సులు అంగీకరించకపోవచ్చు. కాని చెప్తూన్న వ్యక్తుల మీద కొంచెం గౌరవమో, అభిమానమో ఉంచి కాని, లేదా కుతూహలముతో కాని ఈ విషయంలో ఆమోదయోగ్యమైన సమాధానం లభిస్తుందేమో చూద్దాం.

ఈనాటి కాలాన్ని కంప్యూటర్స్ యుగం అనుకోవటంలో మనకు ఎటువంటి సందేహం లేదు కదా! మనకు కంప్యూటర్స్ గురించి పరిజ్ఞానం ఉన్నా, లేకపోయినా, కంప్యూటర్స్‌ని మనం ప్రత్యక్షంగా ఉపయోగించుకోకపోయినా, పరోక్షంగానైనా కంప్యూటర్స్ యొక్క ప్రభావం మన జీవితాలలో ఉండటం చేత, దీనిని కంప్యూటర్స్ యుగంగా అంగీకరిస్తున్నాం.

అదే విధంగా మానవజీవితంలో ఆధ్యాత్మిక విద్య యొక్క ప్రత్యక్ష, పరోక్ష ప్రభావాన్ని మానవజాతి గుర్తించగలిగేలా చేయగలుగుతే, ప్రపంచం మొత్తం ఆధ్యాత్మికత వైపు మొగ్గుచూపి తద్వారా తిరిగి స్వర్గీయ వాతావరణం ఏర్పడుతుంది అని మాష్టారు తెలియజేస్తున్నారు. దీనికి సంబంధించిన దిశానిర్దేశం ఆంధ్రప్రదేశ్ ద్వారా జరిగి, తిరిగి భారతదేశం జగద్గురు పీఠాన్ని వహిస్తుంది అని మాష్టారు తెలియజేస్తున్నారు.

స్వర్గానికి, నరకానికి గల తేడా ఏమిటంటే, స్వర్గంలోని పరిస్థితులన్నీ ఉండవలసిన విధంగా ఉంటే, నరకంలోని పరిస్థితులు అడ్డదిడ్డంగా ఉంటాయి. ఈ అమరికను సరిచేసుకోగలుగుతే నరకాన్ని స్వర్గంగా మార్చుకోవచ్చును అని మాష్టారు చెప్తూవుంటారు. మానవ జీవిత పయనంలో ఏ అమరికలను మనం సరిజేసుకోగలుగుతే, శాంతి, సుఖ, సంపదలతో, వేదసంస్కృతీపరమైన జీవితవిధానంతో, స్వర్గీయ వాతావరణంలో మనం జీవించవచ్చునో, దానికి సంబంధించిన స్పష్టమైన మార్గదర్శనాన్ని మాష్టారు అందిస్తున్నారు. వారి మార్గదర్శనాన్ని పత్రిక ద్వారా సమాజానికి తెలియజేయటానికి జరుగుతూన్న ప్రయత్నానికి మీ వంతు భాగస్వామ్యం, సహకారం అందించవలసిందిగా కోరుచున్నాము.

**జై మహాకాల్!** **జై జై మహాకాల్!!**

| Printed, Published and Owned by P. Sita Ramudu and Printed at Mayur Printing Works, Hyderabad, and Published at 50, Venugopal Nagar, Guntur -4, A.P. Editor: P. SITA RAMUDU | Administrative Office: SREYAS PUBLICATIONS Sri Nilayam, Plot No.1, Andhra Bank Colony, Dilsukh Nagar, Hyderabad - 36 Ph: 4065523 |
| --- | --- |

# మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి
# సంక్షిప్త పరిచయం

గురువుల భౌతిక కార్యక్రమాల వెనకాతల ఉండే అనేక నిగూఢ విషయాలను మనం సాధారణంగా గుర్తించలేమని చెప్తూవుంటారు. మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు కూడ తానెవరో, ఈనాడు తాను చేస్తూన్న కార్యక్రమాల ఉద్దేశ్యాలను కనీసం ఇంకొక 2000 సంవత్సరాల తరవాత మాత్రమే మానవజాతి గుర్తించగలుగుతుంది అని చెప్తూవుంటారు.



ఇక్కడ మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి గురించి అతిశయోక్తులు వ్రాయటం మా ఉద్దేశ్యం కాదు. దైనందిన జీవితంలో ఉన్నత చదువులు చదువుకుని, లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తూనే, గత 52 సంవత్సరాల ఆయన జీవితకాలంలో ఆయన చేరుకున్న ఉన్నత స్థితులు, చేసిన కార్యక్రమాలను గమనించగలుగుతే (ఆ కార్యక్రమాల వెనకాతల ఉన్న సూక్ష్మతమ ఉద్దేశ్యాలను గుర్తించలేకపోయినా), ఆయన యొక్క జీవితం మనకు ప్రేరణాత్మకంగా ఉంటుంది అనే ఉద్దేశ్యంతో మాష్టారి గురించి సంక్షిప్త పరిచయాన్ని మాకున్న స్వల్ప అవగాహనతో అందిస్తున్నాం.

---

1948 అక్టోబరు 14న మచలీపట్నంలో శ్రీ మారెళ్ళ కామరాజు, శ్రీమతి సక్కుభాయి దంపతులకు జన్మించిన మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు తమ 5వ యేట నుండే కాశీలో అప్పుడు ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తోన్న తమ తాతగారు శ్రీ మారెళ్ళ సోమేశ్వరరావుగారి వద్ద వుంటూ, వివిధ ఆధ్యాత్మిక సాధనలలో మొత్తము 33 మంది గురువులు వద్ద ఆధ్యాత్మిక శిక్షణ పొందుతూ, అదే సమయంలో బెనారస్ యూనివర్శిటీలో ఎమ్మెస్సీ, పి.హెచ్.డి. పూర్తిచేశారు.

1971, జూన్ 18న పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యను దర్శించి, వారిని తమ మార్గదర్శకులుగా స్వీకరించి, వారి ఆదేశంతో 1980లో ఆంధ్రాకు వచ్చిన మాష్టారు, గుంటూరులోని T.J.P.S. కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేస్తూనే గత 20 సంవత్సరాల నుండీ ఒంగోలు నుండి అమలాపురం, శ్రీశైలం నుండి హైదరాబాదు, వరంగల్లు మొదలైన చోట్ల వివిధ విశిష్ట సాధనాశిబిరాలను, శతకుండీయ, సహస్రకుండీయ యజ్ఞాలను నిర్వహించారు.

రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాదు, కర్నూలు, అనంతపురం, వరంగల్, తిరుపతి, కాకివాయి (నెల్లూరు), ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు, వేటపాలెం, చీరాల, తక్కెళ్ళపూడి, చిలకలూరిపేట, తెనాలి, నరసరావుపేట, గుంటూరు, రేపల్లె, విజయవాడ, ఏలూరు, భీమవరం, పెనుగొండ, అమలాపురం, రంగాపురం మొదలైన చోట్ల అనుగ్రహపీఠాలను ఏర్పాటుచేయటంతో పాటు కాకివాయి (నెల్లూరు జిల్లా), రేపల్లె, కావూరు,



వేటపాలెం, వాడరేవు, యర్రబాలెం, సింగరకొండ, నంబూరు, చిన గొల్లపాలెంలలో ఆశ్రమాలను, వివిధ ట్రస్టులను ఏర్పాటుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్షేత్రాలలో పనిచేస్తోన్న వందలాది కార్యకర్తలకు వారి వారి క్షేత్రాలలో అవసరమైన మార్గదర్శనాన్ని అందించటానికి, వారి కార్యక్రమాలను స్వయంగా సమీక్షించటానికి వీలుగా గుంటూరులో విబ్జ్యార్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్‌ను ఏర్పాటు చేసి, గుంటూరులోని తమ నివాసమైన సుకృతానిలయం వద్ద 1999లో భవ్యమైన సప్తఋషి ఆశ్రమాన్ని కేవలం 6 నెలల కాలంలో నిర్మించి, ఆశ్రమ నిర్మాణం, నిర్వహణ ఏవిధంగా ఉండాలో ఆచరణయోగ్యంగా చూపించారు.

మేడమ్ బ్లావెట్స్కీ - సి.వి.వి., లాహిరీ మహాశయ - పరమహంస యోగానంద, పండిత శ్రీరామశర్మ ఆచార్య - మాతా భగవతీ దేవి, యోగి అరవిందులు - శ్రీమాతా మిర్రా, రామకృష్ణ పరమహంస - శారదామాత, షిర్డీసాయి - సత్యసాయిల జీవన విధానం, వారి బోధనల ద్వారా ఆధ్యాత్మిక విద్యను సమాజానికి అందించటానికి కృషిచేస్తున్న మాష్టారు, అనుగ్రహ మాలామంత్రము, శరణాగతి మంత్రము అనే రెండు విశేషమైన మంత్రాలను మానవాళికి అందించారు.

గుంటూరులో సప్తఋషి వేద విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసి 1999లో ఆధ్యాత్మిక విద్య లేక సూర్యచేతనత్వ విజ్ఞానంలో సర్టిఫికెట్, డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ పరీక్షలను నిర్వహించారు.

ఈనాటి మెడికల్, ఇంజనీరింగ్, కంప్యూటర్ కోర్సులకంటే ఆధ్యాత్మిక విద్య అనేది ఎంతో సర్వోత్కృష్టమైనదని తెలియజేయ్యటంతో పాటు, ఈ ఆధ్యాత్మవిద్యను ఒక టెక్నాలజీలాగ యావత్ప్రపంచానికి అందించటానికి హైదరాబాదులో ఆధ్యాత్మిక శిక్షణ మరియు పరిశోధనా కేంద్రంగా The Institute of Consciousness Technology (చేతనత్వ విజ్ఞాన కేంద్రము)కి ఫిబ్రవరి 6, 2000 తేదీన బీజారోపణ చేశారు.

పై వివిధ కార్యక్రమాల నిర్వహణ చేస్తూనే వేదాలు, ఉపనిషత్తులు, గాయత్రీ మంత్రము, గురుతత్వము, యజ్ఞవిద్య, అగ్నివిద్య, గురు పరంపర, సృష్టి నిర్మాణము, సూర్యవిజ్ఞానము, అరవిందుని సావిత్రి, సీక్రెట్ డాక్ట్రిన్, పతంజలి యోగసూత్రాలు, పురుషసూక్తము, శ్రీసూక్తము, మంత్రపుష్పము, భగవద్గీత, భాగవతం మొదలైన అనేక విషయాలపై 1000కి పైగా ఉపన్యాసాలు ఇచ్చారు. రికార్డు చేసిన ఉపన్యాసములే ఇన్ని వుంటే రికార్డు చేయబడని ఉపన్యాసములు వీటికి ఎన్ని రెట్లు ఉంటాయో మనం ఊహించుకోవచ్చు.

ఈ మొత్తము ఉపన్యాసములలో ఇప్పటి వరకు అతి స్వల్ప భాగం మాత్రమే పుస్తకాలుగా వెలువడ్డాయి. మిగతా ఉపన్యాసములను పుస్తకాలుగా వెలువరించటానికి ఇప్పటికే 4 పబ్లికేషన్ సంస్థలను మాష్టారు ఏర్పాటు చేశారు. అవి,

1. ఋతుంభరా పబ్లికేషన్స్ ట్రస్ట్ ఇంటర్నేషనల్, విజయవాడ.
2. విశ్వకర్మ పబ్లికేషన్స్, గుంటూరు.
3. అపూర్వ పబ్లికేషన్స్, ఒంగోలు.
4. శ్రేయస్ పబ్లికేషన్స్, హైదరాబాదు.

ప్రస్తుతము పై పబ్లికేషన్స్ ద్వారా హిందీ, ఇంగ్లీషు, తెలుగు భాషలలో మాష్టారి పుస్తకాలను ఒక వెల్లువలా ప్రచురించటానికి ప్రయత్నం జరుగుతోంది.

# నిజ తిరుమల దేవస్థానము

సప్తఋషి ఆశ్రమము, వేణుగోపాలనగర్, గుంటూరు -522 004

ఫోన్: 235777

**మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు గత సంవత్సరం (1999)లో తాము గత 20 సంవత్సరాలుగా చేస్తున్న కార్యక్రమాలకు ఒక ఆర్గనైజేషన్ రూపం తీసుకురావటానికిగాను విబ్జ్యార్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్‌ను ఏర్పాటు చేసి, గుంటూరులోని తమ నివాసం అయిన సుకృతానిలయం వద్ద సప్తఋషి ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు.**

**1999, రామనవరాత్రుల నుండి మాష్టారు సప్తఋషి ఆశ్రమ నిర్మాణము మొదలైన అనేక విశేష కార్యక్రమాలను చేపట్టి, పతంజలి యోగసూత్రాలు, పురుష సూక్తము, శ్రీసూక్తము, మంత్రపుష్పము, సూర్యకిరణ విజ్ఞానము, సృష్టి నిర్మాణక్రమము, ఆత్మ రాజ్య స్థాపన, సంధ్యావందనం, ఉపనిషత్తులు, సౌందర్యలహరి, అరవిందుని సావిత్రి, వాస్తు, జ్యోతిషం, అకల్ట్ అనాటమీ, హోమియోపతి, సంస్కారాలు, అగ్నివిద్య, చంద్రవిద్య, యంత్రవిజ్ఞానం మొదలైన అనేక విషయాలపై సుమారు 350 ఉపన్యాసాలు ఇచ్చారు.**

**ఫిబ్రవరి 2, 2000 తారీఖున ఆశ్రమానికి వేంచేసిన శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రస్తుతము ఆశ్రమములో దేవస్థాన నిర్మాణము జరుగుతూన్నది. ఈ సందర్భముగా నిజ తిరుమల దేవస్థానము యొక్క అంతరార్థము, సప్తఋషి ఆశ్రమములోని వివిధ సాధనా విధానాలు గురించి సంక్షిప్త వివరణ.**

## నిజ తిరుమల సిద్ధక్షేత్రము

మహాకాల చక్రములోని ఒక అద్భుతమైన మలుపులో ఉన్నాము. దశ అవతారాలు పూర్తి అయి, మానవీయ చేతనత్వము, మత్స్యావతారము నుంచి కృష్ణావతారము వరకు చేరుకున్నది. ఆ కృష్ణావతారమే జగద్గురుతత్వము, నిత్యావతారమైన దత్తాత్రేయ స్వరూపము.

ఈ అంధకార యుగములో వ్యక్తిని వ్యక్తి నమ్మలేని ఈ కాలంలో నిత్యనూతనమైన ఆ దత్తావతారము శ్రీనివాసునిగా పుట్టలోంచి కపిల గోవు యొక్క ధారల నుంచి ఆవిర్భవించాడు. ఆకాశతత్వము నుండి షడ్ పద్మముల యొక్క వికసించుట అనే లీలను ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహము చేసుకొనుట ద్వారా మరియు దత్తావతారులైన అక్కల్‌కోట స్వామి (హిందూతత్వము), షిర్డీ సాయి (ముస్లిం) జీవిత విధానాన్ని అనుసరిస్తూ అందించిన మత సామరస్యాన్ని బీబీనాంచారమ్మ వివాహము ద్వారా తెలిపినారు. ఈ విధమైన సర్వమత సామరస్యముతో పాటు విశ్వజనీనమైన ఒకే ధర్మాన్ని స్థాపించుట అనే లక్ష్యము వేంకటేశ్వర దేవస్థానములో సుస్పష్టమౌతోన్నది. గురు పరంపర యొక్క గురుసత్తాయే కల్కి అవతారము.




ఆ కల్కి అవతారము ఒకే ధర్మము, ఒకే విశ్వము, ఒకే భాష మీద ప్రతీ వ్యక్తిలోనూ ప్రకాశిస్తుంది. కల్కి అవతరణ ఇటువంటి వ్యక్తుల హృదయాలలో అవతరిస్తుంది. శ్రీపాద శ్రీవల్లభుడు నుంచి వేంకటేశ్వరస్వామి యొక్క దత్తావతారముగా నిజస్వరూపాన్ని దర్శింపచేయగలిగేదే ఈ నిజ తిరుమల సిద్ధక్షేత్రము.

## నిజ తిరుమల సిద్ధక్షేత్రము (సప్తఋషి ఆశ్రమము)లోని దర్శనీయ స్థలాలు

అనంతమైన జ్ఞానశక్తి మరియు అనంతమైన క్రియాశక్తులతో కూడుకొనియుండే కల్కి అవతరణ మన హృదయాలలో జరగాలంటే అందుకు మన మనస్సులలో, హృదయాలలో రావలసిన పరివర్తనకు అవసరమైన వివిధ ఉపాసన, సాధన ఏర్పాట్లు నిజ తిరుమల సిద్ధ క్షేత్రములో చేయబడ్డాయి. అవి,

### గోవింద గో అభివర్ధన ఆశ్రమము



'గో' అనే శబ్దానికి వాక్కు, సూర్యకిరణము, ఇంద్రియాలు మొదలైన అనేక అర్థాలు శాస్త్రాలలో ఇవ్వబడ్డాయి. సమస్త దేవతాశక్తులను కలిగియున్న గోవు యొక్క పవిత్ర సమక్షంలో చేసిన సాధన 1000 రెట్ల ఫలితాలను ఇస్తుంది. 7 గోవులతో కూడుకొనియున్న ఈ గోవింద గో అభివర్ధన ఆశ్రమములో చేసిన సాధన 7000 రెట్ల ఫలితాలను ఇస్తుంది.

ఈ దృశ్యమాన జగత్తు యావత్తు ఘనీభవించిన సూర్యకిరణాలు అని చెప్తారు. అంచేత మనల్ని మనం తెలుసుకొని, మన శరీరంలో నిక్షిప్తమైయుండే సమస్త శక్తులను తెలుసుకొని, వాటిని జాగృతం చేసే ఆధ్యాత్మిక విద్య లేక యోగవిద్యను సూర్యవిద్యయని, సూర్యకిరణ విజ్ఞానం అని అంటారు. ఈ సూర్యకిరణ విజ్ఞానాన్ని నేర్చుకోవటానికి మన చేతనత్వములో ఏర్పడవలసిన అనుకూలమైన వాతావరణాన్ని గోసేవ కలిగిస్తుంది.

ఆధ్యాత్మిక సాధనలలో ప్రముఖపాత్ర వహించే ఇంద్రియాల సంయమం కూడ గోసేవ వల్ల లభిస్తుంది. ఇక్కడ వెలసియున్న అష్టలక్ష్మీదేవి ఉపాసనతో సాధకులు భౌతిక సంపదలను సులభంగా పొందగలరు.

## సిద్ధి వినాయకస్వామి

సమస్త బ్రహ్మాండము మీద స్వామిత్వాన్ని కలుగజేసే ఆధ్యాత్మిక సాధన కత్తి మీద సాము వంటిది. ఈ ఆధ్యాత్మిక ప్రయాణంలో ఎదురయ్యే విఘ్నాలను పొగొట్టే క్షమ-శాంతి, ప్రేమ-సహనాలను ప్రసాదించే మూలాధార చక్రానికి అధిష్టాన దేవత అయిన సిద్ధి వినాయకుని సేవించటం వలన, ఆయన యొక్క బుద్ధి సూక్ష్మత మనలో కలిగి, సాధన యొక్క సిద్ధి లభిస్తుంది.

## ధన్వంతరి ఆహార స్వీకరణ సాధన

ఆధ్యాత్మిక సాధన మనస్సుతో ప్రారంభమై, చివరకు మనస్సుతో ముగుస్తుంది. అందుకే మనస్సే గురువు అని కూడ చెప్తారు. ఈ మనస్సు మనం తీసుకునే ఆహారం బట్టి ఏర్పడుతుంది అని శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. గాంధీగారిలాంటి అనేక మంది మహాత్ముల జీవితాలలో జరిగిన సంఘటనలు బట్టి కూడ దీనిని మనం గ్రహించవచ్చును. అమృతవిద్యయైన ఆధ్యాత్మిక విద్యను అభ్యసించటానికి తగిన మనస్సు ఇక్కడ ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 1 గంటకు, సాయంత్రం 8 గంటలకు తీసుకునే ఈ ధన్వంతరి ఆహార స్వీకరణ విధానము ద్వారా ఏర్పడుతుంది.

## గౌతమ సంస్కార మండపము

ఈనాడు మనకున్న సంకీర్ణ, స్వార్థపర చేతనత్వము, నిష్కళంక, సువిశాల గురు చేతనత్వముగా పరిణామము చెందటానికి మనలో జన్మ జన్మాంతరముల నుండి వస్తున్న కుసంస్కారములను సమూలంగా పెకిలించి, అనుకూల సంస్కారాలను మనలో నాటుకోవాలి. దీని కొరకు ఉద్దేశించినవే భారతీయ సాంప్రదాయపు విశిష్టతయైన షోడశ సంస్కారాలు. పూజ్య గురుదేవులు ఇచ్చిన "ప్రతి రోజు క్రొత్త జన్మ - ప్రతి రాత్రి నూతన మృత్యువు" అనే సందేశము ప్రకారము ప్రతి రోజు పుంసవనము, ఉపనయనము, అంత్యేష్టి మొదలైన సంస్కార విధానాన్ని అనుసరించి సాధకులు తమ సంస్కారాలను మార్చుకొనవచ్చును.

స్థాపత్య వేదము (వేదిక్ వాస్తు) ప్రకారము నిర్మించబడిన ఈ గౌతమ సంస్కార మండప వాతావరణము సాధకునిలో అనుకూల సంస్కారాలు ప్రోది చెందేటట్లు చేయటంతో పాటు, సంస్కార మండపము చుట్టూరా ఉన్న యోగసూత్రాలు, మంత్రాలను మననం చేయటం వలన సాధకునిలో ఆయా సంస్కార బీజాలు అద్భుతంగా నాటబడి పరిణతి చెందుతాయి.

## సప్తఋషి వేద విశ్వవిద్యాలయ గ్రంథాలయము

ఆధ్యాత్మిక ప్రయాణంలో అత్యంత ముఖ్యమైన ఇంకొక విషయము స్వాధ్యాయము. సాధకుడు తన ప్రయాణంలో ఉన్నత స్థితికి చేరుకుంటున్నాడో లేక మరింత దిగజారుతున్నాడో ఈ స్వాధ్యాయం (స్వ - అధ్యయనం) వలన తెలుసుకోగలుగుతాడు. వివిధ మహానుభావులు వ్రాసిన గ్రంథాల పఠనం ద్వారా ప్రతిరోజు తనను తాను అధ్యయనం చేసుకోవటానికి ఉద్దేశింపబడినదే ఈ సప్తఋషి వేద విశ్వవిద్యాలయ గ్రంథాలయము.



## గురుస్థానము

సంస్కార మండపానికి ఎదురుగానున్న ప్రవచన వేదికపైనున్న గురుసత్తాకి ప్రతీకగాఈకాలపు వారైన 6 జంటలలో, అంటే

**మేడమ్ బ్లావెట్స్కీ - సి.బి.బి.,**
**లాహిరీ మహాశయ - పరమహంస యోగానంద,**
**పండిత శ్రీరామశర్మ ఆచార్య - మాతా భగవతీ దేవి,**
**యోగి అరవిందులు - శ్రీమాతా మిర్రా,**
**రామకృష్ణ పరమహంస - శారదామాత,**
**షిర్డీసాయి - సత్యసాయి**

ఈ 6 జంటలలో ఏ జంటనైనా సాధకులు తమ మార్గదర్శకులుగా స్వీకరించి తమ సాధనను ఆ దిశలో కొనసాగించవచ్చును. సాధకులు వీరినే తమ మార్గదర్శకులుగా స్వీకరించాలనే నియమం ఏమీ లేదు. ఈ గురుస్థానానికి అభిముఖంగా మౌనంగా కూర్చుని తమకు నచ్చిన గురువు యొక్క ప్రేరణను పొందవచ్చును.

## నవగ్రహ మండపము

సాధకునికిగల గ్రహదోషాలను తొలగించుకోవటంతో పాటు, తనకు అవసరమైన గ్రహముల ప్రభావాన్ని పొందే అవకాశము ఈ నవగ్రహ ఉపాసన ద్వారా లభిస్తుంది. ఈ నవగ్రహ మండపానికి ప్రదక్షిణలు చేస్తూ, తమలోని కుండలనీశక్తిని జాగృతం చేసుకునే ప్రక్రియను కూడా సాధకులు ఇక్కడ అభ్యాసం చేయవచ్చును.

## ప్రఖర ప్రజ్ఞ - సజల శ్రద్ధ

వేలాది జన్మల పరిణామాన్ని వేగిర పర్చి, సకల దైవీసంపత్తులను ప్రసాదించే ఆధ్యాతిక సాధనలకు అవసరమైన పవిత్రత, ప్రఖర ప్రజ్ఞ, సజల శ్రద్ధ, ఋషుల అనుగ్రహం, బుద్ధి ప్రచోదన మొదలైనవి పంచదైవాలైన హిమాలయాలు, పూజ్యగురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య, మాతా భగవతీదేవి, దాదా గురుదేవులు, గాయత్రీమాతల దర్శనం, ఉపాసన వలన సాధకులకు లభిస్తుంది.

## సుకృతా నిలయము

2000వ సంవత్సరము వరకు నేను చేసిన కార్యక్రమాలు నాకు సంబంధించినవి కావు. కేవలం గురువులకు ఇచ్చిన మాట ప్రకారము వాటిని చేశాను అంతే. నా అసలైన కార్యక్రమము ఇప్పుడు మొదలైంది. మానవజాతి ఇప్పటి వరకు అసలు ఆలోచించని అనేక ఆలోచనలను క్రిందకి దింపాల్సివుంది అని చెప్తున్న మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి నివాసము ఈ సుకృతా నిలయము.

## శ్రీమహాకాల చక్రవర్తి యంత్ర భూప్రస్తారం



అణువు నుండి బ్రహ్మాండము వరకు సమస్త విశ్వాన్ని కాల చక్ర భ్రమణంలో వర్తింపజేస్తోన్న శ్రీమహాకాల చక్రవర్తి చేతనత్వము, మన జీవితాలను కూడ ఏవిధంగా నడిపిస్తోందో అర్థము చేసుకుని భౌతిక జగత్తులోని అష్టైశ్వర్యాలను సాధకులు ఇక్కడ ఉపాసన, సాధన చేయటం ద్వారా పొందవచ్చును.


## నవకుండీయ యాజ్ఞవల్క్య యజ్ఞమండపము



సూక్ష్మజగత్తు (ఆలోచనలు)లోని దివ్య విభూతులను, సంస్కారాలను, శక్తులను సాధకులు నవగ్రహాలకు, దిశలకు అనుగుణ్యంగా వివిధ ఆకృతులలో నిర్మించిన ఈ నవకుండీయ యాజ్ఞవల్క్య యజ్ఞమండపములో వివిధ యజ్ఞ ప్రక్రియల ద్వారా పొందుతారు. నిత్యము ఇక్కడ జరిగే గాయత్రీ యజ్ఞములో పాల్గొని సుఖ, శాంతులను, వాంఛిత ఫలసిద్ధిని పొందవచ్చును.



## పంచ లింగ ధుని



శిరిడీ నుండి మొదట ఒంగోలుకు భరద్వాజ మాష్టారు గారిచే కొనిరాబడి, అక్కడ నుండి అశ్వమేధము యొక్క ద్వితీయ చరణంగా నవంబరు 18న ఇక్కడకు తీసుకు వచ్చిన అగ్నితో ఈ పంచ లింగ ధుని ప్రజ్జ్వలింపబడినది. అంతే కాకుండా పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య హిమాలయాలల్లో శివపార్వతుల వివాహంలో ఉపయోగించిన యజ్ఞాగ్నిలోని అగ్నితో వెలిగించిన అఖండజ్యోతి విభూతి యొక్క సంపర్కము కూడా అదే రోజున ఈ ధునికి కలిగినది. ఇంతటి మహత్తరమైన ఈ పంచ లింగ ధుని యొక్క ఉపాసన, పాంచభౌతిక శరీరధారియైన సాధకుని చేతనత్వాన్ని శివం, శాంతం, అద్వైతం, చతుర్థం మన్యంతే స ఆత్మ అని చెప్పబడే ఆ ఆత్మ చేతనత్వము లేక శివ చేతనత్వము స్థాయికి తీసుకొని వెళుతుంది.

## జగజ్జనని శ్రీమహాయోగేశ్వరీదేవి సహిత ఏకైక అఖండ గురుసత్తా నిలయము



ఏ నియమాల వలన ఈ సమస్త సృష్టి ఒక ప్రణాళికాబద్ధంగా నడిపింపబడుతూన్నదో ఆ నియమాలను ప్రాకృతిక నియమాలు లేక వేదాలు అంటారు. మానవశరీరములోని వివిధ వ్యవస్థలు అంటే జీర్ణవ్యవస్థ, రక్త సరఫరా వ్యవస్థ, నాడీ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ మొదలైన 40 వ్యవస్థల సంచాలన కూడ ఈ ప్రాకృతిక నియమాల వలనే జరుగుతోంది. ఈ ప్రాకృతిక నియమాల ఆవిర్భావము, పాలన, లయమునకు ఆధారభూతమైన శక్తే జగజ్జనని శ్రీమహాయోగేశ్వరీదేవి. ఏ మూలము నుండి ఈ జగజ్జనని శ్రీమహాయోగేశ్వరీదేవి ఆవిర్భవించినదో ఆ మూలమే ఏకైక అఖండ గురుసత్తా.

ఈ జగజ్జనని శ్రీమహాయోగేశ్వరీదేవి సహిత ఏకైక అఖండ గురుసత్తా నిలయములో సాధకుడు పురుషసూక్త, శ్రీసూక్త, మంత్రపుష్పముల ఆధారముగా ఉపాసన, సాధనలతో తన శరీరాన్నే దేవాలయంగా మార్చుకొని, ఏకైక అఖండ గురుచేతనత్వ స్థాయికి తాను కూడ ఎదుగుతాడు.

మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి మార్గదర్శనంలో

# నవరాత్రి సాధనా శిబిరము

## ఏప్రియల్ నెల 5వ తేదీ ఉగాది మొదలు 12వ తేదీ శ్రీరామనవమి వరకు.

**శిబిర స్థలము:** సప్తఋషి ఆశ్రమము, వేణుగోపాల నగర్, గుంటూరు - 522 004.

**ప్రధాన కార్యక్రమాలు:**

1. శ్రీనివాస విద్య: అనారోగ్య-ఆర్థిక సమస్యల నివారణకు ఈ సాధనకు చాలా ప్రాధాన్యత ఇవ్వబడినది.
2. 'ఆదిత్య హృదయము' పారాయణ - ఆరోగ్యానికి.
3. రామరక్షా కవచ పారాయణ - రక్షణకు
4. 'గోసేవ' - భారతీయ సంస్కృతిలో గోసేవ, గోపూజా విధానంలోగల వైశిష్ట్యాన్ని ఉపాసనా పూర్వకంగా చేయించుట.
5. "ఆహారం తీసుకొనుట - ఒక యజ్ఞము" తద్వారా ఈ జన్మలోనే కాక రాబోవు (భవిష్య) జన్మలకు తగిన ఆరోగ్యవంతమైన శరీరాన్ని నిర్మించుకోగల అద్భుతమైన సైన్సు.
6. 'రామాయణం' - అంతరార్థ రామాయణంపై ప్రవచనాలు
7. జ్యోతిష్యం మరియు హోమియోపతిపై క్లాసులు నిర్వహణ.

**గమనిక:**

1. ఈ సాధనా శిబిరమునకు 24 మంది సాధకులకు మాత్రమే ప్రవేశము.
2. కేంపు ఫీజు రూ. 2,000-00లు. అప్లికేషను ఖరీదు రూ. 25.00లు.
3. పై 7 అంశములలో ఒకొక్క అంశముపై 4 పేజీలు చొప్పున నోట్సు వ్రాసుకొని వచ్చిన సాధకులకు కేంపు ఫీజు రూ. 500.00లు మాత్రమే.
4. అప్లికేషను లేదా కేంపు ఫీజు ఒకసారి చెల్లించిన తరువాత ఎట్టి కారణములలోనూ తిరిగి వాపసు ఇవ్వబడదు. అనివార్య కారణాల వలన ఎవరైనా కేంపు మధ్యలో వెళ్ళిపోవలసి వస్తే వెళ్ళిపోవచ్చును. వారి స్థానములో ఎవరైనా క్రొత్తవారు మరొక రూ. 2,000-00 చెల్లించి కేంపులో పాల్గొనవచ్చును.

**అప్లికేషన్స్‌కు, వివరములకు:** **శ్రీ ఎమ్.ఎస్.కె. నారాయణరావు,**
కన్వీనర్, విబ్జ్యార్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్,
సప్తఋషి ఆశ్రమము, వేణుగోపాల నగర్,
గుంటూరు - 522 004.
ఫోన్స్: 235777, 236599.



# చేతనత్వ విజ్ఞానము లేక Consciousness Technology

## భౌతిక విజ్ఞాన క్షేత్రములో జరుగుతూన్న మూలతత్వ పరిశోధన

ఈనాడు ప్రపంచములో భౌతిక విజ్ఞానము యొక్క పరాకాష్ట మనకు సర్వత్రా కన్పించుచున్నది. భౌతిక విజ్ఞాన క్షేత్రములో మూలతత్వ పరిశోధన ఈనాడు చాలా విశేషంగా జరుగుతోంది.

- భౌతిక శాస్త్రవేత్త అన్నిటికి ఆధారమైన ఒకే శక్తిని కనుగొనాలి అని ప్రయత్నిస్తూ వుంటే,
- రసాయన శాస్త్రవేత్త పదార్థము యొక్క రసాయనిక మార్పుకి ఆధారమయ్యే మూలకణాలను పరిశోధిస్తున్నాడు.
- జీవరసాయన శాస్త్రవేత్త ప్రాణ జగత్తుకి ఆధారమైన సెల్ గురించి పరిశోధిస్తూ ఉంటే,
- అంతరిక్ష పరిశోధకులు సృష్టి యొక్క మూల రహస్యాన్ని పట్టుకోవటానికి ప్రయత్నిస్తున్నారు.

## చేతనత్వ విజ్ఞానము లేక Consciousness Technology

ఆధ్యాత్మికత లేక ధర్మము అనే శాస్త్రము వ్యక్తి యొక్క మూల వనరుల గురించి అన్వేషణ తెలుపుతుంది. ప్రతీప్రాణి సుఖంగా ఉండాలన్నా, పరిసరములతో సంబంధాలు పెంచుకోవాలన్నా, ఉన్న ఒకే ఒక వనరు వారి శరీరము. దాని గురించి తప్ప మిగతా వాటిని అన్వేషించటం వల్ల మానవుడు సుఖ శాంతులు పొందలేక పోతున్నాడు. Man know thou self, నువ్వు ఎవరు అనే అన్వేషణ, అహం బ్రహ్మాస్మి అనే పరాకాష్టకి జేరుకునే విజ్ఞానము లేక టెక్నాలజీయే **చేతనత్వ విజ్ఞానము** లేక Consciousness Technology. దీనిని మన భారతీయ ఆధ్యాత్మిక వైజ్ఞానికులు (ఋషులు) **దశావతారాలుగా** విభజించారు. అవి,

| | *దశావతారాలు* | *దశవిధ తత్త్వ సాధన* |
|---|---|---|
| 1. | మత్స్యావతారం | **అహంకార, మమకార నాశన సాధన** |
| 2. | కూర్మావతారం | **షడూర్ముల రక్షణ సాధన** |
| 3. | వరాహావతారం | **భగవన్మనోవృత్తి సంరక్షణ సాధన** |
| 4. | నరసింహావతారం | **బ్రహ్మానంద రక్షణ సాధన** |
| 5. | వామనావతారం | **స్థూల సూక్ష్మ విశిష్ట తత్త్వ సాధన** |
| 6. | పరశురామావతారం | **పరమాత్మానందాను సంధాన సాధన** |
| 7. | శ్రీరామావతారం | **దశేంద్రియ విలీనీకరణ సాధన** |
| 8. | బలరామావతారం | **ద్వైత భావ నాశన సాధన** |
| 9. | బౌద్ధావతారం | **నిర్వాణ సాధన** |
| 10. | కల్క్యావతారం | **మాయా నివారణ సాధన** |

## అఖండ చేతనత్వము - శివతత్వము

అఖండ చేతనత్వాన్నే శివతత్వం అని కూడ అంటారు. శివం శాంతం అద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మ. పరిపూర్ణ జ్ఞానంతో కూడుకొనియున్న శివతత్వము నిష్క్రియత్వంగా ఉంటుంది. దీని నుండి క్రియాశక్తి ఆవిర్భవిస్తుంది. శవాకారంలో పడుకునియున్న శివుడిపై మహాశక్తి, శ్రీమహాయోగేశ్వరీదేవి నృత్యం చేస్తూవుండే ప్రక్రియలోని ఉద్దేశ్యం అది. నిష్క్రియంగా ఉండే ఈ పరిపూర్ణ చేతనత్వము 10 విధాలుగా క్రియాశక్తిగా మారుతుంది. అవే దశావతారాలు.

## కల్క్యావతారం - పరిపూర్ణ జ్ఞానశక్తి, క్రియాశక్తుల సమ్మేళనం

దశావతారాలలో మొదటిది అయిన మత్స్యావతారంలో కోరికలు (జలము) ఉన్నప్పుడు మాత్రమే చేతనత్వము క్రియాశక్తిగా మారుతుంది. ఈ విధంగా చేతనత్వము క్రియాశక్తిగా ప్రకటీకరింపబడే ప్రక్రియలో ఒకొక్క అవతారములోనూ క్రియాశక్తి యొక్క స్థాయి పెరుగుతూ, చివరకు ఇప్పుడు మనము ఎదురుచూసే కల్క్యావతారంలో పరిపూర్ణముగా ఉంటుంది. అంటే పరిపూర్ణ జ్ఞానశక్తి పరిపూర్ణ క్రియాశక్తిగా మారుతుంది.

## టెక్నాలజీగా చేతనత్వ విద్య

చేతనత్వము యొక్క ఈ మహత్తర విద్య భారతదేశంలో లభించటం చేతనే పూర్వకాలంలో భారతదేశం జగద్గురువుగా గౌరవాన్ని పొందగలిగింది. పరిణామక్రమంలోని అనేక కారణాల వలన ఈ విద్య గత 5000 సంవత్సరాలుగా లుప్తమైపోయింది. కాని ఈనాడు మానవీయ చేతనత్వములో జరిగిన అద్భుతమైన మార్పులు వలన గురుసత్తా ఈనాడు ఈ చేతనత్వ విద్యను ఒక విజ్ఞానం (Technology) గా అందిస్తున్నారు. దీనిలో భాగంగా మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు 6.2.2000 తారీఖున హైదరాబాదులోని రామోజీ ఫిల్మ్ సిటీకి దగ్గరలో 5 ఎకరాల స్థలములో శిక్షణ మరియు పరిశోధనా (Training & Research) సంస్థగా The Institute of Consciousness Technology ని ఏర్పాటు చేశారు.

## 6 నెలల శిక్షణతో బుధగ్రహంలో క్లాసులకు ప్రవేశం

ఆధ్యాత్మిక రంగంలో బహుముఖంగా కృషిచేస్తున్న మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి మార్గదర్శనంలో ఆధ్యాత్మికతను ఒక విజ్ఞానంగా ప్రపంచానికి అందించటానికి ఈ The Institute of Consciousness Technology ద్వారా కార్యక్రమములు జరుగుచున్నవి. ఈ శిక్షణ మరియు పరిశోధన కేంద్రములో శిక్షణ తీసుకునే సాధకులు, సాధన తీవ్రతను బట్టి 6 నెలల కాలవ్యవధిలో బుధగ్రహంలో జరిగే క్లాసులకి హాజరయ్యే స్థితికి చేరుకుంటారు అని మాష్టారు తెలియజేస్తున్నారు.

**ఈ The Institute of Consciousness Technology యొక్క కార్యక్రమాలు, మిగిలిన వివరాలకు:**

Prof. M. Kama Raju,
Sri Nilayam, Plot No. 1, Andhra Bank Colony,
Malakpet, Hyderabad - 36. Ph. 4065523.

**(చేతనత్వ విజ్ఞాన కేంద్రము లేక The Institute of Consciousness Technology ప్రారంభ క్లాసులలో మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన ఉపన్యాసముల నుండి పై వ్యాసము.)**



# వేదిక్
# వాస్తు విజ్ఞానము

**(12.9.99న మాష్టారు వేదిక్ ఆర్కిటెక్చర్‌పై ఇచ్చిన ఉపన్యాసము నుండి)**

వేదిక్ ఆర్కిటెక్చర్.

వాస్తు ముందు ఈ వేదిక్ కలిపాం మనం. అంచేత వాస్తుకి, వేదిక్ వాస్తుకి తేడా ఏమిటో ముందు మనకి స్పష్టంగా అర్థమవ్వాలి. వాస్తు మీద పెద్దగా మనకు ఇంట్రస్ట్ లేదు. ఈ వేదిక్ నాలెడ్జ్ మీద ఇంట్రస్ట్ ఉంది. కాని వాస్తు లేనిదే వేదము రాదు. మనం ఉంటూన్నటువంటి ఇళ్ళన్నీ గూడా వాస్తు రాహిత్యముతో ఉన్నటువంటి ఇళ్ళు ఉన్నాయి కనక వేదములు అభివృద్ధి చెందుట లేదు. ఫస్ట్ పాయింట్ అది మీరు గుర్తుంచుకోండి.

**ఏవిధంగా కనెక్షన్ కరెక్ట్‌గా లేకపోతే ఎలక్ట్రిసిటీ పనిచెయ్యదో, అదే విధంగా వాస్తు కరెక్ట్‌గాలేని చోట వేదవిజ్ఞానము పనిచెయ్యదు.**

నేను చాలా కరెక్ట్‌గా పెట్టాను, కాని ఒకచోట సన్నగా సర్క్యూట్ బ్రేక్ అయిపోయింది అంటే కరెంట్ రాదు మీకు. కాని ప్రస్తుతం మన పనులు ఎలాంటి పరిస్థితిలో ఉన్నాయి? లూజ్ కనెక్షను. మధ్యలో ఒకసారి ఎవరో ఒకళ్ళు అలా మొట్టికాయ మొడుతూ ఉంటే మళ్ళా ఆ కనెక్షన్ వస్తూవుంటుంది. చెప్పినప్పుడు కనెక్షన్ వస్తోంది, తరవాత మళ్ళా కనెక్షన్ పోతోంది. అంచేత మళ్ళా సాయంత్రం ఏంచేశారు మీరు అని అడుగుతే ఏమవుతోంది? నో రిజల్ట్. ఆ ఫ్లో రావటం లేదు. ఎక్కడ దెబ్బతిన్నాం మనం? ఈ వేదిక్ అప్రోచ్‌లో దెబ్బతిన్నాం.

**ఈ వేదిక్ వాస్తు అంతా గూడా సూర్యుడు మీదే ఆధారపడి ఉంటుంది.**

ఎంచేత సూర్యుడు మీద ఆధారపడి ఉంది? దిశలన్నీ గూడా సూర్యుడుమీదే ఆధారపడి ఉన్నాయి కనక. అంచేత రెండో పాయింట్,

**వాస్తు దిశమీద ఆధారపడి ఉంటుంది. డైరెక్షన్.**

మనకి రోజులో పన్నెండు రాశులు తిరుగుతాయి కదా! మేషరాశికి ఇన్ని కిరణాలు, వృషభరాశికి ఇన్ని కిరణాలు అని ఒకొక్కరాశిలో సూర్యుడు ఒకొక్క విధంగా కిరణాలు కలిగివుంటాడు. అంచేత దిశ, డైరెక్షన్ యొక్క మేగ్జిమమ్ బెనిఫిట్ మీకు ఎప్పుడొస్తుంది? ఆ డైరెక్షన్‌లో ఉన్నటువంటి సూర్యుడు యొక్క అన్ని కిరణాలు మీరు ఉపయోగించుకోగలుగుతే మాగ్జిమమ్ బెనిఫిట్ వస్తుంది.

| రాశి | కిరణాలు |
| --- | --- |
| మేషము | 8000 |
| వృషభము | 9000 |
| మిధునము | 10000 |
| కర్కాటకము | 10000 |
| సింహము | 11000 |
| కన్య | 9000 |
| తుల | 8000 |
| వృశ్చికము | 7000 |
| ధనస్సు | 6000 |
| మకరము | 5000 |
| కుంభము | 6000 |
| మీనము | 7000 |

ఈ సూర్యుడు యొక్క కిరణాలను మీరు ఉపయోగించుకోలేకపోతే అసలు బెనిఫిట్ రాదు.

ఈ సూర్యుడు యొక్క కిరణాలన్నీ గూడా ఎక్కడ్నుంచి పుట్టుకొస్తున్నాయి? స్పేస్, చోటు. ఋచ్చో అక్షరే పరమే వ్యోమన్. అంచేతే ఈ స్పేస్, వ్యోమన్ గురించి నేను చాలా చాలా రిపీటెడ్‌గా చెప్తున్నాను.

**వ్యోమన్, మొత్తము వాస్తు యొక్క మేజిక్స్ అంతా గూడా ఆ వ్యోమన్‌లో ఉంది. ఆ ఆకాశంలో ఉంది. మీరు ఉండేటటువంటి ఇంట్లో ఏం ఉంది? ఆకాశం ఉంది.**

**అంచేత, మీరు నివసిస్తున్నటువంటి ఇల్లు యొక్క ఆ ఋక్కులు ఎలా ఉన్నాయి, దిశలు ఎలా ఉన్నాయి, పరమే వ్యోమన్ ఎలా ఉంది అని తెలిపేటటువంటి శాస్త్రము. వాస్తు శాస్త్రము.**


అది కనక మీరు గుర్తుంచుకుంటే, నువ్వు చోటు కాదు అక్కడ చూడవలసింది, పరమే వ్యోమన్. నీ ఇంట్లో ఉన్నటువంటి ఆ ఖాళీ ప్రదేశంలో ఏ ఋక్కులు అక్కడ పలుకుతాయి? ఋక్కులు అన్నీ ఇక్కడే ఉన్నాయిగా! ఋక్కులన్నీ కూడా ఆ ఆకాశంలోనే ఉన్నాయి.

**నువు ఉన్నటువంటి ఇంట్లో ఆ ఋక్కు ఎలా పలుకుతోంది? ఏ ఋక్కు పలుకుతోంది?**

చాలా స్పష్టంగా చెప్పారు వాళ్ళు ఏ ఋక్కు ఎలా పలుకుతోందో. వాస్తు యొక్క మెయిన్ యాంగిల్ దేని మీద ఆధారపడి ఉంటుంది? దిశ మీద ఆధారపడి ఉంటుంది.

ఈ దిశలు తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం.






ఎప్పుడూ కూడా యంత్ర విజ్ఞానము, వాస్తు విజ్ఞానము వ్రాసేటప్పుడు పై విధంగా దిశలు వేస్తాం. సాధారణంగా మేప్ పాయింటింగ్‌లో ఎప్పుడూ నార్త్ పైకి పెడతాం మనం.

**కాని యంత్రవిద్యలో తూర్పు ఇంపార్టెంటు డైరెక్షను. ఇది బేసిస్ వాస్తుకి. డైరెక్షన్స్.**

**తూర్పు:** ఈ డైరెక్షన్ ఎప్పుడూ కూడా గ్రోత్ (అభివృద్ధి).

**పశ్చిమం:** ఈ డైరెక్షన్ ఎప్పుడూ కూడా డెత్ (మరణం), నిద్ర. డెత్ అనే మాటను కొంచెం అలవాటు పడి చాలా ఆనందదాయకమైనటువంటి మాటగా మీరు అలవాటు చేసుకోండి.

లేకపోతే తూర్పు జాగ్రదావస్థ, పశ్చిమం నిద్ర.

**ఉత్తరం:** ఆధ్యాత్మికమైనటువంటి క్రియాకలాపాలు.

ఆధ్యాత్మికమైనటువంటి క్రియాకలాపాలు అనగానే మొట్టమొదట మనకి వచ్చేదేమిటంటే ఇవి మనకు ఎందుకూ పనికిరానటువంటి యాక్టివిటీస్ అని. అంతేగా! ఎందుకు అటువంటి మనస్సు వస్తోంది అంటే మన జీవితములో ఈ వేదిక్ అనేటటువంటి రిలేషన్‌షిప్ లేదు. రిలేషన్‌షిప్ వస్తే మనకు పనికొచ్చేవి ఇవి మాత్రమే.

అంచేత ఈ (ఉత్తరం) దిక్కుకి మనం చేసేటటువంటివన్నీ కూడా ఆధ్యాత్మిక క్రియాకలాపాలు కాని, మన యొక్క గురువు మనకి చెప్పినటువంటి క్రియాకలాపాలు కాని అయివుండాలి. అంచేత ఉత్తరదిశలో ఏం పెడతాం మనము, గురుపాదుకలు పెడతాం. గురువు యొక్క ఉపస్థితి. గురుగ్రహము యొక్క ఉపస్థితిని మనము స్థల ప్రదక్షిణలో కూడా గుర్తు చేసుకుంటూ ఉంటాం. గురువు.

**అంచేత మనం చేసేటటువంటి ప్రతి పని కూడా ఎలా ఉండాలి? ఉత్తరాభిముఖంగా ఉండాలి. లేకపోతే తూర్పు. ఎంచేత? తూర్పు గ్రోత్‌కి సంబంధించింది. అంచేత ఇవి రెండూ యాక్సెప్టెడ్ యాక్టివిటీస్ (తూర్పు మరియు ఉత్తరం).**

దిశలను ఉపయోగించుకోవటం ఎలా అనేదాని గురించి చెప్తున్నాను నేను మీకు.

కొన్ని పనులు ఎంత తొందరగా అయిపోతే, ఇంక ఈ పనులు నేను చేయకుండా ఉంటే బావుణ్ను అని తూర్పు దిక్కుగా తిరిగి చేశావనుకో ఏం అవుతుంది? ........ అంచేత ఏం చేయాలి? అప్పుడు ఈ తూర్పు దిశను ఉపయోగించుకోకూడదు. వేటికి? ఇది వద్దులే అనుకునేటటువంటి వాటికి. కాని దాని గురించి ఎక్కువ ఎందుకు డిస్కస్ చేయనంటే దాన్ని మిస్‌యూజ్ చేసే ప్రమాదం ఉంది, ఆ దిశని. కాని ఆ దిశ ఎప్పుడూ కూడా మనకి వద్దు అనేదాన్ని కూడ రక్షిస్తుంది కనక.

**నైరుతి:** దీని యొక్క రక్షకుడు, లేదా అధిదేవత ఎవరు? దుర్గ, సింహవాహిని. ప్రొటెక్షన్. ఇది చాలా ప్రొటెక్షన్ ఇచ్చేటటువంటి డైరెక్షన్. మనం ఎందుకో నైరుతి అంటే గాభరా పడతాం. కాని ప్రొటెక్షన్ ఫ్రమ్ వాట్? మనకి ఏది వద్దో దాని నుంచి ప్రొటెక్షన్ ఇస్తుంది ఈ దిశ.

**దక్షిణం:** ఈ డైరెక్షను? యముడు. దండం పట్టుకున్నటువంటి వాడు. అంచేత డిసిప్లిన్డ్ యాక్టివిటీ ఏదైనా మీరు చేయదల్చుకుంటే దక్షిణం. మీరు ఏదైనా ప్రొటెక్షన్ గనక పొందదల్చుకుంటే నైరుతి.

నైరుతికి, పశ్చిమానికి మధ్య ఏరియాలో స్టడీస్ రూమ్ పెట్టుకోమంటాడు. ఎందుకు పెట్టుకోమన్నాడో, ఇంకా నేను తరవాత ఆలోచిస్తాన్నేను, ఇక్కడ స్టడీ రూమ్ ఉండాలి.

**ఈశాన్యం:** పూజా రూమ్. ఎంచేత? ఇటు ఉత్తరం వస్తే గురువు, ఇటు తూర్పు వస్తే గ్రోత్. కాని దేన్ని పూజిస్తాం మనం? ఈ మొత్తము వాస్తు దేని మీద ఆధారపడి ఉందని చెప్పాను? పరమే వ్యోమన్.

అంచేత ఈశాన్యం ఎలా ఉండాలి? ఖాళీగా ఉండాలి. అక్కడ నువు వస్తువుల్ని పెట్టావనుకో, అక్కడవున్న పరమే వ్యోమన్ తగ్గుతుంది కదా! అంచేత ఈశాన్యంలో బరువుండకూడదు. మనం ఈ పిచ్చివి గుర్తుంచుకుంటాం కాని, ఎందుకుండదో మనకి తెలిసినప్పుడు, కంఠతా పట్టక్కర్లే, ఇది కామన్‌సెన్స్ యాస్పెక్ట్, నువు పెట్టవు కూడా అక్కడ. ఎంచేత?

> **ఈశాన్యంలో బరువు పెట్టిన ప్రతీ క్షణమూ కూడా గురువు అనుగ్రహం వచ్చేటటువంటి పరమేవ్యోమన్‌లో ఉన్నటువంటి ఋక్కులు, మీ అభివృద్ధికి కావలసినటువంటి పరమేవ్యోమన్‌లో ఉన్నటువంటి ఋక్కులు మీకు రావు. ఇవి రెండూ లేకపోతే మన జీవితాలు ఎలా అవుతాయి? నాశనం అయిపోతాయి కదా! అంచేత ఈశాన్యం కరెక్ట్‌గా లేకపోతే ఈశాన్యాన్ని పెంచుకోవటానికి ప్రయత్నం చేస్తాం.**

ఈశాన్యము పెంపు చాల మంచిది అంటారు వాస్తులో. అంచేత పెర్‌ఫెక్ట్ స్క్వేర్ ఉండాలన్నా ఏం చేస్తాం? ఇక్కడ మనం కావాలని పెంచుతాం. ఎందుకంటే ఇక్కడ ఎక్కువ ఋక్కులు కావాలని. ఏ ఋక్కులు వస్తాయి ఇక్కడ ఈశాన్యంలో? ఆధ్యాత్మికమైనటు వంటి ఋక్కులు, లేకపోతే గ్రోత్‌కి కావలసినటువంటి ఋక్కులు వస్తాయి. అక్కడకి ఆపుదాం అది.

వాస్తు అర్థమైంది కదా! వాస్తులో ఏం చదువుకున్నాం మనం మొట్టమొదట? వాస్తు అనగా చోటుని ఉపయోగించుట.



చోటుని ఉపయోగించుట అంటే అర్థమేంటన్నమాట,

**ఋచో అక్షరే పరమేవ్యోమన్‌యస్మిన్‌దేవా అధివిశ్వే నిషేదుః**
**యస్తన్నవేద కింఋచా కరిష్యతి య ఇత్తద్విదుస్త ఇమే సమాసతే**

అంచేత మొత్తము వేదిక్ నాలెడ్జికి ఈ ఋక్కే ఇంపార్టెంటు. ఈ ఋక్కులోంచి అన్నీ పుట్టుకొచ్చాయి. అంచేత ఈ పాయింటు.


ఇక్కడ నైరుతి నేచురల్‌గా ఈశాన్యానికి ఎగ్జాట్ ఆపోజిట్. మొత్తము బరువులన్నీ తీసుకెళ్ళి అక్కడ పడేస్తాం. బరువులంటే బాధ్యతలు అని. బరువులు యొక్క పధార్థము అక్కడ పడేస్తాం. కాని మనం ఇప్పుడు ఏం పడేస్తున్నాం? వస్తువుల్ని పడేస్తున్నాం. పడేయాల్సింది ఏంటీ అంటే బరువు బాధ్యతలను. అంచేత ఇక్కడ బరువు బాధ్యతల్ని మీరు వదిలేసి, దుర్గాదేవికి అప్పజెప్తాం, ఖడ్గవాహినికి అప్పజెప్తాం.

వీటిని ఉపయోగించుకోండి. స్పేస్, స్పేస్ యొక్క దిశ. ప్రతీ దిశకి ఒక విశేషమైనటువంటి అర్థముంది.

తూర్పు గ్రోత్, దక్షిణము డిసిప్లిన్.

అంచేత డిసిప్లిన్డ్‌గా ఉండాలి కనుక గురువు ఉత్తరముఖంలో కూర్చుంటే శిష్యులు దక్షిణాభిముఖంలో కూర్చోవటం అనేది ఐడియల్ కండిషను. గురువు దగ్గర్నుంచి వచ్చేటటువంటి కిరణాలు, చెప్తూన్నటువంటి వక్తలో ప్రవేశించి, మీలో డిసిప్లిన్‌ని ప్రోది చేస్తాయి. అంచేత ఈ సంస్కార మండపము (సప్తఋషి ఆశ్రమములోని గౌతమ సంస్కార మండపము) చాలా ఐడియల్ వాస్తుతో ఉంది అని నేను మీతో చాలా చాలా చెప్పేది, చాలా చాలా సార్లు చెప్పేది. తూర్పు వేపు ఎందుకు కూర్చుంటాం? డెవలప్ అవటానికి. అంచేత సాధన తూర్పు వేపు చేస్తాం, నేర్చుకోవటము ఉత్తరం వైపు ఫేస్ అయినటువంటి వ్యక్తి వేపు కూర్చుని సాధన చేస్తాం.

వాస్తు యొక్క బిట్స్ ఇవి. వీటిని బట్టి మీరు డెవలప్ చేసుకోండి. ఆ బొమ్మలు, ఆ డైరెక్షను, ఆ డెవలప్‌మెంటు, ఇది దాటి వెళ్ళకండి మీరు. ఎంత వరకు చెప్పానో అది ముందు బాగా నేర్చుకోండి. వీటిని మీరు బాగా మథించాలి, మథించాక ఇది యాజటీజ్ మీరు ఒకొళ్ళకొకళ్ళు చెప్పుకోవాలి.



# వాస్తు మూఢ నమ్మకం కాదు
# ఒక అద్భుతమైన విజ్ఞానము

(19.9.99 తేదీన మాష్టారు ఇచ్చిన ఉపన్యాసము నుండి)

తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం. ఈ దిశల యొక్క పరిస్థితులు మీరు అవగాహన చేసుకోవాలి. ఇది మనస్సులో పూర్తిగా మీకు అవగాహన ఉంటే తప్ప వాస్తు అర్థం కాదు.

**ఇప్పుడు వాస్తు గురించి చెప్తోన్న వాళ్ళకి కూడా వాస్తు గురించి ఏమీ తెలీదు. బట్టీ కొట్టుకు చెప్పటమే. చాలా పుస్తకాలు నేను చదివాను నేను, ఒకళ్ళిద్దరు కాస్త అనలిటికల్ యాస్పెక్ట్స్‌తో వ్రాశారు కాని, సూర్యుడు మీద ఆధారపడి ఈ వాస్తు ఎలా డెవలప్ అయిందో వాళ్ళకి అవగాహన లేదు.**

మనము సూర్యవిజ్ఞానం గురించి చదువుకుంటున్నాం.
పతంజలి యోగశాస్త్రం గురించి చదువుకుంటున్నాం.
వేదాలు గురించి చదువుకుంటున్నాం,

*మరి ఈ వాస్తు అనేది ఎందుకు అంటే మీరు చదువుకున్నటువంటి సూర్యవిజ్ఞానము, మనము ఉంటోన్నటువంటి ఇంటి మీద ఎలాంటి ప్రభావం చూపిస్తోంది?*

అనారోగ్యంతో ఒక వ్యక్తి బాధపడుతున్నాడు. టీబీ పేషెంట్. దగ్గుతున్నాడు, కక్కుకుంటున్నాడు, నెత్తురు వస్తోంది, తడిగా ఉన్న ప్రదేశంలో తలుపులన్నీ వేసేసి, ఫేన్ పెట్టేసి వాణ్ణి వదిలేశారనుకోండి, వాడి పరిస్థితి ఏమవుతుంది?

*పది రోజులు ఉండేవాడు ఒక గంటలో పోతాడు.*

అలాకాకుండా, సూర్యుడు వచ్చేచోట, పొడిగా ఉండే చోట, డ్రై ఎయిర్, తడిలేనటువంటి పొడిగాలి వచ్చేటటువంటి చోట అతన్ని పెట్టారనుకోండి. అప్పుడు ఆ పేషెంట్ పరిస్థితి ఎలా వుంటుంది? అనేక టీబీ శానిటోరియమ్స్ అలాంటి చోటే ఉంటాయి, ఎత్తుగా, కొండలలో పొడిగా ఉండేచోట, అనేక చెట్లు ఉండే చోట ఉంటాయి. అక్కడకి వెళ్ళేసరికే వాడికి సగం రోగం పోతుంది.

*వాస్తు ప్రభావం లేదని వాదించే వాళ్ళకి ఇది పెద్ద ఉదాహరణ.*



పరిస్థితులు మా జీవితాన్ని శాసించవు! ఎవడు చెప్పాడు శాసించవని? ఖచ్చితంగా శాసిస్తాయి. శాసిస్తాయి అని తెలిసిన తరవాత తెలివైన వాడు ఏం చేయాలి? ఆ సైన్సు తెలుసుకుని ఆ పరిస్థితుల్ని మార్చుకోవచ్చు.

**అందుకే గ్రహాల్ని మార్చుకోలేం కాని, వాస్తుని మార్చుకోగలము. వాస్తుని మార్చుకోవటం వల్ల గ్రహముల యొక్క దశను మార్చుకోవచ్చు అన్నది ఋషులు అందజేసినటువంటి అద్భుతమైనటువంటి విజ్ఞానము.**

**అంచేత మీ జీవితాన్ని మార్చేసుకోవాలి అంటే వాస్తు చాలా సక్రమంగా తెలియాలి.**

అందరికీ తెలుసున్నటువంటి వాస్తు ఏమిటి? తూర్పు ఎత్తుగా ఉండాలి, ఈశాన్యం పల్లంగా ఉండాలి. తూర్పు ఎత్తుగా ఉండాలి, ఈశాన్యం పల్లంగా ఉండాలి. ఎందుకు? అన్ని చోట్లా పల్లంగా ఉండక్కర్లే

తిరుపతిలో అలా లేదు. చాలా చోట్ల దీనికి ఎగెనెస్ట్‌గా ఉంది. మరి తిరుపతిలో అష్టైశ్వర్యాలకీ ఏమీ తగ్గుదల ఏమీ లేదా? కాని ఆయన పాపం ఋణ బాధాగ్రస్తుడే అన్నది మర్చిపోకండి. తిరుపతికి వాస్తు దోషాలు లేవు అని చాలా మంది పాపం అనుకుంటారు,

అప్పుచేసి పప్పుకూడుస్వామి ఆయన. జగద్గురువే. అందులో గలాటా ఏం లేదు, కాని వాస్తు ఎఫెక్ట్ దేవతలని కూడా ఎలా కొడుతుందో చూడండి.

**తిరుపతిలో ఆగ్నేయం కరెక్ట్‌గా లేదు. ఆగ్నేయం కరెక్ట్‌గా లేకపోతే ఋణాలు ఉంటాయి. వేంకటేశ్వరస్వామి కంటే పెద్ద ఋణ బాధాగ్రస్తుడ్ని ఒక్కడ్ని చూపించండి పాపం. లేడు. అంచేత వాస్తు ఎవడికైనా ఒకటే. ఎవ్వరికైనా ఒకటే.**

ఒక కథ చెప్తూవుంటారు వాస్తు గురించి. కథ చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. శివపార్వతులు ఉండాలని ఒక ఇల్లు కట్టించుకున్నారు. ఇల్లేముంది, ఒక నగరమే. శివపార్వతులు కట్టించుకుంటే ఒక ఇల్లు, చిన్న గదులు అవేం ఉండవుకదా, ఒక మహానగరాన్ని నిర్మించుకున్నారు, కట్టించుకున్నారు. నిర్మించుకున్న తరవాత మరి ఓపెన్ చేయాలి కదా, దాన్ని ఏమంటారు దాన్ని? గృహప్రవేశం చేయాలి కదా! మరి గృహప్రవేశం చేయటానికి మంచి బ్రాహ్మడు ఎక్కడ దొరుకుతాడు అని వెతికి వెతికి వెతికి, మరి శివుడికి ఎవడు దొరుకుతాడు, రావణాసురుడు దొరికాడు. గృహప్రవేశానికి పురోహితుడిగా రావణాసురుడ్ని పెట్టుకున్నాడు.

రావణాసురుడి యొక్క ఆ స్థాయిని మీరేం తక్కువగా అంచనా వేయకండి, రాక్షసుడే కాని. గురువుగారు (పండిత శ్రీరామశర్మ ఆచార్య) చెప్తూవుంటారు కదా,

కోతినే కాని హనుమంతుడ్ని.
ఎలుగుబంటినే కాని జాంబవంతుడ్ని.
పక్షినే కాని జటాయువుని.

అలాగ రావణాసురుడే కాని, అద్భుతమైన తపశ్శాలి, అద్భుతమైనటువంటి పురోహితుడు. శివపార్వతులు గృహప్రవేశం చేశారు. మరి దక్షిణ ఇవ్వాలి కదా, నువు కోరుకో అన్నాడు. ఈ ఇల్లు నాకు ఇచ్చేయ్ అన్నాడు. అందుకే జాగ్రత్తగా ఎన్నుకోవాలి అనేది.

***తీసుకో, ఫో! అన్నారు. అది రావణాసురుడి చావుకి కారణం అయింది. లంక.***

రావణాసురుడ్ని మామూలుగా చంపలేరు మీరు. మహా వాస్తు పండితుడు. అంతా ఉంది. కాని ఈర్ష్య ఉందే, శివపార్వతులు ఈ ఇంట్లో ఉంటారా? ఆ ఈర్ష్య ఏం చేసింది వాణ్ణి, అదే తమోగుణం, ఆసురీగుణం. నాకిచ్చేయ్! ఇచ్చేశారు వాళ్ళు, కావాలని కట్టించిందే, వాళ్ళకి తెలుసు అది అడుగుతాడని.

**అంచేత వాస్తు దోషము రావణాసురుడ్నీ వదిలిపెట్టలే. జీవించాడు కొన్నాళ్ళు ఏదో బాధతో అది వేరే విషయం. జాగ్రత్త అది.**

అంచేత మేము ఏం చేయాలి మాష్టారు, మాకు కుదరటం లేదు మాష్టారు! నాకు తెలీదది. శాస్త్రం చెప్తున్నప్పుడు శాస్త్రజ్ఞుడ్నే. శాస్త్రం లేనప్పుడు బయట ఉంటే కామన్‌సెన్స్ అంటా నేను కూడా మీలాగే. కాని శాస్త్రం గురించి చెప్తున్నప్పుడు మాత్రం అది అంతే, పద్ధతి పద్ధతే.

అంచేత ఈ వాస్తు యొక్క ఎఫెక్ట్ అర్థం చేసుకోవాలి అంటే మీరు చాలా జాగ్రత్తగా ఈ విషయాలను మీరు అర్థం చేసుకోవాలి.

## మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి

# ఆడియో కేసెట్స్ లైబ్రరి మరియు సేల్స్

**ఆడియో కేసెట్స్ లైబ్రరి**

**లైబ్రరీ డిపాజిట్ రు. 100.00** చెల్లించి ఈ దిగువ అడ్రసు నుండి మాష్టారి కేసెట్స్ పొందవచ్చును.

**Mr. K. Srinivas (Rahul) &**
**Smt. B. Arunsree,**
Srinilayam, Plot No.1, Andhra Bank Colony,Dilsukh Nagar, Hyderabad - 36.

**కేసెట్ వెల: రు. 20.00 (పోస్టేజ్ అదనం)**

మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు వేదాలు, ఉపనిషత్తులు, గాయత్రీ మంత్రము, గురుతత్వము, యజ్ఞవిద్య, అగ్నివిద్య, గురు పరంపర, సృష్టి నిర్మాణము, సూర్యవిజ్ఞానము, అరవిందుని సావిత్రి, సీక్రెట్ డాక్ట్రిన్, పతంజలి యోగసూత్రాలు, పురుషసూక్తము, శ్రీసూక్తము, మంత్రపుష్పము, భగవద్గీత, భాగవతం మొదలైన అనేక విషయాలపై 1000కి పైగా ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ కేసెట్స్ కేటలాగ్ కొరకుగాని, కేసెట్స్ కొరకుగాని ప్రక్కనున్న అడ్రసును సంప్రదించగలరు.

**కేసెట్స్ వి.పి.పి. ద్వారా పంపించబడతాయి. వి.పి.పి. చార్జెస్ సుమారు రు. 20.00లు అదనంగా అవుతాయి.**



# మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి రచనలు

| | | |
|---|---|---|
| **విశ్వకర్మ పబ్లికేషన్స్, గుంటూరు** | | |
| 1. | గుప్తవిద్య - ఒక పరిచయం | 45.00 |
| 2. | ఆధ్యాత్మిక విద్య లక్ష్యము - అనుగ్రహమాలామంత్రము | 35.00 |
| **ఋతుంభరా పబ్లికేషన్స్ ట్రస్ట్ ఇంటర్నేషనల్, విజయవాడ** | | |
| 3. | గాయత్రీ రామాయణము | 30.00 |
| 4. | గాయత్రీ గీత, వేదములు, ఋక్కులు | 35.00 |
| 5. | గాయత్రీ ఉపనిషత్ | 30.00 |
| 6. | శ్రీమహాకాల చక్రవర్తి పట్టాభిషేకము | 20.00 |
| **అపూర్వ పబ్లికేషన్స్, ఒంగోలు** | | |
| 7. | పృథ్విపై స్వర్గావతరణ | 30.00 |
| **విబ్జ్యార్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్, గుంటూరు** | | |
| 8. | జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవి ధ్యానవిధానము | 10.00 |
| 9. | ప్రాథమిక సాధనలు | 12.00 |
| 10. | షట్చక్ర జాగరణ | 12.00 |
| 11. | సమర్పణ | 12.00 |
| 12. | సూక్ష్మీకరణ సాధన | 12.00 |
| 13. | కుండలినీ మహావిజ్ఞాన్ | 20.00 |
| 14. | పంచ సూక్తాలు | 7.00 |
| 15. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 15.00 |
| 16. | గురుసత్తా అనుగ్రహము (కుండలనీ జాగరణ) | 15.00 |
| 17. | అశ్వమేధ ఉపన్యాసములు | 15.00 |
| **యుగాంతర చేతనా ప్రచురణ, తెనాలి** | | |
| 18. | ప్రజ్ఞా పురాణం 1 నుండి 14వ భాగం వరకు (3.4 మరియు 7 భాగాలు మినహా) సెట్ - | 175.00 |

పై పుస్తకాలు కావలసినవారు పుస్తకాల ధరను ఎమ్.ఓ. ద్వారా ఈ దిగువ అడ్రసుకు పంపించిన డల పుస్తకాలను ఆర్డనరీ పోస్ట్‌లో పంపిస్తాము. పోస్టేజ మేమే భరిస్తాము. రిజిస్టర్ పోస్ట్‌లో పుస్తకాలు రేవారు మాత్రం వారికి కావలసిన పుస్తకాల ధరతో పాటు మరో రు. 15/- అదనంగా పంపించాలి.

మనిక: 1. పోస్ట్‌లో మిస్సయిన పుస్తకాలు మరల పంపించబడవు.
2. పుస్తకాలు వి.పి.పి. ద్వారా పంపించబడవు.

**ఎమ్.ఓ. పంపిచవలసిన చిరునామా:** SREYAS PUBLICATIONS
Srinilayam, Plot No.1, Andhra Bank Colony,Dilsukh Nagar, Hyderabad - 36.

## మేధా యజ్ఞాలు

*వేదాలలో నాలుగు రకాలైన మేధా యజ్ఞాలు చాలా ప్రచారంలో ఉన్నాయి. అవి 1. సర్వమేధము, 2. నరమేధము, 3. గోమేధము, 4. అశ్వమేధము. ఈనాటి దేశ కాల పరిస్థితులు, సామాజిక బాధ్యతలను మననులో ఉంచుకుని ఈ మేధా యజ్ఞాలను ఒకదాని తరవాత ఒకటి సాధకుడు మరియు అభిరుచి గల సమూహాలు ఆచరణలో పెట్టాలి.*

<u>సర్వమేధము :</u> *స్వయంగా సంపాదించిన సంపద, ప్రతిభ, ఆయువు సమిష్టి సత్ప్రయోజనాం కోసం పూర్తిగా సమర్పణ చేయడం.* హరిశ్చంద్రుడు, వాజశ్రవ లాంటి వారు ఇటువంటి యజ్ఞాలు చేశారు. నేటి పరిస్థితులలో ఇటువంటి సమర్పణ సాధ్యమూ కాదు, ఉచితమూ కాదు. యజ్ఞము యొక్క ఈ భావాన్ని అర్థం చేసుకొన్నప్పుడు సమయదానము, అంశదానము చేయగలిగే ఒక వందమంది వ్యక్తుల సునియోజిత క్రమబద్ధ సామూహిక ప్రయత్నం చాలా బాగా ఉపయోగపడుతుంది. అందువల్ల ఈ యజ్ఞదర్శనాన్ని అర్థం చేసుకొన్న వ్యక్తులు పది పదిమంది చొప్పున కలిసి, వారికి వీలైన సమయదాన, అంశదానాలను నిర్ధారించుకొని ఆ సమయాన్ని, ధనాన్ని, ఏ సమిష్టి సత్ప్రయోజనాల కొరకు వినియోగించుకోవాలో తక్షణం నిర్ణయించుకోండి.

<u>నరమేధము :</u> *లోభ, మోహ, అహంకారాలు వంటి కుసంస్కారాలను వదిలేసి, తపఃసంపన్నమయిన జీవిత విధానానికి అలవాటుపడుట, మరియు పుత్రేషణ, విత్తేషణ, లోకేషణ లాంటి కోరికల నుండి విముఖులగుట.* పూర్వకాలపు ఋషులు చెప్పిన అనేక తపశ్చర్యలు ఈనాడు చేయగలిగే శారీరక మానసిక సామర్థ్యం కాని, దానికి అనుకూలమైన వాతావరణం కాని లేదు. కాని పూజ్య గురుదేవులు నాలుగు సంయమాల అభ్యాసం వల్ల అనేక తపశ్చర్యల సత్ఫలితాలను పొందవచ్చునని చెప్పారు. అవి, *1. సమయ సంయమనం, 2. ఇంద్రియ సంయమనం, 3. విచార సంయమనం, 4. అర్థ సంయమనం.*

<u>గోమేధము :</u> *నిద్రాణమైవున్న సత్ప్రవృత్తులను జాగరణ చేసుకొని, సమాజంలో దైవీ గుణాలను పెంచుట.* వ్యక్తిగతంగా స్వాధ్యాయ, సంయమాలను పాటిస్తూ, సమాజంలో సత్సంగ, సేవాకార్యాల ద్వారా ఈ యజ్ఞము యొక్క లక్ష్యాలను పొందవచ్చును.


<u>అశ్వమేధము :</u> *ఈ యజ్ఞవిధానంలో వ్యక్తిగత, సమిష్టిగత సామర్థ్యాలు రాష్ట్ర నిర్మాణం కొరకు ఉపయోగపడతాయి.* అశ్వమేధ యజ్ఞ ఫలితాలను పొందటానికి ముందు, సవితతో మానసిక సంబంధం ఏర్పరచే గాయత్రీ మహావిద్య బహుళ ప్రచారం పొందాలి. దాని తరవాత సామూహిక ప్రచండ గాయత్రీ ఉపాసన ద్వారా సౌరశక్తి సందోహన గావించి, వాతావరణంలోని ప్రదూషణను పారద్రోలి, సత్ప్రవృత్తుల ప్రోధి జరగడానికి వీలయిన సూక్ష్మ వాతావరణం నిర్మించడానికి సామూహిక సహస్ర కుండీయ గాయత్రీ మహాయజ్ఞాలు నిర్వహించాలి.

– డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 మే 2000 సంచిక - 2



## విషయ సూచిక


| | |
|---|---|
| కలియుగమా? సత్యయుగమా? నిర్ణయం మీదే! | 3 |
| గురు చేతనత్వము - అవగాహన | 4 |
| సాధకుని జీవన విధానము | 7 |
| సోలార్ ఎనర్జీ - ప్రాథమిక విషయాలు | 16 |
| వాస్తు విజ్ఞానంలో ప్రాథమిక విషయాలు | 20 |


(పై ఆర్టికల్స్ అన్నియు మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి ఉపన్యాసముల నుండి వ్రాయబడినవి.)


**స్వర్ణయుగము**

విడి ప్రతి: రూ. 15.00

సంవత్సర చందా: 120.00

చందా పంపించవలసిన చిరునామా:
ఎమ్. విశ్వనాథ ప్రసాద్,
శ్రీనిలయం, ప్లాట్ నెం. 1, ఆంధ్రా బ్యాంక్ కాలనీ,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 036
ఫోన్. నెం. 4065523



మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి మార్గదర్శకంలో ఇంగ్లీషులో వెలువడుతూన్న మాసపత్రిక

WE DECLARE

Subscription: yearly - Rs. 120.00

For Membership / Complimentary Copy / Details, write to:
Mrs. M. Vijaya Viswanadh, Sri Y.H. Seshu Prasad,
Srinilayam, Plot No.1, Andhra Bank Colony, Dilsikh Nagar,
Hyderabad - 500 036 Ph. NO. 4065523



Printed, Published and Owned by
P. Sita Ramudu and Printed at Mayur
Printing Works, Hyderabad, and Published
at 50, Venugopal Nagar, Guntur - 4, A.P.
Editor: P. SITA RAMUDU

Administrative Office:
SWARNAYUGAMU,
Srinilayam, Plot No. 1, Andhra Bank Colony,
Dilsukh Nagar, Hyderabad - 36.
Ph. 4065523




# కలియుగమా? సత్యయుగమా? నిర్ణయం మీదే!

పరిణామక్రమంలో మన భారతీయ చేతనత్వ విజ్ఞానము 4 స్థాయిల్ని చెప్తుంది. ఆ 4 స్థాయిల్ని మనకి అర్థమయ్యే భాషలో, మనకి ఉన్నటువంటి అనుభూతుల్ని కనక అర్థం చేసుకోదల్చుకుంటే మనము 4 రకాలుగా జీవిస్తూ ఉంటాం. 1. జాగ్రదావస్థ (మెలకువగా ఉన్న స్థితి), 2. స్వప్నావస్థ (కలలు కనే స్థితి). 3. సుషుప్తావస్థ (నిద్రాస్థితి). 4. తురీయావస్థ (పై మూడింటికి అతీతంగా ఉన్న స్థితి).

జాగ్రదావస్థను కలియుగంతో, స్వప్నావస్థను ద్వాపరయుగంతో, నిద్రావస్థను త్రేతాయుగంతో, తురీయ స్థితిని కృతయుగంతో పోలుస్తాం మనం. ఇది మనం కనక సవ్యంగా అర్థంచేసుకుంటే ఈ 2000 సంవత్సరం డిశంబర్ వరకూ కనక మీరు తీవ్రమైనటువంటి ప్రయత్నాలు చేస్తే మీరు డైరెక్ట్‌గా మధ్య ఉన్నటువంటి మూడు స్థితులు దాటేసి కృతయుగంలోకి వెళ్ళిపోవచ్చు. సత్య యుగావతరణ! అది ఋషులందరూ చెప్తొన్నది.

దాని కొరకు ఇప్పుడు నేను చెప్తొన్నది చాలా జాగ్రత్తగా అర్థంచేసుకోండి. ఈ అవకాశం ఎక్కడ మిస్సయిపోతామో అని చెప్పి, భారతదేశ స్వాతంత్ర్యానికి మనకు అర్హత లేకపోయినా, మనం ఏవిధమైనటువంటి ప్రయత్నాలు చెయ్యకపోయినా అద్భుతమైనటువంటి ఆధ్యాత్మికశక్తి యొక్క ప్రయోగం వల్ల భారతజాతి స్వతంత్ర్యం అయ్యింది. మనం నెత్తురేం చిందించకుండా, యుద్ధం చేయకుండా రవి అస్తమించనటువంటి సామ్రాజ్యాధినేతలు ఎందుకు వదిలేసి వెళ్ళిపోయారు? జాగ్రత్తగా చదవండి హిస్టరీని మళ్ళీ. భారతదేశంలో ఉన్నటువంటి మానవజాతికి ఈ స్థితి రావాలి అని మహర్షులందరూ గూడా భారతదేశానికి అప్పటికింకా పట్టుచిక్కనటువంటి స్వాతంత్ర్యం ఇప్పిస్తే మనం ఏం చేస్తున్నాం?

అంచేత మీరు ఒక ధృడ సంకల్పం తీసుకుని ఈ 9 నెలలు కష్టపడగలుగుతే, మీరందరూ తురీయ స్థితికి 2000 కి గ్యారంటీగా వెళ్ళిపోతారు. ఎందుకు వెళ్ళిపోతారు ఈ 2000 ఋషులు దానికోసమే ప్రయత్నం చేశారు. మొగల్ ఆక్రమణ, ముస్లిమ్స్ ఆక్రమణ, బ్రిటిషర్స్ ఆక్రమణ, దానినుంచి మనయొక్క బయటకు రావటం! ఇదంతా ఋషుల ప్లానే. శ్రీకృష్ణ నిర్యాణం దగ్గర్నుంచి జరిగిన ప్లాన్ 5000 సంవత్సరాల ప్లాన్! ఇంతవరకూ ఋషుల చేతిలో ఉంది ప్లాన్ అంతా. వాళ్ళు ముస్లిమ్స్ చేత మనని తొక్కించి వాళ్ళు ఏం నేర్పించదలుచుకున్నారో మన జెనెటిక్ కోడ్‌లోకి వచ్చేసింది.

మహమ్మద్ గజనీ ద్వారా దేవాలయాల ధ్వంస కార్యక్రమం ఋషుల ప్రణాళిక అంటే మీకు ఆశ్చర్యం వెయ్యొచ్చు. కాని ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. ఒక మహాభారతం నిర్మించాలీ అంటే, మహాభారత యుద్ధం కాదు. ఒక మహాభారతం నిర్మించాలీ అంటే ముందు ఈ భారతం పోవాలిగా! పునాదులు వేసుకోవాలిగా! దాని తర్వాత ఇంగ్లీష్ వాళ్ళు ఎందుకు రావాల్సివచ్చింది? ఎవర్కైనా మీలో ఇంట్రస్ట్ ఉంటే దాని గురించి ఆలోచించుకోవల్సుంటే ఇ.కె. గారి ప్రాక్-పశ్చిమాలు చదవండి.

అదైపోయింది, ఆ తతంగాలు అయిపోయాయి, ఇటీజ్ ఫినిష్డ్. మనము స్వాతంత్ర్యం వచ్చాక ఈ 50 ఏళ్ళు రఫ్‌గా, రెస్ట్ తీసుకున్నాం. ఎంచేతంటే ఇంక ఋషుల చేతిలో లేదు అది. మీరు ఆ స్థితిలోకి వెళ్ళటం అనేది మీ సాధన వల్ల వస్తుంది తప్ప ఋషుల అనుగ్రహం వల్ల రాదు. ఇది వరకు హిమాలయాలలో, గురుకులాలలో సాధకుల యొక్క అధికార ప్రవృత్తినిని కొలిచి సాధనలు ఇచ్చేవారు. ఆ ఒక్కరికో, ఇద్దరికో సాధన ఫలించేది కూడా. కాని ఇప్పుడు మొత్తం మానవజాతికి ఆ అధికారం ఉన్నది.

**అంచేత నిర్ణయం మీదే.**

# గురుసత్తా

## గురు చేతనత్వము యొక్క అవగాహన

భారతీయ ఆత్మవిద్యను అందరికీ అందించేటటువంటి మార్గదర్శకులను గురువులు అంటారు. ఈ గురు చేతనత్వము సర్వత్రా వ్యాపించి ఉన్న సత్తాయే. ఇది జాగ్రద, స్వప్న, సుషుప్తి అవస్థలకు అతీతంగా ఉన్న నిర్వికార, త్రిగుణాతీత, త్రికాలాతీత అఖండ, అద్వైత స్థితి. ఈ స్థితిని వర్ణిస్తూ మాండూక్యోపనిషత్ -

*శాంతం శివమద్వైతం చతుర్థం మన్యంతే సఆత్మా సవిజ్ఞేయః*

**శాంతుడు, శివుడు, అద్వైతుడు, అతడే తురీయుడు.**

పతంజలి యోగశాస్త్రంలో దీనినే

*క్లేశ, కర్మ విపాక ఆశయైః అపరామృష్టః పురుష విశేషః ఈశ్వరః*

**క్లేశమును కలుగచేయు అవిద్యాదులు, పుణ్యకర్మలు, పాప కర్మలు, మిశ్రకర్మలు, బ్రాహ్మణత్వ దేవత్వాది జాతులు, జనన, మరణములు, దీర్ఘకాలము జీవించుట, ఇంద్రియ భోగాదులు, సుస్థిరములుగా సూక్ష్మములుగా ఉన్న సంస్కారములు. ఇవి ఏవియు లేనివాడు ఈశ్వరుడు. ఇందువలన పురుష విశేషుడు ఈశ్వరుడు నిత్యముక్తుడు.**

*తత్ర నిరతిశయం సార్వజ్ఞబీజమ్*

**ఈశ్వరుడని వచించుటకు సర్వాతిశయమైన సర్వజ్ఞత్వమే కారణము. ఈశ్వరుడే సర్వజ్ఞుడు. ఈ సర్వజ్ఞత్వమే ఈశ్వరత్వమునకు కారణము. ఈశ్వరుని సర్వజ్ఞత్వము, విజ్ఞానము నిరతిశయమైనది. అట్టి జ్ఞానము మరియొకరి యందును లేదు. ఇది ఈశ్వరుని యందు ఉన్నది. ఇట్టి నిరతిశయ సర్వజ్ఞత్వ జ్ఞానమే ఈశ్వర లక్షణము.**

*సహపూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్*

**సృష్టి యొక్క మొదట ఉత్పన్నులైన బ్రహ్మదులు కూడా మాసములు, ఋతువులు, సంవత్సరములు మొదలగు వాటి రూపమైన కాలముచేత పరిచ్ఛిన్నులగుచున్నారు. కాని గురువునకు కాలములో పరిచ్ఛిన్నత లేదు.**

*తస్య వాచకః ప్రణవః*

**ఆ ఈశ్వరునకు ప్రణవమే అనగా ఓంకారమే పేరుగా (బోధకముగా) ఉన్నది.**



ప్రపంచమంతా పదార్థ నిర్మితాలే (పదము + అర్థము). సృష్టి ఉత్పత్తి అయి కొంతకాలముండి మళ్ళీ ఆ అనంత అద్వైత చేతనత్వములో లయమైపోతుంది. ఈ చేతనత్వమే శివ స్థితి. శాంత స్థితి. ఈ స్థితే సర్వజ్ఞస్థితి, సర్వసమర్థ స్థితి. ఈ స్థితిని చేరుకున్నప్పుడే వ్యక్తి సర్వజ్ఞుడు, సర్వ సమర్థుడు అవుతాడు.

ఆ స్థితిని చేరుకున్న అనేకమంది మహనీయులు ఆ సమాధి స్థితిలోనే ఉండిపోయి, నిరంతరము కాలాతీత స్థితిలో ఉండి ఇప్పటికీ ఎప్పటికీ కూడా మార్గదర్శనం చేస్తూనే ఉన్నారు. కాని వారి మార్గదర్శకత్వాన్ని, వారు అందించే ఆత్మవిద్యను తెలిసికొనుటకు ఎక్కువమంది ప్రయత్నించుట లేదు. వారి సర్వజ్ఞతను, వారి సర్వసమర్థతను ప్రతి వ్యక్తీ సంకుచిత ధోరణిలోనే చూసి ఉపయోగించుకుంటున్నాడు, వాడుకుంటున్నాడు.

---

**ప్రతి గురువు ఏ కాలంలో జన్మించినా కాలాతీత స్థితిలోనే ఉన్నాడు కనక వారు అప్పుడు, ఇప్పుడు, ఎల్లప్పుడూ మనకి అందుబాటులోనే ఉంటారు.**

---

వారు కరుణాసాగరులు కనుక, ప్రేమ మూర్తులు కనుక, అద్వైతస్థితిలో ఉన్నవారు కనుక సహజంగానే ప్రతీ ప్రాణి యొక్క చేతనత్వంలోనూ కలసిపోయి ఉంటారు. అందువల్ల ప్రతీ ఆర్తుడికీ వారి సర్వసమర్థమైన (గురు) సహాయం ఖచ్చితంగా లభిస్తుంది.

మరైతే ప్రతీ వ్యక్తికి ఒక సంశయం రావచ్చు.

*ఆ గురు చేతనత్వమే నాలో కూడా ఉన్నప్పుడు, మన ఆర్తిని వారు తమ ఆర్తిగా అనుభవించినప్పుడు మాకు బాధా నివారణ ఎందుకు కల్గలేదు?*

దానికి జవాబు మన చేష్టలే.

సిగరెట్టును త్రాగితే నాశనమౌతావని ఎంత మంది చెప్పినా వినటంలేదుకదా! ఆహార సంయమనం పాటించకపోవటం వల్లనే రోగాలు వస్తున్నాయని తెలిసినా ఆహార నియమం పాటించటం లేదుకదా! కాలాన్ని సద్వినియోగ పరచకపోతే వచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించకపోతే మన కలలు భౌతిక జీవితంలో రూపుదాల్చవని అందరికీ తెలుసు. అయినా ఎంత మంది దానిని అనుసరిస్తున్నారు, శ్రమిస్తున్నారు?

అందువల్ల ఆ అనంత "పురుష చేతనత్వం నుంచి, తురీయ స్థితి నుంచి, పరమ శాంత స్థితి నుంచి, ఓంకారము ద్వారా నిర్వచించబడినటువంటి స్థితినుంచి లేచిన ప్రతి అల ఆ గురుసత్తా నుంచి వచ్చిన అలయే. ఆ స్థితి యొక్క సర్వజ్ఞత్వ శక్తులను ఆ అల కలిగివుంటుంది.

---

**హిమాలయాలలోని ఋషుల ద్వారా గాని, అనేకమంది యోగుల ద్వారా గాని, ప్రపంచ మంతటా అన్ని మతాలలోను ప్రకటింపబడుతోన్న శక్తి ఒక్కటే. ఆ గురుసత్తా శక్తియే. దేశ, కాల పరిస్థితుల బట్టి వారి భాష, శారీరక ధర్మాలు మారవచ్చుగాని, శక్తి ఒక్కటే.**

---

హీటరులో, ఫ్రిజ్‌లో, టీవీలో, కంప్యూటరు మొదలగు అనేక ఉపకరణాలలో పనిచేయించే శక్తి ఆ ఒకే ఒక శక్తియే. ఆ విద్యుత్తే. ఆ శక్తి యొక్క సామర్థ్యంలో ఉపకరణాల సామర్థ్యం వల్ల ఏమీ మార్పు ఉండదు. మార్పులోని తేడాలు ఉపకరణాల యొక్క "కర్మ" మాత్రమే.

ఆ ఉపకరణాలు తమ భౌతిక అవధులు (లిమిటేషన్స్) దాటివేయగలిగితే ఖచ్చితంగా విద్యుత్తు యొక్క సమగ్ర స్వరూపాన్ని సమస్త

స్వరూపాన్ని అర్థం చేసుకోగలవు. అర్థం చేసుకున్నాక ఆ భౌతిక రూపంలోనే ఉన్నప్పటికీ, ఆ విద్యుత్తు యొక్క సమస్త జ్ఞానము ఉంటుంది కనుక, తనకి కావలసిన ఏ ఉపకరణములోకి అయినా వెళ్ళి అనుకూల మార్పు తెచ్చుకోగలదు.

కాని శరీర నిర్మాణంలో విద్యుత్తు ఉపకరణములకు సంబంధించిన లోట్లు లేక లిమిటేషన్స్ ఉండవు. విద్యుత్తు యంత్రాలలో ఒక భౌతిక యంత్రం చేసే పని ఇంకో యంత్రం చేయలేదు. ఉదాహరణకి,

- ఇస్త్రీ పెట్టెలో (ఐరన్ బాక్సు) ఉన్న విద్యుత్తు వేడినివ్వగలదేగాని, చల్లదనాన్ని ఇవ్వలేదు.
- ఫ్రిజ్‌లో ఉన్న విద్యుత్తు చల్లదనాన్ని ఇవ్వగలదుగాని, వెచ్చదనాన్ని ఇవ్వలేదు.
- టీవీలో ఉన్న విద్యుత్తు బొమ్మలను చూపించి, శబ్దాలను వినిపించగలదుగాని, వాటిని రికార్డు చేయలేదు.
- వీసీఆర్ దానిని రికార్డ్ చేయకలదుగాని,. టీవీ సాయం లేకపోతే బొమ్మలను చూపించలేదు, శబ్దాలను వినిపించలేదు.

మానవశరిరం ఒక అద్భుతమైనటువంటి రూపకల్పన. ఈ శరీరంలో చతుర్దశ భువనాలు, వాటి సంపూర్ణ నియమావళితో పొదగబడి ఉన్నాయి. ఈ భౌతిక శరీరమనే పిండంలో బ్రహ్మాండమంతా ఇమిడి ఉన్నది. అందువల్ల ఆ అనంత చేతనత్వశక్తి ప్రకటీకరణను ప్రతీ వ్యక్తిగత మానవశరీరం పరిపూర్ణంగా ప్రకటించగలదు.



**అందువల్ల ఆ అనంతంగా వ్యాపించివున్న చేతనత్వం మానవశరీరం నుంచి అన్ని రకాల రూపాలలోనూ వేరు వేరు శరీరాలు ధరించకుండా ప్రకటితమవవచ్చు.**

---

***అందువల్ల ఆధ్యాత్మిక పథంలో పయనించేవారి యొక్క మొట్ట మొదటి లక్ష్యం, ఆ శాంత, సర్వజ్ఞ స్థితిని పొందుట.***

---

అది పొందగలిగితే,<br>
దానికి పరిపూర్ణ సమర్పణ చేసుకొనగలిగితే,<br>
మన వ్యక్తిగత కోరికలను ప్రక్కన పెట్టగలిగితే,

***ఆ గురుసత్తా ప్రతి వ్యక్తిని పరిపూర్ణ మానవుడిగా తీర్చిదిద్దగలదు.***

డాక్టరు దగ్గరకెళ్ళి వేలకు వేల డబ్బు ఖర్చు పెట్టి ఆరోగ్యం పొందుటకు ముందు, ఎలాగ ఆపరేషను స్వయంగా ఇష్టపడి చేయించుకొనే ముందు తీవ్ర వేదన చెందుతాడో, ఆ తరువాత ఎలాగ ఆరోగ్యం సమకూరుతుందో అదేవిధంగా గురుచేతనత్వం మనను సవరించడానికై చేసే తీవ్ర ప్రయత్నమును గుర్తించి, దానికి అనుకూలంగా జీవించాలి. దానిని వద్దు అనకూడదు.


**బాధలను, కష్టాలను వద్దు అనే వాడు ఆత్మవిద్యను నేర్చుకోవడానికి అనర్హుడు.**





# గురు చేతనత్వము

## సాధకుని జీవన విధానము





ఆత్మవిద్యను నేర్చుకోదలచిన సాధకుడు కొన్ని విషయాలను జ్ఞప్తిలో ఉంచుకోవాలి. అవి

1. శ్రద్ధ, సబూరి
2. ఋణానుబంధం
3. సమభావం
4. సమర్పణ
5. వైరాగ్యం
6. దక్షిణ

### శ్రద్ధ, సబూరి

గురువు లేక ప్రకృతి ఇచ్చే తీవ్ర పరిస్థితిని తన వ్యక్తిగత వివేచనా బుద్ధితో మలచుకుంటూ, మారని దానిని భరిస్తూ, నిరంతరం ఆ గురుసత్తా యొక్క ప్రభావాన్ని గుర్తిస్తూ జీవించడాన్నే శ్రీ షిర్డీసాయి 'సబూరి' అన్నారు. ఈ సబూరి వల్ల ఖచ్చితంగా మన జీవితాలలో వచ్చే ఆ గురువు యొక్క అనుగ్రహాన్ని అనుక్షణము గుర్తించగల్గడమే శ్రద్ధ.

మనం అనుకున్నట్లు జరగటం జరిగితే గురు అనుగ్రహం ఉన్నట్లు లేకపోతే గురువు మనని వదిలేశాడనుకోవటం చాలా పొరపాటు. నమ్మకం ఉన్నా లేకపోయినా మనమందరమూ ఆ మహాకాల ప్రవాహంలో కొట్టుకుపోతున్నాము.

**నమ్మకం ఉన్నవాడికి మరియు నమ్మకం లేనివాడికి తేడా ఎక్కడంటే, నమ్మకం లేనివాడు ప్రవాహం వాడిని తీసుకెడుతున్నా వాడి శక్తితోనే వెడుతున్నాననే భ్రమలో ఉంటాడు.**

ఆనందదాయక పరిస్థితులు ఏర్పడితే అవి వాడి ప్రతాపమనుకొని, వాడి మనస్సుకు నచ్చని పరిస్థితులు ఏర్పడినప్పుడు బయటివారి వల్ల, ఇతరుల వల్ల అవి జరిగాయను కొని వారిని దూషిస్తూ అప్పుడు సవ్యంగా చేసు కోవలసిన నిర్ణయాలు తీసుకొనక మరి కాస్త బాధకు లోనవుతాడు.

బాహ్యపరిస్థితులు, వ్యక్తుల యొక్క కలయిక విడిపోవటం అంతా ఆ మహాకాల ప్రవాహంవల్లే జరుగుతున్నదని గుర్తించిన వాడు, అనగా సబూరిలో ఉన్నవాడు జరిగిన ఏ సంఘటనకి తను బాధ్యుడు కాదు కనుక బాధపడడు. క్రమక్రమంగా కాలాతీత స్థితికి చేరుకుంటాడు.

అనగా గురుసత్తా అనుగ్రహాన్ని పొందినపుడు జీవించే విధానమే మారిపోతుంది.

తన వ్యక్తిగత కోరికలకు సుఖాలకు ఏ మాత్రం ప్రాముఖ్యత ఇవ్వకుండా జరుగుతున్న దానిలో గురుసత్తా కోరిక మేరకు జీవించగల్గడం తరువాత స్థితి. ఈ స్థితిలో,

- చెప్పులు కుట్టుకునేవాడిగా, **(రైదాస్),**
- బట్టలు అల్లుకునేవాడిగా, **(కబీర్),**
- మహారాణిగా. **(మీరా),**
- పల్లెటూరిలో అత్త చేత బాధలు పడే గృహిణిగా, **(సక్కుబాయి),**
- దేశ స్వాతంత్ర్యం కొరకు అతి పిన్న వయస్కుడైన కొడుకును వీపున కట్టుకుని యుద్ధరంగంలో దూకిన వీర వనితగా, **(ఝాన్సీ),**
- అల్ప వయస్సులో ఉన్న బాలురైన తన కుమారులను ధర్మస్థాపన కారణంగా గోడలోనే సజీవంగా పూడ్చివేసినా బాధపడకుండా ఉండిన ధీరుడుగా, **(గురు రంజిత్‌సింగ్),**
- తల్లిదండ్రుల సేవ చేస్తున్నప్పుడు స్వయంగా భగవంతుడే వచ్చినా అతని ఆసనంగా ఇటుక ముక్క పారేయగల్గిన కర్తవ్య పరాయణుడిగా, **(పుండరీకుడు),**
- గురువుకి రాజ్యాన్ని సమర్పించి, ఆ రాజ్యానికి తను కేవలం తను ధర్మకర్త అనుకుని జీవించిన కార్యశీలిగా, **(శివాజి),**
- రాజ్యాన్ని నిర్లిప్తతంగా, ధర్మయుక్తంగా పాలించిన కర్మయోగిగా **(జనక మహారాజు),**

ఇలాగ మన భారతీయ ఆధ్యాత్మికవేత్తలు అనేకమంది భౌతిక జీవితంలో ఎలా జీవించారో అలా **కేవలం గురు అనుగ్రహం మీదనే మనస్సు ఉంచుకొని బాహ్యజగత్తులోని కర్మలను ఆయన అందించిన బాధ్యతగా ఏ రోజుకారోజు పరిపూర్ణంగా శాయిశక్తులా పనిచేయడమే శ్రద్ధ.**

పైన చెప్పిన సబూరి, శ్రద్ధ అలవరచుకున్న సాధకుడు
గురుసత్తా యొక్క పరిపూర్ణ అనుగ్రహం పొందినవాడు.



## ఋణానుబంధం

**బాహ్యజగత్తులో ఉన్న ప్రతి పరిస్థితి మరియు సంబంధము ఋణమును తీర్చుకోవడం మాత్రమే అని మరువకూడదు. అప్పు తీసుకున్నవాడికి, అప్పు ఇచ్చిన వాడికి ఉన్న సంబంధమే బాహ్యజగత్తులో ఉన్న ప్రతి సంబంధము.**
కుటుంబములోని సంబంధాలైనా, సమాజం వల్ల ఏర్పడిన సంబంధాలైనా, స్నేహితుల సంబంధమైనా, ప్రతీ బాహ్యసంబంధము ఖచ్చితంగా ఋణానుబంధమే.

అప్పు తీర్చిన తరువాత ఏ విధంగా అప్పు తీసుకున్న వాడితో మరి ఏ విధమైన సంబంధం, బాధ్యత ఉండదో, అదే విధంగా బాహ్యజగత్తులో ప్రతీ సంబంధం అప్పు తీరిన తరువాత సంబంధంగా ఉండదు. ఉంచుకోవాలన్నా ఉండలేదు. ఆ సంగతి గుర్తించి దేశ కాల పరిస్థితులను, బంధాలను పట్టించుకోకుండా భగవంతుడు మనకిచ్చిన జ్ఞానాన్ని ఉపయోగం చేసుకుని ఎక్కడ, ఎప్పుడు, ఎవరితో ఎలా ఉండాలో అలా ఉండగల్గడం వల్ల ఋణానుబంధాలు సత్వరంగా తీరుతాయి.

**అహంకారము, మమకారము ఈ ఋణానుబంధం తీర్చుకోవటానికి అడ్డంకులు.**

కేవలం గురుచేతనత్వం మీద మమకారం పెంచుకుంటూ, గురుచేతనత్వంకి (మనలో ఉన్న జాగ్రద, స్వప్న, సుషుప్తి, తురీయాతీత స్థితి) మనలోవున్న తురీయాతీతస్థితికి సమర్పణ చేస్తూ బాహ్యజగత్తులో మనకిచ్చిన పాత్రను మాత్రమే (మనతో పాటున్న వారిని అలా జీవించమని అడగకుండా) జీవించగల్గితే ఏ బాధా ఉండదు.

**మనం నిర్ణయాలు తీసుకోము. జరుగుతున్న దానికి తల వంచుతాము.**

కాని ఈ సంఘటనలన్నీ గురుసత్తా సమక్షంలో జరుగుతున్నాయని మరువరాదు. జీవితంలో మన మార్గంలో వచ్చిన ప్రతి వ్యక్తి, ప్రతి పరిస్థితి ప్రతీ వస్తువూ ఋణానుబంధమే. లక్ష రూపాయల అప్పు అయినా అప్పే. అయిదు రూపాయల అప్పయినా ఋణానుబంధం ఋణానుబంధమే.

ఈ ఋణానుబంధ స్థితినే ముక్తి అని ఋషులు పేర్కొన్నారు. దానికి వక్ర వివరణ ఇచ్చి జన్మరాహిత్యాన్ని కోరుతూ అర్థం లేని అనర్థాలకు రాచబాట వేసుకుంటున్నారు. అసలు ఉన్నదే అద్వైతస్థితి అయినప్పుడు ఇంక ముక్తి ఎందుకు?

**కాని ఋణానుబంధాలు పూర్తిగా తీర్చుకోనంత వరకు అద్వైతస్థితిలో ఉండటం అసంభవం. గురుసత్తాను స్పృశించటం అసంభవం.**

అందువల్ల ప్రతి వ్యక్తి తన కుటుంబ సంబంధాలను, అనగా భార్య - బిడ్డలు, ఆడపడుచు - వదినలు, బావ - మరుదులు, మనుమలు అనే బాహ్య సంబంధాలు ఋణానుబంధాలని ముందుగా గుర్తించాలి.

ప్రకృతి, ఋణం తీరిపోయిన తరువాత ఎవరినీ దగ్గరగా ఉండనీయదు. ఉంచదు. ఏ బంధమూ ఉండదు. మన ఇష్టాయిష్టాలతో ప్రమేయం ఉండదు.

మనం చేయగలిగే ఇవ్వగలిగే ప్రతీ సహాయం ప్రతీ బంధంలో చూపించగలిగితే ఋణానుబంధం తీరిపోతుంది. తరువాత వారు కలసివుందా మనుకున్నా ఒక్క క్షణం కూడా ఉండలేరు.

---

**ఋణం తీరనంత వరకు ప్రకృతి సాధ్యమైనంత వరకు ప్రతి వ్యక్తి లేదా వ్యక్తుల సమూహాన్ని ఋణానుబంధం తీరే వరకు దగ్గరలో ఉంచుతుంది.**

---

చిన్నతనములో తీర్చుకోవలసిన ఋణానుబంధాలు తీర్చుకోనప్పుడు మళ్ళీ జన్మలలో ఆ ఋణాలు, ఋణానుబంధాలు తీర్చుకొనుటకు కావలసిన ఏర్పాట్లు కూడా ప్రకృతే చేస్తుంది.



అందువల్ల ఈ మార్గంలో ప్రయాణిస్తున్న వారు, గురుసత్తా అనుగ్రహం కోరుతున్న సాధకుడు పిచ్చిగా ఋణానుబంధాలు గురించి ఆలోచించకుండా ఏ రోజుకారోజు ఏర్పడిన సంబంధాలను బట్టి (స్నేహితులు కావచ్చు, పూర్వ పరిచితులు కావచ్చు, ఇది వరకు సంబంధంలేని వారు కావచ్చు, ఆ రోజే పరిచయమైన వారు కావచ్చు) పరిపూర్ణ ప్రేమతో అవగాహనతో ఋణవిముక్తులు కావటానికి ప్రయత్నించాలి.

నేను ఎక్కువ సేవ చేస్తున్నాను, ఋణం పెరుగుతోంది, ఎక్కువ పనిచేస్తున్నాను, ఎక్కువ ఋణం పెరుగుతోంది, దానివల్ల ఋణగ్రస్తుడిని అవుతానేమో అనే పిచ్చి ఆలోచన వస్తుంది.

---

**ఋణం తీరిపోతే ఒక్క క్షణం కూడా కలిసి ఉండరు. భౌతిక సంబంధాలు ఉండవు. అందువల్ల మీకు నచ్చినా, నచ్చక పోయినా బంధమున్నది అంటే మీరు ఋణ విముక్తులు కాలేదు!**

---

## సమభావము

*విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని*
*శుని చైవ శ్వపాకే చ పణ్డితాః సమదర్శినః* (గీత 5-18)

**విద్యా, వినయము కలిగియున్న బ్రాహ్మణుని యందు, గోవుయందు, ఏనుగుయందు, కుక్కమాంసము వండుకొని తిను చండాలుని యందు సమదృష్టి కలవారు జ్ఞానులు అని చెప్పబడుదురు.**

*సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ* (గీత 2-38)

**సుఖదుఃఖములందును, లాభనష్టములందును, జయాపజయములందును సమబుద్ధి కలిగి సంసిద్ధుడుగా ఉండవలెను.**

*యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ*
*సిద్ధ్యసిద్ధ్యోస్సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే* (గీత 2-48)

**ఓ అర్జునా! నీవు యోగనిష్ఠయందుండి సంగమును త్యజించి కార్యము ఫలించినను, ఫలించకపోయినను సమానముగా ఉన్నవాడవై కర్మలను చేయుము. అట్టి సమభావమే యోగమనబడును.**



*మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు*
*మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే* (గీత 18-65)

**నాయందు మనస్సును ఉంచుము. నా యెడల భక్తి గలిగియుండుము. నన్నారాధించుము. నాకు నమస్కరింపుము. అట్లు చేసెదవేని నీవు నన్నే పొందగలవు. నీవు నాకు ఇష్టుడవైయున్నావు. కాబట్టి యదార్థముగా ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నాను.**

*సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ*
*అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః* (గీత 18-66)

**సర్వధర్మములను విడిచిపెట్టి, నన్నొక్కని మాత్రము (గురుచేతనత్వము) శరణు పొందుము. నేను సమస్త పాపములనుండియు నిన్ను విముక్తునిగా చేయుదును.**

పైన చెప్పిన విద్యుత్తు ఉపకరణాలను గుర్తుతెచ్చుకుని బాహ్యజగత్తులో కనిపిస్తోన్న ప్రతీ చిన్నకణమునుండి బ్రహ్మాండము వరకు అన్నీ ఆ తురీయస్థితి లేక అద్వైత చేతనత్వ స్థితి లేక గురుసత్తా స్థితి నుంచి ఉద్భవించిన తరంగాలే అని గుర్తుంచుకోవలెను.

కాలి వ్రేలికి పెట్టుకున్న మట్టెలయినా, చేతి వ్రేళ్ళకు పెట్టుకునే ఉంగరాలయినా, శిరస్సుపైన పెట్టుకునే చింతామణి నగ అయినా (నాగరము లేక రాగిడి) అంతా బంగారంతో చెయబడినవే. కాలికి పెట్టుకున్నాం కదా అని ఆ మట్టెలను బయటపారేయం. జాగ్రత్తగా లాకరులోనే శిరస్సున అలంకరించుకునే బంగారపు నగలతో పాటుగా దాచిపెడతాము.

**ఏ విధమైన బంగారపు వస్తువులనైనా చూచి గౌరవిస్తున్నట్లే బాహ్యజగత్తులోని ప్రతిదాన్ని గురుసత్తా యొక్క స్వరూపంగానే దర్శించాలి.**

కాని కాలికి పెట్టుకునే నగను శిరస్సున ధరించరు. బాహ్యపదార్థ స్వరూపమును అవసరాన్ని బట్టే ఉపయోగిస్తాము. ఇంతే తప్ప దారిలోని కుక్కలో దత్తుని చూసి మన మానవులలోనే శత్రువుని దర్శిస్తూ ఈసడించుకోవడం సమదృష్టి ఎలా అవుతుంది?

ఋణభారం వల్ల (ఋణానుబంధం) ఒకొక్కసారి సంబంధబాంధవ్యాలు మనస్సుకి బాధకల్గించేవిగాను, ఆనందం కల్గించేదిగాను ఉంటాయి. అయినా ఈ సమదృష్టిని పోనివ్వరాదు. శ్రీరామకృష్ణ పరమహంసగాని, షిరిడీసాయిగాని, ఇతర ఏ గురుసత్తాల యొక్క జీవితాలలో అయినా ఇతరుల బాధల యొక్క చిహ్నాలు వారి శరీరం మీద కనిపించేటట్లు చేయడం ఈ సమత్వము పొందిన వారికి గుర్తు.



---

**తమ మాటలచే, చేతలచే ఇతరులను హింసిస్తూ సమదృష్టి కలవారమని చెప్పుకునే వారెందరో!**

---

ఋణానుబంధమును తీర్చుకొనుటకు కష్టమిచ్చేటట్లు ప్రవర్తించుతూ, అది మన క్రోధాన్ని, అహంను చూపించేది కాకూడదు.

*క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్ స్మృతివిభ్రమః*
*స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి* (గీత 2-63)

**మనుజుడు శబ్దాది విషయములను చింతించుట వలన దానియందు అతనికి కోరిక జనించుచున్నది. కోరిక వలన కోపము, కోపము వలన అవివేకము, అవివేకము వలన మరుపు, మరుపు వలన బుద్ధి నాశము క్రమముగా సంభవించుచున్నది.**

ఇక్కడ మనకు భగవద్దత్తమైన ఇంటలిజెన్స్, తెలివితేటలను పరిపూర్ణముగా ఉపయోగించు కోవాలి.

ఏషా బ్రాహ్మీ స్థితి: పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి
స్థిత్వాఽస్యామంతకాలేఽపి బ్రహ్మనిర్వాణమృచ్ఛతి (గీత 2-72)

నిర్విషయస్థితిని గురించి, బ్రహ్మ సంబంధమైన స్థితిని గురించి భగవద్గీత చెప్పుచున్నది. బ్రాహ్మీస్థితిని పొందినవాడు విమోహము చెందలేడు. అంత్యకాలమునందు కూడ ఇట్టి స్థితియందు ఉన్నవాడు బ్రహ్మానందరూప మోక్షమును బడయుచున్నాడు.

తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మరయుధ్యచ - ఎల్ల కాలములలో ఆ చేతనత్వము యొక్క జ్ఞప్తిని ఉంచుకోవలెను. అంతేకాని నిర్ణయాలు తీసుకొనే స్థాయి నీకు లేదు గనుక, నీవు నిర్ణయించుకోవద్దు. నీకున్న వ్యక్తిగత తెలివితేటలతో అవసరమైన నిర్ణయాలు తీసుకుంటే వాని లాభాలాభాలకు నీవే భాద్యుడవుగా ఉండాలే తప్ప ఇతరులను భాద్యులను చేయకండి.

మానావమానయోస్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయో:
సర్వారంభపరిత్యాగీ గుణాతీత: స ఉచ్యతే॥ (గీత 14-25)

సుఖదుఃఖములందు, సన్మానము అవమానమునందు, శత్రుమిత్రులందు సమభావము కలిగి, సమస్త కార్యములందు కర్తృత్వ బుద్ధిని వదులువాడు సమభావము కలిగినవాడు.

## సమర్పణ

యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్
యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వ మదర్పణమ్ (గీత 9-27)

ఓ అర్జునా! నీవేది చేసినను, తినినను, హోమమొనర్చినను, దానము చేసినను, తపస్సు చేసినను దానిని నాకర్పించుము.

అనన్యాశ్చింతయంతో మాం యే జనా: పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ (గీత 9-22)

ఎవరు ఇతర భావములు లేనివారై, నన్ను గూర్చి చింతించుచూ, ఎడతెగక ధ్యానించుచున్నారో, ఎల్లప్పుడూ నాయందే నిష్ఠ కల్గియున్నారో అట్టి వారి యొక్క యోగక్షేమములను నేను వహించుచున్నాను అని గురుచేతన ప్రతిజ్ఞ చేసియున్నది.

భగవద్గీతలో సమర్పణ యొక్క స్థితిని గురించి చెప్పబడియున్నది.

చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పర:
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్త: సతతం భవ (గీత 18-57)

సర్వకర్మలను వివేకయుక్తమగు బుద్ధి చేత నాయందు సమర్పించి నన్నే పరమ ప్రాప్యముగా ఎంచినవాడవై చిత్తఏకాగ్రతతో కూడిన తత్త్వవిచారణను (ధ్యాన) అవలంభించి ఎల్లప్పుడు నాయందే చిత్తమును నిల్పుము.



మచ్చిత్త: సర్వదుర్గాణి మత్ప్రసాదాత్తరిష్యసి
అథ చేత్త్వమహంకారాన్న శ్రోష్యసి వినంక్ష్యసి (గీత 18-58)

నాయందు చిత్తమును చేర్చిన వాడవైతివేని నా అనుగ్రహమువలన సమస్త సాంసారిక దుఃఖములను దాటగలవు. అట్లుగాక అహంకారము వలన నా ఈ వాక్యములను వినకుందువేని చెడిపోదువు.

సాధకుడి యొక్క మానసికస్థితి

నష్టో మోహ: స్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాఽచ్యుత
స్థితోఽస్మి గతసందేహ: కరిష్యే వచనం తవ (గీత 18-73)

ఓ శ్రీకృష్ణా! నీ అనుగ్రహము వలన నా అజ్ఞానము నశించినది. జ్ఞానము కలిగినది. సంశయములు తొలగినవి. ఇక నీ ఆజ్ఞను నెరవేర్చెదను అన్న మానసిక స్థితి సమర్పణకు పరాకాష్ఠ.

శ్రద్ధ, సబూరితో ఋణానుబంధాన్ని తీర్చుకుంటూ సమదృష్టి కల్గిన సాధకులు సమర్పణాభావాన్ని అభ్యాసంలోకి తెచ్చుకోవాలి.

భాగవతము సమర్పణా సాధకుని యొక్క మానసికస్థితిని ప్రహ్లాదుని యొక్క మానసికస్థితిగా ఈ విధముగా అందించియున్నది.

పానీయంబులు ద్రావుచున్, గుడుచుచున్, భాషించుచున్, హాసలీ
లానిద్రాదులు సేయుచుం, దిరుగుచున్ లక్షించుచున్ సంతత
శ్రీనారాయణ పాదపద్మయుగళీ చింతామృతాస్వాదసం
ధానుండై మఱచెన్ సురారి సుతడేతద్విశ్వమున్ భూవరా!

(భాగవతము 7 - 123)

నీరు త్రాగునప్పుడు, భోజనము స్వీకరించునపుడు, సంభాషణా సమయములలో పరిహాస నిద్రాదులలో, తిరుగుచున్నప్పుడు, చూచుచున్నప్పుడు సతతము శ్రీహరి యొక్క చేతనత్వమునందే మునిగితేలు ప్రహ్లాదుడు ఈ విశ్వమును మరిచియున్నాడు.

గురుసత్తాలో లీనమైన, గురుసత్తాకి ప్రాతినిధ్యమైన అనేకమంది గురువులలో ఈ సమర్పణ భావము కనిపిస్తుంది. షిర్డీసాయి ప్రతీ దానికి అల్లామాలిక్ అనేవాడు. కృష్ణ భక్తులు, రామ భక్తులు వారి వారి దేవతలకు వారి యొక్క ప్రతీ కర్మను నివేదించేవారు. రామకృష్ణ పరమహంస అంతా ఆ తల్లే చేయిస్తున్నదనేవారు.

గురు సమర్పిత భక్తులు వారిలో ఉన్న ఆ గురు చేతనత్వ కణము, ఆ అద్వైత స్థితి వారి జీవితాలను పరిపూర్ణంగా నియంత్రిస్తుందని గుర్తించినా గుర్తించకపోయినా, నాస్తికులకైనా ఆ చేతనత్వం వల్లనే జీవితం ఉన్నది. దాన్ని గుర్తించి దాని కనుగుణ్యంగా జీవించటమే ఆస్థికుల ఈ సమర్పణ.

గురుకృపను సాధించి మన పురాకృత కర్మలను సంపూర్ణంగా నాశనం చేసి, ఆ అద్వైతస్థితిలో జీవించే సామర్థ్యాన్ని ఇస్తుంది సమర్పణ.

## వైరాగ్యము

పైన చెప్పిన భావనల ప్రోధి వైరాగ్యము. బాహ్యజగత్తులోని సంఘటనలు, ఆఖరికి తన శరీరంలోని మన క్రియలను కూడ భగవత్ సాక్షీ భావనతో తటస్థంగా చూడగల్గటము వైరాగ్యము.

*శుభాశుభఫలైరేవం మోక్ష్యసే కర్మబంధనైః*
*సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి (గీత 9-28)*

**ఈ ప్రకారముగా కర్మసమర్పణతో కూడిన వాడివై పుణ్యపాపములు ఫలములుగా గల కర్మబంధముల నుండి నీవు విడువబడగలవు. నన్నే పొందగలవు.**

*సమదుఃఖసుఖః స్వస్థః సమలోష్టాశ్మకాంచనః*
*తుల్యప్రియాప్రియో ధీరస్తుల్యనిందాత్మసంస్తుతిః (గీత 14-24)*

**సుఖదుఃఖములందు సమభావము కలిగి ఆత్మయందే స్థిరముగా ఉన్నవాడు. మట్టిగడ్డ, రాయి, బంగారము వీని యందు సమబుద్ధి కలవాడు, ఇష్టానిష్టములందు సమభావము కల్గియుండువాడు. ధైర్యవంతుడు, దూషణ, భూషణముల యందు సమదృష్టి కలవాడు విరాగి.**

ఈ మానసికస్థితిలో చేసిన ప్రతి పని యోగస్థితి కర్మయే. అనగా అద్వైతస్థితితో యోగం
14
చెందిన కర్మలే. గురుసత్తాతో యోగం చెందిన కర్మలే. విరాగి ఏ కర్మ యొక్క ఫలితాలను పట్టించుకోడు. ఆ దేశ కాల పరిస్థితులు తనను తన పరిస్థితిని బట్టి ఎలాంటి పనిని చేయించదలచిందో ఆ పనిని భగవంతుని అనుగ్రహము వలన భగవంతుని కొరకే చేస్తున్నాననే భావన పటిష్టమౌతుంది. ఇదే నిజమైన వైరాగ్యం.

అంతే తప్ప (సాధనల పేరుతో) బాధపడటం, ఉప్పులేకుండా తినటం, ఇష్టంలేకున్నా ఇష్టం నటించటం, నటనే తప్ప వైరాగ్యం కాదు.

## దక్షిణ

*ఋణానుబంధం తీర్చుకొనుటకు అతి ఉత్తమ సాధన దక్షిణ.*

ఘనీభవించిన మానవశక్తి స్వరూపం ధనం. కాలమును ధనంగా మార్చుకుంటాం. ఒక నెల పాటు ఉద్యోగం చేసి సంపాదించిన ధనం ఆ వ్యక్తి యొక్క ఒక నెల కాలం అనగా ముప్పైరోజుల కాలానికి సమానము. ఉద్యోగస్తులకి జీవితంలోని ముప్పైరోజుల కాలం, అతని నెలసరి సంపాదనకి సమానం. నెలరోజుల పాటు ఉద్యోగ సంబంధమనే ఋణానుబంధాన్ని ఆ నెలజీతాన్ని ఇచ్చిన ఆ క్షణంలోనే ఆ ఋణం నుంచి ముక్తుడు కావచ్చు. కాని ఈ విజ్ఞానాన్ని సమానంగా అర్థం చేసుకొనే స్థాయిలో లేము.

---

**గురువును భగవంతుని నమ్మని ఈ కాలంలో మొక్కుబడి పేరుతో శిలాకృతి ధరించి, దత్తావతారముగా శ్రీ వేంకటేశ్వరస్వామి వ్యక్తుల ఋణానుబంధాలను తీర్చికొనుటకు ఎంత ఆతృతతో తను ఉపయోగించుకుంటున్నాడో అన్న విషయం కొంచెం లోతుగా అర్థం చేసుకుంటే తెలుస్తుంది.**

---



దుర్గాసప్తశతి ఆ శక్తి అనుగ్రహం పొందటానికి ఇదే కీలకాన్ని దదామి ప్రతిగృణ్ణామి అని తెలుపుతున్నది. గురువులకు గురుస్థాయి వ్యక్తులకు ఇచ్చిన ఈ దక్షిణ, ఋణానుబంధాలు అనుభవించ వలసిన కాలాన్ని చాలా బాగా తగ్గించి వేస్తుంది.

---

**రోజుకి 5 రూపాయలు సంపాదించిన వాడు, ఒక రోజు ఋణానుబంధంగా 5 రూపాయలు దక్షిణ ఇవ్వవలసి వస్తే, రోజుకి లక్ష రూపాయలు సంపాదించే వాడు ఒక లక్ష రూపాయలు దక్షిణగా ఇవ్వాలి.**

---

ఋణానుబంధాన్ని తీర్చుకోవటానికి దక్షిణగా ఒక రోజు ధనాన్ని ఇవ్వవలసివుంటుంది. అందువల్లే దక్షిణను యథాశక్తి ఇమ్మంటారు. అనగా ఎంత జీతం ఇవ్వగలుగుతావో, అంతకు తక్కువ కారాదు. నీ శక్తికి తగినట్లుగానే ఎక్కువ స్థాయిలోనే దక్షిణను ఇవ్వాలి.

తక్కువ దక్షిణ ఇచ్చినప్పుడు లేదా ఇవ్వనప్పుడు నీవు ఋణభారం పెంచుకున్నట్లే. వడ్డీ ఇవ్వక పోతే ఆ పై వడ్డీ పెరిగినట్లే, దక్షిణ ఇవ్వనప్పుడు వ్యక్తికి గల ఋణానుబంధ వడ్డీ కూడా ఋణానుబంధం గానే పెరుగుతుంది.

గురుసత్తా జీవితాలలో షిరిడీసాయి, మెహర్‌బాబా, గురుసమర్థుడు రామదాసు, తులసీదాసు, నారదాసు మొదలగు వారి జీవితములలో ఈ దక్షిణ యొక్క ఉపయోగ విధానాలు స్పష్టంగా కనిపిస్తుంది. మనం గాబారా పడి ఎక్కువ దక్షిణ ఇస్తున్నామనుకోనక్కరలేదు.

***దుర్గాసప్తశతిలో చెప్పినట్లు లేదా శివాజీ జీవితంలో చేసి చూపించినట్లు మనకున్నదంతా ఆ గురువుకి దక్షిణగా ఇచ్చివేసి నిత్య జీవితాలకు, మన అవసరముంకు తగినంతగా అతి స్వల్ప కోరికలతో జీవించగలిగితే ఆ జీవితమంతా గురు దక్షిణయే.*** 15


పైన చెప్పిన

| | |
|---|---|
| **1. సబూరి, శ్రద్ధ** | **2. ఋణానుబంధం** |
| **3. సమభావం** | **4. సమర్పణ** |
| **5. వైరాగ్యం** | **6. దక్షిణ** |

ప్రతీ గురుసత్తా యొక్క వ్యక్తిగత జీవితములో వారెలా వీటిని సాధించారో వారి శిష్యుల ద్వారా ఎలా సాధించుకున్నారో వారి జీవితాలు అధ్యయనం చేసి పూర్తిగా తెలుసుకోవాలి. అంతేకాక వారి సమాధుల వద్దకెళ్ళి వీలైనంత కాలం సమర్పణ భావంతో చూస్తూ, మళ్ళీ తన నిత్య జీవితానికి తిరిగిరావాలి. ఈ విజ్ఞానాన్ని గురుసత్తా శిబిరాల ద్వారా అందించటానికి సమర్థ గురుసత్తా సమాధుల వద్ద అతి త్వరలో సాధనా శిబిరాలు నిర్వహించబోతున్నాం.

*వివరాలకు:*

**సప్తరశ్మి వేద విశ్వవిద్యాలయము, సప్తఋషి ఆశ్రమము,**
**వేణుగోపాల్‌నగర్, గుంటూరు - 522004.**
**ఫోన్: 235777**



# సోలార్ ఎనర్జీ - ప్రాథమిక విషయాలు

## AN INTRODUCTION TO SOLAR ENERGY



**(23.4.00 ఉ॥ 9.00 - 9.15 వరకు మాష్టారు ఇచ్చిన ఉపన్యాసము ఆధారముగా)**

సోలార్ ఎనర్జీ గురించి మాట్లడుకునే ముందు "ఓం" అంటే మీకున్న అవగాహన ఏమిటో, "ఓం" అనగానే మీకు ఏం స్ఫురిస్తుందో ఒకసారి గుర్తుచేసుకోండి.

భౌతికవిద్యలో పరాకాష్ట డిగ్రీ 21/2 అక్షరాల పి.హెచ్.డి. అదే విధంగా ఆధ్యాత్మిక విద్య యొక్క పరాకాష్ట డిగ్రీ 'అ,ఉ,మ'లతో ఉండే "ఓం". జాగ్రదావస్థ, స్వప్నావస్థ, నిద్రావస్థ(మ) లను దాటిన స్థితి అంటూ ఓంకారం గురించి ఎన్ని కబుర్లు చెప్పుకున్నా, అవి జాగ్రదావస్థను దాటివెళ్ళలేవు. అసలు జాగ్రదావస్థను మనం దాటి వెళ్ళగలిగితేనే కదా మిగతా అవస్థల గురించి ఆలోచించగలిగేది.

*చెప్పిన పని చెప్పిన టైమ్‌లో, చెప్పినట్టుగా చేస్తేనే జాగ్రదావస్థలో మనకు కంట్రోల్ ఉన్నట్లు.*

సోలార్ వ్యవస్థ గురించి మాట్లాడు కునేటప్పుడు ఇప్పుడు మనం ఎక్కడ ఉన్నాం అనేది ముందు తెలుసుకోవాలి. జాగ్రద, స్వప్న, నిద్రాస్థితులను దాటిన తరవాత మాత్రమే సోలార్ ఎనర్జీ గురించి అవగాహన వస్తుంది. ఈ స్థితినే శ్రీకృష్ణుడు "యేషా బ్రాహ్మీ స్థితిః పార్థా" అంటూ స్థితప్రజ్ఞుని లక్షణాలు చెప్తూ వివరిస్తాడు.



## 'అ'కారం - జాగ్రదావస్థ

***'అ'కారం అర్థమయితే జాగ్రదావస్థ మొత్తం అర్థమయి పోతుంది. అక్షరాణాం అకారోస్మి.***

జాగ్రదావస్థను పట్టించుకోకుండా ఏం జరిగినా పరవాలేదు అనే ఉదాసీనత ఉండకూడదు. లక్ష్యాన్ని చేరుకునే విధానంలో మాత్రం పట్టింపు ఉండకూడదు. అవసరమైతే ప్రాణాలుతీసో, లేదా ఇంకో మార్గంలో అయినా లక్ష్యాన్ని చేరుకోవాలి. జాగ్రదావస్థలో మీరు అనుకున్న ప్రతీది పొంద గలగాలి.

జాగ్రదావస్థలో శ్రీకృష్ణుడు పొందలేనిదికాని, సాధించలేనిది కాని ఏమీ లేదు. సాందీపని మహర్షిని గురుదక్షిణగా ఏమివ్వమంటారు అని అడిగాడు. నాకేం అక్కర్లేదు అన్నాడాయన. విచారంగా కూర్చున గురుపత్నిని అడిగి, చనిపోయిన సాందీపని మహర్షి బ్రతికించి తీసుకువస్తాడు.

**మీరు కూడా చచ్చిపోయిన వాడిని బ్రతికించగలుగుతే అప్పుడు 'అ'కారంలో మీకు కంట్రోల్ ఉన్నట్లు.**

సూర్యోదయ, సూర్యాస్తమయవేళల్లో చేసే మెడిటేషన్‌లో 21 సార్లు ఓంకారం చేస్తూ మనము రాయిగా ఉన్నప్పటినుండి ఇప్పటి వరకు ఉన్న మొత్తం జాగ్రదావస్థను అవగాహన చేసుకోవటానికి ప్రయత్నించాలి. ప్రతీ సంవత్సరం స్టూడెంట్స్‌కి చెప్తోన్నా, కొన్ని సబ్జెక్ట్‌ని ముందుగా మళ్ళీ ప్రిపర్ అవకుండా చెప్పలేం. మరి 21 సార్లు ఓంకారం చేస్తోన్నప్పుడు మీకు ఏం గుర్తుకువస్తున్నాయి? గుర్తుకు రావటం అంటే మీరు రాయిగా ఉన్నప్పుడో, చెట్టుగా ఉన్నప్పుడో, జంతువుగా ఉన్నప్పుడు ఆ సంఘటన జరిగినప్పుడు ఎలా ఫీలయ్యారో ఇప్పుడు అలాగే ఫీలవ్వాలి.

సత్యయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం, ఈ నాలుగు కలిస్తే వచ్చే మహాయుగాలులాంటి 71 మహాయుగాలలోని జాగ్రదావస్థ, ఇప్పుడున్న సృష్టే కాకుండా, ఈ సృష్టికి ముందున్న సృష్టిలోని జాగ్రదావస్థ, ఈ మొత్తం జాగ్రదావస్థ "అ"కారం.



ఈ మొత్తం జాగ్రదావస్థని 21 సార్లు ఓంకారంలో అర్థం చేసుకోవాలి.

## 'ఉ'కారం - స్వప్నావస్థ

ఉకారం అంటే స్వాప్నికజగత్తు, డ్రీమ్ స్టేట్. మన డ్రీమ్ స్టేటే కాకుండా, సామూహిక డ్రీమ్ స్టేట్ మీద ఆధిపత్యం ఉండాలి. అమెరికాలో ఉన్న మీ ఫ్రెండ్ కలలోకి వెళ్ళి అతనికి కావలసినవి చెప్పి, మళ్ళీ మీరు జగ్రదావస్థలోకి వచ్చి నేను అతనికి కలలో ఇలా చెప్పాను అని చెప్పగలగాలి. సామూహిక డ్రీమ్ స్టేట్ అంటే మనుష్యులదే కాదు, జంతువులు, చెట్లు డ్రీమ్ స్టేట్స్ ఇవన్నీ కలిపి ఉండే స్థితి.

షిర్డీసాయి గోడ మీద అరుస్తోన్న బల్లిని చూసి, అహ్మదాబాద్ నుంచి దాని చెల్లెలు వస్తోంది అని ఆనందంతో అరుస్తోంది అని చెప్తే అక్కడున్న వాళ్ళు ఆ మాటని అంతగా పట్టించుకోరు. కాని కొంతసేపట్లో అహ్మదాబాద్ నుంచి వచ్చిన కొంతమంది షిర్డీసాయి దగ్గర వాళ్ళు తెచ్చిన మూటలేవో విప్పితే అందులోంచి బల్లి బయటపడుతుంది. ఈ విషయాన్ని షిర్డీసాయి

ముందుగా చెప్పటానికి కారణం ఈ ఉకారం మీద ఆధిపత్యమే. రామకృష్ణ పరమహంస తనకు చీమల భాష అర్థమవుతోంది అని చెప్పేవాడు.

---

**సామూహిక డ్రీమ్‌స్టేట్ మీద ఆధిపత్యం వస్తే చెట్ల భాషలు, జంతువుల భాషలు కూడా అర్థమవుతాయి. ఈ విధమైన శక్తి మీకు వస్తే ఉకారం మీద ఆధిపత్యం వచ్చినట్లు.**

---

ఆధ్యాత్మికతలో అడ్జస్ట్‌మెంట్స్ పనికిరావు. మీరు ఏదైనా అన్నారంటే అది జరిగితీరాల్సిందే.

ముకుందుడు (పరమహంస యోగానంద) కాలేజీకి వెళ్ళటం మానేసి, యుక్తేశ్వరగిరి ఆశ్రమంలో కూర్చుంటాడు. ఈలోగా పరీక్షలు వస్తాయి, ముకుందుడికి తను పాసవుతాననే నమ్మకం ఏమాత్రం లేదు. నువ్వేం కంగారు పడకు ముకుందా, సూర్యచంద్రులయినా గతి తప్ప వచ్చునేమోకాని, నువ్వు మాత్రం గ్యారంటీగా పాసవుతావు అని యుక్తేశ్వరగిరి చెప్తాడు. నరే, ముకుందుడు పాసయివుతాడు, ఆ విషయాన్ని యుక్తేశ్వరగిరితో చెప్తే, సూర్యచంద్రుల గతిని మార్చటం కంటే నిన్ను పాస్ చేయటం తేలికని నిన్నే పాస్ చేశాను అని అంటాడాయన.

సూర్యచంద్రుల గతిని కూడా మార్చవచ్చు. కొన్ని విశేష కారణాల వలన సతీ అనసూయలాంటి వాళ్ళు అలాంటి పనిచేశారు. అంత శక్తి రావాలి.

**సూర్యుడు, చంద్రుడ్ని ఆపగలిగేస్థితి ఉకార స్థితి.**

## మకారం:



నిద్రావస్థ. బ్లాంక్ స్థితి. కాని అందరి బ్లాంక్‌స్థితులు ఒకటికాదు. నా బ్లాంక్ స్థితిలోంచి రామకృష్ణ వస్తే, రాహుల్ బ్లాంక్ స్థితి నుండి రాహుల్ వస్తాడు. కాని కంప్లీట్ బ్లాంక్ స్థితిలోకి వెళ్ళగలుగుతే, నేను ఇంకొకరిలోంచి బయటకి వస్తాను. దీనినే పరకాయ ప్రవేశం అంటారు. పరకాయ ప్రవేశానికి బేసిస్ ఏమిటంటే కంప్లీట్‌గా బ్లాంక్‌గా అయిపోవాలి.

మెడిటేషన్‌లో మీ యొక్క కారణస్థితి (మకారం)కి వెళ్తారు. ఈ స్థితిలో రాయిగా ఉన్నప్పుడు, వృక్షంగా ఉన్నప్పుడు, జంతువుగా ఉన్నప్పుడు ఎలా ఉన్నారో మీకు తెలియాలి.

---

**రాయిలో పరాకాష్ట స్థితి నవరత్నాలు. ఈ జెమ్స్ స్థితికి వస్తే తప్ప వృక్షాలుగా మారరు.**

**వృక్షస్థితిలో పరాకాష్ట నవధాన్యాలు.**

**జంతువులలో మాత్రం మూడింటి మీద మాత్రమే స్ట్రెస్ చేస్తాం. ఆవు, ఏనుగు, గుర్రం.**

---

పూర్వకాలంలో సింహం మీద కూడా స్ట్రెస్ చేసేవారు, ప్రస్తుతం ఎందుకో వాటి మీద స్ట్రెస్ చేయట్లేదు. ఇవి కాకుండా లేడి మొదలైనవి మొత్తం ఇక్కడ కూడా 9 ఉంటాయి. నవో నవో భవతి. తొమ్మిది తొమ్మిదిగా వెళ్తాయి.

వీటి గురించి తెలుసుకుంటే డైమండ్‌స్థితి నుండి వచ్చిన వాడు డైమండ్‌ని ఉపయోగించుకుంటే వాడికి ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. అలాగే వృక్షస్థితిలో కూడా నవధాన్యాలలో ఏదో ఒకటి అయివుంటాడు. దాన్ని ఉపయోగించుకోవాలి. సింహం స్థితిలో నుండి వచ్చిన వాడు ఆవు స్థితి నుండి వచ్చిన వాడితో లింక్స్ పెట్టుకుంటే వాళ్ళ వ్యవహారం నజావుగా సాగదు. ఈ విధంగా అవగాహన తెలుసుకోవాలి. దీనికి ఆస్ట్రాలజీ బేక్‌గ్రౌండ్ ఉపయోగపడుతుంది.



**డైమండ్ నుంచి వచ్చిన వాళ్ళు ఫస్ట్ రేకి చెందిన మాస్టర్ అవుతారు. వీళ్ళనే మనువు అంటారు.**

**పెరల్ (ముత్యం) నుంచి వచ్చిన వాళ్ళు సెకండ్‌రే మాస్టర్స్. వీళ్ళని భోదిసత్వుడు, వరల్డ్ టీచర్ అంటారు.**

**కోరల్, పగడం నుంచి వచ్చిన వాళ్ళు థర్డ్‌రే మాస్టర్స్. మహాచౌహాన్‌లు అంటారు.**

**పచ్చకి సంబంధించిన వాళ్ళు ఫోర్త్ రే మాస్టర్స్. మెర్క్యురీ, బేలన్స్ చేసేవాళ్ళు. తులారాశి.**

ఇలా తొమ్మిది ఉంటాయి. కాని ప్రస్తుతం మనం ఫిఫ్త్ రూట్ రేస్‌కి సంబంధించిన వాళ్ళం కనుక 5 ప్లస్ రెండు చాయా రేస్ కలిసి ఏడు మాత్రమే భూమికి వర్తిస్తాయి. మనకంటే పరిణామక్రమంలో అడ్వాన్స్‌లో ఉన్న శుక్రగ్రహానికి మొత్తం 9 వర్తిస్తాయి.

ఈ తొమ్మిది రకాలైన సిస్టమ్స్ సూర్యుడు ద్వారా కంట్రోల్ అవుతాయి. సూర్యుడు మినహా మిగతా 8 గ్రహాలలో మనం వసిస్తాం కనుక వాటిని అష్టవసువులు అంటారు. ఈ సోలార్ సిస్టమ్‌ని దాటి పైకి వెళ్ళాలంటే మీరు కూడా సూర్యుడు స్థాయికి ఎదిగి ఆపై స్థాయిల్ని అర్థం చేసుకోవాలి.

ఈ సోలార్ సిస్టమ్‌కంటే అడ్వాన్స్‌గా ఉన్న సిస్టమ్స్‌లోకి వెళ్ళే వాళ్ళని నారదుడు అంటారు. నారదుడు ఒక్కడే ఉండడు. అది ఒక స్థితి.

ఈ ఇంట్రడక్షన్ క్లాస్‌లో ప్రస్తుతం మీకు అవగాహన అవుతోన్న విషయాలే కాకుండా అనేక విషయాలు చెప్పబడ్డాయి. వీటిని మీరు మననం చేసుకుంటూవుంటే అవి మీకు భోదపడి సోలార్ ఎనర్జీలోకి ప్రవేశించగలుగుతారు. ముందు వీటిని బాగా మథించి, మీకు తట్టిన అనేక క్రొత్త విషయాలను పట్టికలుగా వేసుకోండి.

స్వస్తి.




## మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి

## ఆడియో కేసెట్స్ లైబ్రరీ మరియు సేల్స్

**ఆడియో కేసెట్స్ లైబ్రరి**


**లైబ్రరీ డిపాజిట్ రు. 100.00** చెల్లించి ఈ దిగువ అడ్రసు నుండి మాష్టారి కేసెట్స్ పొందవచ్చును.

Mr. K. Srinivas (Rahul) &
Smt. B. Arunsree,
Srinilayam, Plot No.1, Andhra Bank Colony, Dilsikh Nagar,
Hyderabad - 500 036, A.P.

**కేసెట్ వెల: రు. 20.00 (పోస్టేజి అదనం)**

మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు వేదాలు, ఉపనిషత్తులు, గాయత్రీ మంత్రము, గురుతత్వము, యజ్ఞవిద్య, అగ్నివిద్య, గురు పరంపర, సృష్టి నిర్మాణము, సూర్యవిజ్ఞానము, అరవిందుని సావిత్రి, సీక్రెట్ డాక్ట్రిన్, పతంజలి యోగసూత్రాలు, పురుషసూక్తము, శ్రీసూక్తము, మంత్రపుష్పము, భగవద్గీత, భాగవతం మొదలైన అనేక విషయాలపై 1000కి పైగా ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ కేసెట్స్ కొరకు ప్రక్కనున్న అడ్రసును సంప్రదించగలరు.

**కేసెట్స్ వి.పి.పి. ద్వారా పంపించబడతాయి. వి.పి.పి. ఛార్జీస్ సుమారు రు. 20.00లు అదనంగా అవుతాయి.**






**వాస్తు యొక్క ప్రభావాన్ని అర్థం చేసుకోవాలి అంటే మీరు వాస్తు ఫండమెంటల్స్‌ని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.**

చాలామంది అంటారు, మరి మేము అద్దె ఇళ్ళల్లో ఉంటున్నాం కదా! మీ అంత అదృష్టవంతులు ఎవరూ లేరు. స్వంత ఇల్లు ఉన్నవాళ్ళు అయితే మార్చుకోలేరుకాని, మీరు రపామని ఇల్లు మార్చేసుకోవచ్చు.



**ఈ వాస్తులో మీరు గుర్తుంచుకోవాల్సినటువంటి ఈ ప్రాథమిక విషయాలను గుర్తుంచుకోండి.**

తూర్పు వేపు నుంచి సూర్యుడు ఉదయిస్తాడు కదా! సూర్యుడు 12 గంటలు వరకు సృజనాత్మక మైనటువంటి శక్తి కలిగి ఉంటాడు. సృజన.ఇంక 12 గంటలు నుంచి పడమరకి వస్తోన్నంత వరకూ కూడా నెగెటివ్, అంటే సంహారక శక్తి, నెగెటివ్ పవర్.

అంచేత తూర్పు సృజనాత్మక శక్తి, పశ్చిమం ధ్వంసాత్మక శక్తి, మధ్యలో వీటికి సెంటర్ పాయింటు. తూర్పు పాజిటివ్, పశ్చిమం నెగెటివ్.

దక్షిణం. దక్షిణ అంటే ఏంటి ఇచ్చేదా, తీసుకునేదా? ఇచ్చేది కదా! అంచేత దక్షిణం వేపు వెళ్తే ఏమవుతుంది? ఇచ్చుకుంటూ ఉండాలి మీరు.

**అంచేత మీకు పేర్లు సవ్యంగా అర్థమవుతే మీరు ఎవ్వరినీ ఏమీ అడగక్కర్లే, మన ఋషులు అంత గొప్పవాళ్ళు.**

**ఉత్తరం.** ఉత్తరోత్తరా, భవిష్యత్తులో మీకు ఉచ్ఛస్థితిలోకి తీసుకు వెళ్ళేటటువంటి దిశ ఇది. భవిష్యత్తులో మనల్ని ఉచ్ఛస్థితికి తీసుకువెళ్ళే టటువంటి వ్యక్తిని ఏమంటాం మనం? గురువు అంటాం కనక గురువు యొక్క పాదుకలు ఉత్తరదిశలో ఉంటాయి.

**పశ్చిమం** నెగెటివ్, శనిగారి దిశ, శనిగ్రహంగారి యొక్క దిశ పశ్చిమం. శనైశ్చరాయ నమః స్థలప్రదక్షిణలలో చేస్తూవుంటాం కదా!

అంచేత,

*ఆ గ్రహాల యొక్క దిశ మీకు అర్థమవుతే ఆ గ్రహాలు మిమ్మల్ని ఏం చేస్తాయో, ఎలా చేస్తాయో, మీకు అర్థమైపోతూవుంటుంది.*

| | |
|---|---|
| **పశ్చిమం** | నెగెటివ్. |
| **తూర్పు** | పాజిటివ్. |
| **ఉత్తరం** | మీకు ఫ్యూచర్‌లో ఉపయోగపడతాయి. |
| **దక్షిణం** | మీరు వదులుకోవాల్సినవి. |

అంచేత మీరు వదిలేసుకోవాలి అనుకునే టటువంటి వస్తువులన్నీ ఎటువేపు పెట్టుకోవాలి? దక్షిణం వేపు పెట్టుకోవాలి.

భౌతికజగత్తులో ఉన్న ప్రతీ వస్తువూ కూడా నశ్వరమే. ఏ వస్తువయినా కూడా. అంచేత భౌతిక జగత్తులో మనం సంపాదించిన బరువులన్నీ ఎటు పెట్టుకోవాలి అంటే దక్షిణంవేపు కాని, పశ్చిమంవేపు కాని.

ఇంక తూర్పు వేపు సంపూర్ణ క్రియేటివిటీ. సృజనాత్మకత ఎక్కడుందని చెప్పుకున్నాం మనం? చోటు (స్పేస్)లో ఉంది అని చెప్పుకున్నాం కదా. అంచేత ఈ సృజనాత్మకశక్తి ఉన్నవేపు ఎక్కువగా ఏం ఉండాలి? ఖాళీ ప్రదేశం ఉండాలి, చోటు ఉండాలి.

ఆ చోటు మీకు ఫ్యూచర్‌లో కూడా ఉపయోగ పడాలి అంటే తూర్పుకి, ఉత్తరానికి మధ్యనున్న వింగ్. ఈ వింగ్‌ని ఈశాన్యం అంటాం.

ఉత్తరం ఫ్యూచర్‌లో ఉపయోగపడేది. తూర్పు తక్షణమే ఉపయోగపడేది. వీటి మధ్యనవుండే బిట్ ఏమవుతుంది? ఈశాన్యం అవుతుంది కనుక,

**ఈశాన్యంలో ఖాళీ చోటు ఉంచుకోండి!**
**ఈశాన్యంలో మీరు ఏ బరువులు అక్కడ పెట్టకండి!**

ఎంచేత చోటు లేకపోతే ఆలోచనలు రావు. ఆలోచనలు రాకపోతే క్రియేటివిటీ ఉండదు. క్రియేటివిటీ ఉండలేకపోతే మీ జీవితంలో మీరు అభివృద్ధి చెందరు.

***ఇది మీరు పెట్టుకునే టేబులుకి కూడా వర్తిస్తుంది.***
***అది అర్థం చేసుకోండి ఎప్పుడూ కూడా.***

అంచేత ఈ నియమము ప్రతీ చతురస్రానికి వర్తిస్తుంది. అర్థమయిందా చెప్పినదేమిటో? మనం బరువులు ఎప్పుడూ కూడా నైరుతి వేపుకి పెడతాం. అంచేత ఒక టేబుల్ పెట్టారనుకోండి, గదిలో టేబుల్ వేయాలి! ఎలా వేయాలి టేబులు? ఎక్కడేస్తాం టేబులు? వీలవుతే, గది నైరుతిలో టేబులు వేస్తాం.

టేబుల్ యొక్క ఈశాన్య భాగంలో బరువులు పెట్టం. నైరుతి భాగంలో బరువులు పెట్టుకుంటాం. దక్షిణ భాగంలో ఇంకోకళ్ళకి ఇచ్చేసేవన్నీ. ఉత్తర దక్షిణాలంటూవుంటాం కదా, కాస్త జాగ్రత్తగా ఆ వదాలను ఉపయోగించుకుంటూ ఉంటే సరిపోతుంది.

టేబుల్‌ని కూడా మీరు అలాగే ఉపయోగించుకోవాలి. ప్రతీ చోటా ఈ వాస్తుని ఉపయోగించు కోవాలి. సైన్సు ఒక చోటేనా? సైన్సు అడుగు అడుగునా మీరు ఉపయోగించుకోవాలి. ఉపయోగించుకోవటం ఎప్పుడైతే మానేశామో, ప్రతీదీ అర్థంకులే.

మేము ఏమి చేస్తోన్నా అర్థంకులు వస్తున్నాయి! ఏం జరుగుంటుందో ఇప్పుడు మీరు చెప్పచ్చు కదా! ఇంక మీరు వాస్తు ఎక్స్‌పర్ట్స్ అయిపోయారు. ఇంక వాస్తు ఏం నేర్చుకోవక్కర్లే. ఏం జరుగుంటుంది? మీ ఇంట్లో వాస్తు ఏం చేస్తే, పెళ్ళి చేయాలనుకుంటున్నాం. సంబంధాలు వస్తున్నాయి, తప్పిపోతున్నాయి. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాం. ఇంటర్వ్యూలకెళ్తున్నాం, క్లిక్ అవటంలే. ఏం జరుగుంటుంది? ఏం జరిగివుంటే ఇవి జరగవు? ఇక్కడ మీకు అర్థమయిందా, మళ్ళా గుర్తుంచుకోండి,

తూర్పు సృజనాత్మకము.
ఉత్తరం ఫ్యూచరు.
పశ్చిమం లయం.

మీరు రెస్ట్ పుచ్చుకోవాలంటే పశ్చిమంలో రెస్ట్ పుచ్చుకోవాలి. పరిపూర్ణమైనటువంటి లయం ఎక్కడ జరుగుతుంది మరి? నైరుతిలో జరుగుతుంది కదా! అంచేత బెడ్‌రూమ్ అక్కడ పెట్టుకుంటాం. పరిపూర్ణంగా లయం అన్నమాట. మొత్తం అన్నీ లయం అయిపోతాయి.

***అన్నీ ఈశాన్యం నుంచి లేస్తాయి, నైరుతిలో లయం అయిపోతాయి.***

దక్షిణదిశలో ఏం చెప్పాను నేను మీకు? దక్షిణ, వదులేసుకోవటం. పోతాయి.

**ఆగ్నేయం** మంట మండుతుంది. అంచేత ఇక్కడ మీకు సహజంగానే అర్థమవుతోంది కదా ఇక్కడ, అగ్ని భయం.

దక్షిణంలో మీరు ఇవ్వాలనుకోవటం లేదు, కాని ఎవడో వచ్చి తీసుకుపోతాడు. దాన్ని ఏమంటాం మనం, దొంగతనం. దక్షిణం చోరభయం.

**అంచేత మీరు పుస్తకాలు చదవాలా ఏమిటి వాస్తుకి? ఏ పుస్తకాలు చదవక్కర్లే, బుర్ర ఉంటే చాలు.**
**ఆ ప్రిన్సుపుల్ అర్థమవుతే చాలు.**




# మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి రచనలు

**విశ్వకర్మ పబ్లికేషన్స్, గుంటూరు**

| | | |
|---|---|---|
| 1. | గుప్తవిద్య - ఒక పరిచయం | 45.00 |
| 2. | ఆధ్యాత్మిక విద్య లక్ష్యము - అనుగ్రహమాలామంత్రము | 35.00 |

**ఋతుంభరా పబ్లికేషన్స్ ట్రస్ట్ ఇంటర్నేషనల్**

| | | |
|---|---|---|
| 3. | గాయత్రీ రామాయణము | 30.00 |
| 4. | గాయత్రీ గీత, వేదములు, ఋక్కులు | 35.00 |
| 5. | గాయత్రీ ఉపనిషత్ | 30.00 |
| 6. | శ్రీమహాకాల చక్రవర్తి పట్టాభిషేకము | 15.00 |

**అపూర్వ పబ్లికేషన్స్**

| | | |
|---|---|---|
| 7. | పృథ్వీపై స్వర్గావతరణ | 30.00 |

**విబ్జ్యార్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్**

| | | |
|---|---|---|
| 8. | జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవి ధ్యానవిధానము | 10.00 |
| 9. | ప్రాథమిక సాధనలు | 12.00 |
| 10. | షట్చక్ర జాగరణ | 12.00 |
| 11. | సమర్పణ | 12.00 |
| 12. | సూక్ష్మీకరణ సాధన | 12.00 |
| 13. | కుండలినీ మహావిజ్ఞాన్ | 20.00 |
| 14. | పంచ సూక్తాలు | 7.00 |
| 15. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 15.00 |
| 16. | గురుసత్తా అనుగ్రహము (కుండలనీ జాగరణ) | 15.00 |

**యుగాంతర చేతనా ప్రచురణ, తెనాలి**

| | | |
|---|---|---|
| 17. | ప్రజ్ఞా పురాణం 1 నుండి 14వ భాగం వరకు (3,4 మరియు 7 భాగాలు మినహా) సెట్ - | 175.00 |

పై పుస్తకాలు కావలసినవారు పుస్తకాల ధరను ఎమ్.ఓ. ద్వారా ఈ దిగువ అడ్రసుకు పంపించిన యెడల పుస్తకాలను ఆర్డనరీ పోస్ట్‌లో పంపిస్తాము. పోస్టేజీ మేమే భరిస్తాము. రిజిష్టర్ పోస్ట్‌లో పుస్తకాలు కోరేవారు మాత్రం వారికి కావలసిన పుస్తకాల ధరతో పాటు మరో రు. 15/- అదనంగా పంపించాలి.

**గమనిక:** 1. పోస్ట్‌లో మిస్సయిన పుస్తకాలు మరల పంపించబడవు.
2. పుస్తకాలు వి.పి.పి. ద్వారా పంపించబడవు.

**ఎమ్.ఓ. పంపించవలసిన చిరునామా:** Mr. M. Viswanadha Prasad,
Srinilayam, Plot No.1, Andhra Bank Colony, Dilsikh Nagar, Hyderabad - 500 036



మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ
M.Sc., Ph.D.

*అఖండమండలాకారం వ్యాప్తంయేన*
*చరాచరమ్*
*యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః*

**12 ఏళ్ళు నిరంతరం నేను నా గురువుని తప్ప ఇంక ఎవరినీ చూడలేదు!** ఎవరన్నారు ఈ మాటలు? (షిర్డీసాయి)

అంటే మీ ఉద్దేశ్యం సాయి ఆ 12 ఏళ్ళు భోజనం చేయలేదనా, స్నానం చేయలేదనా? గురువుని చూడటం అంటే ఎలాంటి గురువుని చూడాలి? అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్ యత్పదం దర్శితం యేన.... అక్కడే చెప్పున్నాడు వాడు అన్ని చోట్లా వ్యాపించినటువంటి ఏ స్థితి ఉన్నదో, అఖండమండలాకారం, అణోరణీయాం మహతో మహీయాన్ అణువు దగ్గిర నుంచి ఈ విశాల ప్రపంచం అంతా ఏది వ్యాపించి ఉన్నదో దానిని దర్శించండి.

Printed Book


To ..........................
..........................
..........................
..........................

From:
Swarnayugamu,
Srinilayam, Plot No.1, Andhra Bank
Colony, Dilsikh Nagar, Hyderabad - 500 036

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1  జూన్ 2000  సంచిక - 3



## సమృద్ధి విజ్ఞానము

10.2.2000 నుండి 4.3.2000 వరకు రత్నగిరి (మహారాష్ట్ర)లో జరిగిన రిఫ్రెషర్ కోర్సులో మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు వ్రాసిన శ్రీనివాస విద్య లేక సమృద్ధి విజ్ఞానమునకు (ద సైన్స్ ఆఫ్ ప్లంటీ) సంక్షిప్త రూపమే ఈ సంచిక.



ఈ విశేష రచనా కార్యక్రమములో భాగస్వామ్యము వహించిన శ్రీమతి ఎల్. రాజ్యలక్ష్మిగారు (చంద్రపేట), కుమారి ఆర్. సీతగారు (చీరాల) మరియు ఇతర అనేక మంది కార్యకర్తలకు అభినందనలు.

## విషయ సూచిక


| | |
|---|---|
| వేద విజ్ఞానమునకు ఆధారము త్రయీవిద్య | 4 |
| కలి ప్రవేశము - అంతరించిన వేద విజ్ఞానము | 5 |
| చేతనత్వ బీజము - అక్షరములు | 8 |
| శ్రీ వేంకటేశ్వరుడు మూర్తీభవించిన జగద్గురు దత్త చేతనత్వము | 11 |
| శ్రీనివాసవిద్య - శ్వాస విజ్ఞానము | 13 |
| పురుష సూక్తము | 15 |
| శ్రీసూక్తము | 16 |
| ఉపాసనా విధానము | 18 |
| శుక్లపక్షమున చేయు శ్రీనివాస విద్య | 20 |



స్వర్ణయుగము
విడి ప్రతి: రూ. 10.00
సంవత్సర చందా: రూ. 120.00

చందా పంపించవలసిన చిరునామా:
ఎమ్. [illegible] ప్రసాద్
శ్రీనిలయం, ప్లాట్ నెం. 1, ఆంధ్రా బ్యాంక్ కాలనీ,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 036
ఫోన్ నెం. 4065523

Printed, Published and Owned by P. Sita Ramudu and Printed at Mayur Printing Works, Hyderabad, and Published at 50, Venugopal Nagar, Guntur - 4, A.P.
Editor: P. SITA RAMUDU

Administrative Office:
SWARNAYUGAMU,
Srinilayam, Plot No. 1, Andhra Bank Colony,
Dilsukh Nagar, Hyderabad - 500 036.
Ph: 4065523








## డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారిని శ్రీనివాసవిద్య రచనకు పురిగొల్పిన పరిస్థితులు.

**శ్రీనివాస విద్య సమృద్ధి విజ్ఞాన ప్రతిరూపమే అని నిరూపించే సంఘటన గురించి గురుదేవులు ఈ విధంగా వివరించారు.**

శ్రీరామకృష్ణ గురుదేవులు వృత్తిరీత్యా గుంటూరు నందలి టి.జె.పి.యస్. కళాశాలలో కెమిస్ట్రీ విభాగ లెక్చరర్. వారికి కళాశాల నియమాల ప్రకారం యు.జి.సి. స్కేల్సు పొందుటకు వారు మూడు రిఫ్రెషర్ కోర్సులకు హాజరు కావలసియున్నది. 10.2.2000 నుండి 4.3.2000 వరకు జరిగిన మొదటి రిఫ్రెషర్ కోర్సుకు రత్నగిరి (మహారాష్ట్ర) వెళ్ళారు.

బయట ప్రదేశాలకి వెళ్ళినప్పుడు తలగడ క్రింద పర్సు పెట్టుకోవటం వీరి అలవాటు. రత్నగిరిలో ప్రవేశించిన మూడవ రోజు (శనివారం) ఉదయం గురువుగారు అల్పాహారం తీసుకొనుటకు బయలు దేరుతూ పర్సు కోసం చూశారు. కాని తలగడ క్రింద పర్సు కనిపించలేదు. వెంటనే మాష్టారు పర్సు కోసం గది ఆమూలాగ్రం గాలించినా ఫలితం లేదు. ఫలహారమునకు, భోజనమునకు వెంటనే డబ్బు చెల్లించకుండా బిల్లుపై సంతకము చేసి మొత్తము పైకాన్ని రూము ఖాళీ చేసే సమయములో చెల్లించే సదుపాయం ఉంది కనుక మాష్టారు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవడమా లేక తనతో పాటు క్లాసులకు హాజరవుతున్న సహాధ్యాయుల వద్ద నుండి పైకము తీసుకోవడమా అని ఆలోచించారు.

ప్రకృతే గురువు అని నమ్మిన మాష్టారు పర్సు కనపడక పోవటానికి గల మూలకారణం శోధించారు. సుమారు రెండు సంవత్సరాల క్రితం తిరుమలలోని శ్రీనివాసుడు - దత్తాత్రేయుని ప్రతిరూపమే అన్న భావన కలిగింది. ఈ విషయ నిర్ధారణకై చేసిన ప్రయోగాలు కూడ ఆ విషయాన్నే ధృవీకరించటం వలన శ్రీనివాసవిద్య రచన చెయ్యాలన్న యోచన చేశారు. కాని కొన్ని కారణాల వలన వాయిదా వేశారు. ఇప్పుడు పర్సు కనిపించకపోవటం అనే సంఘటన ద్వారా ప్రకృతి తక్షణమే శ్రీనివాసవిద్య రచనకు శ్రీకారం చుట్టమని ఆదేశిస్తున్నదని గ్రహించారు. ఫలహారము, భోజనము బిల్లుపై సంతకం చేసి స్వీకరించారు. ప్రకృతి అవసరాలకు తప్ప ఇంకొక్క క్షణం కూడా కాలం వృధా చేయకుండా "శ్రీనివాసవిద్య" రచన చేశారు.

మరునాడు ఆదివారం తాను వ్రాసిన ప్రతికి మెరుగులు దిద్ది అలసటతో నిద్రలోకి జారిపోయారు. శరీరానికి ఏదో గుచ్చుకోవటంతో నిద్రాభంగాన్ని పొందారు. ఇంతకీ మాష్టారి నిద్రాభంగానికి కారణమైన ఆ వస్తువు ముందు రోజు నుండి కనిపించకుండా పోయిన ఆయన పర్సే. డబ్బు లెక్క చూస్తే ఒక్క పైసా తేడా కూడా లేదు. పాపం ఆ శ్రీనివాసుడికి వడ్డీకి కూడా వడ్డీ గుంజుతాడనే పేరువుంది. కాని కేవలం ఒక్క రోజు మాష్టారి పర్సుని మాయం చేసి ప్రతిగా "**శ్రీనివాసవిద్య**"ని శ్రీరామకృష్ణగారి (మాష్టారు) ద్వారా అందించిన ఆ శ్రీనివాసుని కరుణా హృదయాన్ని గురించేదెవరు?

శ్రీమతి డి.ఎల్. సుగుణ

# శ్రీనివాస విద్య

## (సమృద్ధి విజ్ఞానము)



### వేదవిజ్ఞానమునకు ఆధారము: త్రిపుటి - త్రయావిద్య:

**నిత్యనూతన, శాశ్వత, సనాతన సత్యము యొక్క ఏకైక అఖండ చేతనత్వము మూడు రూపాలుగా తనకు తాను ఆవిర్భవిస్తుంది. తత్త్వదర్శనులైన ఋషులు తమ యొక్క అతీంద్రియ దృష్టితో ప్రకృతికిగల ముసుగులను తొలగించి అందలి శక్తులను, దాని స్వభావములను అనేక త్రిపుటులుగా వ్యక్తపరిచారు.**

బాగుగా వాడబడుచున్నప్పటికి వాటి యొక్క అర్థముపై సమగ్రమైన అవగాహన లేని కొన్ని త్రిపుటులు ఇలా వున్నాయి. వీటి యొక్క పేర్లు మాత్రమే తెలిసి అవగాహనకు రాని త్రిపుటులు.

| | | |
|---|---|---|
| సృష్టి | పరిపాలన | లయము |
| బ్రహ్మ | విష్ణు | మహేశ్వరుడు |
| రజస్ | సత్వ | తమస్ |
| ఋషి | దేవత | ఛందస్సు |
| హ్రీం | శ్రీం | క్లీం |
| సూర్య | చంద్ర | అగ్ని |

ప్రతి త్రిపుటి విశిష్టమైన పరిధిలో అనంత అనుభవాలను వ్యక్తపరుస్తుంది. ఈ విధంగా త్రిపుటులను అనంతంగా చెప్పుకోవచ్చును. కానీ వాటి యొక్క స్థితి "పుట్టుట - జీవించుట - మరణించుట" అనే వరుసక్రమములోనే వుంటుంది.

పైన చెప్పబడిన మూడు స్థితులు నిరంతరము శాంత స్థితిలో ఉన్న ఏకైక అఖండ, స్వయం ప్రకాశాత్మకమైన చేతనత్వము నుండి పుద్భవిస్తున్నాయి అనే విషయాన్ని జ్ఞప్తిలో ఉంచుకోవాలి. వైదిక విజ్ఞానానికి మూలభూతమైనది ఈ చేతనత్వమే.





## కలి ప్రవేశము - అంతరించిన వేదవిజ్ఞానము

**యుగముల గణనకు శ్రీకృష్ణ నిర్యాణాన్ని మనం ఆధారంగా చేసుకున్నాం. ఆ రోజు నుంచే కలి ప్రవేశము అనగా అంధకార యుగ ప్రవేశము జరిగినది. జ్యోతిష్య శాస్త్రజ్ఞులు ఈ తేదీని 18-02-3125 బి.సి. గా పేర్కొనియున్నారు.**

గత 5 వేల సంవత్సరముల నుండి వైదిక విజ్ఞానము అనగా చేతనత్వ విజ్ఞానము (లేక) నిరంతర జాగరూకత అనేవి నెమ్మది నెమ్మదిగా అంతరించిపోయాయి. బుద్ధుని కాలము నాటికే బాహ్య కర్మకాండలు మాత్రమే నిల్చి వున్నాయి. అసలయిన విజ్ఞానము పూర్తిగా మరుగున పడిపోయింది. మన పూర్వీకులు, తత్త్వ దర్శనులైన ఋషులు దేనినయితే అద్భుతమైన జ్ఞాన-విజ్ఞానముగ ప్రకటించారో, దానిని మనం మర్చిపోయాం.

"యేనా శ్రుతం శ్రుతం భవత్య మతం మత విజ్ఞాతం
విజ్ఞాత మితి కథంను భగవస్స ఆదేశోభవతీతి"

(చాంద్యోగ్యోపనిషద్ 6-1-3)

**అరుణముని, గురుకుల విద్యాభ్యాసమును పూర్తిచేసుకుని వచ్చిన తన కుమారుడైన శ్వేతకేతుని "ఏ జ్ఞానముతో సర్వాంతర్యామి వినబడుచున్నదో (శ్రుతి), తర్కించుటకు వీలుకానిది తర్కము చేయబడుచున్నదో, ఏది తెలిసిన సర్వము తెలియబడుచున్నదో, ఏది తెలిసిన పిదప ఇంక ఏమియు తెలుసుకోనవసరము లేదో అట్టి జ్ఞానమును (తత్వమును) మీ గురుదేవుల వలన అభ్యసించియున్నావా?" అని ప్రశ్నించెను.**

మన భారతీయ ఋషులు ఏ ఒక్కటి తెలిసినట్లయితే సమస్తము తెల్సినట్లే" అని నిర్ధారణ చేసారో దానిని (ఆ విద్యను, ఓం ను) ఈ యుగంలో మనం పూర్తిగా మర్చిపోయాము. **భౌతిక పదార్థము చేతనత్వము యొక్క అభివ్యక్తి.** సముద్రము ఒక్కటే అయినప్పటికీ దాని నుంచి వచ్చే అలలు అనేకమైనట్లుగానే ఈ సృష్టిలో కనిపించే భౌతికమయిన వస్తుజాలమంతా సృష్టి, స్థితి, లయలు కల్గి వున్నప్పటికీ ఒకే చేతనత్వములో (ఏకైక అఖండ గురుచేతనత్వములో) వేళ్ళూనుకొని వున్నాయి. ప్రాథమికమయిన ఈ సత్యమును మర్చిపోవటం జరిగింది. ఇంద్రియముల ద్వారా గ్రహించబడి తెలుసుకోగలిగిన దానినే "సత్యము" అని సైన్సు వాదిస్తుంది. ప్రతి భౌతిక వస్తువు ఆ సత్యము నుంచే ఉద్భవిస్తుంది. మరియు అందులోనే లయమవుతూ వుంటుంది. ప్రకృతిలో కనిపించే ప్రతి పదార్థము ఆ ఏకైక అఖండ చేతనత్వము యొక్క కొన్ని విశేష లక్షణములను వ్యక్తీకరించే ఘనీభవించిన చేతనత్వము లేక ప్రజ్ఞాఘనము (solidified consciousness)

## పరమాణు చేతనత్వము

భౌతిక పరమాణువులో నిబిడీకృతమైన శక్తి భాంఢాగారాన్ని ఆధునిక శాస్త్రవేత్తలు తెలుసుకోగల్గారు. కానీ వారు ఆ శక్తిని సక్రమంగా ఉపయోగించుకునే విధివిధానాన్ని (జ్ఞానము, విజ్ఞానము) ఇప్పటి వరకు తెలుసుకోలేకపోయారు.

ప్రాచీన భారతీయ ఋషులు ప్రతి వస్తువులో నిబిడీకృతమైయున్న ఏకీకృతము చేసేటటువంటి చేతనత్వము యొక్క పరమాణువును గుర్తించటమే కాక దానిని విస్ఫోటనము చెందించి, నియంత్రణ చేసే విధి విధానాలను అందించారు.

ఉదాహరణకు ఈనాటి న్యూక్లియర్ రియాక్టర్ల నిర్మాణంలో శివలింగాకృతి స్పష్టంగా కన్పిస్తుంది. పరమాణు శక్తిని నియంత్రణ చేయటానికి భారజలాన్ని ఉపయోగిస్తారు. చేతనత్వ విజ్ఞానంలో చేతనత్వ పరమాణువు యొక్క విస్ఫోటన మరియు దాని శక్తిని నియంత్రణ చేసే విజ్ఞానం శివాభిషేకం (నమకం-చమకం) లో ఉన్నది. ఈ క్రతువు యొక్క పరిపూర్ణ ఫలితాలను సాధకుడు పొందాలంటే దానికి తగిన పరిపూర్ణమైన చేతనత్వస్థితిలోకి ప్రవేశించగల్గి ఉండాలి.

ఈనాటి శాస్త్రవేత్తలు భౌతిక పరమాణువు యొక్క శక్తిని తెలుసుకోగలరుగాని సమగ్రంగా ఉపయోగించుకోలేకపోతున్నారు.

**సులభ గ్రహణకై ఒక ఉదాహారణ:**

కురుక్షేత్ర సంగ్రామ అనంతరము గురు పుత్రుడైన అశ్వత్థామ ప్రాణభీతితో పారిపోయి వ్యాసుని ఆశ్రమం చేరతాడు. తనని వెన్నంటి వచ్చిన భీమార్జుల నుండి తప్పించుకొనే దారిలేక కేవలం స్వార్ధ చింతనతో వారిపై బ్రహ్మాస్త్ర ప్రయోగం చేసాడు. దానికి ప్రతిగా అర్జునుడు కూడా బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించవలసి వచ్చింది. శ్రీకృష్ణుడు, వ్యాసుడు మానవజాతి శ్రేయస్సు కొరకు తమ తమ అస్త్రాలను వెనక్కి తీసుకోమని అశ్వత్థామ, అర్జునులకు ఆజ్ఞ ఇస్తారు. అర్జునుడు తన బ్రహ్మాస్త్రాన్ని వెనక్కి తీసుకుంటాడు. అశ్వత్థామ అది చేయలేకపోతాడు.

ఇందులో అర్జునుని మానసికస్థితి అఖండ చేతనత్వము రూపుదాల్చిన ఋషి స్థితి. శాస్త్రవేత్తలు యొక్క మానసిక స్థితి అశ్వత్థామ యొక్క మానసికస్థితి. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి వివిధమైన రాకెట్లను, గ్రహమండలాలకి పరిశోధన నిమిత్తం పంపటానికి చేసే ప్రయత్నాలలో ఆ రాకెట్లు మధ్యలోనే కూలిపోతున్నాయి. దాన్ని వారు నివారించలేకపోతున్నారు. ఋషి చేతనత్వ స్థితికి ఆధునిక శాస్త్రవేత్తల చేతనత్వస్థితికి ఉన్న తేడా ఇది.

## చేతనత్వ బీజము: అక్షరములు

ఈ సృష్టిలో జడ-చేతనాత్మకమైన ప్రతి వస్తువు భౌతిక పరమాణువుల నిర్మితమైయున్నది. ఈ పరమాణువులు అద్భుతమైన శక్తివంతములైనప్పటికీ వాటి శక్తి నిద్రాణంగానే వున్నది. పదార్థములు (భౌతిక జగత్తులో కనిపించే అన్ని వస్తువులు) పదముల నిర్మితాలని ఋషులు చెప్తారు.







"పద(ము)" అనగా మాట. "అర్థ" అనగా అర్థము (meaning). ఈ రెండింటి కలయిక "పదార్థము". చేతనత్వ బీజము ఆ విధముగా చేతనత్వము "శబ్దము-రూపము" గల పదములుగా ప్రకటీకరింపబడినది. దీనినే కాళిదాసు వాగర్థా వివసంపృతౌ వాగర్థ ప్రతిపత్తయే జగతః పితరౌవందే పార్వతీపరమేశ్వరౌ అని చెప్పాడు. వాక్కు - అర్థము అవిభక్తమైన అర్థనారీశ్వర తత్వము.

మానవ శరీరనిర్మాణానికి 15 విభిన్న మూల పరమాణువులు (కార్బన్, హైడ్రోజన్, ఆక్సిజన్ లాంటివి) అవసరమయినట్లే మానవ చేతనత్వ నిర్మాణానికి 50 రకాల చేతనత్వ కణాలు అనగా అక్షరాలు అవసరము. ఈ 50 అక్షరములు మానవ శరీరములోని వెన్నెముక నిర్మాణములోగల షట్చక్రాలలో పొందుపరచబడినవి.

| | | | |
|---|---|---|---|
| మూలాధారము | 4 | వ,శ | (వం,శం,షం,సం) |
| స్వాధిష్ఠానము | 6 | బ,ల | (బ,భ,మ,య,ర,ల) |
| మణిపూరకము | 10 | డ,ఫ | (డ,ఢ,ణ,త,థ,ద,ధ,న,ప,ఫ) |
| అనాహతము | 12 | క,ఠ, | (క,ఖ,గ,ఘ,,చ,ఛ,జ, ఝ,ఞ,ట,ఠ) |
| విశుద్ధి | 16 | స్వరాలు | (అ,ఆ,ఇ,ఈ, ఉ,ఊ, ఋ,ౠ, [illegible], ఎ,ఐ, ఒ,ఔ, అం,అః) |
| ఆజ్ఞా | 2 | | (హం, క్షం) |
| మొత్తము | 50 | | |

ఈ 50 అక్షరములు మానవ చేతనత్వ నిర్మాణానికి సహకరించే కణములు.

| మానవశరీరములోని శక్తి కేంద్రము పేరు | బీజం | వర్ణము | శరీరములోని స్థానము |
|---|---|---|---|
| మూలాధారము | లం | ఎరుపు | వెన్నుపూస చివర |
| స్వాధిష్ఠానము | వం | కాషాయము | పొత్తికడుపు |
| మణిపూరకము | రం | పసుపు | నాభి |
| అనాహతము | యం | ఆకుపచ్చ | హృదయము |
| విశుద్ధి | హం | నీలవర్ణము | కంఠము |
| ఆజ్ఞా | ఓం | వంకాయరంగు | భృకుటి |

సాధకుడు మూలాధార చక్రములోని అక్షరాలయిన 'వం, శం, షం, సం' లను లేదా దాని యొక్క బీజాక్షరమైన లం ను అక్షరజపం చేసినంత మాత్రాన మూలాధార చక్రము జాగృతమయి ఆ శక్తులు చేతిలోకి రావు. ఋషులు భౌతిక జగత్తునకు ఇచ్చిన అక్షరములు, రూపములు వేరు. వాని వెనకాతల గల

సైద్ధాంతిక శబ్ద స్పందన వేరు (శృతి). ఈ కారణం చేతనే ఆధ్యాత్మిక విద్యను రాజవిద్యా రాజగుహ్య యోగమని జగద్గురువు అభివర్ణించినారు. పై అక్షరముల స్పందనకు ప్రతిస్పందన ఇవ్వగలిగిన శక్తి కేంద్రములు మానవ శరీరములోని వెన్నుపూసలో షట్చక్రముల యొక్క బీజాక్షర రూపమున సాంకేతికముగా చెప్పబడినది. లాహిరి మహాశయులు ఆ నాదమునే శ్రీకృష్ణుని యొక్క మురళీనాదమని చెప్పియున్నారు.

కృష్ణుని యొక్క మురళీనాదము చేతనత్వ బీజం యొక్క నాదమే కాని, మురళీ పేరుతోవున్న వెదురుముక్క నుండి వచ్చే శబ్దము కాదు. ఈ కారణం చేతనే ఆధ్యాత్మికవిద్యను గురుముఖతః నేర్చుకోవాలి అని పెద్దలు చెప్పున్నారు.

**షట్చక్రాలలో చేతనత్వము యొక్క అక్షర విన్యాసము స్వయముగా దత్తాత్రేయునిచే అందించబడిన దత్తాత్రేయ షట్చక్రస్తోత్రములో మనం దర్శించ వచ్చును.**

## శ్రీ దత్తాత్రేయ షట్చక్ర స్తోత్రము

1. మూలాధారే వారిజ పత్రే స చతుష్కే
వం, శం, షం, సం వర్ణ విశాలైః సువిశాలైః
రక్తం వర్ణం శ్రీగణనాథం భగవంతం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోఽస్మి ॥
**(వ,శ - వం, శం, షం, సం)**

2. స్వాధిష్టానే షడ్దళ పత్రే తనులింగే
బాలాంతావత్ వర్ణ విశాలైః సువిశాలైః
పీతం వర్ణం వాక్పతి రూపం ద్రుహిణం తం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోఽస్మి ॥
**(బాలాంతావత్ - బ,భ,మ,య,ర,ల)**

3. నాభీపత్రే పద్మదశాంతే డఫవర్ణే
లక్ష్మీకాంతం గరుడారూఢం నరవీరం
నీలం వర్ణం నిర్గుణరూపం నిగమాఖ్యం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోఽస్మి ॥
**(డఫవర్ణే - డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ)**

4. హృత్ పద్మాంతే ద్వాదశ పత్రే కఠవర్ణే
శంభుం శేషం హంసవిశేషం శమయంతం
సర్గ స్థిత్యంతం కుర్వంతం శివకాంతిం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోఽస్మి ॥
**(కఠవర్ణే - క,ఖ,గ,ఘ,,చ,ఛ,జ,ఝ,ఞ,ట,ఠ)**

5. చక్రస్థానే చక్రవిశుద్ధే కుసుమాంతే
చంద్రాకారే షోడశ పత్రే స్వరవర్ణే
మాయాధీశం జీవ శివంతం నిజమూర్తిం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోఽస్మి ॥
**స్వరవర్ణే (అ,ఆ,ఇ,ఈ, ఉ,ఊ, ఋ,ౠ, [illegible] ఎ,ఐ, ఒ,ఔ, అం,అః)**

6. ఆజ్ఞాచక్రే భృకుటిస్థానే ద్వి దళాంతే
హం క్షం బీజం జ్ఞాననిధిం తం గురుమూర్తిం
విద్యుద్వర్ణం జ్ఞానమయం తం నిటలాక్షం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోఽస్మి ॥
**(హం, క్షం)**

7. మూర్ధిస్థానే వారిజ పత్రే శశి బీజే
శుభ్రం వర్ణం పద్మ సహస్రం సువిశాలం
హం బీజాఖ్యం వర్ణ సహస్రం తురీయాంతం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోఽస్మి ॥

8. శాంతకారం శేషాశయనం సురవంద్యం
కాంతానాథం కోమలగాత్రం కమలాక్షం
చింతారత్నం చిద్ఘన పూర్ణం ద్విజరాజం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోఽస్మి ॥





9. బ్రహ్మానందం బ్రహ్మముకుందం భగవంతం
సత్యం జ్ఞానం సత్యమనంతం భవరూపం
పూర్ణ బ్రహ్మానందమయం తం గురుమూర్తిం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోఽస్మి ॥

10. ఆధారే లింగనాభౌ హృదయ సరసిజే తాలుమూలే లలాటే
ద్వేపత్రే షోడశారే ద్విదశ దశదళే ద్వాదశార్ధే చతుష్కే
వాసాంతే బాలమధ్యే డఫకఠసహితే, కంఠదేశే స్వరాణాం
హం క్షం తత్వార్థముక్తం సకలదళగతం వర్ణరూపం నమామి ॥

11. మూలాధార చతుర్దళారుణ రుచిరాస్వాంత వర్ణాత్మకం
స్వాధిష్టాన మనేక విద్రుమనిభం, బాలాంత షట్పత్రకం
రత్నాభం మణిపూరకం దశదళం డాద్యఃఫకారాంతకం
పత్రైర్ద్వాదశభిః అనాహతపురం హేమం కఠారాంతకం ॥

12. మాత్రాషోడశకై ర్విశుద్ధ మమలం జ్యోతిర్మయం వ్యాపకం
హం క్షం హ్యక్షర యుగ్మ పత్ర సహితం తస్మాచ్చ ఆజ్ఞాపురం
తస్మాదూర్ధ్వ మధోముఖం వికసితం పత్రం సహస్రారకం
నిత్యానందమయం సదాశివమయం హంసం సదా భావయే ॥

దేహో దేవాలయప్రోక్తో జీవో దేవ స్సనాతనః
త్యజే దజ్ఞాన నిర్మాల్యం సోఽహం భావేన పూజయేత్ ॥

## వేదమంత్రాలు చేతనత్వ నిర్మాణమునకు ఆధారశిలలు

వేద మంత్రాలను (శృతి) ఉపయోగించుకుని చేతనత్వము నిర్మించుకోగలము, వాంఛిత రూపములోకి మలచుకొనగలము లేక మార్పు చేసుకొనగలము.

పురుష సూక్తములోని 15 ఋక్కులు విశుద్ధ చేతనత్వము (Pure consciousness) యొక్క అభివ్యక్తిని కలుగ జేస్తాయి.

**శ్రీసూక్తములోని 15 ఋక్కులు చేతనత్వపు అభివ్యక్తీకరణ భౌతిక రూపములో ఎలా జరుగుతుందో తెలుపుతుంది.**

**(పురుషసూక్తము సైలెన్స్. శ్రీసూక్తము సౌండ్).**

అవే సూర్య కిరణాలు. కృష్ణ పక్షములోని చివరిరోజయిన అమావాస్య సృష్టి యొక్క లయస్థితిని తెలువుతుంది. ఆ విధంగా ప్రతి అమావాస్య శివరాత్రియే, పరిపూర్ణ లయస్థితిని తెలిపే రోజు. పరిపూర్ణ లయస్థితిలో లయస్థితి యొక్క అనుభవము రాదు కనుక సాధారణముగా చతుర్దశిని లయ కారకుడయిన శివుని యొక్క రోజుగా గుర్తిస్తాము.

శివరాత్రి పర్వదినాన్ని జన్మకో శివరాత్రి అన్న నానుడిగా మనం భ్రష్టత్వం చెందించాం. నిజమైన ఆధ్యాత్మిక సాధకుడు ఈ పదభ్రష్టత్వాన్ని సవరించు కుంటాడు. ఆధ్యాత్మిక సాధన అంటే చేతనత్వ నిర్మాణ సాధన. ఇది నిత్యమూ సాధకునిలో జరిగే సాధనే తప్ప ఏడాదికొకసారి వచ్చే శివరాత్రి పర్వదినం కాదు.

నిద్రలో సాధకుడు తన చేతనత్వాన్ని మార్చుకోగలడు. ఈ సాధననే పూజ్య గురుదేవులైన శ్రీరామశర్మ ఆచార్యులు ఆత్మబోధ, తత్వబోధగా యుగసాధనలో అందించియున్నారు. సాధకుని యొక్క జీవితములో, అతని చేతనత్వము ప్రతిరాత్రి నిద్రాస్థితిలో లయమై తిరిగి సూర్యోదయంలో క్రొత్త చేతనత్వంతో పైకిలెగుస్తుంది. ఈ లయస్థితిని ధ్యానస్థితిలో కూడ పొందవచ్చు. ఇదే అసలైన శివరాత్రి సాధన. విజ్ఞానవేత్తల క్రొత్త క్రొత్త పరిశోధనలు అన్నీ నిద్రాస్థితిలోనే లభించాయి అని వారే స్వయంగా వ్రాశారు.

## గురుచేతనత్వము-అంధకార నిర్మూలన-కాలముపై ఆధిపత్యము

ఈ లయస్థితిలో వున్న సర్వవ్యాపకము, సర్వసమర్థము అయిన "**ఏకైకఅఖండ చేతనత్వము**" నుండి నెమ్మది నెమ్మదిగా శుక్లపక్షము ఆవిర్భవిస్తుంది. పూర్ణిమ నాటికి పరిపూర్ణమైన చేతనత్వం రూపుదాల్చుతుంది. అనగా గురు పూర్ణిమనాడు పరిపూర్ణత్వం వస్తుంది. అంధకారమును పారద్రోలుట అనేది గురువు పేరులోనే సూచించబడినది.

**గురోరర్థాత్ అంధకారః రుకారః తేజవుచ్యతే।**
**అజ్ఞానం గ్రాసకం బ్రహ్మ గురురితి అక్షరద్వయం॥**

'గు' అనే అక్షరం అంధకారాన్ని సూచిస్తే, 'రు' అనే అక్షరం వెలుగును సూచిస్తుంది. ఆ 'గురు' అనే పదం అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానాన్ని ప్రసాదించేవాడని అర్థం.

ఈ విధముగా భౌతిక జగత్తును అనేక రూపాలుగా ఉన్న ఒకే ఒక చేతనత్వపు అభివ్యక్తిగా శ్రీసూక్తం ద్వారా అర్థం చేసుకోవచ్చు. భౌతిక జగత్తు "కాలము" యొక్క నియంత్రణలో వున్నది. కాలమనేది సంఘటనల యొక్క చక్రీయ గమనము. అదే పుట్టుట - జీవించుట - మరణించుట. కాబట్టి,

శ్రీనివాస సాధనలో భాగంగా పురుషసూక్త ఋక్కులను, శ్రీ సూక్త ఋక్కుల యొక్క అల్లికతో గానము చేయుట వలన వ్యక్తి కాలముపై ఆధిపత్యము పొందగలడు.

చేతనత్వము కాలములో అభివ్యక్తి చెందినపుడు భూతము, వర్తమానము, భవిష్యత్ అనే త్రిపుటులుగా అభివ్యక్తి చెందుతుంది. ఇక్కడ కూడా త్రిపుటియే! ఈ త్రిపుటిల యొక్క విజ్ఞానాన్ని వేద వాఙ్మయములో "త్రయీవిద్య" అంటారు. సూర్యుడు, చంద్రుడు, భూమిల పరిభ్రమణముపై ఈ కాలము యొక్క చేతనత్వము ఆధారపడి వున్నది (సూర్య - చంద్ర - అగ్ని విద్య).






## త్రిపుటులకతీతమైన దత్త చేతనత్వము

కాలము యొక్క చేతనత్వ విజ్ఞానమును ప్రకటించేది "గురు చేతనత్వము". భారతదేశంలో చేతనత్వ విజ్ఞానము తెలిసిన సిద్ధపురుషులు (లేక) పరమ గురువులు అనేకమంది ఉన్నారు. దీనినే (గురు చేతనత్వమే) ఇంకొక రకంగా దత్త చేతనత్వమని పిలువబడుచున్నది. దత్తాత్రేయుని మూడు ముఖాలు, అన్ని త్రిపుటులను చూచిస్తాయి. నాలుగు కుక్కలు వేదవిజ్ఞానాన్ని తెలుపుతాయి. ఆవు పవిత్రతను లేక జగద్గురువైన దత్తుని యొక్క నిస్వార్థ స్వభావాన్ని తెలుపుతుంది.

## శ్రీవేంకటేశ్వరుడు మూర్తీభవించిన జగద్గురు దత్త చేతనత్వము



**ప్రస్తుత మానవజాతి ఈ గురు చేతనత్వపు రహస్యాలను గుర్తించలేదని జగద్గురువుకు తెలుసు. మానవరూపధారియైన గురువును ఈ కాలంలో నమ్మరు కనుక జగద్గురువైన దత్తుడు తన "చేతనత్వాన్ని" శిలారూపంగా (శ్రీనివాసాకృతిలో) మార్చుకున్నాడు. ఆయన శ్రీనివాసవిద్యను (చేతనత్వ విద్యను)తిరుపతిలో ఘనీభవింపచేశాడు, మూర్తీభవింపచేశాడు. తానే శిలగా నిల్చిపోయాడు. శ్రీనివాస విద్యకు కేంద్రస్థానమైనాడు.**

గురువు అనుగ్రహం ద్వారా లభించే వరదానాలనన్నింటిని ఇది వరకు మన పూర్వీకులెలా పొందారో, శిలారూపంలో వెలసిన జగద్గురువు శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం ద్వారా భక్తులు ఈనాడు పొందుతూనే వున్నారు.

శిలారూపంలో ఉన్నప్పటికి భక్తుల విషయంలో చూపిన అనేక లీలలలో రెండు సంఘటనలు తెలుసుకుందాం.

**శ్రీవెంకటేశ్వరుని భక్తుడు బాలాజీ.**

ప్రతి రాత్రి స్వామి గర్భగుడి నుండి వచ్చి బాలాజీ అనే భక్తుడితో పాచికలు ఆడేవారు. ఈమాట ఆనోటా ఈనోటా పాకిపోయింది. ప్రకృతిలో సహజంగా ప్రతీవాడికి ఒక అపోజిషన్ పార్టీ వున్నట్లే అక్కడా అపోజిషన్ పార్టీ వాళ్ళు, భక్తుడైన బాలాజీ సంగతి తేల్చమని జమీందారుకి చెప్పారు. ఓ గది ఎత్తు చెరకులు బాలాజీ ఇంటికి చేర్చి, తెల్లవారేలోగా

స్వామి వాటిని తినాలని, లేకపోతే నీ సంగతి చూస్తామని జమీందారు బెదిరిస్తాడు. ఎప్పటిలా తనతో పాచికలు ఆడటానికి విచ్చేసిన స్వామివారికి బాలాజీ విషయాన్ని వివరిస్తాడు. స్వామి చెరుకులు ఎలా ఆరగిస్తాడో చూద్దామని ప్రక్కనే దాగివున్న అపోజిషన్ పార్టీ వారికి ఏనుగు యొక్క ఘీంకారాలు మాత్రమే వినిపిస్తుంటాయి. తెల్లవారేసరికి చెరకుల స్థానంలో చెరకు పిప్పి మాత్రమే కనిపిస్తుంది.

**ఇంకొక సంఘటన**

శ్రీవెంకటేశ్వరుని భక్తుడొకడు స్వామి సేవార్థమై ఎవరి సహాయం లేకుండా ఒక నూతిని త్రవ్వాలనుకుంటాడు. త్రవ్విన మట్టిని పూర్ణగర్భిణి యైన అతని భార్య బయటకు చేరవేస్తూవుంటుంది. కొంత సమయమయ్యాక ఆమె యొక్క పనిలోని వేగాన్ని గమనించిన భర్త కారణమడుగుతాడు. ఎవరో ఒక చిన్న బాలుడు తనకు పనిలో సాయపడు తున్నాడని అందుచేత పని త్వరగా జరుగుతోందని చెప్తుంది. ఈ భక్తుడు కోపంతో ఆ పిల్లవాడి వెంట పడతాడు. చేతికి అందకుండా పరిగెట్టేవాడిని అందుకోలేక తన చేతిలో ఉన్న పారను ఆ పిల్లవాడికేసి విసిరాడు. అది పిల్లవాడి గడ్డాన్ని గాయపరుస్తుంది.

**ఇప్పటికీ ఆ గుర్తు శ్రీవెంకటేశ్వరుని యొక్క గడ్డం మీద చూడవచ్చు. ఆ పార గుడి యొక్క ముఖద్వారంపై చెక్కబడియుంది.**

జీవించియున్న గురు నివాసం వద్ద ఎంత జన సందోహాన్ని చూస్తామో అంతటి జన సమ్మర్థాన్ని (శ్రీవేంకటేశ్వర స్వామి) తిరుమలలో కూడ చూడవచ్చు

శిరిడీ సాయి మొదలు కొందరు గురువులు ఈ శ్రీనివాస విద్యని వుపయోగించుకున్నారు. వారి సమాధులు మానవజాతికి శాంతిని, మార్గదర్శకత్వాన్ని మరియు ప్రేరణనిచ్చే కేంద్రస్థానాలుగా తీవ్రగతిలో రూపు దిద్దుకుంటున్నాయి. తిరుపతిలో ఇదే పరిణామాన్ని మనం చూడవచ్చు.

**మానవజాతి ఎదురుచూస్తున్న కల్కి అవతారం యొక్క బీజాంకురాలు,**
**గురు చేతనత్వం యొక్క ప్రోథి తిరుపతిలో కన్పిస్తోంది.**

ఈ పుస్తక రచయిత (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు) రెండు సంవత్సరముల క్రితం అనుకోని విచిత్ర పరిస్థితులలో తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి సమక్షములో వుండటము, ఆయన అనుగ్రహం, గురువుల మరియు వెంకటేశ్వరస్వామి యొక్క అఖండ చేతనత్వమును దర్శించుట జరిగింది.

గురువుల చేతనత్వము మరియు వేంకటేశ్వరస్వాముల మధ్య అభేదాన్ని చాలా స్పష్టంగా రచయిత దర్శించారు. ఈ సంఘటన జరిగేటంత వరకు రచయితకు వేంకటేశ్వర స్వామి పట్ల వ్యాపార ధోరణిగల భగవంతుడనే వ్యతిరేక భావం వుండేది.

పై వాక్యాలు వ్రాస్తుండగా మాష్టరుగారి స్నేహితులలో నారాయణ అనే పేరుగలవారు మహరాష్ట్రలోని రత్నగిరిలో రిఫ్రెషింగ్ కోర్సు చేస్తున్న శ్రీరామకృష్ణగారికి ఫోన్ చేసి మేము తిరుపతి వెళుతున్నాం, మీరూ వస్తారా? అని అడిగారు. శ్రీనివాసుని లీలకు నవ్వుకుంటూ మాష్టారు మనస్సులో "బిజినెస్ స్వామి వడ్డీ గుంజకుండా బోనస్ ఇస్తున్నాడే" అనుకున్నారట. తిరుపతి రావడానికి తన ఆమోదాన్ని తెలియజేశారు.





## శ్రీనివాసవిద్య - శ్వాస విజ్ఞానము

జగద్గురు చేతనత్వము 'కాలముతో' ముడి పడివున్నది. భగవద్గీతలో జగద్గురువు శ్రీకృష్ణుడు "కాలోస్మి" అని చెప్పుకున్నాడు.

కాలో2స్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః
ఋతే2పి త్వా న భవిష్యన్తి సర్వే
యే2వస్థితాః ప్రత్యనీకేషు యోధాః (భ.గీ. 11 - 32)

తా॥ భగవానుడు చెప్పెను - (నేను) లోక సంహారకుడనై విజృంభించిన కాలుడను అయి వున్నాను. ప్రాణులను సంహరించు నిమిత్త మీ ప్రపంచమున ప్రవర్తించుచున్నాను. ప్రతిపక్ష సైన్యములందుగల వీరులు నీవు లేకపోయినను (యుద్ధము చేయకున్నను) జీవించియుండరు (మృతినొందక తప్పరు).

వ్యక్తి తన చేతనత్వాన్ని జగద్గురు చేతనత్వంలో ఎలా లీనం చేసుకోవాలో ఆ చేతనత్వంలో ఒక అంశగా తాను ఏ విధంగా జీవించాలో తెల్పేదే శ్రీనివాస విద్య

శ్రీసూక్తము యొక్క పరిచయములో మాష్టరు ఎక్కిరాల కృష్ణమాచార్యులవారు (మాష్టరు ఇ.కె.) పురుషసూక్త శ్రీసూక్తములను శ్వాస యొక్క విజ్ఞానశాస్త్రముగా తెలియచేశారు.

పురుష సూక్తములోని మొదటి ఋక్

**సహస్ర శీర్షా పురుషః - సహస్రాక్ష సహస్రపాత్।**
**స భూమిం విశ్వతో వృత్వా - అత్యతిష్ఠ దశాంగుళమ్॥**

శ్రీసూక్తములోని మొదటి ఋక్

**హిరణ్య వర్ణాం హరిణీం సువర్ణ రజత స్రజాం।**
**చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ॥**

ఈ రెండు ఋక్కులలోని మొదటి అక్షరములయిన స - హ అనే రెండు అక్షరములతో 'సో2హం' మంత్రము దర్శించబడింది. ఇదే సమస్త ప్రాణికోటి శ్వాసలో శ్రీనివాసవిద్య రూపంగా ఉన్నది.

దీనిలోనే అనగా 'సో2హం' మంత్రము లోనే (ఓం) ప్రణవము దాగియున్నది. ఎట్లనగా సో2హం లోని 'స, హ' అనే హల్లులు తొలగించినట్లైతే మిగిలేది 'ఓం' కారమే ! దీనినాధారంగా చేసుకొని శ్రీనివాసవిద్య ఒక విశిష్టమైన ఉపాసనా సాంప్రదాయంగా ఏర్పడింది. దీని ఉపాసనా విధానం ఈ క్రింద ఇవ్వబడింది.

అనుష్టుప్ ఛందస్‌లో ఉన్న పురుష సూక్తంలోని మొదటి 15 ఋక్‌లు, శ్రీసూక్తంలోని 15 ఋక్‌లను స్వీకరించి విదర్పితముచేసి (ఆల్టర్‌నేట్) గానము చేయుదురు. కృష్ణపక్షమున మొదట - పురుష సూక్తములోని మొదటి ఋక్‌ను, శ్రీసూక్తములోని మొదటి ఋక్‌ను, అటుపైన పురుషసూక్తములోని 2 వ ఋక్‌ను, శ్రీసూక్తములోని 2 వ ఋక్‌ను అల్లిక చేసే విధంగా గానము

చేయుదురు. శుక్లపక్షమున శ్రీసూక్తములోని మొదటి ఋక్, పురుషసూక్తములోని మొదటి ఋక్, తర్వాత శ్రీసూక్తములోని 2 వ ఋక్ పురుష సూక్తములోని 2వ ఋక్ కలిపి గానము చేయుదురు.

(శ్రీనివాస ఉపాసన 40 రోజుల సాధన. శ్రీనివాస ఉపాసనలోని భాగమైన ఈ ఋక్కుల అల్లిక పారాయణ (పదహారు సార్లు) మారేడు చెట్టు క్రింద కూర్చుని చేయాలి.)

సాధనాకాలంలో భిక్షాటనముతో జీవిస్తూ మారేడు దళములతోనూ లేక పద్మ దళములతోనూ హోమం చెయ్యాలి. ప్రతీ రోజూ సాధనానంతరం నారాయణ కవచ పారాయణ చెయ్యాలి. తిరుపతి శ్రీవేంకటేశ్వరుని పీఠం ఈ మార్గముననే ప్రతిష్ఠితమైనదని ఒక సాంప్రదాయము. దీనికి నిదర్శనముగా ప్రతి శుక్రవారం శ్రీవేంకటేశ్వర స్వామికి బిల్వార్చన జరుగుచున్నది.

రచయిత తిరుపతిలో పొందిన అనుభూతి ఫలితమే ఈ పుస్తక ఆవిర్భావము.

**సాధకుడు గురువు యొక్క ఏకైక అఖండ చేతనత్వాన్ని, విభిన్న శక్తుల రూపంలో ప్రకటితమైన యోగమాయాశక్తిని జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీ దేవిగా అవగాహన చేసికొని వారి చేతనత్వములో మార్పు తెచ్చుకొన్నట్లయితే నేను (రచయిత - శ్రీరామకృష్ణ) జగద్గురు ప్రణాళికలో కొంత భాగాన్ని అందించినందుకు సంతృప్తిని. ఆనందాన్ని పొందుతాను.**

## ప్రధాన సూచనలు

ఈ పుస్తకమును చదవటం మానవజాతి యొక్క ఒక గొప్ప బాధ్యత. ఈ బాధ్యతను స్వీకరించండి. మీరూ శ్రీనివాసుని యొక్క అఖండ ఐశ్వర్యములో భాగస్వాములు కావాలని అభిలాష. ప్రస్తుతము ప్రపంచం సంధికాలంలో వుంది. సమస్త మానవాళి స్వయంకృతాపరాధం వల్లనే సంపూర్ణంగా (ఈ ప్రపంచం) నశించే ప్రమాదంలో చిక్కుకుపోయివుంది. కాని ఈ పుస్తకాన్ని చదువుతున్న నీవు ఈ ప్రమాదాన్ని ఖచ్చితంగా నివారించగలవు. అంతే కాకుండా "ఒకే విశ్వం, ఒకే ధర్మం, ఒకే భాష" (అనే లక్ష్యాన్ని) అనే బీజాలు నాటగల్గుతూ పరిణామ క్రమంలో నీ బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహించిన సంతృప్తిని పొందగలవు.

ఈ విధంగా పృథ్విపై స్వర్గాన్ని నిర్మించవచ్చును.

**ఏదీ కాకతాళీయంగా జరగదు.**

**ఉత్తిష్ఠ ! లేవండి !!**

**లేచి ప్రస్తుతం క్లైమాక్స్ దశకు చేరుకున్న ఈ దైవీ నాటక రంగంలో మీ పాత్రలో చురుకుగా పాల్గొనండి!**

Good Luck.







## పురుషసూక్తము

పురుషసూక్తము విశ్వమంతా ఒకే ధర్మము అనే భావనకు ఆధారము.

ఈ పురుషసూక్తము వేద వాఙ్మయమున అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నది.

**సర్వాంతర్యామి అయిన పురుషుడు (ఏకైక అఖండ చేతనత్వము) ఈ ఋక్‌లలో కీర్తించబడతాడు. ఈ ఋక్‌ల యొక్క నిత్య. నియమిత, క్రమబద్ధమైన ఉచ్చారణ మన చేతనత్వమును పురుష చేతనత్వంలో అంటే అఖండ గురుచేతనత్వములో లయమయి పోవునట్లు నడిపించును.**

సమస్త దేవతల యొక్క ఉనికిని ఈ సూక్తమునందలి అక్షరములతో అల్లబడిన మంత్ర ఋక్కులలో దర్శించవచ్చును. "పురుషునికి" మానవ ప్రజ్ఞను సమర్పించి, శరీరములో ఆ పురుషుని స్థాపించుకొనుట ద్వారా "దేహమే దేవాలయం" గా నిర్మించుకునే ప్రక్రియ పురుష సూక్తములోని 'ఋక్' ల ద్వారా సాధ్యమవుతుంది. అందుచేతనే (పురుష) దేవతలందరూ ఈ సూక్తముచే పూజించబడుచున్నారు.

- ఈ ఋక్‌ల యొక్క అర్థముపై ధ్యానము, మననము చేయుచూ సాధకుడు వీటిని పఠించాలి.
- ఈ సూక్తములోని శబ్దముల కూర్పు మన చేతనత్వమును పునః నిర్మాణమును గావించుటకు వీలుగా దానికి తగిన మానసిక స్థితిలో సూక్తములను ఉచ్చారణ చేయుట అనునది అత్యంత ప్రాధాన్యము.
- ఋక్‌లను ఉచ్చారణ చేయునపుడు ఆ ఋక్‌లలోని ధ్వనిని వినుట అభ్యసించాలి. తర్వాత వీనిని అధ్యయనం చేసి వాటిపై ధ్యానమునిల్పాలి.
- ఈ సృష్టి నిర్మాణము విశదీకరించే పుస్తకములను సమకూర్చుకుని చదవవలెను.

**పైవిధముగా ప్రతి సూక్తమును అధ్యయనము చేసినచో సమస్త ప్రాణులలోనూ, వస్తువులలోనూ సర్వవ్యాపియైన పురుషుని యొక్క ఉనికి సాధకుని ఎఱుకలోనికి వస్తుంది.**

తస్య వాచకః ప్రణవః అని ఈ పురుష చేతనత్వాన్ని 'ఓం' అనే అక్షరముతో సూచిస్తారు. ప్రణవస్వరూపుడైన ఈ శాశ్వత, సనాతన, నిత్య నూతన, శాంత, చేతనత్వమునే ఋషులు "పురుష (ఓం) అన్నారు. దాని వర్ణనే పురుషసూక్తము.

అ - ఉ - మ --- (ఓం) అనేది అన్ని త్రిపుటుల కలయిక. అన్ని త్రిపుటులు కలిసిపోయి ఈ స్థితిని మాండూక్యోపనిషత్ ఈ విధంగా దర్శించింది.

"శాంతం, శివం, అద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మ"

ఈ శాంత, మంగళకరమైన, అద్వైత (ఆత్మ) స్థితి నుండే ఈ సమస్త బ్రహ్మాండమూ ఆవిర్భవిస్తుంది. ఈ ఒక్క శాశ్వత సత్యము తెలుస్తే అన్నీ తెలుస్తాయి.

## శ్రీ సూక్తము

ఈ విధమయిన (అఖండ అద్వైత) పరమ శూన్య వస్తు రహితస్థితి నుండి స్వయం ప్రకాశాత్మకమైన ప్రకృతి ఆవిర్భవిస్తుంది.

**భౌతిక జగత్తులో స్వయం ప్రకాశక అఖండ చేతనత్వము యొక్క కణము సూర్యుడు. "సూర్య ఆత్మా జగతస్తుషశ్చ" ఆ ఏకైక సూర్య చేతనత్వము వల్ల ఈ ప్రపంచమంతా నియంత్రించబడుతున్నది.**

ఈ పరమ శాంత స్థితి నుంచి ఉద్భవించిన సృష్టి యొక్క విజ్ఞానము మొత్తము శ్రీ సూక్తములోని 15 ఋక్కులలో దర్శించ బడినది. ఈ విధమయిన సృష్టి నిర్మాణాన్ని శ్రీవిద్య అంటారు.

**శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం**
**న చే దేవం దేవో న ఖలు కుశలః స్పన్దితు మపి**
**అతస్త్వా మారాధ్యాం హరిహర విరించ్యాదిభి రపి**
**ప్రణంతుం స్తోతుం వా కథ మకృతపుణ్యః ప్రభవతి**

**(ఆదిశంకరుల సౌందర్యలహరి)**

సృష్టిలోని అన్ని సృజనాత్మక శక్తులను అనగా స్త్రీ దేవీ శక్తులను ఈ సూక్తముతో పూజిస్తారు. ఈ విధమైన జ్ఞానము వ్యక్తిని సృష్టి నిర్మాణ కర్త్రి, సమస్త దేవతామూర్తి స్వరూపిణి యోగమాయ అయిన జగజ్జనని శ్రీ మహా యోగేశ్వరీదేవి వైపుకు నడిపిస్తుంది.

- ఈ కారణం చేతనే సూర్యుడు - సూర్యనారాయణుడు (పురుష దేవతగా) అర్చించ బడుతున్నాడు.
- ఆయన శక్తి అయిన కిరణములను గాయత్రిగా (స్త్రీ మూర్తిగా) ఉపాసించటం జరుగుతున్నది.

హిరణ్య వర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజాం ।
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ ॥

స్వయం ప్రకాశాత్మకమయిన సూర్య కిరణములు (హిరణ్య వర్ణాం) 16 కళలు గల్గిన మనోధర్మముగా (చంద్రాం) రూపాంతరం చెందుటను పై ఋక్కు చెబుతుంది. ప్రకృతిలో ప్రతిఫలించిన ఆ సూర్య కిరణాలు గర్భధారణ కల్గించి తదుపరి జాతవేదునిగా మారి (అగ్ని), వ్యక్తి చేతనత్వములో ప్రత్యేక లక్షణములు (లక్ష్మి)గా మారతాయి.

పురుషసూక్త, శ్రీసూక్త ఋక్కుల ఉచ్చారణ చేతనత్వ నిర్మాణము చేస్తుంది. దానికి సంబంధించిన పుస్తకములు చదువుచూ మననము చేసుకుంటే సాధకుడు రెండు స్థితుల మీద పరిపూర్ణ నియంత్రణ సాధించగలుగుతాడు.





## ఒకే ధర్మము - ఒకే ప్రపంచము - ఒకే భాష

శ్రీనివాసవిద్యలో సాధకుడు పురుష సూక్తము ద్వారా సర్వత్రా వ్యాపించివున్న ఆ అద్వైత స్థితికి సంబంధించిన, ఆత్మ స్థితికి సంబంధించిన అనుభూతి పొందగల్గుతాడు.

**ఆ పరమ శాంత, నిష్క్రియ స్థితినుంచి - పురుష చేతనత్వము లేక ఆత్మ చేతనత్వము లేక ఏకైక అఖండ గురుసత్తా యొక్క అనంత సక్రియతకు. ప్రకృతి యొక్క అభివ్యక్తికి సంబంధించిన వైభవాన్ని వుపయోగించుకొనుట శ్రీ సూక్తము ద్వారా నేర్చుకుంటాడు.**

పురుషుని యొక్క అభివ్యక్తే - కాలము మరియు ఆకాశము (టైము అండ్ స్పేస్) గా ప్రకృతిలో రూపొందుతుంది.

శ్రీనివాసవిద్య ఈ విధముగా ఒకే చేతనత్వము నుంచి ఆవిర్భవించిన ప్రకృతిలోని అనేక ప్రాణుల జీవిత లక్ష్యాన్ని మరియు విధానాన్ని దర్శింప చేస్తుంది. ఈ జ్ఞానమే రాబోయేటటువంటి ఒకే ధర్మము.

ప్రతి వ్యక్తి సర్వత్రా వ్యాపించి యున్న ఆ అఖండ చేతనత్వములో స్థాపించబడి ఉన్నాడు. అదే పురుష చేతనత్వము. ఆ పురుష చేతనత్వములో నుంచి సర్వత్రా వ్యాపించివున్న ఆ అద్వైతస్థితి నుంచి వ్యక్తి యొక్క శరీరము (మిగిలిన 6 శరీరాలు) క్రమ క్రమంగా నిర్మించబడతాయి (సువర్ణ రజతస్రజాం). ఆ పరిపూర్ణమైనటువంటి మానవ శరీరమే తనదైన విశిష్ట లక్షణాలు కలిగి వుంటుంది (లక్ష్మీం).

ఈవిధముగా శ్రీనివాస విద్యోపాసకుడు సకల చరాచర ప్రపంచము ఒకే అఖండ చేతనత్వం లోనుంచి ఆవిర్భవించింది అని గమనిస్తాడు. అంతే గాక ప్రపంచంలోని అనేక రూపాలను చేతనత్వము తనదైన విశిష్ట లక్ష్యము కొరకు మలుచుకుంటున్నది అని, క్రమంగా అన్నీ పరిపూర్ణత చెందుతాయని కూడా తెలుసుకుంటాడు.

ఈ జ్ఞానముచేత అతను పరిపూర్ణ అవగాహనతో ప్రకృతి యొక్క పరిణామక్రమంలో తన భాగస్వామ్యాన్ని అర్థం చేసుకుని ప్రతీ ఘనీభవించిన చేతనత్వము యొక్క పాత్ర ఈ జగన్నాటకంగా తెలుసుకోగలుగుతాడు. పైన చెప్పిన విషయాలను బాగా మననం చేసుకోవాలి. తద్వారా శ్రీనివాసవిద్యా సాధకుడు ఏ విధమైన జాతి, మత, లింగ భేదములు లేకుండా ఒక విశ్వ నాగరికుడిగా జీవించగల్గుతాడు. అదే యిపుడు తిరుపతిలోగాని, సిద్ధపురుషుల సమాధివద్దగాని మనం గమనించవచ్చు.

**జాతి, మత, కుల, లింగ, వయో బేధాలు లేకుండా అందరు అద్భుతమైన సామరస్యంతో వారి గురువు మీద భక్తితో ఒక చోటికి చేరుతున్నారు. క్రమక్రమంగా ఈ గురుభక్తి వలన ప్రపంచ పరిణామక్రమంలో ప్రతి వ్యక్తి తన పాత్రను అర్థం చేసుకుంటే "ఒకే ధర్మం, ఒకే విశ్వం (ప్రపంచం) తద్వారా ఒకే భాష" సహజంగానే ఏర్పడతాయి.**

జగద్గురువు యొక్క అనుగ్రహము, ఆశీస్సులు పాఠకుడా ! నీ మీద ప్రసరించుగాక ॥

## ఉపాసనా విధానము

- ✧ శ్రీనివాసవిద్య ఏ శుక్లపక్ష పంచమినాడయినా మొదలుపెట్టవచ్చును.
- ✧ ఈ సాధన 40 రోజులు పాటు చేయాలి.
- ✧ పూర్ణాహుతి తరవాత వచ్చే పూర్ణిమనాడు చేయాలి.
- ✧ ఈ సాధన ప్రశాంత వాతావరణములో, గోమాత సమక్షంలో చేయాలి.

### ఉదయం ఉపాసనా విధానము

- ★ ఈ శ్రీనివాసవిద్యను (పురుషసూక్త, శ్రీసూక్తముల అల్లిక చేసి గానము చేయుట) సూర్యోదయానికి పూర్వమే 16 సార్లు పారాయణ పూర్తిచేయవలెను. లేదా కనీసం వుదయం 9 గంటలు లోపు పూర్తిచేయవలెను.
  - **శ్రీనివాసవిద్య, 16 ఆవృత్తులను పూర్తిచేయు వరకు సాధకుడు పూర్తి మౌనాన్ని పాటించవలెను. పారాయణ తప్ప మరి ఏ ఇతర మాట మాట్లాడరాదు.**
  - **ఋక్‌లను (మంత్రములను) బిగ్గరగా ఉచ్చారణ చేయాలి.**
- ★ పారాయణ అనంతరం శ్రీసూక్తముతో షోడశోపచార పూజ చేయాలి.
- ★ షోడశోపచార పూజ అనంతరం లక్ష్మీ సహస్రనామ పారాయణ చేయాలి.
- ★ లక్ష్మీ సహస్రనామ పారాయణ అనంతరం 108 ఆహుతులతో గాయత్రీ యజ్ఞం చేయాలి. యజ్ఞ విధివిధానమునకై పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యులచే ఇవ్వబడిన గాయత్రీ యజ్ఞవిధానాన్ని ఉపయోగించుకోవాలి.
- ★ యజ్ఞములో గాయత్రీ మంత్ర ఆహుతులు తరవాత శ్రీనివాసవిద్య విశేష ఆహుతులు శుక్ల పక్షమున చేయు శ్రీనివాసవిద్య ఋక్‌లతో సమర్పించవలెను.
- ★ పూర్ణాహుతి అయిన పిమ్మట భోజనానికి ముందు నారాయణ కవచం (శ్రీమత్ భాగవతములో ఇవ్వబడినది) పారాయణ చేయాలి.

### సాయంత్రం ఉపాసనా విధానము

- పురుషసూక్తముతో షోడశోపచార పూజ చేయాలి.
- షోడశోపచార పూజ అనంతరం దత్తాత్రేయ సహస్రనామ పారాయణ చేయాలి.
- దత్తాత్రేయ సహస్రనామ పారాయణ అనంతరం సూర్యాస్తమయమునకు ముందే గాయత్రీ యజ్ఞము 108 ఆహుతులతో చేయాలి.





- యజ్ఞములో గాయత్రీ మంత్ర ఆహుతులు తరవాత శ్రీనివాసవిద్య విశేష ఆహుతులు కృష్ణ పక్షమున చేయు శ్రీనివాసవిద్య ఋక్‌లతో సమర్పించవలెను.
- సాయంత్రం పూర్ణాహుతి అయిన పిమ్మట సాధకుడు 2 గ్లాసుల బిల్వఫల రసమును (500 మి.లీ.) మాత్రమే ఆహారంగా స్వీకరించాలి. మరి యే ఇతర ఆహారం తీసుకోరాదు.
- రాత్రి నిద్రపోయే ముందు నారాయణ కవచ పారాయణ చేయాలి.

### ఉదయము, సాయంత్రము శ్రీనివాసవిద్య విశేష ఆహుతులకు సంబంధించిన గమనిక:

- ఉదయము, సాయంత్రము వేళలలో సమర్పించే శ్రీనివాసవిద్య విశేష ఆహుతులు బిల్వదళములతో సమర్పించవలెను.
- ఆహుతులిచ్చే బిల్వ దళములు మూడు రేకులు కలిగినవై వుండాలి. దళములో వున్న మూడు రేకులు ఏమాత్రం విరిగి ఉండకూడదు.
- దళములను శుభ్రముగా కడిగి పరిశుభ్రంగా ఉన్న ప్రదేశంలో ఉంచుకోవాలి.
- ఈ విధంగా ఉదయానికి 15 దళములు, సాయంత్రానికి 15 దళములను సమకూర్చుకోవాలి.

**విశేష ఆహుతులను అగ్నికి సమర్పించేటప్పుడు**

| | |
|---|---|
| మొదటి 5 ఆహుతులు: | **బిల్వదళములను ఆవు పాలలో ముంచి వేయాలి.** |
| తర్వాత ఇచ్చే 5 ఆహుతులు: | **బిల్వదళములను ఆవు నేతిలో ముంచి వేయాలి** |
| చివరనిచ్చే 5 ఆహుతులు : | **బిల్వదళములు తేనెలో ముంచి వేయాలి.** |

శ్రీనివాసవిద్య విశేష ఆహుతులకు ఒక పురుషసూక్త మంత్రము, ఒక శ్రీసూక్త మంత్రము అల్లికచేసి ఉచ్చరించిన తర్వాత,

"ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవి సహిత ఏకైక అఖండ గురుసత్తాయై నమః స్వాహా॥
ఇదం శ్రీనివాసాయ ఇదం నమమ

అంటూ పరిపూర్ణమైన భక్తి శ్రద్ధలతో, భావమును ఏ మాత్రమూ చెదరనీయకుండా 'స్వాహా' అన్నప్పుడు బిల్వ దళములను అగ్ని దేవునకు సమర్పించుకోవాలి.

## శుక్లపక్షమున చేయు శ్రీనివాసవిద్య

శుక్ల పక్షమున మొదట శ్రీసూక్తంలోని మొదటి ఋక్, తర్వాత పురుషసూక్తంలోని మొదటి ఋక్ చదవాలి. అటుపైన శ్రీసూక్తంలోని 2 వ ఋక్, పురుషసూక్తంలోని 2వ ఋక్‌ను ఈవిధముగా అల్లికచేసి గానము చేయాలి.

1. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ: ఓం హిరణ్యవర్ణాం హరిణీం
సువర్ణ రజతస్రజామ్।
చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీం
జాతవేదో మమావహ ॥

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు. సూ. ఓం సహస్రశీర్షా పురుషః
సహస్రాక్షస్సహస్రపాత్।
స భూమిం విశ్వతో వృత్వా
అత్యతిష్ఠ ద్దశాంగులమ్॥

2. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం తామ్మ ఆవహ జాతవేదో
లక్ష్మీ మనపగామినీమ్।
యస్యాం హిరణ్యం విన్దేయం
గామశ్వమ్ పురుషానహమ్ ॥

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం పురుష ఏవేదగ్ం సర్వం
య ద్భూతం యచ్చ భవ్యం।
ఉతామృతత్వ స్యేశానః
య దన్నే నాతిరోహతి ॥

3. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం అశ్వపూర్వాం రథమధ్యాం
హస్తినాద ప్రబోధినీమ్।
శ్రియన్దేవీ ముపహ్వయే
శ్రీర్మా దేవీ ర్జుషతామ్ ॥

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం ఏతావానస్య మహిమా
అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః।
పాదో అస్య విశ్వాభూతాని
త్రిపాదస్యామృతం దివి ॥

4. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం కాంసోస్మితాం హిరణ్యప్రాకారామ్
ఆర్ద్రామ్ జ్వలన్తీం తృప్తామ్ తర్పయన్తీమ్।
పద్మేస్థితాం పద్మవర్ణాం
తామిహోపహ్వయే శ్రియమ్ ॥

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః
పాదోస్యేహా భవాత్పునః।
తతో విష్వ్న్ క్రామత్
సాశనానశనే అభి ॥

5. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం చన్ద్రాం ప్రభాసాం యశసా జ్వలన్తీం
శ్రియం లోకే దేవ జుష్టా ముదారామ్
తామ్ పద్మినీం ఈం శరణ మహం ప్రపద్యే
అలక్ష్మీ ర్మే నశ్యతాం త్వాం వృణే ॥

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం తస్మాద్విరాడజాయత
విరాజో అధిపూరుషః
సజాతో అత్యరిచ్యత
పశ్చాద్భూమి మథోపురః







6. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం ఆదిత్యవర్ణే తపసో஽ధిజాతో
వనస్పతి స్తవ వృక్షోథబిల్వః
తస్యఫలాని తపసానుదన్తు
మాయాన్తరాయాశ్చ బాహ్య అలక్ష్మీః

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం యత్పురుషేణహవిషా
దేవాయజ్ఞమతన్వత
వసన్తో అస్యాసీ దాజ్యం
గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః

7. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం ఉపైతు మాం దేవసఖః
కీర్తిశ్చ మణినా సహ।
ప్రాదుర్భూతోస్మి రాష్ట్రేస్మిన్
కీర్తిమృద్ధిం దదాతు మే ॥

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం సప్తాస్యాసన్ పరిధయః
త్రిస్సప్త సమిధః కృతాః
దేవా యద్యజ్ఞం తన్వానాః
అబధ్నన్ పురుషం పశుం

8. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం క్షుత్పిపాసా మలాం
జ్యేష్టా మలక్ష్మీర్నాశయామ్యహమ్
అభూతి మసమృద్ధిఞ్చ
సర్వాన్నిర్ణుదమే గృహాత్

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం తం యజ్ఞం బర్హిషిప్రౌక్షన్
పురుషం జాత మగ్రతః
తేన దేవా అయజన్త
సాధ్యా ఋషయశ్చయే

9. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం గంధద్వారాం దురాధర్షాం
నిత్యపుష్టాం కరీషిణీమ్।
ఈశ్వరీగ్ం సర్వ భూతానాం
తామిహోపహ్వయే శ్రియమ్ ॥

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః ॥

పు.సూ. ఓం తస్మాద్యజ్ఞాత్సర్వహుతః
సమ్భృతం పృషదాజ్యం
పశూగ్‌స్తాగ్‌శ్చక్రే వాయవ్యాన్
ఆరణ్యాన్ గ్రామ్యాశ్చయే।

10. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం మనసః కామమాకూతిం
వాచః సత్యమశీమహి।
పశూనాగ్ం రూపమన్నస్య
మయి శ్రీశ్శ్రయతాం యశః ॥

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం తస్మాద్యజ్ఞాత్సర్వహుతః
ఋచ స్సామాని జజ్ఞిరే।
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్
యజుస్తస్మాదజాయత ॥

11. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం కర్దమేన ప్రజాభూతా
మయి సమ్భవ కర్దమ
శ్రియం వాసయ మే కులే
మాతరమ్ పద్మ మాలినీమ్

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

ఓం తస్మా దశ్వా అజాయన్త
యేకేచో భయా దతః
గావో హ జజ్ఞిరే తస్మాత్
తస్మా జ్జాతా అజావయః

12. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం అప స్సృజంతు స్నిగ్ధాని
చిక్లీత వస మే గృహే।
నిచ దేవీం మాతరగ్ం శ్రియం
వాసయ మే కులే॥

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం యత్పురుషం వ్యదధుః
కతిధా వ్యకల్పయన్
ముఖం కిమస్య కౌబాహూ
కావూరూపాదావుచ్యేతే

13. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిమ్
పింగళాం పద్మ మాలినీమ్।
చన్ద్రాం హిరణ్యయీం లక్ష్మీమ్
జాతవేదో మమావహ॥

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం బ్రాహ్మణోస్య ముఖమాసీత్
బాహూరాజన్యః కృతః
ఊరూతదస్య యద్వైశ్యః
పద్భ్యాగ్ం శూద్రో అజాయత

14. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఆర్ద్రాం యః కరిణీం యష్టిం
సువర్ణాం హేమమాలినీమ్।
సూర్యాం హిరణ్మయీం
లక్ష్మీం జాతవేదో మమావహ॥

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం చంద్రమా మనసో జాతః
చక్షోస్సూర్యో అజాయత
ముఖాదింద్రశ్చాగ్నిశ్చ
ప్రాణాద్వాయురజాయత

15. ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ. ఓం తాం మ ఆవహ జాతవేదో
లక్ష్మీ మనపగామినీమ్।
యస్యాం హిరణ్యం ప్రభూతమ్
గావోదాస్యోశ్వాన్ విన్దేయం పురుషానహమ్

ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు.సూ. ఓం నాభ్యా ఆసీదన్తరిక్షం
శీర్ష్ణోద్యౌస్సమవర్తత
పద్భ్యాం భూమిర్దిశశ్శ్రోత్రాత్
తథాలోకాగ్ం అకల్పయన్

## కృష్ణ పక్షమున చేయు శ్రీనివాస విద్య

మొదట పురుష సూక్తములోని మొదటి మంత్రమును, తర్వాత శ్రీసూక్తములోని మొదటి సూక్తమును, తర్వాత పురుష సూక్తములోని 2వ మంత్రమును, తరువాత శ్రీసూక్తములోని 2వ మంత్రమును అల్లికగా చేసికొని గానము చేయాలి. ఉదాహరణకు:

1. ఓం ఏకైక అఖండ గురుసత్తాయై నమః

పు. సూ. ఓం సహస్రశీర్షా పురుషః
సహస్రాక్షస్సహస్రపాత్।
స భూమిం విశ్వతో వృత్వా
అత్యతిష్ఠ ద్దశాంగులమ్॥

ఓం జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవ్యైనమః

శ్రీ.సూ: ఓం హిరణ్యవర్ణాం హరిణీం
సువర్ణ రజతస్రజామ్।
చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీం
జాతవేదో మమావహ॥





ఇప్పటికే శ్రీనివాసవిద్య సాధనను పూర్తి చేసిన సాధకులు తాము అద్భుతమైన ఫలితాలను పొందినట్లు తెలియజేస్తున్నారు. కావున ఈ శ్రీనివాసవిద్య సాధనలో పాలుపంచుకున్న సాధకులు తాము పొందిన ఫలితాలను వ్రాతపూర్వకముగా పత్రికకు తెలియజేసి ఇతర పాఠకులతో పంచుకొనవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము.


# WE DECLARE

English Monthly

Subscription: yearly - Rs. 120.00

For Membership / Complimentary Copy / Details, write to:
Mrs. M. Vijaya Viswanadh, Sri. V.H. Sethu Prasad,
Srinilayam, Plot No.1, Andhra Bank Colony, Dilsukh Nagar,
Hyderabad - 500 036. Ph. No. 4065[illegible]



## మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి
## ఆడియో కేసెట్స్ లైబ్రరీ మరియు సేల్స్

ఆడియో కేసెట్స్ లైబ్రరీ

లైబ్రరీ డిపాజిట్ రు. 100.00 చెల్లించి ఈ దిగువ అడ్రసు నుండి కేసెట్స్ పొందవచ్చును.

Mr. K. Srinivas (Rahul) &
Smt. B. Arunasree,
Srinilayam, Plot No.1, Andhra
Bank Colony, Dilsukh Nagar,
Hyderabad - 500 036, A.P.

కేసెట్ వెల: రు. 25.00 (పోస్టేజ్ అదనం)

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు గతంలో వివిధ ఆధ్యాత్మిక విషయాలపై ఇచ్చిన సుమారు 1000 ఉపన్యాసాలే కాకుండా 7.4.2000 నుండి 9.6.2000 వరకు హైదరాబాద్‌లో సోలార్ సిష్టమ్, సూర్యకిరణ విజ్ఞానము, మానవజాతి తీసుకోవలసిన 5 దీక్షలు, సావిత్రి, రామాయణం, సీక్రెట్ డాక్ట్రిన్, జ్వాలాకూల్ మహర్షి రచనలు మొదలైన అనేక విషయాలపై ఉపన్యసించారు. ఈ కేసెట్స్ కొరకు ప్రక్కనున్న అడ్రసును సంప్రదించగలరు.

కేసెట్స్ వి.పి.పి. ద్వారా పంపించబడతాయి. వి.పి.పి. చార్జెస్ సుమారు రు. 30.00లు అదనంగా అవుతాయి.



రచయిత తిరుపతిలో పొందిన అనుభూతి ఫలితమే ఈ (శ్రీనివాస విద్య) పుస్తక ఆవిర్భావము.

"సాధకుడు గురువు యొక్క ఏకైక అఖండ చేతనత్వాన్ని, విభిన్న శక్తుల రూపంలో ప్రకటితమైన యోగమాయాశక్తిని జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీ దేవిగా అవగాహన చేసికొని వారి చేతనత్వములో మార్పు తెచ్చుకొన్నట్లయితే నేను (రచయిత - శ్రీరామకృష్ణ) జగద్గురు ప్రణాళికలో కొంత భాగాన్ని అందించినందుకు సంతృప్తిని, ఆనందాన్ని పొందుతాను."

డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ
M.Sc., Ph.D.

Printed Matter - Book Post

To

From:
Swarnayugamu,
Srinilayam, Plot No.1, Andhra Bank Colony,
Dilsukh Nagar, Hyderabad - 500 036

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 జులై 2000 సంచిక - 1

రూ. 10/-

## భారతీయ యువతకు ఒక పిలుపు!

# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి

# THE PSYCHOLOGY OF RICHNESS





ఈ సంచికలో పాఠకులకు తెలియజేస్తున్న విషయాలు, 1999, మే నెల 11 - 17 తారీఖులలో జరిగిన యూత్ మెంబర్స్ కేంప్‌లో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఈనాటి యువతకు కోటీశ్వరులు కావాలనే లక్ష్యాన్ని ప్రబోధిస్తూ, అందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తూ "ఐశ్వర్యము యొక్క మానసికస్థితి" అనే అంశంపై ఇచ్చిన ఉపన్యాసాలలోనిది.

ఈ కేంప్ నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించిన శ్రీమతి భువనగారికి (ఒంగోలు), కేంప్‌లో పాల్గొన్న సభ్యులకు మరియు కేంప్ నిర్వహణకు తమ నివాసాన్ని ఇచ్చిన సప్తరశ్మి అంతర్జాతీయ వేదపీఠము, గుంటూరు సంస్థకు కన్వీనర్‌గారైన శ్రీ ఎమ్. ఎస్. కె. నారాయణరావుగారికి స్వర్ణయుగము పత్రిక మరియు పాఠకుల తరపున శుభాభినందనలు.

### స్వర్ణయుగము

విడి ప్రతి: రూ. 10.00
సంవత్సర చందా: రూ. 120.00

చందా పంపించవలసిన చిరునామా:


పి. సీతారాముడు,
ఇంద్రా కంప్యూటర్స్,
శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 002,
ప.గో. జిల్లా.
ఫోన్: 35911 (రెసిడెన్స్)


### శుభాకాంక్షలు

నూతన జీవితంలోకి అడుగుపెట్టిన శ్రీమతి, శ్రీ కొల్నాటి గౌరి సూరిబాబు దంపతులకు శుభాకాంక్షలు.

శ్రీమతి గౌరిగారి మాతా పితరులైన శ్రీ పలిమిశెట్టి రత్నాన్ని, రమేష్ (విజయవాడ) దంపతుల వలెనే ఈ యువజంట కూడా జీవితంలో ఒక ఉన్నతస్థితికి చేరుకుని, తద్వారా దేశము యొక్క మానవసమాజము యొక్క అభ్యున్నతికి దోహదపడాలని కోరుకుంటూ, అందుకు అవసరమైన అనుగ్రహాన్ని గురువులు ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

ఎడిటర్


Printed, Published and Owned by P. Sita Ramudu and Printed at Bhavan Offset Printers, Vijayawada and Published at 50, Venugopal Nagar, Guntur - 4, A.P.
Editor: P. SITA RAMUDU

Administrative Office:
SWARNAYUGAMU,
Indra Computers, Sriram Chits Complex,
Near: Nataraj Theatre, Bhimavaram - 534 002,
W.G. Dt. Ph. 35911 (R).


# స్వర్ణయుగము

భూమిపై స్వర్గావతరణ!
వేద సంస్కృతి పునర్జాగరణ!!
శాంతి, సుఖము, సంపద అందరికీ!!!


సంపుటి - 1 జులై 2000 సంచిక - 1




## ఐశ్వర్యము యొక్క మానసిక స్థితి

ఈనాటి సగటు మానవుడి యొక్క ప్రయత్నాలు, కార్యకలాపాలు డబ్బు సంపాదించటానికి, తద్వారా సుఖాన్ని పొందే దిశలో సాగుతున్నాయి. కాని మానవ సమాజం, ముఖ్యంగా భారతీయ సమాజం సుసంపన్నతకి దరిదాపులలో కూడా కనిపించటం లేదు.

ఒకప్పుడు అఖండ భారతదేశంలో నివసించే 33 కోట్ల భారతీయులు స్వర్గతుల్య భోగభాగ్యాలతో తులతూగుతూ తమ అనంత ఐశ్వర్యానికి గుర్తుగా శ్రీ లేక శ్రీమతి అనే విశేషణాన్ని తమ పేర్ల ముందు ఉంచుకునేవారు. కాలక్రమేణా శ్రీ, శ్రీమతి అనే విశేషణాలు మన పేర్ల ముందు ఎందుకు తగిలించు కుంటున్నామో అర్థంకాని స్థితికి చేరుకున్నాం.

డబ్బు సంపాదించటమే మానవజీవిత పరమావధిగా కలిగినప్పటికీ ఫలితాలు నిరాశాజనకంగా ఉండటానికి కారణం డబ్బు సంపాదించటానికి తగిన మానసికస్థితి మనుష్యులలో లేకపోవటమేనని డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు చెప్తూవుంటారు. అఖండ ఐశ్వర్యాన్ని పొందటానికి తగిన మానసికస్థితి గురించి విశ్లేషణ చేస్తూ మాష్టారు ఇచ్చిన మొత్తము 8 ఉపన్యాసాలలోని మొదటి ఉపన్యాసం తాలూకు కొన్ని విషయాలు ఈ సంచికలో పాఠకులకు అందించబడుతున్నాయి.

చివరిగా, జూన్ నెలలో శ్రీనివాసవిద్యని సాధకులకి అందించిన కార్యక్రమంలో నేను కూడా పాల్గొనగలిగే అవకాశం లభించటం వలన, తిరిగి భీమవరం నుండి పత్రిక ద్వారా మిమ్మల్ని కలుసుకునే భాగ్యం లభించినదని తెలియజేస్తూ,

సీతారాముడు.

యూనివర్సిటీ ఫస్ట్, క్లాస్ ఫస్ట్ వచ్చే వాళ్ళకు ఎంత టైమ్ ఉందో, ఫెయిలయ్యే వాళ్ళకి కూడా ఇరవై నాలుగు గంటలే టైమ్ ఉంది. మరి ఫస్ట్ వచ్చే వాళ్ళకి, ఫెయిలయిన వాళ్ళకి తేడా ఏమిటి?

**కాలాన్ని ఉపయోగించుకోవటం.**

# అష్టైశ్వర్యాలను ప్రసాదించే ఎనిమిది లక్షణాలు

## ఎంచుకోవలసిన లక్ష్యము

మీ జీవితంలో మీ మొదటి లక్ష్యం ఏమవ్వాలి అంటే,

మీరు ఇతరుల మీద ఆధారపడకుండా,
గవర్నమెంటు మీద ఆధారపడకుండా,
కుటుంబసభ్యుల మీద ఆధారపడకుండా

మీరు కొన్ని వందల మందికి ఆధారం ఇవ్వగలిగేటటువంటి స్థితికి ఎదగాలి,

అది మొట్టమొదట మీరు
పెట్టుకోవలసినటువంటి లక్ష్యము.

## తెచ్చుకోవలసిన మానసికస్థితి

రిచ్‌నెస అనేది రావాలంటే మొట్టమొదట మీకు ఇవ్వటం అలవాటవ్వాలి. ఆ ఇచ్చేది మీది అయివుండాలి. మీది అని చెప్పుకోవడానికి మీ దగ్గర ఉన్న శ్రమ, సమయాన్నే పెట్టుబడిగా పెట్టుకోండి. రాత్రి పగలు కష్టపడండి.

రాత్రి, పగలు ఎందుకు కష్టపడలేము అనేటటువంటి మానసికస్థితి మీకు రావాలి. అది వస్తే మిమ్మల్ని రిచ్ పీపుల్‌గా మార్చడానికి ఏర్పడే పరిస్థితుల్ని ప్రపంచంలో ఎవడూ ఆపలేడు.

It is a psychological state.

## ఎక్కవలసిన ఐదు మెట్లు

మనకున్నటువంటి వనరులు ఫండమెంటల్‌గా ఐదు ఉన్నాయి. ఐదే, ఆరోది లేదు. ఐదు జ్ఞానేంద్రియాలు ఉన్నాయి, ఐదు కర్మేంద్రియాలు ఉన్నాయి. వీటిని దాటి మీరు వెళ్ళలేరు. మనం పొందే జ్ఞానం మొత్తం ఈ ఐదింటి మీదే ఆధారపడి వుంటుంది.

ఈ టెక్నిక్ నేర్చుకోవటాన్నే మన వాళ్ళు పూజావిధానంగా చెప్పారు. ఆ డెప్త్ అర్థమయితే అప్పుడది పూజా విధానం అవదది,

That becomes a practical.

## దారి చూపించే ఆదర్శము

ఎప్పుడవుతే నువ్వు ఎదగాలని
అనుకుంటున్నావో ఎవడో ఒకడిని మౌల్డ్
చేసుకుని మీరు ఎదగాలి. మీ అంతట మీరు
ఎదగలేరు, అసంభవం అది.

మీరొక ఆదర్శ వ్యక్తిని ఎన్నుకుని, వాళ్ళని అనుకరించి, ఆ స్థితికి వెళ్ళిపోయాక మీ టైమ్ టేబుల్ ఎలా ఉంటుందో ఊహించి వ్రాసుకోండి. ఇప్పుడు మీరున్న స్థితిలో కాదు.

మీరు ఆ స్థితికి వెళ్ళాక How you are going to live a day? ఆ టైమ్‌టేబుల్ వేసుకోండి.



వ్యవస్థ ఆర్గనైజేషన్.
మీ జీవితాన్ని ఆర్గనైజ్ చేసుకోండి,
మీ కాలాన్ని ఆర్గనైజ్ చేసుకోండి.

## చూపించవలసిన కృతజ్ఞత

మనం అన్నీ నేర్చుకోవటానికి ప్రయత్నిస్తాం తప్ప కృతజ్ఞతను నేర్చుకోము. కాని అది మెయిను. అది లేకుండా మిగతా ఏ దైవీగుణం గూడా పనిచేయదు.

మనం అనేక చోట్ల ఎదగక పోవడానికి కారణం ఈ కృతజ్ఞతారాహిత్యమే. ఎప్పుడైతే నువు కృతజ్ఞత చెప్పవో, ఆ వస్తువు నీకు పనికిరాదు. మీరు కావాలంటే చూసుకోండది. అదొక స్వీపింగ్ స్టేట్‌మెంట్!

కృతజ్ఞతలు లేవు మీకు.
దాన్ని డెవలప్ చేసుకోండి.

## సరిచేసుకోవాల్సిన డిఫాల్ట్

డిఫాల్ట్ సిస్టమ్ అంటే మనం ఇది వరకు ఒక సిస్టమ్‌కి అలవాటు పడిపోవటం వల్ల మీరు కాస్త జాగరూకతతో ఉండకపోతే మళ్ళా ఇది వరకు ఎలా ఉన్నారో అదే అవుతారు.

మరి డిఫాల్ట్ సిస్టమ్‌లో ఉన్నటువంటి ఎందుకూ పనికిరాని ఆ అలవాట్లని ఎప్పుడు మానెయ్యాలి?

ఈ క్షణం నుంచి మానెయ్యాలి మీరు.

తక్షణమే మానకపోతే ఎంత గొప్ప విషయాలు విన్నా, ఎంత గొప్ప వ్యక్తి మీకు చెప్పినా, మీరు మారరు.


డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ

## చేయవలసిన సహాయము

దేనికో దానికి బాధ్యత తీసుకోండి. ఎప్పుడు అయితే మీరు బాధ్యత తీసుకోవటం మొదలు పెడతారో, మీకు మెల్లిమెల్లిగా మనుష్యులు బాధ్యత ఇస్తారు. అలా ఒప్పుకుంటూ వెళ్ళిపోవటమే. నాకు వద్దు అనం. అప్పుడు చివరికి అంతా నా నెత్తి మీద పడుతుంది కదా!

ఎప్పుడవుతే నువ్వు నా నెత్తి మీద పడుతుంది
అనుకున్నావో రిచ్‌నెస్ కోల్పోయావు!
ఆ క్షణంలో నువ్వు బికారివయిపోయినట్టే!

## పొందవలసిన అపురూప కానుక

మీరు ఫాస్ట్‌గా జీవించగలుగుతే ఇది వరకు మిస్సయిన టైమ్‌ని మీరు ఇప్పుడు మేకప్ చేసుకోగలరు. మీ అంతట మీరు మేకప్ చేసుకోవటం ఎప్పుడూ కష్టమే.

కాని ఇప్పుడు భూమి మీద ఉన్నటువంటి పరిస్థితుల వలన అశరీరధారులైనటువంటి అనేక మంది మాస్టర్స్ ఖచ్చితంగా మీకు హెల్ప్ చేస్తారు.

ఆ విధంగా వచ్చే హెల్ప్‌నే మనం ఇన్‌ట్యూషన్
అంటాం.

ఒకే ప్రపంచము
ఒకే ధర్మము
ఒకే భాష

చేస్తోన్నటువంటి పనిని పూర్తిచేసి అప్పుడు రెండోపనికి వెళ్ళండి. అదొక మానసికస్థితి. ఆ మానసికస్థితికి ఎవరు దగ్గర ఉంటారో వాళ్ళు ఆటోమాటిగ్గా కోటీశ్వరులు అయిపోతారు.

## ఐశ్వర్యము యొక్క మానసిక స్థితి

### ఎంచుకోవలసిన లక్ష్యము



దిశారహిత జీవితంలో లక్ష్యహీనంగా ఉంటే మన జీవితాలు ఎదగవని మనకందరకూ తెలిసినదే. కాని మన జీవితానికొక లక్ష్యాన్ని ఏర్పరచుకునే ముందు మానవజీవితము మరియు మనం ఏర్పరచుకునే లక్ష్యం ఎటువంటిది అయివుండాలి అనే విషయానికి సంబంధించిన కొన్ని ప్రధానమైన విషయాలు గురించి మనం తెలుసుకోవటం వలన మన లక్ష్యం స్థిరమైనదిగా రూపుదిద్దుకుంటుంది. ఈ అంశాన్ని మాష్టారు ఇచ్చిన మొదటి ఉపన్యాసం నుండి ప్రశ్నోత్తరాల రూపంలో క్లుప్తంగా అవగాహన చేసుకుందాం.

- ఏ ప్రశ్నకి మన వద్ద సమాధానం లేకపోవటం వలన మన జీవితాలు సమస్యలమయం అయిపోతున్నాయి?
- ఈనాడున్న పరిస్థితులు, బాధలు నుండి తప్పించుకోగలమా?
- మనం చేస్తున్నటువంటి పరమ మూర్ఖత్వం ఏమిటి?
- ఏది ఆనందం కాదో అది ఆనందం ఇస్తుంది అనే భ్రమలో ఉన్నామా?
- నిర్ణయించుకునే లక్ష్యం ఎటువంటిది అయివుండాలి?
- సమాజాన్ని ఉద్ధరించాలి అనే లక్ష్యం కరెక్ట్‌కాదు. ఎందువల్ల?
- యోగసాధన కూడా యూత్ లక్ష్యం కాకూడదు. ఎందువల్ల?
- కోటీశ్వరులు అవ్వాలనే లక్ష్యం ఏర్పరచుకోవటంలోని ఆవశ్యకత ఏమిటి?



ఒకే ప్రపంచము
ఒకే ధర్మము
ఒకే భాష

గవర్నమెంట్ ఫ్యాక్టరీస్ అన్నీ లాసెస్‌లోనే ఉంటాయి అని తెలుసు కదా మీకు. వాటినే ప్రైవేట్ ఇండస్ట్రీస్ రన్ చేస్తే ప్రాఫిట్‌లోకి వచ్చేస్తాయి. కారణం ఏమిటి?

**ఒక వ్యక్తి దానిని బాధ్యతగా తీసుకుంటాడు.**

## ఏ ప్రశ్నకి మన వద్ద సమాధానం లేకపోవటం వలన మన జీవితాలు సమస్యలమయం అయిపోతున్నాయి?

ఈ మానవజీవితం యొక్క అసలు ఉద్దేశ్యం తెలుసుకోకపోవటం వల్ల ప్రతీ కుటుంబంలోనూ సమస్యలు వస్తున్నాయి. చాలా మందికి వస్తోన్న ఆలోచనలేమిటంటే,

*మాకు జీవించాలని లేదు!*
*మేమెందుకు జీవించాలి?*
*మాకు ఉన్నటువంటి పరిస్థితులు మాకు అనుకూలంగా లేవు!*

చిన్నవాళ్ళకి, పెద్దవాళ్ళకి ఇవే ఆలోచనలు వస్తున్నాయి. తేడా ఏమిటంటే చిన్నవాళ్ళు చెప్పుకుంటారు, పెద్దవాళ్ళు చెప్పుకోరంతే. దానికి ఒకే ఒక కారణం ఏమిటి అంటే,

*అసలు మనం ఎందుకు పుట్టాం?* *ఏ లక్ష్యంతో పుట్టాం?*
*దేని కొరకు మనం జీవిస్తున్నాం?* *దేన్ని మనం సాధించాలి?*

**ఇది చాలా స్పష్టమైనటువంటి అవగాహన ఉండాలి.**

కాని ఈనాడు, ముఖ్యంగా కాలేజ్ స్టూడెంట్ వయస్సులో ఉన్నటువంటి వాళ్ళని డైరెక్టుగా ఏదైనా ఒక ప్రశ్న మనం అడుగుతే,

| | |
|---|---|
| ఎందుకు ఇదంతా చేస్తున్నారు? | జాబ్ కోసం చేస్తున్నాం. |
| జాబ్ వచ్చింతరవాత? | తింటాం, మంచిబట్టలు కట్టుకుంటాం. |
| తరవాత? | సినిమాలకెళ్తాం. |
| తరవాత? | ....... |
| తరవాత? | ...... |

**తరవాత ఏం చేస్తాం అని? అక్కడ క్వశ్చన్ మార్కు పడుతోంది.**

మీ దగ్గర ఆన్సర్ ఉందా? ఉంటే చెప్పండి. మీరు సీరియస్‌గా ఏమీ అయిపోవక్కర్లేదు.

**ఆ ప్రశ్నకి కనక జవాబు ఉంటే మనిషికి ఎప్పుడూ నిరాశ రాదు.**
**నిరాశ అసంభవం అసలు. ఎప్పుడూ రాదు నిరాశ.**

మీరు కోటీశ్వరులు అవ్వాలి అంటే మీరు మొట్టమొదట నేర్చుకోవలసినటువంటి లక్షణం బాధ్యత.

మీరు ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నారంటే అసలు బాధ్యత వద్దనేగా?

## ఈనాడున్న పరిస్థితులు, బాధలు నుండి తప్పించుకోగలమా?

ఓ విత్తనాన్ని భూమిలో నాటాం! అంతకు ముందు ఆ విత్తనం పాపం హాయిగా గాలికి ఎగురుతూ, ఆడుతూ పాడుతోంది. దాన్ని తీసుకెళ్ళి ఏం చేశాం మనం? చీకట్లో, భూమిలో బంధించి పారేశాం. బంధించిపారేసి ఊరుకున్నామా, దాని నెత్తి మీద ఇన్ని నీళ్ళుపోశాం. ఉక్కిరి బిక్కిరి అయిందది.

దాంతో ఊరుకున్నారా? ఇంకా నైట్రోజన్, అమ్మోనియా, ఫాస్ఫేటు, మీరు ఎప్పుడైనా వాటి రుచి చూస్తే, చేదుగా ఒగరుగా అసహ్యంగా ఉంటాయి. వాటిని దాని నెత్తి మీద పోసాం.

దాని తరవాత ఏం చేశాం? ఎండకి ఎండ మన్నాం. అయ్యో పాపం విత్తనం, రేపు ఇది నాకు మంచి ఫలాలు ఇస్తుంది, దాన్ని గది లోపల, ఏ.సీ. రూమ్‌లో పెడదామని ఎవడైనా అను కుంటున్నాడా? ఆ విత్తనాన్ని మనం బయట, బాహ్య ప్రపంచంలో భూమిలో నాటకుండా, ఏసీ రూమ్‌లో నాటాం అనుకోండి, ఏమొస్తుంది? కొన్నాళ్ళు తరవాత కుళ్ళు వాసనేస్తుంది. కదా!

ఎంచేత? బాహ్య ప్రపంచంలో ఉన్నటువంటి పరిస్థితులకి దానిని ఎక్స్‌పోజ్ చేయలేదు.

**మనందరి జీవితాలలో జరుగుతోన్నదదే.**
**కుటుంబవ్యవస్థ అనేటటువంటి పేరుతో బాహ్యజగత్తులో**
**ఉన్నటువంటి పరిస్థితులకి మనం ఎక్స్‌పోజ్ కావటం లేదు.**

అంటే ఎండలో తిరిగేయండి, వర్షంలో తడవమని నేను చెప్పటం లేదు. ఎక్స్‌పోజర్ లేనందు వల్ల ముఖ్యంగా ఏమవుతోంది అంటే మీరు చదువుకొని డిగ్రీలు అవీ వచ్చి, బయటకొచ్చాక ఏం చేయాలి? ఉద్యోగం చేయాలి. మళ్ళా ఏం చేస్తారు? మీరొక పరివారంలో బంధింపబడిపోతారు. మగవాళ్ళు, ఆడవాళ్ళు అనేంలేదక్కడ. ఎవరు ఏ పరివారంలో ఉంటే ఆ పరివారం యొక్క గంతలు కట్టేసుకొని మీరు,

*అసలు మీ ప్రక్కన ఏం జరుగుతోంది?*
*సమాజంలో ఏం జరుగుతోంది?*
*సృష్టిలో ఏం జరుగుతోంది?*

అనేటటువంటి ప్రశ్నలకి మనం ఆలోచించాల్సినటువంటి బాధ్యత కూడా మనకి ఉంది అనేటటువంటిది మర్చిపోయాం. ఈ పాయింట్ అర్థమవుతోందా మీకు.

**మొట్టమొదట ఎక్కడ తప్పు జరిగిందో తెలుస్తే, ఆ తప్పుని సవరించుకోవడం చాలా సులభం.**



ఆహారం ద్వారా ఖచ్చితంగా మన మనస్సుల్ని మార్చేయవచ్చు

**దేవాలయాలలోని ప్రసాద వితరణ అనేది ఆహారము - మనస్సు యొక్క ఈ సైంటిఫిక్ యాస్పెక్ట్‌ని ఉపయోగించుకునేజరుగుతోంది.**

*తప్పు ఎక్కడ జరిగింది అంటే,*

ప్రపంచంలో మనం ఉద్భవించాం. ప్రపంచం ఎంత విశాలమైనది? అణోరణీయాం మహతో మహీయాన్. అతి సూక్ష్మమైనటువంటి పరమాణువు నుంచి అతి విశాలమైనటువంటి గెలాక్సీస్ వరకూ మన సృష్టే. ఇదంతా మనం అలవాటు చేసుకోవాలి. దానిలో మనము కూడా ఒక భాగము.

**అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్.**

అంచేత ఈ సృష్టి మొత్తం నువు లేకపోతే ఆగిపోతుంది. అది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మనిషి యొక్క ఉనికే కాదు, ప్రతీ ప్రాణిది, ఆఖరికి ఒక్క హైడ్రోజన్ పరమాణువు లేదనుకోండి, ఒకే ఒక్క హైడ్రోజన్ పరమాణువును మీరు సృష్టిలోంచి తీసేయండి, సృష్టి ఉండదు.


*అంచేత సృష్టిలోంచి ఒక హైడ్రోజన్ పరమాణువును కూడా నువ్వు తీసివేయలేవు.*

ఎలా నేనంత ఖచ్చితంగా చెప్పగలుగుతున్నాను? ఆ నియమం ఏమిటి? సైన్సు స్టూడెంట్సు కొంచెం ఆలోచించండి. హైడ్రోజన్ పరమాణువును నువు సృష్టిలోంచి తీసివేయలేవు.

పదార్థం, Matter can neither be created, nor be destroyed (పదార్థాన్ని సృష్టించలేము, నశింప చేయలేము). కదా! ఫండమెంటల్‌గా ఇది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి, Matter can neither be created, nor be destroyed.

అంచేత ఎవడో ఆత్మ ఒక్కటే అజరము, అవ్యయము, అవినాశి అని మన బుర్రల్లోకి ఎక్కించేశాడు, ఆత్మ ఒక్కటే అని ఎవడు చెప్పాడు? హైడ్రోజన్ కూడా అవ్యయము, అవినాశి, అజామరమే. ఏమవుతుంది? రూపం మారుతుంది. దాని రూపం మారుతుంది.

*అంచేత నువ్వు నేను చెప్తున్నాను,*
*ఈ పుట్టుక, ఈ పరిస్థితులు నాకు అక్కర్లేదు అంటే*
*ఇంకొక రూపంలో ఆ బాధలొస్తాయి.*
*బాధల్నుంచి నువ్వేం తప్పించుకోలేవు.*




విత్తనం ఈ పోలంలో నేను ఉండకూడదు, నేను ప్రక్కవాడి పొలంలోకెళ్తానని అనుకుంటుంది అనుకో, ప్రక్కవాడి పొలంలోకెళ్తే అక్కడా అదే పరిస్థితి.

*అర్థమయిందా చెప్పిన్న ఉదాహరణ దేనికి చెప్పున్నానో?*

అంచేత పారిపోవడం అనేటటువంటి లక్షణాన్ని మనం మానుకోవాలి.

జీవితంలో ఉన్నతస్థితికి ఎదగటానికి అవసరమైన అనేక విధానాలను దేవాలయాల ద్వారా మన పూర్వీకులు అందించారు. అందుకే ఆల్ లిచ్ ఫుల్ఫుల్ గో టూ ఎ టెంపుల్. వాళ్ళకి తెలియకేం కాదు, తెలిసే వెళతారు.

# మనం చేస్తున్నటువంటి పరమ మూర్ఖత్వం ఏమిటి?



మనం జీవితాన్ని చదవడం నేర్చుకోలేదు.

ఒక సినిమా చాలా బాగా ఉంది, అరవంలో ఉంది. అంటే మీకు అరవం వచ్చునేమో నాకు తెలీదు, నాకు మాత్రం అరవం రాదు. చాలా మంచి సినిమా, చూశాను. ఏం అర్ధమవుతుంది? అలాగే మనకి జీవితాన్ని చదవటం రాదు. అంచేత ఏం నేర్చుకోవాలి మనం?

జీవితాన్ని చదవటం నేర్చుకోవాలి.

***ఎలా చదువుతారు జీవితాన్ని?***
***జీవితాన్ని చదివేటటువంటి భాష మనకి ఎక్కడ్నుంచి వస్తుంది? చెప్పగలరా మీరు?***

How can you read life?

ఒకసారి నిప్పులో ఒకడు చేయి పెట్టాడు. కరెక్టే. అందరూ చేసేదే.
ఒకసారి ఒకడు నిప్పులో చేయి పెట్టాడు. కాలదు వాడికి! కాలుతుందా? కాలుతుంది.
రెండవరోజు కూడా వాడు నిప్పులో చేయి పెట్టాడనుకోండి, ఏమంటాం వాడ్ని?
మూడవరోజు పెడితే?
ఐదో రోజు పెడితే?
జీవితమంతా అదే తప్పు చేస్తే ఏం అనాలి వాడ్ని?

పరమ పరమ పరమ పరమ ... ... ... ... ... అనే అనాలి కదా!

మనం చేస్తున్నటువంటి చిన్న చిన్న తప్పులు చూద్దాం.
మనం పరమమూర్ఖులమో, తెలివైనవాళ్ళమో అర్థమవుతుంది.



ఏ టాపిక్ మీరు డిస్కస్ చేస్తున్నారో, ఆ టాపిక్ మీదే మీ మనస్సు ఉండాలి. టాపిక్ డైవర్ట్ కాకూడదు. ఎవరైనా డైవర్ట్ అవుతూంటే ఏం చెప్పాలి? అరబిత్రః రబిత్రోనా. నువు డైవర్ట్ కాక!

***ఏమిటి మనం చేసేటటువంటి మూర్ఖత్వం?***

మొట్టమొదట చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కాని ఒకే క్లాసులో వినేసి నిర్ణయాలకి వచ్చేయకండి. ఒకే క్లాసులో నేను మీకు మొత్తం చెప్పేయగలుగుతే బాగానే ఉంటుందికాని, పార్ట్ బై పార్టేకదా వెళుతుంది.

**మానవజాతి చేస్తున్నటువంటి పరమమూర్ఖత్వం ఏమిటీ అంటే, ఏది శాశ్వతము కాదో దానిని శాశ్వతంగా నేను ఆనందించాలి అనుకోవటం. మానవుడు చేస్తున్నటువంటి పరమమూర్ఖత్వం అది.**

***ఎక్కడ ఆ తప్పు చేస్తున్నాం మనం, ఎక్కడెక్కడ ఆ తప్పు చేస్తున్నాం మనం?***

ఒకసారి నేను ఇటార్సిస్టేషన్‌లో దిగాను. ఇటార్సి స్టేషను, మధ్యప్రదేశ్‌లో ఆంధ్రా నుంచి కాశీకి వెళ్తున్నప్పుడు ట్రయిన్ అక్కడ హాల్ట్ అవుతుంది. ట్రయిన్ కనెక్షన్ దొరక్క ఒక్కొక్కసారి ఒక్కొక్క రోజు ఉండిపోవాల్సి వస్తుంది. ఇప్పుడైతే దొరుకుతున్నాయి, 1960 - 70 సంగతి చెప్తున్నాను నేను. స్టేషన్‌లో దిగాం, రైల్వే స్ట్రయిక్ అన్నారు. వాళ్ళ లీడరు, ఫెర్నాండేజ్ ఏదో నాకు ఇప్పుడు గుర్తులేదు. 18 రోజులో, ఎన్ని రోజులో స్ట్రయిక్ చేశారు వాళ్ళు.

సరే వాళ్ళు రైల్వే స్ట్రయిక్ చేస్తున్నారు, నేను ఇటార్సి స్టేషన్‌లో దిగాను, నేను ఒక్కణ్ణే అక్కడ ఉన్నాను. బయట హోటల్‌కెళ్ళాను, తిన్నాను. మరి ట్రయన్స్ లేవు, 18 రోజులు పాటు స్ట్రయిక్ జరుగుతుంది అనుకోం కదా, ఆ ఏదో ఒకరోజో, రెండు రోజులో, మూడు రోజులో జరుగుతుందనుకొన్నాం. వాళ్ళు కూడా ఇదిగో వస్తుందండి, ఇంకో గంటలో వస్తుందండి, ఇంకో 5 గంటల్లో వస్తుందండి, ఇంకో పన్నెండు గంటల్లో వస్తుందండి అని వాళ్ళు చెప్తున్నారు, సరే కాలం గడుస్తోంది.

ఈ లోపల ఒకతను అక్కడొక మంచి సైటు బేరానికి పెట్టాడు. చాలా అందంగా ఉంది, నాకు ఇప్పటికీ గుర్తుందది. నేనక్కడ రెండు మూడు రోజులు నుంచి తిరుగుతున్నాను కదా అక్కడ, వాడు అది కొంటానికి వచ్చానేమో అనుకొన్నాడు. ఇది కొంటారా అన్నాడు. ఎంత అన్నాను, ఊరుకో వచ్చుగా? ఎంత అన్నాను. సరే, ఏదో చెప్పాడు, నాకు గుర్తులేదిప్పుడు. అప్పుడు రెండు వేలో, మూడు వేలో ఆ సైటు. చాలా పెద్ద సైటు, రెండు వేలో, మూడు వేలో చెప్పాడు. అప్పుడు రేట్లు అలా ఉండేవక్కడ, లేకపోతే ఇప్పుడూ అక్కడ అలా ఉన్నాయో. మరి చూసుకోండి మీరు ఆ ధాన్సు. అంతే, ఐదారు వేలు కూడా కాదది, కరెక్టుగా గుర్తులేదుకాని చాలా తక్కువే. నేను తోచక సగం అన్నాను. సరే తీసుకోండి అన్నాడు వాడు.

***ఇప్పుడు నేను ఏం చేయాలి? ఏం చేయుమంటారు నన్ను? కొనేసేయుమంటారా నన్ను?***

**కొనకూడదు కదా!**

*మరి ఈ జీవితంలో మనం చేసే పిచ్చి పనులు అలాంటివి ఎన్నున్నాయి?*

**అలాంటి పిచ్చి పనులేగా మనమందరం చేసేది!**

కాని ఇటార్సి స్టేషన్‌లో దిగాను, మంచి హోటల్‌లో దిగొచ్చు. కదా! ఏసీ రూమ్‌లో దిగొచ్చు.

*కాని ఆ ఏసీ రూము, ఆ హోటలూ నాది అనుకొంటే?*
*మరి ఆ మూర్ఖత్వం మనం చేస్తున్నామా లేదా?*
*మరి అలాంటి మూర్ఖత్వాలు మనం లైఫ్‌లో ఎన్ని చేస్తున్నాం?*
*అంచేత మనకి ఏం శిరుదు ఇవ్వాలి?*

పరమ, పరమ, పరమ, పరమ ...... కదా! ముందు అది అర్థం అవ్వాలి. అది అర్థం అవుతే చాలు. అది కరెక్టుగా మనం అర్థం చేసుకొంటే ఎక్కడ ప్రమాదం వస్తుందేమో అని సమాజం మనకి చాలా అడ్డు తగుల్తుంది. కదా! చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

**కాని దీని వల్ల మీ సామాజిక జీవితం ఏమీ నాశనమైపోదు.**

**మీరు చాలా జాగ్రత్తగా, ఇంకా ఎక్కువ ఆనందంగా జీవించగలరు.**

*మొట్టమొదటి మనం ఏ మూర్ఖత్వంలోంచి బయటపడాలి?*

**జీవితంలో మనం నేర్చుకొనేదేమిటి అంటే ఏదీ శాశ్వతంకాదు.**

*మరి ఏది శాశ్వతం?*

**మీరు నేర్చుకొనేటటువంటి జ్ఞానం శాశ్వతం.**

కాని ఒక లాంగ్ టర్మ్ (ఎక్కువ కాలం) ప్రోగ్రామ్ ఏదైనా ఉందనుకోండి, ముఖ్యంగా ఈ మల్టీస్టోరీడ్ బిల్డింగ్స్ కట్టాల్సి వచ్చినప్పుడు, లేకపోతే ఈ నాగార్జున సాగర్ డామ్ అదీ కట్టినప్పుడు ఇంజనీర్స్‌కి వాళ్ళకి అసలు క్వార్టర్స్ కట్టేశారు. ఎందుకు క్వార్టర్సు కట్టేశారు? ఎంచేతంటే అది చీఫరు. ఆ నాగార్జున సాగర్ డామ్ కట్టడానికి పట్టే టైము, దానికి గవర్నమెంటు వాళ్ళని ఒక హోటల్ లోనే ఎక్కడో పెట్టి మీరు తిండి తినండి అనటం బదులు, వాళ్ళకి ఇల్లు కట్టించేసి ఇచ్చేసి, ఇదయ్యా మీ క్వార్టర్సు అనడమే బెటరు.

**అలా మీరు ఇల్లు కట్టుకోవచ్చు.**

**ఓ 60 యేళ్ళో, 70 యేళ్ళో మనం ఈ జీవితంలో ఇక్కడ జీవిస్తాం గనక ఇల్లు కట్టుకోండి.**

**కాని ఆ ఇల్లు మీది కాదు.**



మీ జీవితాలలో మొట్టమొదట మీరు నేర్చుకోవలసినది ఏమిటీ అంటే,

**ఏది శాశ్వతము, ఏది అశాశ్వతము?**

**ఏ బంధాలు శాశ్వతమైనటువంటివి,**

**ఏ బంధాలు అశాశ్వతమైనటువంటివి?**

*కాని ఇప్పుడిప్పుడే మనం మనకు డిగ్రీ ఏమని ఇచ్చుకున్నాం?*

పరమ టూ ది పవర్ ఇన్ఫినిటీ, పర పర పర పర పర మూర్ఖులం కనక, మళ్ళీ ఓ పిచ్చి పని చేస్తాం. ఎప్పుడయితే ఇది చెప్పామో, అయితే బంధాలే వద్దంటాం. అది ఇంకా ప్రమాదం అది.

**అప్పుడు వీడు మూర్ఖుడే కాదు, వీడు మూర్ఖ స్క్వేర్ పర పర పర అనాలి.**

**బంధాలు అవసరమే. ప్రతీ చోటా బంధాలు అవసరం.**

బంధాలు యొక్క తీవ్రత, బంధాలు యొక్క క్షణభంగురత్వము మనకి రైల్వే ప్రయాణంలో బాగా తెలుస్తాయి. ముఖ్యంగా మూడు రోజులు ప్రయాణం చేసేటప్పుడు బంధాలు యొక్క తీవ్రత, క్షణ భంగురత్వము భలే తెలుస్తాయి.

"మీరేం వెళ్ళకండి, దిగకండి, మేం తీసుకు వచ్చేస్తాం" అంటాం పెద్దవాళ్ళని. ఇంట్లో పెద్దవాళ్ళని మాత్రం ఓల్డ్ ఏజ్ హోమ్‌కి పంపించేస్తాం, అది వేరే విషయం. కారణాలు నాకు తెలియవుకాని, పంపించ వలసిందేమో కూడా. కాని రైల్వే ప్లాట్‌ఫారమ్ మీద ముక్కు, మొహం తెలియని వాళ్ళ మీద భలే ఆప్యాయతలు పుట్టుకొస్తాయి.

"మీరు కూర్చోండి తాతగారు, మీరు కూర్చోండి!" ఆ తాతగారికి కోపం వస్తుంది. "నన్ను తాతగారు అంటావా? హాట్, ఇంకా చిన్నవాణ్ణి నేను, జుట్టేదో నెరిసిపోయిందిగాని ...." సరే, వాళ్ళ బాధలు వాళ్ళవి మనకెందుకుగాని, ఆప్యాయతలు పెరుగుతాయి, నడుస్తున్న ట్రైన్‌లోంచి వాళ్ళ కోసం సర్కస్ ఫీట్లు చేస్తాం, అన్నీ తీసుకొస్తాం. కదా! సరే, సర్దుకుంటాం, మీరు పడుకోండి అంటే మీరు పడుకోండి అంటాం. సరే, ఎలాగో అలాగ సర్దుకుని చివరికి అందరూ పడుకొంటారు, అది వేరే విషయం.

దిగబోతారు. దిగబోతున్నప్పుడు అడ్రసులు ఇచ్చిపుచ్చుకుంటారు. నేనూ చేశాను, అంచేత అంత స్పష్టంగా చెప్పగలుగుతున్నాను.

**నేను చాలా ప్రయాణాలు చేశాను. కాని ఆ అడ్రసులకి ఇంత వరకూ ఉత్తరం వ్రాయలేదు. నాకూ వాళ్ళెవరూ ఇంత వరకూ ఉత్తరాలు వ్రాయలేదు.**

తనకి ఉన్న ఎబిలిటీకంటే వాడు ఎక్కువవుతే రిచ్ అవుతాడు తప్ప, ప్రస్తుతం ఉన్న ఎబిలిటీతో రిచ్ అవలేడు. ఈ ఎబిలిటీని పెంచే ప్రక్రియే ప్రాణాయామం. ఎక్స్‌ట్రా ఎనర్జీ లైఫ్ కావాలి అనుకున్న వాడు ఖచ్చితంగా ప్రాణాయామం చేయాల్సిందే.

***కాని ఆ ఆప్యాయత, ఆత్మీయత లేకపోతే రైల్వే ప్రయాణం మీకు ఎలా ఉండుండేది?***

ఎవ్వడూ మాట్లాడడు, ప్రక్కవాణ్ణి చూశావనుకో, ఏమీ మాట్లాడకుండా మౌనంగా, కోపంగా చూశాడనుకో, ఎలా ఉంటుంది?

అంచేత బంధాలు ఉంచుకోవచ్చు. కాని ఆ బంధాలు ప్రయాణంలో ఉన్నంత వరకే. శాశ్వతమైనవి కాదు. కాని ఆ బంధాల యొక్క మాధుర్యాన్ని చవి చూడకూడదు అని ఎవడన్నాడు? ఇది రెండో పరమ పరమ మూర్ఖత్వం మనం చేస్తాం.


భారతీయ ఆధ్యాత్మికతలో, భారతీయ జీవనస్రవంతిలో ఈ రెండు మూర్ఖత్వాలు జరిగాయి.

ఒకటేమిటి, ఇదే శాశ్వతం అనుకొని నువు ఎప్పుడయితే చేస్తావో అది గ్యారంటీగా శాశ్వతం కాదది. ఖచ్చితంగా ఎప్పుడో అప్పుడు అది నాశనం అవుతుంది. ఒకటి కొన్ని క్షణాల్లో నాశనం అవవచ్చు, కొన్ని రోజుల్లో నాశనం అవవచ్చు, కొన్ని సంవత్సరాల తరబడి నాశనం కావచ్చు. కాని నాశనం గ్యారంటీగా అవుతుందది. అది ఒక తప్పయితే,

***రెండవ తప్పు ఏమిటి?***

ఎలాగూ నాశనం అవుతుంది కనక వదిలేద్దాం.

**ఈ రెండు తప్పులు మీరు చేయకండి.**
**మొట్టమొదట మనం ప్రకృతిలో నేర్చుకోవల్సింది ఇది.**
**దీనికి మీరు ఫిలాసఫీ అనే పేరు పెట్టుకోవక్కర్లేదు. సింపుల్ కామన్‌సెన్స్. దీన్ని పెద్ద ఫిలాసఫీ అనే పేరుతో చదువుతే. మీరు చాలా గందరగోళం పడతారు.**
**ఫిలాసఫీ ఏం కాదిది. సింపుల్ కామన్‌సెన్స్.**





న్యాసంలో మన 5 ఇంద్రియాలను - ముక్కు, కన్ను, చెవి, నోరు, చేతులు, కాళ్ళు - వీటిని ముట్టుకుంటాం. అంటే ఈ అయిదింటిని కరెక్టుగా, మీరు ఆ రోజు చేయాల్సిన పనికి మాత్రమే యూజ్ చేసుకోవాలి.

## ఏది ఆనందం కాదో అది ఆనందం ఇస్తుంది అనే భ్రమలో ఉన్నావా?

ఈ ప్రకృతిని చదవటానికి, జీవితంలో మీరున్నటువంటి పరిస్థితుల్ని చదవటానికి మీరు రెండు విషయాలు నేర్చుకోవాలి.

ఒకటి ఏదీ శాశ్వతం కాదు. అంటే ఏమిటి,

**సుఖమూ శాశ్వతము కాదు, దుఃఖమూ శాశ్వతము కాదు.**
**అంచేత ఇప్పుడు దుఃఖంలో ఉన్నావ్ నువు, అంచేత గ్యారంటీగా సుఖాలొస్తాయి.**
**ఎంత ఎక్కువ దుఃఖం ఉంటే ఖచ్చితంగా అంత ఎక్కువ సుఖం ఉంటుంది.**

మా స్నేహితుడు ముల్లా నసీరుద్దీన్‌ది ఇరుకుజోడు కథ నేను చాలాసార్లు చెప్తూవుంటాను. అందరికి తెలియదుగా, అంచేత మళ్ళా చెప్తాను. ముల్లా నసిరుద్దీన్ అని, మా స్నేహితుడి పేరు ముల్లా నసిరుద్దీన్ కాదు, ఇంకో పేరు. కాని ముల్లా నసిరుద్దీన్ కథల్లో ఈ కథ కూడా ఉంది. ఆ కథ అతనికి బాగా సూటవుతుంది.

హరిద్వార్‌కి, గురువుగారి దగ్గరకి వెళుతూ ఉన్నప్పుడు నేను ఢిల్లీలో దిగవలసివస్తుంది. అప్పుడు సాధారణంగా వాళ్ళింటికి వెళ్ళేవాడిని. సరే ఒకసారి వెళ్ళినప్పుడు, "చాలా ఇలా కష్టంగా ఉన్నాను రామకృష్ణా, అలా కష్టంగా ఉన్నాను, ఇలా బాధల్లో ఉన్నాను, అలా బాధల్లో ఉన్నాను.... ఛా అసలు నాకు నిష్కృతి లేదు, ఎప్పుడూ అలాగే ఉంటోంది నా జీవితం" అన్నాడు.

సరే తరవాత ఆఫీసుకు వెళ్ళిపోయాడు. ఈలోగా నేను పడుకున్నాను. అప్పుడు నాకు ఆంధ్ర కుంభకర్ణ అని అద్భుతమైన బిరుదు ఉండేది. అంచేత ఎలా పడుకున్నానో మీరు తెలుసుకోవచ్చు కదా, అంధుకు చెప్తున్నాను. ఇప్పుడు ఆ బిరుదుకి నేను అర్హుడ్ని కాను అనుకోండి, అప్పుడు. పడుకున్నాను, సాయంత్రం వచ్చాడు. సాయంత్రం వచ్చాక, బట్టలవీ తీసి కూర్చున్నాడు, సరే జోళ్ళు విప్పుకున్నాడు.

"చూశావా రామకృష్ణా, కాళ్ళు ఎలా అయిపోయాయో!"

ఇరుకుజోడు, ఆ ఇరుకుజోడులో కాలు మొత్తం ముద్దలాగ అయిపోయి తెల్లబడిపోయింది. అందులో అక్కడ ఎండలు చాలా ఎక్కువ. నేను ఎండాకాలంలోనే వెళ్ళేవాడ్ని. వాడు మేజోడు వేసేవాడు. ఇంతలావు మిలట్రీ మేజోడు, ఎవడో ఇచ్చుంటాడు వాడికి. ఆ కాన్వాస కలర్‌లో ఉండేది చూశారా, అది వేశాడు, ఊహించుకోండి. అంటే ఇరుకుజోడులో కాలు ఎలా ఉంటుందో మీరు

మీరు ఎదగాలంటే మీరు ఇంట్లో వాళ్ళకు చేసిపెట్టాలి తప్ప మీరు ఇంట్లో వాళ్ళ చేత చేయించుకోకూడదు. మీరు లేకపోతే పని జరగదు అనే స్థితి తీసుకురావాలి. అది రిచ్‌నెస్‌కి, విశాలత్వానికి ఫస్టు మెట్టు.

ఊహించుకోండి. కాలు బయటపెట్టి, "హమ్మయ్య!" ఎంత ఆనందం ఫీలయ్యాడో. సరే నేను ఆ ఆనందాన్ని గమనించలేదు. "పద" అన్నాను.

సరే కన్నాట్ సెంటర్‌కెళ్ళాం. జోళ్ళషాపుకి వెళ్తూవుంటే, "ఏమిటి రామకృష్ణా ఇప్పుడు జోడు కొనుక్కోవటం ఎందుకు నీ జోడు బాగానే ఉంది కదా" అన్నాడు. "నాకు కాదయ్యా నీకు, అంత ఇరుకైనటువంటి జోడులో ఎలా బ్రతుకుతున్నావ్" అన్నాను.

వాడికి ఆ రోజు కోపం వచ్చింది, అసలు ఆ రోజు నన్ను ఎందుకు వాడు చంపేయలేదు అన్పించింది, వాడికి అంత వళ్ళు మండింది. **"ఈ సుఖం కూడా నాకు ఉండనివ్వవా?"**

వాడు అన్న ప్రశ్న అది. నాకేం అర్థం కాలేదు. కాని వాడికి కోపం వచ్చింది అని అర్థమయింది కదా, ఇంటికి వచ్చేశాం. అప్పుడు చెప్పాడు,

"చూడు నాకు అన్నీ కష్టాలే బాబూ, ఇదొక్కటే సుఖం. ఏమిటంటే ప్రొద్దున్న ఆఫీసుకి వెళ్తూన్నప్పుడు ఇరుకుజోడులో కాళ్ళు పెట్టుకుని వెళ్తాను. సాయంత్రం నేను జోడు విప్పినప్పుడు, అది బ్రహ్మానందం. ఆ ఆనందం లేకుండా చేస్తావా నువ్వు?"

**ఇది ఇంకో మూర్ఖత్వం మనది.**

**ఏది ఆనందం కాదో, అది ఆనందం ఇస్తుంది అని భ్రమపడతాం.**

**చాలా జాగ్రత్తగా చూసుకోండి.**

మీకు కష్టాలు కాని, సుఖాలు కాని, ఏవైనా ఉంటే ఖచ్చితంగా ఆ సుఖం మీకు ఏదో ఒక దుఃఖానికి దారితీస్తుంది, అలాగే ఖచ్చితంగా ఆ దుఃఖం ఏదో ఒక సుఖానికి దారితీస్తుంది.


వాడు ఇరుకుజోడులోంచి కాలుతీసాడు. ఏమైంది? కొత్త సుఖం ఏమీ రాకపోయినా, కష్టాలు పోవడమే పెద్ద సుఖం మీకు.



మీరు కనక కాస్త జాగ్రత్తగా చూసుకొంటే సుఖము, దుఃఖము సమానంగా, సమపాళ్ళల్లో వస్తాయి. సుఖంగా ఉన్నప్పుడు మనం కాలాన్ని గమనించం. దుఃఖంగా ఉన్న ప్రతీ క్షణమూ కూడా మనకి తెలుస్తూవుంటుంది. అంచేత అది మనకి చాలా ఎక్కువగా ఉన్నట్టనిపిస్తుంది గాని, నిత్యజీవితంలో గనక మీరు పుట్టిన దగ్గర్నుంచి చనిపోయేంత వరకూ చూస్తే, కష్టకాలమే చాలా తక్కువ వుంటుంది. మీరు సుఖపడినటువంటి కాలమే చాలా ఎక్కువ వుంటుంది. అంటే ఇరుకుజోళ్ళో కాలు పెట్టిన కాలం తక్కువ. జోడు బయటపెట్టినటువంటి కాలము చాలా ఎక్కువ.



సమాజసేవ మానేయండి! మన ఇంట్లో టాప్ లీకవుతుంటే బాగుచేయండికాని, బయటవాటిని బాగుచేయక్కర్లేదు. మరి సోషల్ రెస్పాన్సిబులిటీయో! నువు బాగుపడు, అదే పెద్ద రెస్పాన్సిబిలిటీ.



# నిర్ణయించుకునే లక్ష్యం ఎటువంటిది అయివుండాలి?

మీ లైఫ్ పర్పస్ డిసైడ్ చేసుకోవడానికి ముందు, మీరు డిసైడ్ చేసుకొనేటువంటి పర్పస్ అశాశ్వతమైనది అనేది గుర్తించండి.

కాని ఏ ఇండస్ట్రియలిస్టో, ఏ బిజినెస్‌మానో ఉన్నాడనుకోండి, ఓ టాటా, ఎంపైర్ అది, అదొక కింగ్‌డమ్ అది. తరతరాలుగా అది కంటిన్యూ అవుతుంది, అదీ అశాశ్వతమే కావచ్చుగాని, ఈ జాబ్స్ కంటే శాశ్వతం కదా!

***అంచేత మీ దృష్టి ఎటెళ్ళాలి?***
***తెలివైనవాళ్ళయితే మీ దృష్టి ఎటెళ్ళాలి, జాబ్ వైపు వెళ్ళాలా, టాటా, బిర్లా ఎంపైర్ వైపు వెళ్ళాలా!***

మీరు ఆలోచించుకొని చర్చించుకోండి. నేను చెప్పింది మీరు ఒప్పేసుకోవక్కర్లే. ఎంచేతంటే స్పష్టమైనటువంటి ఉద్దేశ్యంలేనటువంటి వాళ్ళకి ఎవ్వడూ గైడెన్స్ ఇవ్వలేడు. మీకు గైడెన్స్ ఎప్పుడు ఇవ్వగలమంటే, మీరు ఏం సాధించాలని కోరుకుంటున్నారు? అది తెలియాలి.

ఉద్యోగం! అది నా చేతిలో లేదు.

**ఉద్యోగం నా చేతిలో లేదు. కాని మీరు టాటాలు, బిర్లాలు అయిపోతాను అంటే నేను ఖచ్చితంగా చేయగలను. గ్యారంటీగా చేయగలను. కాని దానికి పడాల్సిన కష్టాలు పడాలి.**

ఏం పెట్టుబడి కావాలి?

**మీ కాలము, మీ శ్రమ! ధనం ఏమీ అక్కర్లేదు. ధనం ఉంటే పెట్టుకోవచ్చు. లేకపోతే పెట్టుకోవక్కర్లేదు. శ్రమ, సమయాన్ని ఉపయోగించి మనిషి ఎన్ని మేజిక్కులయినా చేయగలడు.**

*కాని మీ లక్ష్యాలు ఏమిటని?*

మిమ్మల్ని మీ లక్ష్యాలు ఏమిటని అడిగేది అందుకే.

చాలా తక్కువమంది పుట్టుకతోనే రిచ్‌గా పుడతారు. మెజారిటీ ఆఫ్ ద మల్టీ మిలియనీర్స్‌కి మొదట్లో ఏమీ ఉండదు. అక్కణ్ణుంచి పెరిగి వాళ్ళు గొప్పవాళ్ళవుతారు.

మీరు చెప్పున్నటువంటి లక్ష్యాలకి నా దగ్గర ఆన్సర్ లేదు. నువ్వు బి.యిడీ అవుతానంటావ్. అవ్వు. బి.యిడీ అయ్యాక నీకు జాబ్ గ్యారంటీయా? నేనివ్వలేను. ఇంజనీరింగ్ చదువుతావ్, ఇంజనీరింగ్ చదివిన తరవాత నీకు జాబ్ గ్యారంటీయా? గ్యారంటీ లేదు.

కాని నేను చెప్పినటువంటి
విధానాలు మీరు అనుసరిస్తే
ఒక వారం రోజుల్లో కనక
మీరు మీ ఆలోచనా విధాన్నాన్ని
మార్చేసుకోగలుగుతే,

**ఓ అద్భుతమైనటువంటి ఎంపైర్‌కి, మీ యొక్క ఎంపైర్‌కి, ఎంపైర్ ఎలాంటిదో నేను చెప్పాను కదా, అశాశ్వతమైనటువంటిది అయినా, మీ యొక్క పేరు స్థిరస్థాయిగా ఉండేటటువంటి ఒక అద్భుతమైనటువంటి ప్రాజక్టుకు మీరు ఒక వారం రోజుల్లోనే బీజారోపణ చేసుకోవచ్చు, కాని ఈ వారం రోజుల్లో మీరు చాలా కష్టపడాలి.**

**ఏమిటి నేర్చుకోమని చెప్తున్నాను?**

మీ యొక్క శ్రమ, మీ యొక్క సమయము,
నేను తెలివితేటలు కూడా అడగటం లేదు.
రెండే అడుగుతున్నాను. మీరేం చేయాలంటే, మీ యొక్క శ్రమ, మీ యొక్క సమయాన్ని పరిపూర్ణంగా
ఇవ్వగలరా? ఇవ్వగలిగినప్పుడు, దాన్ని ఎలా ఉపయోగించుకోదల్చుకున్నారు?

నేను ఇంజనీర్‌ని అయిపోదామనుకొంటున్నాను, నేను ఫలానా చోట జాబ్ చేయాలనుకొంటున్నాను అంటే నా దగ్గర ఆన్సర్ లేదు. కాని పరిస్థితుల్ని ఎదిరించి, శాశ్వతమైన, ఎగ్జాంపుల్ కూడా చెప్పాను కదా, ఓ టాటా, ఓ బిర్లా .. ఇంకా అలాంటి పేర్లేవైనా ఉన్నాయా? ఇండియాలో మనకు దొరకటంలేదు. అంచేత మనకి కావలసినంత ఫీల్డ్ ఉంది, అందుకు నేను చెప్పింది. అలా ఆలోచించేవాళ్ళే లేరు ప్రపంచంలో. ప్రస్తుతం లేరు. అంచేత ఎవడు మొదలెడితే వాడికి అదృష్టం ఇప్పుడు.


కాని నాలాంటి వాడు ఇంకొకడు ఎవడో బయలుదేరతాడు, ఇంక ఈ విషాన్ని వాడు అందరికి బుర్రకెక్కిస్తాడు, అప్పుడు మీకు పోటీ. అప్పుడేమవుతుంది, జాబ్‌లొద్దంటారు. జాబ్‌లొద్దని ఇంక వాళ్ళు పెట్టుకోవడం మొదలెడతారు. అప్పుడు మీకు పోటీలొస్తాయి మరి. ఆంధ్రాలో అసలు టాటా బిర్లా టైప్‌లో అలాంటి పేరేదైనా ఉందా? అ, రామోజీరావు. ఇంకా? మీరూ ఎదగొచ్చు. చాలా ఓపెన్ ఫీల్డ్ ఉంది.

**ఇది అర్థమయింది కదా? భౌతికంగా మీరు సాధించదల్చుకున్నది ఏమిటి?**
**ముందది ప్లాన్ చేసుకోండి.**





మీ పరిస్థితులు మీరు మార్చుకుంటేనే మారతాయి తప్ప ఎవరి
అనుగ్రహం వల్ల, ఎవరి ఆశీర్వాదాలు వల్ల మారవు.
మీరు తీసుకోలేరు ఆ బ్లెస్సింగ్సు. తమాషా అది!



సమాజాన్ని ఉద్ధరించాలి
అనే లక్ష్యం కరెక్ట్‌కాదు.
ఎందువల్ల?

టెక్నికల్‌గా ఆలోచనా సరళుల్లో తప్పు ఎక్కడ జరుగుతోంది అంటే, **సమాజానికి ఉపయోగపడాలి!**

**ఏ విధంగా సమాజానికి మీరు ఉపయోగపడగలరు! ఎవరైనా!**

ఇంత మంది ఋషులొచ్చారు, నేను ఇచ్చే ప్రశ్నల్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఋషుల యొక్క సామర్థ్యం మీద కనీసం మనకు డౌటులేదుకదా! మిగతా వాళ్ళకి డౌటుంటే ఉండొచ్చు, మనకులేదు. విదేశాలలో అక్కడా కూడా అనేక మంది మహనీయులు సమాజాన్ని మార్చటానికి ప్రయత్నం చేశారు. చివరికి ఇప్పుడు ఆ ఋషుల యొక్క పేర్లు కూడా మర్చిపోయాం.

**చివరికి వాళ్ళకొచ్చిన ఫలితం ఏమిటి!**

**గుండు దెబ్బలు, శిలువలు వేయటాలు, అంతేగా!**

**ఎక్కడ మన ఆలోచనలు తప్పుద్రోవపడ్డాయో మీరు ఆలోచించుకోండి.**
**మీరు సమాజాన్ని మార్చలేరు. సమాజాన్ని ఎవరూ మార్చలేరు. ఎందువల్ల?**

ప్రస్తుతం నేను మీకు మొదట చెప్పినటువంటి ఆలోచనలు ఏమిటి? సమాజంలో మీరు ఎంత ఉచ్ఛస్థితిలో ఉన్నా, ఎంత నీచ స్థితిలో ఉన్నా, మీరు ముందు బాధపడకండి. ఎందువల్ల? ఇది అశాశ్వతము. ముందు ఆ మానసిక స్థితి మీరు తెచ్చుకోలేకపోతే, నేను చెప్పేదేదీ మీ బుర్రకెక్కదు. ప్రకృతిలో ఏదీ శాశ్వతంకాదు. అఖరుకి మీ శరీరమే శాశ్వతంకాదు. చిన్నప్పుడొక లాగుండేది. ఇప్పుడు ఇలా ఉంది. ఇంకొన్నాళ్ళు పోయాక ఇంకోలాగుంటుంది. ఇది ఫిలాసఫీ కాదు, వేదాంతం అంతకంటే కాదు. ఫాక్ట్.

మీరు చాలా బాగా కష్టపడాలి. మీరు కష్టపడితే రోజుకి నూట ఇరవై అయిదు గంటలు ఉన్నంత రిజల్ట్ మీరు పొందవచ్చు. పొందిన వాళ్ళు ఉన్నారు అలాగ. ఆల్ సక్సెస్‌ఫుల్ పీపుల్స్ హిస్టరీ అంతే.

రెండవది, సమాజాన్ని ఉద్ధరిస్తాము అనేటటువంటి మాట మీరు మర్చిపోండి. పూర్తిగా మర్చిపోండి.

**సమాజాన్ని మీరు ఉద్ధరించలేరు.**
**ఓ విశ్వామిత్రుడు ఉద్ధరించలేదు,**
**శ్రీరామశర్మ ఉద్ధరించలేకపోయాడు.**
**ఒక క్రైస్ట్ ఉద్ధరించలేకపోయాడు,**
**ఓ సత్యసాయి బాబా, ఏం ఉద్ధరించాడు?**
**ఇప్పుడున్నాడుగా మన మధ్యనే.**

అంచేత సమాజసేవ అనేది మీరు లక్ష్యంగా పెట్టుకోకండి. మరి సమాజసేవ చేయకూడదు అని అన్నానా నేను? నేను చెప్పింది ఏమిటి? సమాజసేవ మీరు లక్ష్యంగా పెట్టుకోకండి, అది చాలా తప్పు లక్ష్యం.

***ఎందువల్ల ఇంతమంది మహనీయులొచ్చినా సమాజాన్ని మార్చలేకపోయారు? కొంచెం మనం ఆలోచిద్దాం.***

సత్యయుగం చాలా మంచిది. కాని సత్యయుగంలో అసలు రాక్షసులు లేరు! ఉన్నారా? హిరణ్యాక్షుడు, హిరణ్యకశిపుడు వీళ్ళందరూ సత్యయుగపు రాక్షసులేగా! మరి ఎందుకమ్మా ఆ సత్యయుగం మనకి? త్రేతాయుగం? అద్భుతమైన వ్యక్తి ఉన్నాడు. రావణాసురుడు. అంచేత రాక్షసత్వం ఎప్పుడూ ఉంటుందమ్మా. రాక్షసత్వం లేనటువంటి యుగం ఎక్కడా లేదు.

మరి ఈ సమాజాన్ని మార్చడమనే గందరగోళం ఎక్కడ్నుండొస్తోంది? ఎందుకు దాన్ని ఆదర్శంగా పెట్టుకోమంటున్నారు? ఎందుకీ గందరగోళం అంతా? అది మీరు ఆలోచించండి. అది మీరు ఆలోచించ గలుగుతే, ఆ ఋషులు కంటే మీరు చాలా ముందు కెళ్ళిపోగలరు.

మనకు ఎలాగవుతే కాలేజెస్ ఉన్నాయో, సమాజము అనేటటువంటిది పృథ్వి మీద అలాంటి ఒక స్కూలు. అంచేత పృథ్వి ఉన్నంత వరకూ సమాజం ఇలాగే ఉంటుంది. ఎంచేత? సమాజము పృథ్వి మీద ఉన్నటువంటి ఒక స్కూలు. ఆ స్కూలుని నువు మార్చేశావనుకో, ఇంకో పృథ్వీగ్రహం ఉంటుంది, ఆ పృథ్వీగ్రహం మీద ఆ స్కూలు ఉంటుంది. అంచేత స్కూలుకాదు మార్చాల్సింది? మీరు మారాలి.

అంచేత మీరు దయచేసి ప్రపంచాన్ని మార్చటానికి ట్రై చేయకండి. మీరు మారటానికి ప్రయత్నించండి. కాని మనం మారటానికి ప్రయత్నించనప్పుడు, మనం ఉన్నచోట కాస్త శుభ్రంగా పవిత్రంగా ఉంచుకుంటే చాలు.

**అంచేత సమాజసేవ అనేడటువంటి లక్ష్యాన్ని విరమించుకోండి.**
**చెప్పినవి చాలా జాగ్రత్తగా బుర్రకెక్కించుకోండి.**



మరి ఈ బాధ్యతలు ఎక్కణ్నుంచి స్వీకరించాలి? మీ ఇంట్లో మీ కుటుంబాలలో మీరు బాధ్యతలు స్వీకరించటం మొదలెట్టండి. ఇంట్లో వదిలేసి దేశసేవ చేస్తామని రోడ్ను మీద పడతారు. అది వద్దు.



# యోగసాధన కూడా యూత్ లక్ష్యం కాకూడదు. ఎందువల్ల?

యోగిని అవ్వాలనే లక్ష్యం చాలా మంచిది, చాలా మంచిది! నాకు ఇదేమీ అక్కర్లేదు, నా నీడ్స్‌కి సరిపోతే చాలు అనుకుంటే, ఆగిపో అక్కడ. తరవాత ఏం చేస్తావని?

***నా నీడ్స్‌కి ఎంత కావాలి?***

రోజుకి రెండు రొట్టె ముక్కలు ఉంటే చాలు. ఆ రెండు ముక్కలూ అడుక్కుంటే వచ్చేస్తుంది. అదే భారతీయ యోగులు చేసేది. ఎందుకులే ఇదంతా ఎలాగూ పోతుంది కదా! ఋషులూ వాళ్ళూ, షిర్డీసాయి వాళ్ళు అంతేగా చేశారు.

**నీకు కావలసిన గుడ్డ, రోడ్ల మీద పడిన నాలుగు పీలికలు కుట్టేసుకుంటే వచ్చేస్తుంది.**
**ఆహారము, నాలుగు ఇళ్ళల్ని అడుక్కుంటే ఎవడో ఒకడు ఇస్తాడు.**
**ఒకడు ఛీ, ఫో అంటాడు. ఇంకోడు ఇస్తాడు.**

అంచేత యోగి అవ్వాల్సిన నిర్ణయం అవుతే, అసలు చాలా కరెక్టు నిర్ణయం అది. ఈ చివటం అమ్మ అవధూతలూ వాళ్ళూ ఉన్నారు కదా, అలా మారిపోవచ్చు. దానికి కూడా నేను ఓటు వేస్తాను. నీకు కావలసిన ఫుడ్ గ్యారంటీగా నీకు వచ్చేస్తుంది. ఫుడ్ మాత్రమే వస్తుంది. నీకు షెల్టర్ వస్తుందా? పాలరాతి మందిరాలు వస్తాయా? వస్తే అవీ రావచ్చు. నువ్వూ ఒక అమ్మవయిపోవచ్చు. అదీ లక్ష్యంగా పెట్టుకోవచ్చు. నేను దాన్ని కాదనను. కానీ అంత తీవ్రమైనటువంటి లక్ష్యం పెట్టుకోలేకపోతే మాత్రము, నువ్వు ఎదగకపోతే నిన్ను వాళ్ళు నొక్కేస్తారు.

రెండే విధాలున్నాయి ప్రకృతిలో. నువ్వు యావరేజ్‌గా జీవించలేవమ్మా. క్రిందకైనా వెళ్ళాలి, పైకయినా వెళ్ళాలి. మధ్య తరగతిగా నువ్వు ఎక్కువ కాలం జీవించలేవు. ఎవడో ఒకడు నిన్ను ఎక్స్‌ప్లాయిడ్ చేస్తాడు.

మీరు బాధ్యత స్వీకరించిన మరుక్షణం ఏమవుతుందంటే అసలు మీ జీవితాలు మారిపోతాయి. మీకు ఫ్రీ టైమ్ ఉండదు. ఫ్రీ టైమ్ ఉందంటే మీకు బాధ్యత లేదు. చాలా జాగ్రత్తగా చూసుకోండి.

ఇప్పుడు నేను చెప్పాను కదా ఈ లక్ష్యం, "యోగినవ్వాలి!" ఇంక ఆ లక్ష్యాన్ని మించినటువంటి లక్ష్యం లేదసలు. అది సుప్రీం అది.

**ఇంక అప్పుడు ఏం చెయ్యాలి?**

ఇంక ఇదంతా వదిలెయ్యటమే. ధ్రువుడు, ప్రహ్లాదుడు, రమణమహర్షి, రామకృష్ణ పరమహంస వాళ్ళు ఏం చేసారో అది చేస్తాం.

**కాని, అది నేను ఎడ్వయిజ్ ఇవ్వను.**

ఎంచేత అది నేను ఎడ్వయిజ్ ఇవ్వను అంటే ఆ విధమైనటువంటి మానసికస్థితే ఉండి ఉంటే ఇప్పుడు ఇలా ఉండివుండం మనం. అంచేత అలాంటి స్థితి, ఇవ్వాడున్న పరిస్థితులు బట్టి ఎస్కేపిజం అవుతుంది అంతే. ఎలాగూ ఇది చేయలేం. ఎలాగూ చదవలేం. ఎలాగూ పైకి ఎదగలేం, వదిలేద్దాం! అప్పుడు నువ్వు ఆ యోగసాధన గూడా వదిలేస్తావు.

జీవితంలో నువ్వు ఒక స్థితికి ఎదగలేనప్పుడు, యోగసాధనలో అసలు ఎదగలేవు. ఎందుకు ఎదగలేవు అంటే యోగసాధన ఇంకా కష్టమైంది. సుపర్లేటివ్ కష్టం అది. అంత సులభం ఏమీ కాదు. అంత సులభం అనేసారు అందరూ. అంత సులభం ఏమీ కాదది.

ముందు నువ్వు ఇండివిడ్యువల్‌గా చాలా గొప్పగా ఎదిగిపోవాలి. ఎదిగాక అప్పుడు తరవాత ఆలోచిద్దాం. మన యొక్క ఈ ఆలోచనా విధానంలో ఉండేటటువంటి లోపం ఏమిటో తెలుసా? ఎదిగిన తరవాత ఏం చెయ్యాలి? ఎదిగాక చూద్దాం. ఇప్పుడు ప్రస్తుతం నిర్ణయించుకోవలసింది ఏమిటీ అంటే ఎదగాలా ఎదగక్కర్లేదా? అంతే.

ఈ ఆధ్మాత్మిక సాధనలన్నీ ఫెయిల్ అవటానికి కారణం ఏమిటి అంటే జపం చెయ్యండి. జపం తర్వాత? ధ్యానం చెయ్యండి. ధ్యానం తర్వాత? సమాధి. సమాధిలో 27 రకాలు. అంతా మనకు అర్థం అయిపోయింది. ఇంతకీ వీడు ఎక్కడున్నాడు? వీడు జపం కూడా స్థిరంగా చెయలేడు. అందుకని భ్రష్టుపట్టింది ఆధ్యాత్మికత. లేకపోతె అది అద్భుతమైనటువంటి రాయల్ రోడ్ అసలు అది.

యోగసాధనని జీవితం యొక్క చరమ పురుషార్థము అంటాం. అంటే ద ఫైనల్ ఆన్‌స్లాట్. జీవితంలో అన్నీ సాధించి, సిద్ధి పొందినటువంటి వ్యక్తి, ఆ వ్యక్తిత్వము యొక్క పరిపూర్ణత్వాన్ని రసాన్ని గేదర్ చేసుకుని, అప్పుడు యోగసాధనలోకి దిగాలి.



మన అవతారపురుషులు అందరూ రాజులే. అదుకృతినే వాడెవడూ అవతారపురుషుడు అవలేడు. భౌతికజీవితంలోనే సక్సెస్ కాలేనివాడు, స్పిరిట్యువల్ లైఫ్‌లో సక్సెస్ కాలేడు. అసంభవం అది.

**ఎక్సెప్షన్స్ నేను ఒప్పుకోను. మనం ఎక్సెప్షన్స్‌మి కాము.**

**వుయ్ ఆర్ వెరీ నార్మల్ హ్యూమన్ పీపుల్. కాలేం.**

వద్దు, అలాంటి ఆశలు మనం పెట్టుకోవద్దు. గవాస్కర్ లాగా బ్యాటింగ్ చెయ్‌గలిగేవాడు, అదొక టేలెంట్‌తో పుడతాడు తప్ప, నువు గవాస్కరు అవలేవు. ఎప్పుడూ మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి, ఎక్సెప్షన్స్‌ని మీరు ఆదర్శాలుగా తీసుకోకండి. ఒకడు చాలా బాగా పాడగలడు. అంచేత నేనూ పాడేస్తాను అన్నావు అనుకో, ప్రయత్నించటంలో తప్పులేదు కాని, పాడలేవు. ఎందుకా ప్రయత్నం?

ఇప్పుడు నేను చెప్తొన్నటువంటి పాయింట్స్ ఉన్నాయి కదా, శ్రమ, సమయము మీరు ఇలా ఉపయోగించుకుంటే పైకెదగొచ్చు అని. అనేక ఎగ్జాంపుల్స్ నేను గుంటూరులోనే చూపిస్తాను. చాలా హీనస్థితిలో కావుడీ మోనుకుంటూ, నీళ్ళిస్తూ బ్రతికినటువంటి వాళ్ళు ఇప్పుడు ఫైవ్‌స్టార్స్ హోటల్స్ నడుపుతున్నారు. ఇది వరకు గుంటూరులో నీళ్ళు ఉండేవికావట. భుజం మీద కావిడ వేసుకున్నారు, వెళ్ళారు. వాళ్ళను మనం ఆదర్శంగా తీసుకోవచ్చు. ఎంచేతంటే ఆ పని మనం చేయగలం.

మానవసేవ మాధవసేవ మనం చెయలేం. ఎంచేతంటే మనకు మాధవుడు ఎక్కడా కనిపించడు. మనిషి కనిపిస్తాడు అంతే. మనకు ఆ మానసిక సామర్థ్యం లేదు. ఉంటే అసలు అందులో దిగిపోతాం. ఇంక అసలు ఇలాంటి పరిస్థితి రాదు మనకి.

**యోగసాధనకి దానికీ కారణజన్ములుంటారు. ఇవ్వాడు ధ్రువుడు, ప్రహ్లాదుడు వాళ్ళకి ఈ క్లాస్ తీసుకున్నామా ఏమిటి? అంతే, వాళ్ళు అలా వెళ్ళిపోయారు.**

**కానీ అది మీకు ఎడ్వైజ్ ఇవ్వను నేను.**


**ఎంచేతంటే ఆ మానసికస్థితి చాలా రేర్.**

**ఒకవేళ ఆ మానసికస్థితి నీలో ఉందనుకో, ఒకవేళ అది ఆటోమాటిగ్గా మిమ్మల్ని లాగేస్తుంది. ఎవ్వడూ ఆపలేడు మిమ్మల్ని. సో నో ప్రాబ్లమ్. అసలు తప్పు స్టెప్ వేసే పరిస్థితే రాదు.**

ఇతరులకి ఏం చెప్పవు, నీ లైఫ్ చెప్తుంది. మీరు మారుతే వాళ్ళే నేర్చుకుంటారు మీ దగ్గర్నుంచి. మీరు మారలేదనుకోండి, నేను చేసిన ఇంకో ప్రయత్నము గంగలో దిగింది అనుకుంటాను. కాని నేను ఆగను!



## కోటీశ్వరులు అవ్వాలనే లక్ష్యం ఏర్పరచుకోవటంలోని ఆవశ్యకత ఏమిటి?



నేను మీతో కోరుకునేది ఏమిటో చెప్పున్నాను కదా!
మీ జీవితంలో మీ మొదటి లక్ష్యం ఏమవ్వాలి అంటే,



**మీరు ఇతరుల మీద ఆధారపడకుండా,**
**గవర్నమెంటు మీద ఆధారపడకుండా,**
**కుటుంబసభ్యుల మీద ఆధారపడకుండా,**
**మీరు కొన్ని వందల మందికి ఆధారమివ్వగలిగేటటువంటి స్థితికి ఎదగాలి,**
**అది మొట్టమొదట మీరు పెట్టుకోవలసినటువంటి లక్ష్యము.**

దానికి పేరు ఏదైనా పెట్టుకోండి, ఏమీ అభ్యంతరం లేదు. తప్పు ఎక్కడ చేస్తున్నారు, మీరు ఉద్యోగం చేస్తే మంచిదనుకొంటున్నారు, పరీక్ష పాసయ్యారు, గవర్నమెంటు ఉద్యోగం ఇవ్వటం లేదు. ఛా వెదవ గవర్నమెంటు! మీరివ్వండి చూస్తాను ఉద్యోగం? గవర్నమెంటు మీకు ఉద్యోగం ఇవ్వలేదు.

అందుకని యూత్‌కి నేను ఎప్పుడూ ఎడ్వైజ్ ఇస్తాను -



అసలు ఉద్యోగ ప్రయత్నాలు చేయకండి మీరు.
చాలా ఖచ్చితంగా కుండబ్రద్దలు కొట్టినట్టు చెప్తున్నాను,
మీరు ఉద్యోగ ప్రయత్నాలు చేయకండి.
ఆ ధైర్యం ఉంటే మీరు చదువుమానేస్తే మానేయండి,
నాకేమీ అభ్యంతరంలేదు.



మీరు చాలాచోట్ల మొహమాటం లేకుండా చాలా బ్లంట్‌గా ఉండగలగాలి. నేర్చుకోండి ఆ బ్లంట్‌నెస్. మీ టైము వేస్ట్ చేసేవాళ్ళని, మీ ధనాన్ని వేస్ట్ చేసేవాళ్ళని, మీ వనరులు వేస్ట్‌చేసే వాళ్ళని దగ్గరికి రానివ్వకండి.

ఈ గుంటూరులోనే 5 కోట్ల రూపాయలు ఇన్‌కమ్‌టాక్స్ కట్టేవారు నాకు తెలుసు. అతని దగ్గర ఎమ్.బి.ఏ. పాసయి, ఎమ్.టెక్‌లు పాసయి ఉన్నటువంటి వాళ్ళు, ఉద్యోగాలు చేస్తున్నారు. ఆరేళ్ళ క్రిందట అతను నా దగ్గరకి వచ్చాడు. ఒకసారి నాతో పాటు వస్తారా అన్నాడు. తీసుకెళ్ళాడు. చిన్న ఈ మాత్రం గది ఉంది. ఆ గదిలో అతడు చేస్తున్నటువంటి బిజినెస్ కార్యక్రమాలేవో ఉన్నాయి. చిన్న గది అంతే.

ఇప్పుడు ఆ వ్యక్తి ఏదో మాటల సందర్భంలో చెప్పాడు, "నేను రెండు కోట్ల రూపాయలు ఇన్‌కమ్ టాక్సు కట్టడం ఎందుకని నా అల్లుడు చేత నేను ఇంకో ఇండస్ట్రీ పెట్టించాను" అని. అతడు చదివిన చదువు ఐదో క్లాసు. అతని దగ్గర పనిచేస్తున్న వాళ్ళు ఎవరు?

ఈ ఎమ్.బి.ఏ.లు అవీ చదివి మీరు ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నారు అంటే అసలు మీ మానసిక భ్రష్టత అర్థమవ్వాలి యూత్‌కి. మీరు అర్థం చేసుకోవాల్సింది అది. మాటలు కొంచెం కటువుగా ఉన్నా అది మీకు అర్థమవుతే మీరు లేవలేరు.

**బిజినెస్ మేనేజిమెంట్. హౌటూ డూ బిజినెస్. హౌటూ ఆర్గనైజ్.**
**మీ జీవితాలు మీరు ఆర్గనైజ్ చేసుకోలేకపోతున్నారు.**
**ఎందువల్ల?**

ఇక్కడ తల్లితండ్రుల తప్పు ఉంది బాగా. ఎంచేతంటే తల్లితండ్రులు కనక వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళని నించోనిస్తే, వాళ్ళు ఖచ్చితంగా నించోనుండేవారు. వాళ్ళు చేసిన తప్పు ఎక్కడ అంటే, మీరు ఉద్యోగం చేస్తేనే మంచిది అని బుర్రకెక్కిస్తారు. అది ఎప్పుడైతే ఆ విషం మీ బుర్రకెక్కుతుందో, ఇంకొకడు ఇలాంటివి చెప్పాడనుకోండి, మాకు సహాయం ఎవరు చేస్తారు మాష్టారు?

**కష్టపడదల్చుకున్న వాడికి నేను రెండే అడిగాను కదా. శ్రమ, సమయము.**

ఇంకేమీ అక్కర్లేదు. మీ డబ్బులేం పెట్టుబడి పెట్టక్కర్లేదు. ఎంచేతంటే లేజీ బగ్గర్సు కావలసినంత మంది ఉన్నారు భారతదేశంలో. వాళ్ళ లేజీనెస్‌కి ఇంకాస్త ఆహుతి మీరు వేస్తే చాలు అదే పెట్టుబడి. అర్థమయిందికదా!

**కాని ఇదంతా, ఎందుకు కోటీశ్వరులు అవ్వమని నేను మీకు ఇదంతా హితబోధ చేస్తున్నానంటే,**

**సమాజము మీకు నీడ ఇవ్వలేదు. ఉద్యోగం ఇవ్వలేదు,**
**గవర్నమెంట్ మీకు ఉద్యోగాలు ఇవ్వలేదు.**

నువ్వు హీరోయిన్‌వి అవ్వాలన్నా, హీరోవి అవ్వాలన్నా మొట్టమొదట నీ హీరోయిజమ్‌నికాని, నీ హీరోయినిజమ్‌ని కాని పైకెత్తి చూపించే సంఘటనలు జరగాలి. అంచేత నీకు వచ్చిన కష్టం నువ్వు హీరో అవటానికి ఛాన్సేమో అది!

నేను 1975 - 76లో కెమిస్ట్రీ లెక్చరర్ పోస్ట్‌కి నేను మా నాన్నగారితో పాటు వైజాగ్ యూనివర్శిటీకి వెళ్ళాను. ఒకే ఒక పోస్ట్. మేము ఎమ్.ఎస్.సి. పాసయి, పి.హెచ్.డి. చేసిన వాళ్ళం ఎనభై నాలుగుమంది. ఎప్పుడది? 75 - 76లో. **ఇప్పుడు ఆరేషియో ఏమైయుంటుంది? పెరిగుంటుందా, తగ్గుంటుందా?**

మీకు ఉద్యోగాలు ఎవడిస్తాడు? ఆ దారి క్లోజ్ అయిపోయింది మీకు. అది వెతుక్కోకండి మీరు. అనవసరం అది. వచ్చినా ఇదే రేషియోలో ఉంటుంది మీకు. అంచేత కామన్‌సెన్స్ ఏమిటీ అంటే మీరు ఉద్యోగాల ప్రయత్నం మానుకోండి. అందుకు ఇది చెప్తొన్నది. అంతే తప్ప అదేదో మనం కోటీశ్వరులు అయిపోవాలని కోరికతో కాదు.

ఎప్పుడవుతే మీకు ఉద్యోగాలు దొరకవో, ఇంక మీదగ్గర రెండు పన్లు ఉన్నాయి. ఒకటేమిటి, మిమ్మల్ని మీరు చాలా లో గ్రేడ్‌కి తీసుకెళ్ళిపోయి ఏ పనిమనిషిలాగో బ్రతకాలి. అంతే కదా, అలాంటి ఉద్యోగాలే మిగుల్తాయి. నెక్స్ట్ఏమిటి? ఎలాగూ మీరు కష్టపడాల్సిందే, మీ కాళ్ళమీద మీరు నిలబడాల్సిందే.

**నిలబడాల్సి వచ్చినప్పుడు కోటీశ్వరులుగా ఎందుకు నిలబడకూడదు? ఇంకోళ్ళ దగ్గర ఏదో బిచ్చమెత్తుకుంటూ, అదేదో చేసుకుంటూ మామూలుగా ఎందుకు నిలబడాలి?**

ఎక్కడా గూడా మీరు ఇతరుల మీద ఆధార పడక్కర్లేదు. సమాజం ఎదుగుతోన్న కొద్దీ, సంపాదించే టటువంటి టెక్నిక్స్ చాలా పెరుగుతాయి. మీరు కొంచెం మనసు మార్చుకుని ఇక్కడుండే రెండు మూడు రోజుల్లో సవ్యమైనటువంటి నిర్ణయాలు తీసుకుని వెళ్ళిపోతే మిమ్మల్ని కోటీశ్వరులుగా మారేడట్టు ఏర్పడే పరిస్థితుల్ని ఎవ్వరూ ఆపలేరు. మీరు ఖచ్చితంగా కోటీశ్వరులు అవుతారు.

**ఒక్క రోజులోనా? ఖచ్చితంగా అవ్వరు ఒక్క రోజులో. అయిదారేళ్ళు మీరు కష్టపడాలి. చాలా కష్టపడాలి.**

*ఆ కష్టపడ్డానికి నేను ఏం ఫార్ములా ఇచ్చాను?*

ప్రపంచం ఎదిరించినా, ఇంట్లోవాళ్ళు ఎదిరించినా, ఎవరు ఎదిరించినా నేను ఉద్యోగం చెయ్యను!

మీరు చదువు మానెయ్ దల్చుకుంటే, దల్చుంటే చదువు మానెయ్యండి! ఏమీ పర్వాలేదు.

కాని మానేశాక ఇప్పుడు తీసుకున్నటువంటి నిర్ణయం మీరు అమలు చెయ్యకపోతే రెండిటికీ చెడిపోతారు.



యూత్‌గా మీరు చూసుకోవలసింది ఏమిటీ అంటే, మీరు నిద్రలేచిన దగ్గర్నుంచి అలసిపోయి మంచం మీద పడిపోయేంత వరకు

You should work hard.

**అంచేత ఈ మొదటి క్లాస్‌లో ఇప్పుడు మీకు చెప్పింది అర్థమయ్యింది కదా. మీరు కోటీశ్వరులు అవ్వాలి అది లక్ష్యం.**


"సమాజసేవ" దయచేసి మర్చిపోండి. "గురువులు అవటం" దయచేసి మర్చిపోండి. "మంత్రజపం" దయచేసి మర్చిపోండి.

అర్థమయ్యింది కదా! ఇవేం వద్దు ఇప్పుడు. ఏమవ్వాలి మీరు? కోటీశ్వరులు అవ్వాలి.

కోటీశ్వరులు అవటానికి మీరు ఏం చేయ గలరు అన్నది చర్చించుకోండి. ఆ చర్చించుకున్న తరవాత మీరు ఖచ్చితంగా కోటీశ్వరులు అవుతారుకదా, వన్ పర్సెంట్ నాది. ఇప్పుడే చెప్తున్నాను మళ్ళా, ఇంత మంది సాక్షుల ముందు. మీరు నాకు ఇవ్వకపోతే నేను ఒప్పుకోను. సరేనా! లేకపోతే తరవాత బాండ్ పేపర్ మీద వ్రాసుకుందాం. సరేనా! అంచేత అవగాహన అయింది కదా! అలా ఆలోచించండమ్మా, డోంట్ వేస్ట్ టైమ్.

కాని కోటీశ్వరులు అవగానే మొట్టమొదట మీరు చెయ్యాల్సింది ఏమిటి? నా వన్ పర్సెంట్ డబ్బు ఎగ్గొట్టటం. అప్పుడేగా కోటీశ్వరులు! అది వద్దు. అది జరక్కుండా, మీరు ఎగ్గొట్టకుండా ఎలాగో నేను చూసుకుంటాను, అది నా బాధ. మీరు ముందు కోటీశ్వరులు అయిపోండి.

ఇక్కడ్నుంచి వెళ్ళేముందు మీరు ఖచ్చితంగా లైన్లో పడిపోతారు. కాని పడిపోవాలంటే నేను చెప్పింది విని ఊరుకోవటం కాదు, ముందు మీరు కొన్ని బూజులు వదిలించుకోండి. ఏం వదిలించుకోమని చెప్పాను నేను ఇప్పుడు,



| | |
|---|---|
| మానవసేవే మాధవసేవ | గుడ్‌బై! |
| విశ్వ కళ్యాణం | గుడ్‌బై! |
| సమాజసేవ | గుడ్‌బై! |
| తల్లితండ్రులు చెప్పినట్టు వింటాము | గుడ్‌బై! |
| పెద్దవాళ్ళు చెప్పినట్టు వింటాము | గుడ్‌బై! |
| ఉద్యోగ ప్రయత్నాలు | గుడ్‌బై! |

*మరి ఏం ప్రయత్నాలు?*

**కోటీశ్వరులం అవటం ఎలా? అంతే, చూద్దాం ఎందుకు కామో!**

APTEL 06225 / 1 / 1 / 99 - TC

ఈ ఎమ్.బి.ఏ.లు అవీ చదివి మీరు ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నారు అంటే అసలు మీ మానసిక భ్రష్టత అర్థమవ్వాలి యూత్‌కి. మీరు అర్థం చేసుకోవాల్సింది అది. మాటలు కొంచెం కటువుగా ఉన్నా అది మీకు అర్థమవుతే మీరు లేచిపోతారు.

**బిజినెస్ మేనేజిమెంట్. హౌటూ డూ బిజినెస్, హౌటూ ఆర్గనైజ్.**
**మీ జీవితాలు మీరు ఆర్గనైజ్ చేసుకోలేకపోతున్నారు.**
**ఎందువల్ల?**

---

మీ జీవితంలో మీ మొదటి లక్ష్యం ఏమవ్వాలి అంటే,

**మీరు ఇతరుల మీద ఆధారపడకుండా,**
**గవర్నమెంటు మీద ఆధారపడకుండా,**
**కుటుంబసభ్యుల మీద ఆధారపడకుండా,**
**మీరు కొన్ని వందల మందికి ఆధారమివ్వగలిగేటటువంటి స్థితికి ఎదగాలి,**
**అది మొట్టమొదట మీరు పెట్టుకోవలసినటువంటి లక్ష్యము.**

**డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ**

Printed Book Packet
Containing Periodical

To
...........................................
...........................................
...........................................
...........................................

From:
Swarnayugamu,
Indra Computers, Sriram Chits Complex,
Near: Nataraj Theatre, Bhimavaram - 534 002,
W.G. Dt. Ph. 35911 (R).


# స్వర్ణయుగము

**వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక**

సంపుటి - 1 ఆగస్టు 2000 సంచిక - 2

రూ. 10/-

## ఉన్నత శిఖరాలను అధిరోహింపజేసే మానసికస్థితులు





డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

ఈ సంచికలో పాఠకులకు తెలియజేస్తున్న విషయాలు, 1999, మే నెల 11 - 17 తేదీలలో జరిగిన యూత్ మెంబర్స్ కేంప్‌లో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఈనాటి యువతకు కోటీశ్వరులు కావాలనే లక్ష్యాన్ని ప్రబోధిస్తూ అందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తూ "ఐశ్వర్యము యొక్క మానసికస్థితి" అనే అంశంపై ఇచ్చిన ఉపన్యాసాలలోనివి.


**స్వర్ణయుగము**

**విడి ప్రతి: రూ. 10.00**
**సంవత్సర చందా: రూ. 120.00**

చందా పంపించవలసిన చిరునామా:

**పి. సీతారాముడు,**
**ఇంద్రా కంప్యూటర్స్,**
**శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,**
**నటరాజ్ థియేటర్ వద్ద,**
**భీమవరం - 534 002,**
**ప.గో. జిల్లా.**
**ఫోన్: 35911 (రెసిడెన్స్)**


**శ్రేయోభిలాషులకు,**
**అభిమానులకు విజ్ఞప్తి**

ఆధ్యాత్మిక విద్యను నిత్యజీవితంతో ముడిపెడుతూ, ఒక నూతన వైజ్ఞానిక పంథాలో అందిస్తున్న డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి ఉపన్యాసాలను సమాజానికి అందించటానికి ప్రయత్నిస్తున్న స్వర్ణయుగము పత్రికకు మీ సంపూర్ణ సహాయ, సహకారాలను అందిస్తూ సాధ్యమైనంత ఎక్కువమంది సభ్యులను పత్రికకు చేర్పించవలసినదిగా కోరుచున్నాను.

ఎడిటర్


Printed, Published and Owned by P. Sita Ramudu and Printed at Bhavana Offset Printers, Vijayawada and Published at 50, Venugopal Nagar, Guntur - 4, A.P.
Editor: P. SITA RAMUDU

Administrative Office:
SWARNAYUGAMU,
Indra Computers, Sriram Chits Complex,
Near: Nataraj Theatre, Bhimavaram - 534 002,
W.G. Dt. Ph. 35911 (R).







భూమిపై స్వర్గావతరణ!
వేద సంస్కృతి పునర్జాగరణ!!
శాంతి, సుఖము, సంపద అందరికీ!!!

# స్వర్ణయుగము

సంపుటి - 1 ఆగస్టు 2000 సంచిక - 2




## ఐశ్వర్యము యొక్క మానసిక స్థితి

**దైవీలక్షణాలను పుష్కలంగా కలిగివుండే భారతీయులను, ఆసూరీ లక్షణాలు ఎక్కువగా కలిగివుండే విదేశీయులు జయించటం అంటే ధర్మాన్ని అధర్మం జయించినట్లేకదా అనే ప్రశ్నకు సమాధానమిస్తూ యోగి అరవిందులు ఇలా అంటారు,**

"భారతదేశం విదేశీయుల చేతిలో ఓడిపోవటానికి కారణం ధర్మానికి విజయం కలగటమే. ఎందుచేతనంటే, సోమరితనం, స్వార్థచింతన, అనైక్యత, బలహీనుల అణచివేత మొదలైన అనేక అసూరీ లక్షణాలతో నిండివున్న ఈనాటి భారతజాతిని క్రమశిక్షణ, సమైక్యత, నిరంతర పరిశ్రమ, అంకితభావం, దేశభక్తి మొదలైన దైవీగుణాలతో ఉండే విదేశీసమూహాలు ఓడించాయి."

అసఫలత, అశాంతి, అనారోగ్యం, దారిద్ర్యం మొదలైన అనేక లేములతో బాధపడుతున్న వారికి కూడా పై సమాధానమే వర్తిస్తుంది. ఏ దైవీలక్షణాలు సహజంగానే మనిషిని పురోగమింపజేస్తాయో, ఆ యా దైవీలక్షణాల సముపార్జనే లక్ష్యంగా కలిగివుండే మానవసమూహాలు ఉండే ప్రతిచోటా వెల్లివిరిసేది **స్వర్ణయుగమే!**

## దైవీలక్షణములు

- భయము లేకుండుట
- చిత్తశుద్ధి
- జ్ఞానయోగస్థితి
- దానము
- బాహ్యేంద్రియ నిగ్రహము
- (జ్ఞాన) యజ్ఞము
- స్వాధ్యాయము
- తపస్సు
- ఋజుత్వము (కపటము లేకుండుట)
- అహింస
- సత్యము
- కోపము లేకుండుట
- త్యాగబుద్ధిగలిగియుండుట
- శాంతిస్వభావము
- కొండెములు చెప్పకుండుట
- ప్రాణులందు దయగలిగియుండుట.
- విషయలోలత్వము లేకుండుట
- మృదుత్వము (క్రౌర్యము లేకుండుట)
- (ధర్మ విరుద్ధకార్యములందు) సిగ్గు
- చంచల స్వభావము లేకుండుట
- ప్రతిభ (లేక, బ్రహ్మ తేజస్సు)
- ఓర్పు (కష్టసహిష్ణుత).
- ధైర్యము
- బాహ్యాభ్యంతర శుచి.
- ద్రోహబుద్ధి లేకుండుట
- అభిమానరాహిత్యము

అభయం సత్వసంశుద్ధిర్జ్ఞానయోగవ్యవస్థితిః
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్.

అహింసా సత్యమక్రోధస్త్యాగశ్శాన్తిరపైశునమ్
దయా భూతేష్వలోలత్వం మార్దవం హ్రీరచాపలమ్.

తేజః క్షమా ధృతిశ్శౌచమద్రోహో నాతిమానితా
భవన్తి సమ్పదం దైవీమభిజాతస్య భారత.

భగవద్గీత 16 - 1,2,3.





## ఉన్నత శిఖరాలను అధిరోహింపజేసే మానసిక స్థితులు

# వ్యవస్థ

జీవితంలో ఉన్నత లక్ష్యానికి చేరుకోవటానికి మొదట నేర్చుకోవలసినది, ఆర్గనైజేషను.
అడ్డదిడ్డంగా కూర్చోవడం అనేది మీ యొక్క మానసికస్థితిని తెలుపుతుంది.
ఆర్గనైజ్డ్‌వేలో కూర్చుంటే మీ యొక్క మానసికస్థితి కరెక్టవుతుంది.
మిలట్రీ వాళ్ళకి మనకి తేడా ఉండడానికి కారణం అదొక్కటే. మిలట్రీ చాలా డిసిప్లిన్డ్ అని మనం ఒప్పుకుంటామా, ఒప్పుకోమా? ఏమిటి తేడా?

మీ ఇంట్లో మీరు మంచినీళ్ళు కోసం గ్లాస్ తీసి పెట్టినప్పుడు, తీసిన చోటే గ్లాను పెడితే వ్యవస్థలో ఉన్నట్లు. ఎక్కడ త్రాగారో అక్కడే పెట్టేస్తే?

"మా అమ్మాయి ఇంజనీరింగ్ చదువుతోంది, మా అబ్బాయి ఇంజనీరింగు చదువుతున్నాడు, అబ్బో చాలా కష్టపడిపోతున్నారు వాళ్ళు" అని మీ అమ్మో నాన్నో తీశారనుకోండి మీరు ఎదగలేరు. తీసిన వస్తువుల్ని ఎక్కడ పడితే అక్కడ పెట్టేస్తే మీరు ఎదగలేరు. అంచేత ఆ మానసికస్థితిని ఇక్కడ తెచ్చుకోండి. ఈ ఏడురోజుల్లో నేను మీకు మొత్తం ఆ మానసికస్థితి గురించి చెప్తాను. ఒకసారి చెప్పింది, రెండోసారి చెప్పించుకోకూడదు. ఒకసారి చెప్పేసాం అనుకోండి ఇంక ఎట్టి పరిస్థితుల్లోనూ దాన్ని రిపీట్ చేయకండి. కనీసం యూత్ అయినా దీనిని పాటించండి.

హారతి ఇస్తోన్నప్పుడు నేను చూస్తాను, ఎప్పుడూ లైన్ కరెక్టుగా వుండదు. కాని వాళ్ళ దగ్గర నుంచి ఇంకా ఏదో ఆశించాలని లేదు నాకు. మీనుంచి చాలా ఆశలువున్నాయి నాకు. అంచేత మీకు కాస్త గట్టిగా చెప్పేది. అర్థం అయ్యింది కదా!

The way of life, ఎలాగ ఆ రిచ్‌నెస్ పనిచేస్తుంది అని చెప్పటానికి చిన్న ఎగ్జాంపులు,

హెల్త్ బాగాలేదు కనుక నేను పడుకున్నాను. పది, పదిహేను రోజులు బట్టీ చాలా సీరియస్‌గా ఉందికదా, పడుకున్నాను. లేచి అనుకుంటున్నాను, "నేను లేటయిపోయానే, అసలు వాళ్ళకి చెప్పు వుంటాను లేటుగా వెళ్ళకండిని, ఇదని" అని. సరే ఒకాయన క్రొత్త బండి తీసుకొచ్చి పెట్టి, మీరు బండి మీద పదండి మాష్టారు అన్నాడు. బండి నేనేం అడగలేదు, ఆ క్షణంలో బండి ఉంటుందని నా మనసులో లేదు.

రిచ్‌నెస్ ఎందుకుంటుంది అంటే ఆ మానసికస్థితిలో ఉంటుంది. ఆ మానసిక స్థితి వస్తే, అవి వస్తాయి మీ దగ్గరకి. ఎలా వస్తాయో చెప్పటానికి ఉదాహరణ ఇచ్చాను అంతే అది. నా గొప్పం కాదు అది. నా మానసికస్థితి యొక్క గొప్ప.

దాన్నే ఏం అంటాం, కొంతమంది మట్టి ముట్టుకుంటే బంగారం అవుతుంది. కొంతమంది బంగారాన్ని ముట్టుకున్నా మట్టి అవుతుంది అని. మన జీవితంలో చూస్తూ ఉంటాం కదా! కాని దానికి కారణం మానసికస్థితే. వాళ్ళ చేతుల్లో ఏం లేదు. ఆ మానసికస్థితిలో ఉంది.

---

భగవంతుడు మనకి ఇరవై నాలుగు గంటలు ఇచ్చాడు!
కోటీశ్వరుడు అయిన వాళ్ళకి ఇరవై తొమ్మిది గంటలు ఇచ్చాడు!
సైంటిస్ట్‌లకి నలభై రెండు గంటలు ఇచ్చాడు!
అంచేత వాళ్ళు ఎక్కువ పని చెయ్యగలుగుతున్నారు.

*ఒప్పుకుంటారా ఇది?*

మీకు ఎంత టైమ్ ఇచ్చాడో, యూనివర్శిటీ ఫస్ట్, క్లాస్ ఫస్ట్ వచ్చే వాళ్ళకి కూడా ఇరవై నాలుగు గంటలే టైమ్ ఉంది. ఫెయిల్ అయ్యే వాడికీ ఇరవై నాలుగు గంటలే టైమ్ ఉంది.

***ఏమిటి తేడా? యూనివర్శిటీ ఫస్ట్ వచ్చిన వాడికీ, వీడికీ ఏమిటి తేడా?***

కాలాన్ని వినియోగించాడు.

వాడు ఎక్కువ తెలివైనవాడు మాష్టారు!

సైకాలజిస్ట్‌లు దీన్ని ఒప్పుకోవటం లేదు.

ఐన్‌స్టీన్ బ్రెయిన్‌ని ఎందుకయినా మంచిదని తీసి పెట్టారు. వాళ్ళు దాన్ని భూతద్దం పెట్టి చూశారు. ఇంకా చూస్తోనే ఉన్నారు. దాని రిజల్టు వాళ్ళకు ఏం వచ్చాయి అంటే, ఐన్‌స్టీన్ గూడా అతని బ్రెయిన్‌లోని సెవెన్ పర్సంట్ మాత్రమే ఉపయోగించుకున్నాడు అని.

అంటే ఐన్‌స్టీన్ గూడా తన యొక్క బ్రెయిన్ యొక్క సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోలేదు.

***అంటే మనం ఎంత వినియోగించుకుంటూ ఉండివుంటాం?***





అంచేత షార్ట్‌కట్ ఏదీ నేను మీకు చెప్పలేను అని చెప్పాను గదా, నో షార్ట్‌కట్స్! అవస్థపడాల్సిందే మీరు. ఆ కష్టపడటంలో మొట్టమొదట ఇప్పుడు నేను మీకు నేర్పింది ఏమిటి? వ్యవస్థ. కూర్చుంటే ఆ కూర్చునేటప్పుడు మీ ముద్ర ఉండాలి. ఈ గురువుల యొక్క జీవితచరిత్ర చదువుతూ ఉంటాం, సైంటిస్ట్‌ల యొక్క జీవిత చరిత్ర చదువుతూ ఉంటాం. గురువుల యొక్క జీవితచరిత్రలు, సైంటిస్ట్‌ల యొక్క జీవితచరిత్రలలో మొట్టమొదట మనం నేర్చుకునేది అదే.


**వెంకయ్యస్వామి** గురించి చదువుతాం. ఆయన చిన్నప్పుడు భూమి దున్నేవాడట. అప్పుడు ఆయనని చాలా అందంగా, అద్భుతంగా ఆయన్ని **పిచ్చి వెంకయ్య** అని పిలిచేవారు. ఎందుకంటే ఆయన చేసే పనులన్నీ పిచ్చి పిచ్చిగా ఉండేవి. ఎంచేతంటే అందరూ మూల పడేసిన వస్తువులు లైన్లో పెట్టటం లాంటివి చేసేవాడు. ఆయన నాగలి పట్టి ఎకరాలు ఎకరాలు దున్నితే, ఆ నాగలిగీత లైన్లో ఉండేదిట, ఒకే ఒక లైన్లో.

శ్రీరామశర్మ ఆచార్య, మా గురుదేవులు యోగవిద్య నేర్చుకోవటానికి ఒక చోటకి వెళ్ళారు. అప్పుడు ఆయనకి నేర్పినటువంటి యోగవిద్య ఏమిటంటే,

పళ్ళు తోముకోవటం ఎలా?
లెట్రిన్‌లు కడగటం ఎలా?

అదీ ఆయనకు నేర్పినటువంటి యోగవిద్య. ఆయన జీవితాన్ని చదవండి. ఆ రెండూ మనం కరెక్ట్‌గా చెయ్యం. అదీ మనం చేస్తోన్నటువంటి తప్పు.

వ్యవస్థ ఆర్గనైజేషన్.



పండిత శ్రీరామశర్మ ఆచార్య

గాంధీగారి వద్ద యోగాభ్యాసము నేర్చుకునే కోరిక నాకు కలిగినది. సబర్మతీ ఆశ్రమానికి ఉత్తరము వ్రాసి కొన్ని నెలలు ఉండే అనుమతిని పొందాను. వెంటనే అచ్చటకు చేరుకున్నాను. రెండవరోజు నుండే నాకు పని అప్పగించారు. అది పాయిఖానాలను (latrines) కడుగుట, ఆశ్రమపు ముంగిలిని శుభ్రముగా నుంచుట. ఆశ్రమవాసులకు మొదట ఈయబడే నియమము చెత్తాచెదారము తీసివేసి తను ఉన్న స్థలాన్ని స్వచ్ఛంగా ఉంచుకొనుట. లెట్రిన్స్‌లను నేను చాలా జాగ్రత్తగా కడిగాను. కానీ నిరీక్షకునకు నా పని నచ్చలేదు. తప్పులను చూపించి నాచేత మరల కడిగించారు. శరీరాన్ని ఎంత శుభ్రముగా ఉంచుకుంటామో అంత శుభ్రముగా పాకీదొడ్డిని కూడా ఉంచాలి అన్నారు. అప్పటి నుండీ నిరీక్షకుని తృప్తి మేరకు నేను పనిచేశాను.

(పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య "ఆత్మకథ" నుండి.)

### ఏం ఆర్గనైజ్ చేసుకోవాలి?

**మీ జీవితాన్ని ఆర్గనైజ్ చేసుకోండి.**
**మీ కాలాన్ని ఆర్గనైజ్ చేసుకోండి.**

ఇక్కడ అది ఎలా ఆర్గనైజ్ చేసుకోవాలో మీరు నేర్చుకోండి. అంత కంటే ఇంకేం లేదు. సంఘటనలు ఎలా జరుగుతూ ఉంటాయో అని మొత్తం మేజిక్ చెప్పాను కదా!

ఆ ఆర్గనైజ్ చేసుకోవటానికి నా దగ్గరకు వచ్చిన వాళ్ళకు ఏదైనా ఒకటి చెప్తే చాలామంది ఏమంటారు అంటే "మా ఇంట్లో చేసుకుంటామండి సాధనలు!" మా ఇంట్లో చదువు కుంటామండి, మా ఇంట్లో ఉద్యోగం చేసుకుంటామండి అని ఎందుకు అనరో నాకు ఇంతవరకూ అర్థంకాలేదు.

"ఉద్యోగం మా ఇంట్లో చేసుకుంటామండి! ఎందుకు, మీరు ఉద్యోగం ఇచ్చేశారు కదా! మేం ఆఫీసుకి రావటం ఎందుకు?" ఇంకా తమాషా ఏమిటి? అసలు ఇండియాలో ఉద్యోగం చెయ్యం మేము, అమెరికాలో ఉద్యోగం చేస్తాం అంటాం. అదేంటో మరి ఇంట్లో చేస్తాం అనరు వాళ్ళు. కానీ సాధనలు ఇవంతా చెయ్యాల్సి వచ్చేసరికల్లా ఎక్కడ చేస్తారు? వంటింట్లోనో, పని చేస్తోనో.

***వంటపని చేస్తూ చేసుకోవచ్చా?***
***మొఖం కడుక్కుంటూ చేసుకోవచ్చా?***

ఈ పరమ మూర్ఖత్వం వల్ల నాశనం అయ్యాం మనం. మీరు ఏదైనా ఒక విషయాన్ని అడుగుతూ ఉన్నప్పుడు, ఒక విషయాన్ని చేస్తోన్నప్పుడు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండండి.

ఇప్పుడు ఇంజనీరింగ్‌లో సీట్ కావాలి అన్నారు. మీ ఇంటి ప్రక్కన ఇంజనీరింగ్ సీట్ రాలేదు, ఎక్కడో సీట్ వచ్చింది. ఏం చేస్తారు? జాయిన్ అవుతారా జాయిన్ అవరా? ఏం ఎందుకు, ఇంటి ప్రక్కన రాలేదుగా? అంటే అక్కడ ఏది ఇంపార్టెంటు? ఇంజనీరింగా, ఇంట్లో ఉండటమా?


కానీ మిగతా వాటిలో మన ప్రవర్తన ఎలా ఉంటోంది? ఏది మీకు ఇంపార్టెంట్ అనిపిస్తోందో ఆ ఫలితాలే వస్తాయి. ఈ తప్పు చాలాసార్లు చేస్తాం మనం. చాలా జాగ్రత్తగా మీ మానసిక స్థితిని వెనక్కి మళ్ళించుకోవాలి.

ఒకరోజు కట్టెలు కొట్టే పని ఇయ్యబడినది. చేశాను. నిరీక్షకుడు వచ్చి కట్టెలు బాగానే కొట్టావు. కానీ అక్కడ పడివుండే చిన్న చిన్న చితుకులు ఎవరికైనా గుచ్చుకోవచ్చును. వాటిని జాగ్రత్తగా ఏరి వంట ఇంట్లోకి తీసుకొని వెళ్ళు, ఇంధనమునకు పనికి వస్తాయి అన్నారు. అలానే చేశాను. ఇదే పనిని చాలా రోజులు నాచేత చేయించారు. ఒక రోజున వేపచెట్టునుండి పళ్ళు తోముకొనుటకు వేపపుల్లతుంచి దంతధావనము చేసుకుంటూ ఉంటే ఆ రోజు నిరీక్షకురాలైన మీరాబహన్ చూచి, "అనవసరముగా అంత పెద్దపుల్లను ఎందుకు విరిచావు. ఒకవేళ విరిస్తే ఒకముక్క ఇతరులకు ఇవ్వవచ్చునుకదా!" అన్నది. అంతేకాక "ఉమ్మిని ఎక్కడ పడితే అక్కడకాక, కాలువలోనే ఉమ్మాలి" అన్నది.

(పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య "ఆత్మకథ" నుండి.)








**ఎప్పుడూ గూడా మీరు గుర్తుంచుకోవలసింది ఏమిటో అంటే లక్ష్యసాధన.**
**మనం అనుకున్నది జరగాలి కాని, మనం అనుకున్నది ఏమిటి,**
**అది ఎంత గొప్పది అనేది ఇంపార్టెంట్ కాదు.**

నువ్వు ఏదో ఒకటి అనుకున్నావు, అది జరగాల్సిందే, అది పూర్తవ్వాల్సిందే. అది పూర్తవ్వకుండా ఇంకో పని చెయ్యము!

చిన్న చిన్న విషయాలు, టీవీలో ఏదో ప్రోగ్రామ్ వస్తోంది. మంచినీళ్ళు త్రాగుతున్నాం, మంచినీళ్ళు త్రాగుతూ టి.వి దగ్గరకు వెళ్ళిపోతాం. వద్దు, మంచినీళ్ళు త్రాగి గ్లాస్ పెట్టి వెళ్ళండి. దానివల్ల మీరు నేర్చుకునేటటువంటిది, మనసుకి ఏం చెప్తున్నారు? నోర్మయ్!

*చేస్తోన్నటువంటి పనిని పూర్తిచేసి అప్పుడు రెండోపనికి వెళ్ళండి.*
*అదొక మానసికస్థితి. ఆ మానసికస్థితికి ఎవరు దగ్గరగా ఉంటారో,*
*వాళ్ళు ఆటోమాటిగ్గా కోటీశ్వరులు అయిపోతారు.*

*ఇది సంభవమేనా?*

పాకిస్తాను, భారతదేశ స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశ విభజన జరిగింది. తెలుసుకదా! దేశ విభజన జరిగినప్పుడు ఇటువేపు, అటువేపు గూడా చాలామంది కోటీశ్వరులు కట్టుబట్టలతో పరిగెట్టుకొచ్చారు. ఈ దేశంలో ఉన్నటువంటి కోటీశ్వరులు అటు వెళ్ళిపోయారు. అక్కడున్నటువంటి కోటీశ్వరులు ఇటు వచ్చేశారు. మళ్ళీ వాళ్ళు ఇక్కడ కోటీశ్వరులు అయిపోయారు.

కాని గవర్నమెంట్ వీళ్ళకు సైట్స్ ఇచ్చేయండి, పాపం చాలా బీదవాళ్ళు అని శాంక్షన్ చేస్తుంది. వాళ్ళు ఇంకాస్త బీదవాళ్ళు అయిపోతారు. ఆ సైట్ ఎవరికి పోతుంది?

**కొన్ని కొన్ని విలక్షణమైనటువంటి సిద్ధాంతాలు ఉన్నాయి.**

ఒక ఫేక్టరీ ఉంటుంది. ఫేక్టరీ చుట్టూ కొన్ని పెద్దపెద్ద భవనాలుంటాయి. ఆ భవనాల చుట్టూ ఆ భవనాలలో పనిచేస్తోన్నటువంటి కార్మికుల గుడిసెలు ఉంటాయి. నినాదం ఏమిటి? కార్మికులు గుడిసెల్లో ఉండకూడదు!

### అంచేత ఏం చెయ్యాలి?

ఆ కోటీశ్వరుణ్ణి నువ్వు మామూలు వ్యక్తిగా దింపి పారెయ్. వాడికి కావలసినటువంటి ఫ్రీడమ్ కానీ, వాడికి కావలసినటువంటి వనరులు కానీ నువ్వు ఇవ్వకు. వాడు ఫ్యాక్టరీ మూసేస్తాడు.

***మూసేస్తే ఏమవుతుంది? ఏమవుతుందో మీరు ఊహించి చెప్పండి?***

గవర్నమెంట్ ఆర్డరిచ్చి, ఓ ఉదాహరణగా గవర్నమెంట్ ఆర్డరిచ్చి మీరు పని చేసుకోండయ్యా, వర్కర్స్‌ని "మీరు పనిచేసుకోండి, వచ్చే లాభాలు మీరు తీసుకోండి" అని అంటే ఫేక్టరీ రన్ అవుతుందనా మీ ఉద్దేశ్యం?

గవర్నమెంట్ ఫ్యాక్టరీస్ అన్నీ లాసెస్‌లోనే ఉంటాయి అని తెలుసు కదా మీకు. తెలీదా? వాటినే ప్రైవేట్ ఇండస్ట్రీస్ రన్ చేసుకుంటాయనుకోండి, అవే ప్రాఫిట్‌లోకి వచ్చేస్తాయి. కారణం ఏమిటి?

**ఒక వ్యక్తి దాన్ని బాధ్యతగా తీసుకుంటాడు.**





అంచేత మీరు కోటీశ్వరులు అవ్వాలి అంటే మీరు మొట్టమొదట నేర్చుకోవాల్సినటువంటి లక్షణం ఏమిటి? బాధ్యత.

మీరు బాధ్యత తీసుకోగలుగుతున్నారా?

మనం ఉద్యోగ ప్రయత్నమే చేస్తున్నాం అంటే అసలు బాధ్యత వద్దనేగా?

మీ మానసిక లక్షణం ఉద్యోగాల మీద ఉందనుకోండి, అర్థం ఏమిటి?

మాకు బాధ్యత వద్దు, ఇంకోడు ఎవడో చేసుకుంటూ ఉంటాడు అనేగా!

"పది గంటలకు ఎవడు స్కూలు తెరుస్తాడో, వాచ్‌మెన్ ఉంటాడో ఉండడో, బల్లలు ఉంటాయో ఉండవో, ఫేనులు ఉంటాయో ఉండవో మాకు ఎందుకు? పదిగంటలకు రమ్మంటే పదిన్నరకి వస్తాం మేం." కారణం ఏం చెప్తాం, గేటు పడిపోయింది అని. లేకపోతే ఇంట్లో అప్పుడే బంధువులు ఎవరో వచ్చారు వాళ్ళతో కబుర్లు చెప్పుకుంటూ ఉన్నాం. అంచేత లేట్‌గా వచ్చాం!

### ఓనరనేవాడు ఏం చేస్తాడు?

అసలు ఇంటికి వెళ్ళడు వాడు. ఎప్పుడూ అక్కడే ఉంటాడు. తను ఉండే ఇంట్లో వాళ్ళెవరితోనూ "అబ్బా! నేను ఎంత అలసిపోయానో" అని చెప్పడు. అసలు ఇంకా పని పూర్తవలేదు గబుక్కున అన్నం పెట్టేసెయ్ మళ్ళా వెళ్ళిపోయి పని చేసుకుంటాను అంటాడు.

### ఉద్యోగస్తుడు ఏం చేస్తాడు?

"ఖర్మ!" స్టూడెంట్స్ జాయినయ్యారా లేదా, స్టూడెంట్స్ వచ్చారా లేదా, వచ్చిన స్టూడెంట్స్‌కి టీచర్లు పాఠం చెప్తున్నారా లేదా, ఇవంతా పట్టించుకోడు.

ఎవడు పట్టించుకుంటాడు? పెట్టినవాడు పట్టించుకుంటాడు. అంచేత లాభాలు వస్తే ఎవరికి వస్తాయి? ...... అంటే ఎంచేతన్నమాట? బాధ్యత తీసుకున్నాడు కనుక, లాభాలు గూడా వాడికే వస్తాయి.

అంచేత ఫస్ట్ పాయింట్స్ మీరు నేర్చుకోవలసింది

వ్యవస్థ, బాధ్యత.

అవి మీ మెంటల్ మేకప్‌లోకి వెళ్ళాలి.

ఏ పని చేసినా ఇవి రెండూ ఉండాలి.

బాధ్యత తెలుసుకున్నాం! సరిపోదు. ఆ బాధ్యతకు కావలసినటువంటి వ్యవస్థ కూడా తెలుసుకోవాలి. ఈ రెండు లక్షణాలూ మామూలు వ్యక్తులకంటే మీలో చాలా ఎక్కువగా ఉండాలి.

**లేవు! నేర్చుకోవచ్చు, ప్రకృతిలో ప్రతిదీ నేర్చుకోవచ్చు.**

పరమ కిరాతకులు అయిన వ్యక్తులు మహర్షులుగా మారారు. అనేక ఉదాహరణలు ఉన్నాయి కదా! మామూలు వ్యక్తులు పరిస్థితుల యొక్క ప్రభావం వల్ల కిరాతకులుగా మారారు.

ఎలాగైనా మారిపోవచ్చు. మీరు ఎలా మారదల్చుకున్నారు అన్నది మీరు నిర్ణయించుకోవాలి. అంచేత మొట్టమొదట మీరు నేర్చుకోవలసింది ఏమిటి అంటే వ్యవస్థ.

నేను ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదువుతోన్నప్పుడు కోటేశ్వరరావు అని ఒక ఎమ్మెస్సీ స్టూడెంటు మేథమెటిక్సు చదువుతూ ఉండేవాడు. అతని గురించి ఒక సంఘటన మీతో చాలాసార్లు చెప్పాను. కానీ వ్యవస్థ గురించి చెప్పలేదేమో నేను.

ఒకరోజు మా క్లాసులు తొందరగా అయిపోయాయి. ఆ హాస్టల్‌లో రూల్ ఏమిటంటే ఒక రూమ్‌లో ఇద్దరుంటారు. రెండు ద్వారాలుంటాయి. ఒక ద్వారంవైపు నుంచి వస్తే ఒకడి పార్ట్ వస్తుంది. రెండోవైపు నుంచి వస్తే ఇంకొక పార్ట్ వస్తుంది. కాని గది ఒకటే. బెనారస్ హిందూయూనివర్శిటీలో ఆ సంవత్సరం కెమిస్ట్రీ, మేథమెటిక్స్ వాళ్ళిద్దరికీ కలిపి ఒక గది ఇవ్వటం ఒక ఆనవాయితీ. సరే నేను అతని రూమ్‌కి నేను వెళ్ళాను. ముసుగుపెట్టుకుని ఉన్నాడు కోటేశ్వరరావు. ఏమయ్యా నిద్రపోతున్నావా అని అడిగాను నేను. "ఆ!" అన్నాడు వాడు. నాకు ఎంతో నవ్వువచ్చింది.

కారణం ఏమిటి? నిద్రపోతున్నవాడు "ఆ" అంటే వాడు ఎలా నిద్రపోతాడు? అది ఏ సందర్భంలో ఆ కథ చెప్తానంటే నేను, మీరు ధ్యానం చేస్తున్నారా? "ఊ" అన్నారనుకోండి, నాకు అంత నవ్వు వస్తుంది. ఎంచేతంటే ధ్యానం చేస్తున్నవాడికి బాహ్య ప్రపంచం ఏం తెలీదు. ఊ అన్నారనుకోండి, "అబ్బ ఎంత గొడవగా ఉందో మాష్టారు!" అంటే అసలు మీరు ధ్యానం చెయటంలేదు. అది, ఆ విషయంలో చెప్పాను.

కాని మీకు సంబంధించిన విషయంలో అతని యొక్క తమాషా ఏమిటంటే, విరిగిపోయిన పెన్సిల్ ముక్కతో సహా ఖచ్చితంగా ఆర్డర్‌లో ఉండేది. అతనిని ఏదైనా ఒకటి అడిగాం అనుకోండి, అదుగో

ఫలానా అల్మారలో, ఉంటాయి కదా రెండు మూడు అల్మారలు,

"ఫలానా అల్మారలో, ఆ అయిదో అరలో, పదిహేనో పుస్తకం వెనకాతల,

మీకు ఆ విరిగిపోయిన పెన్సిలు ముక్క కనిపిస్తుంది"

అది ఖచ్చితంగా అక్కడే ఉంటుంది.

**వ్యవస్థ! ఆ వ్యవస్థ.**

మన వ్యవస్థ ఎలా ఉంటుంది, రోజూ చెప్పేటటువంటి పురుషసూక్తం కాని, మంత్ర పుష్పాంజలి కాని మళ్ళా ఆ క్షణానికి వెతుక్కోవలసిందే. అంచేత అది ఏ దేవాలయం అయినా మీకు ఫలితాలు ఇవ్వదు. ఎంచేతంటే వ్యవస్థ లేదు కనక. కాని రోజూ చేస్తూ ఉంటే ఏమవుతుంది అది, ఎంత అవ్యవస్థింగా ఉన్న వ్యక్తి అయినా రోజూ అది చేస్తున్నాడనుకో ఖచ్చితంగా అది వ్యవస్థలో పడుతుంది. అందుకు రోజూ చేయమనేది. అర్థమయ్యింది కదా!

**అంచేత వ్యవస్థీకృతమైనటువంటి జీవితం.**





*ఇంతకీ దేన్ని వ్యవస్థలో పెట్టుకోవాలి మీరు, ఎలా?*

*జీవితాన్ని వ్యవస్థలో పెట్టుకోవటానికి మార్గం ఏమిటని?*

*మీ దగ్గరున్నటువంటి వనరులు ఏమిటి?*

*దేనితో మొదలెట్టాలి మీరు?*

మన లక్ష్యం చాలా చిన్న లక్ష్యమే ఉంది. కోటీశ్వరులమే అవుదాం అనుకుంటున్నాం. మల్టీ మిలియనీర్స్‌మి అవుదామని మనకు ఆశలేదు. పెద్ద కోరికలు వద్దు మనకి. చాలా చిన్న కోరిక ఏమిటీ అంటే కోటీశ్వరులు అవుదామని. మరి అవ్వాలంటే పెట్టుబడి పెట్టాలి కదా! మీకు ఉందా లేదా? కోటీశ్వరులం అవుదాం అనుకునేటటువంటి వ్యక్తులకి పెట్టుబడి కావాలి కదా!

మరి లోన్‌కి ఎవరి దగ్గరికి అప్లయి చేద్దాం? చంద్రబాబు నాయుడా? వాజ్‌పేయికి అనుకుంటే, ఇప్పుడు గవర్నమెంట్ పడిపోయింది, కొత్త గవర్నమెంట్ వస్తే తప్ప మనం లోన్ అప్లయి చేయలేం. వరల్డ్ బ్యాంక్‌కి వెళ్ళచ్చేమో! అందరం అక్కడి నుంచే లోన్‌లు తెస్తున్నాం. చివరికి మన ఆంధ్రా, మన ఇండియా మొత్తం గూడా వరల్డ్ బ్యాంక్‌కి తాకట్టు అయిపోతుందేమో! తెలీదు అది ఏమవుతుందో! అది అంత సీరియస్‌గా తీసుకోకండి. మరి ఆ పని చేద్దామా అని. లేకపోతే నారాయణరావు గారిని అడుగుదాం. రూమ్ ఇచ్చారుగదా ఆయన, లోన్, పెట్టుబడి గూడా ఇస్తారేమో ఆలోచిద్దాం.

*ఎవర్నడుదాం లోన్, పెట్టుబడి! పెట్టుబడి ఏమిటని?*

మనం సమయము, శ్రమ తప్ప ఇంకేం పెట్టుబడీ పెట్టక్కర్లేదు.
మీరు అది ఎప్పుడూ గుర్తుంచుకోండి.
**బయట వాళ్ళ దగ్గర్నుంచి నువ్వు డబ్బు తెచ్చుకున్నావు అంటేనే ఫినిష్ నువ్వు!**
అంచేత మీరు వ్యవస్థీకృతం చేసుకోవలసింది ఏమిటీ అంటే మీ కాలాన్ని

సరే ఒంటిగంటకి హారతి పూర్తయింది. నాలుగు గంటలకి మాష్టారు వస్తానన్నారు. యాజ్ యూజువల్ రారు. పొలిటికల్ లీడర్సు, గురువులు టైమ్‌కి రారుగా! మరి మీరేంచేశారు? ఆ తపన, ఆ ఆవేదన! ఒంటిగంటకి వెళ్ళాం మనం, భోజనం చేశాం. నాలుగు గంటలకి మాష్టారు చెప్తాం అన్నారు. అంటే మీకు టైమ్ ఎంత మిగిలింది, త్రీ అవర్స్. ఏం చేశారు ఆ త్రీ అవర్స్? డిస్కస్ చేసుకున్నారు, వెరీగుడ్! ఆ డిస్కషన్ రిజల్టు ఏమిటి? అది ఒక యాస్పెక్ట్.

# విశాల దృక్పథం

ఇంకొక యాస్పెక్ట్ ఎప్పుడూ మనం ఎక్కడ చాలా తప్పు చేస్తాం అంటే గ్రూప్ యాక్టివిటీ ఉండదు. మీరు చూస్తూనేవుంటారు,

బట్టల షాపులన్నీ ఒకచోట ఉంటాయి.
హోటల్స్ అన్నీ ఒకచోట ఉంటాయి,
మెడికల్ షాప్స్ అన్నీ ఒకచోట ఉంటాయి,
**హాస్పిటల్స్ అన్నీ ఒకచోట ఉంటాయి. అది అబ్జర్వ్ చేశారా?**
ఇనుము యొక్క కణాలన్నీ గూడా ప్రకృతిలో ఒకచోట ఉంటాయి.
రాగియొక్క కణాలన్నీ ప్రకృతిలో ఒకచోట ఉంటాయి.

**ఇదంతా ఏం చెప్తోంది మీకు?**

వ్యవస్థ!

**ఇంకా ఏమైనా చెప్తోందా? వ్యవస్థ కరెక్ట్! అది ప్రకృతి యొక్క వ్యవస్థ.**

ఒకేరకమైన వస్తువులు ఒకచోట చేరతాయి అంటే అర్థం ఏమిటి,
ఒకేరకమైనటువంటి భావాలన్నీ గూడా ఒకేచోట చేరతాయి.
అంచేత మీరు ఎటువంటి వాళ్లతో చేరాలి? ........
అంచేత ముందు ఒక క్లబ్ మీరు పెట్టుకోవాలి. ఆ క్లబ్ పేరు ఏం చెప్తాం,
**"మల్టీ మిలియనీర్ క్లబ్"**
అని పెట్టుకోవాలి మీరు. అంతేగా!





క్లబ్ అవుతే పెట్టేసుకుంటాం దానికేం ఉంది. పేరే కోటేశ్వరరావు, ఎక్కడున్నాడు? పేరు కోటేశ్వరరావు, ఎక్కడుంటాడు? ........ ....... తప్పు అక్కడ ఎక్కడ జరుగుతోంది, పేర్లలో ఏం లేదు. ఆ క్లబ్‌లో ఏం లేదు, క్లబ్‌కి మీరు ఏదైనా పేరు పెట్టుకోండి. క్లబ్‌కెళ్ళాడు అంటే అర్థం ఏమిటి? ఆ క్లబ్‌లో ఏ సంఘటనలు జరుగుతాయో వాటిమీద వీడికి ఇష్టం ఉంది. ఇంక వాడు ఆఫీసునుంచి ఇంటికి గూడా వెళ్ళడు, ఆ క్లబ్‌కి పరిగెడతాడు. క్లబ్ కెళ్ళాక అతను ఇంటికి రాడు కదా!

అనంతపూర్‌లో మేమున్నప్పుడు ఏదైనా అవసరం వస్తే ఆఫీసర్స్ క్లబ్‌కి వెళ్ళేవాళ్ళం. ఆఫీసర్సు ఆఫీసులో ఉండేవాళ్ళు కాదు, ఇంట్లోనూ ఉండే వాళ్ళు కాదు. టేబుల్ టెన్నిస్ ఆడుతూనో, ఏదో చేస్తూ వాళ్ళు ఆ ఆఫీసర్సు క్లబ్‌లో ఉండేవాళ్ళు. అంచేత వాళ్ళతో ఏదైనా పనుంటే ఎక్కడకి వెళ్ళి చేయించుకోవాలి? అర్థమయిందిగదా! అంటే క్లబ్ అనే పాయింట్ మీకు అర్థమవుతోందా, నేను ఏ ఫీలింగ్ మీకు ఇవ్వదల్చుకున్నానో? మీరు ఎక్కడున్నా ఆ స్థితిలో ఉండాలి.

ఒక రిచ్‌మేన్, వాడి యొక్క పేదతనంలో గూడా వాడు
రిచ్ అయిన పేదవాడుగా ఉంటాడు.

ఆ రిచ్‌నెస్! క్లబ్ అంటే అది నా ఉద్దేశ్యం. మన ఆలోచనలన్నీ గూడా ఆ విషయంలో అలా రిచ్‌గా ఉండాలి. ఆ క్లబ్‌లో ఉన్నాం అన్నమాట. అంచేత మనం ఏం చేశాం, గురుసత్తా అని గురువులకో క్లబ్ పడేశాం. అంతేగదా అదీ చేసింది మనం అక్కడ. భౌతికంగా మన కంటికి కనిపించే సింపుల్ నియమం గురువులకి కూడా వర్తిస్తుంది. అందరికీ వర్తిస్తుంది.

**అంచేత మీరు ఒక రిచ్ క్లబ్‌లో జాయినయితే మీ మాటలు గాని, మీ చేతలు గాని ఏ లెవెల్‌లో ఉండాలి?**

రెండు వందల రూపాయలు పెట్టి ఏదో చెయ్యాలి!
అమ్మో రెండువందలా!

**ఇంక నువ్వేం రిచ్ అవుతావ్. రెండు వందలేగా, ఎలాగో అలా వస్తాయి.**

"నా జేబులో ఒక నయాపైసా లేదు, కాని నేను చేసేటటువంటి పన్లన్నీ గూడా కోట్లతో
ఉండేటటువంటి ప్రణాళికలే. వేయటమే కాకుండా దొన్ని నేను సాధిస్తాను."

అది ఎలాంటి ఆలోచన అది, ఒక కోటీశ్వరుడికి ఉండేటటువంటి ఆలోచన. ఇవి నిజంగా ఒక వ్యక్తి యొక్క (పూజ్యగురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య) ఆత్మకథలో ఆయన వ్రాసుకున్నటువంటి వాక్యాలు. అలా కోట్ల కోట్ల కోట్ల రూపాయల ప్రణాళికలు ఆయన వేశాడు, చేస్తున్నాడు. ఆయన వెళ్ళిపోయిన తరవాత గూడా ఆ ప్రణాళిక ఇప్పటికీ జరుగుతున్నాయి. ఎంచేత? ఆయన యొక్క ఆలోచనల యొక్క రిచ్‌నెస్ అది. అది అర్థం చేసుకోండి మీరు.

# నిర్విరామ కృషి

**రిచ్‌నెస్ అనేదాన్ని ఆపాదించలేం అది. అది వస్తుంది. తెచ్చుకోవచ్చు.**

**మీ మీద సూపర్ ఇంపోజ్ చేయను.**

***ఎవడైనా నాకు ఇస్తే డబ్బు చావుండును అనుకునేవాడు అడుక్కునేవాడా, ధనవంతుడా!***

"ఎవడైనా ఇస్తే చావుండును నాకు!" అడుక్కునేవాడేగా!

అంచేత ధనవంతత్వము అనేటటువంటి మాట, మరి నాకు తెలీదు దాన్ని ఏమంటామో, కానీ ఆ భావం అర్థమయ్యింది గదా! ఆ రిచ్‌నెస్ అనేది రావాలంటే మొట్టమొదట మీకేం అలవాటవ్వాలి?

**ఇవ్వటం రావాలి.**

ఇవ్వటమే గదా మా అమ్మదో, మా నాన్నదో గోల్డ్ వాచీ ఉంది. అదేదో ఉంది. అది తీసుకుని ఇచ్చేస్తాను అంటే దాన్ని రిచ్‌నెస్ అనం. దాన్ని దొంగతనం అంటాం. "మా అమ్మదేగా ఇచ్చాను మాష్టారూ!" వద్దు. మీది అనేది ఏమైనా ఉంటే అది ఇవ్వండి.

**మీది ఏం ఉంది?**

**మీది అని చెప్పుకోవటానికి మీ దగ్గర ఏదైనా ఉందా?**

శ్రమ, కాలము మీవే. అది పెట్టుబడిగా పెట్టుకోండి.

అది అర్థం చేసుకోండి.

శ్రమ, సమయము వీటిని మీరు నాటుకోండి.





శ్రమ, సమయము వీటిని మీరు నాటటం నేర్చుకుంటే, వీళ్ళకి ఎప్పుడూ చెప్తూ ఉంటాను కదా, కంప్యూటర్స్ ఉన్నాయి. రిపీటెడ్‌గా ఎందుకు చెప్పేది అంటే ఎలా ఆ అకేషన్ మిస్సవుతామో అని. నిరంతరం నేను కంప్యూటర్స్ ప్రాక్టీస్ చేసుకోండి అని చెప్తానే ఉంటాను. అప్పుడు కరెక్ట్‌గా నేర్చుకోలేదు. ఇప్పుడు కంప్యూటర్ నేర్చుకుందాం అని మనుష్యులు వస్తున్నారు, కంప్యూటర్ సెంటర్ పెడదాం అంటే నేర్పేవాళ్ళు లేరు. ఇప్పటికి ఆరుగురు తిరిగివచ్చి వెళ్ళారన్నారు నారాయణరావుగారు. ఎందుకు అంటే అక్కడున్నటువంటి వ్యక్తికి అవగాహనలేదు దాని గురించి.

మూడేళ్ళు వాళ్ళు అక్కడ ఉన్నారు. కంప్యూటర్‌లు ఎదురుగుండా ఉన్నాయి, వీళ్ళు ఎదురుగుండా ఉన్నారు. చెక్క భజనలు చేస్తూ కుర్చున్నారు. కోపట్టం లేదమ్మా, మీరు ఎలా తప్పు చేస్తున్నారో చెప్తున్నాను నేను. ఎంచేతంటే మీ తప్పులు మీకు ఎత్తి చూపించకపోతే ఇంకొకళ్ళు ఎవరూ మీకు మీ తప్పులు చెప్పరు. అందరూ మీరు చాలా మంచివాళ్ళు అంటారు, ఏం లాభం? మీరు ఎదగరు. చేసిన తప్పులు అవి. మరి అక్కడ ఏం చేశారు?

శ్రమ, సమయము రెండూ ఉన్నాయి. ఇప్పుడు రెండువేలుకి దగ్గర పడ్డాం.

## ఇప్పుడెక్కడ నేర్చుకుంటాం?

నేర్చుకోండి ఇప్పుడైనా! ఇప్పుడు రాత్రీ పగలూ నేర్చుకోండి. బయట ఎవడైనా ఒకడు ఆ ఇంగ్లీష్ డి.టి.పి ఏదో ఒకటి నేర్చుకోండి, ఆ నేర్చుకుని వచ్చింది ఇక్కడి వాళ్ళు రాత్రీ పగల్లూ ఎందుకు నేర్చుకోలేరు?

రాత్రీ పగలూ ఎందుకు నేర్చుకోలేరు అనేటటువంటి మానసికస్థితి మీకు రావాలి. అది నేను చెప్తే రాదది. అది వస్తే మిమ్మల్ని రిచ్ పీపుల్‌గా మార్చడానికి ఎవ్వరూ ప్రపంచంలో ఆపలేరు. మీరు అది అర్థం చేసుకోండి.

It is a psychological state.

# కృతజ్ఞత

"నేనేం చేయలేను. నన్ను ఎవడూ లైక్ చేయటం లేదు,
నన్ను ఎవడూ ప్రేమించటంలేదు!"

*నువ్వు ఎందుకు అడుక్కోవటం ప్రేమని?*

నిన్ను ఎవడూ ప్రేమించటం లేదు! అడుక్కుంటే, నువు నన్ను ప్రేమించు అంటే అది జాలి చూపించినట్టు అవుతుంది. ప్రేమించినట్టు అవదు. చాలామంది పిల్లలకి ఆ జాఢ్యం ఉంది.

**మా అమ్మా నాన్నా వాళ్ళు నన్ను ప్రేమించటంలేదు!**

ప్రేమించకపోతే నువ్వు ఇంతవాడివి ఎలా అయ్యావు?
అమెరికాలో అక్కడలాగా రోడ్డు మీద పడేసుంటే?
ఆహో, ఇంకా ఏదో ప్రేమలు కావాలట!

**ముందు అది వదులుకోండి, ఆ నీచత్వం వదులుకోండి.**

తల్లితండ్రులు మీకు చాలా పెట్టారు. ఆలోచనా విధానంలోనే తేడా అది. కృతజ్ఞత చూపించటం అనేది రిచ్‌నెస్‌కి మొదటి మార్గం, మొట్టమొదట మార్గం అదే.





ఎప్పుడయితే కృతజ్ఞత చూపించుకుంటావో,
గురువుకి గురుదక్షిణ ఇస్తావో నువ్వు ఎదుగుతావు

మొత్తం మహాభారతంలో పాండవులు, కౌరవులు మధ్య గురుదక్షిణ ఇచ్చినవాడు ఎవడు? ఏకలవ్యుడు. ఇంక, ఇంకొకడు ఇచ్చాడు, అర్జునుడు. ఇంక ఎవడూ అసలు గురువుని గురుదక్షిణ కావాలా అని అసలు అడగలేదు. నాకు తెలీదు ఎక్కడైనా మహాభారతంలో ఉందేమో! మిగతావాళ్ళు ఎవరూ అడగలేదు.

**ఎందుకు అడగలేదు?**

"మేం ఫీజు ఇచ్చాం కదా, మా తాత భీష్ముడు ఉన్నాడు కదా! ద్రోణాచార్యుడికి, గతి లేకుండా తిరుగుతున్నవాడికి తిండి పెట్టాడు. ఆయుధాలు అవీ మాకు నేర్పకపోతే ఏం చేస్తాడు, ఛస్తాడా? మేం ఎప్పుడు వెళ్తామో, అప్పుడు చెప్పాలి కాని, ఆయన టైమప్పుడు చెప్తానంటే ఎట్లా?" అనేటటువంటి మానసిక స్థితి.

**మరి అర్జునుడికి?**

"నాయనా నీ దగ్గర నేను నేర్చుకున్నాను. నీకు తిరిగి నేను ఏమి ఇవ్వగలను?"

తల్లితండ్రులు మనకి ఈ శరీరాన్ని ఇచ్చారు. మనల్ని వదిలేసినా ఫర్వాలేదు.
శరీరం అంటూ ఉందికదా! ఈ శరీరమే లేకపోతే ఏం.చేస్తారు?
తరవాత రోడ్డు మీద పడేశారనుకోండి, అయినా మీరు వాళ్ళకి కృతజ్ఞత చూపించాలి.
లేకపోతే ఈ శరీరమే ఉండేది కాదు మీకు. ఇంక మీరు ఏం చెయలేరు.

**వెధవశరీరం లేకపోతే ఇంకా బావుండేది!**

అంతకంటే పరమ దరిద్రకరమైనటువంటి ఆలోచనేం ఉండదు.
అందేత భారతజాతి నాశనం అయిపోతోంది.
నైన్టీ పర్సెంట్ యూత్‌కి ఈ లక్షణాలున్నాయి.

తల్లితండ్రులు మమ్మల్ని ప్రేమించటంలేదు! మాకింకా డబ్బులిచ్చేయటంలేదు!
ఇంకా ఇంకా డబ్బులిచ్చేయటం లేదు!
వాళ్ళు ఏ పరిస్థితుల్లో ఉన్నారో తెలిసిగూడా.

ఎందేతంటే నాకు తెలుసున్నంతవరకూ భారతదేశంలో తల్లితండ్రులు వాళ్ళకి ఉంటే, పిల్లలకు ఇవ్వకుండా ఉండరు. నాకు తెలుసున్నంతవరకూ. ఇవ్వటంలేని తల్లితండ్రులని నేను అసలు వర్జిస్తాను.

మొట్టమొదటే అసలు, తోటకూరనాడే కథ తెలుసా? ఏమిటి కథ, తోటకూరనాడే కథ ఏమిటి? ......

అంచేత తోటకూరనాడే, పుట్టినప్పుడే అసలు వాళ్ళకి చదువుకి ఫీజు కట్టకుండా, బట్టలు తొడక్కుండా, పాలు పట్టకుండా ఉండి ఉంటే, అప్పుడు ఒక బిచ్చగాళ్ళకు పెట్టినట్టు పెడితే, ఎప్పుడు పెడతారా అని ఆశించేవాళ్ళేమో!

మన ఆలోచనాస్థితిలో ఉన్నటువంటి దైన్యప్రియత, కుత్సితత్వము, కృతజ్ఞత లేనితనము, ఎంత భయంకరంగా భారతజాతిలో ఉందో ఆలోచించుకోండి. ఇది పోగొట్టుకోవాలి మీరు.

తల్లితండ్రులు మాకు ఏమిచ్చారు అని గాదు. తల్లితండ్రులకి ఇంక మేం ఏమివ్వగలం? వాళ్ళది మేం తిన్నది చాలు. మీరు ఆలోచించండి, మీరు కదలలేని స్థితిలో ఉన్నప్పుడు, చిన్నపిల్లవాళ్ళగా ఉన్నప్పుడు నుంచి 5 ఏళ్ళ వరకో 6 ఏళ్ళ వరకో మిమ్మల్ని పోషించినప్పుడు పోషించారు.

**"ఏం పోషించారు, మమ్మల్ని ఎందుకు కన్నారు?" ఇది మన ప్రశ్నలన్నీ. ఈ ప్రశ్నించే రోగాలంతా ఎందుకు వస్తాయో తెలుసా, "పని చెయ్యకుండా, ఏమీ చెయ్యకుండా, మేం కూర్చుని తింటాము!"**

అయినా పాపం వాళ్ళు మీమీద ఎందుకు వెంపర్లాడుతున్నారంటే ప్రేమ ఉంది కనక. పోతే పో అన్నాడనుకో ఒక్కసారి ఒక తండ్రి, I would have feel very happy. (నేను చాలా సంతోషించి ఉండేవాడిని) అసలామాట అనండి అంటాను నేను తల్లితండ్రుల్ని. ఎవ్వడైనా ఇంట్లో మీ పిల్లలు ఆ మాట అన్నారా,

**"గెంటి పారెయ్యండి వాళ్ళని. చూద్దాం వాడు ఎక్కడకి పోతాడో?"**

ఎక్కడకు పోతావు? పోజులంతా. కానీ ఆ పోజులున్నవాడు ఎదగడు. ఎక్కడికి పోయినా వాడు అడుక్కునే తింటాడు.

ఎంచేత అడుక్కుతినటమే?

నన్ను ప్రేమించు! "ప్రేమించబడేటట్టు చేసుకో!"

ఎవర్ని ప్రేమిస్తాం మనం? ఎవడితో ఉపయోగం ఉంటుందో వాడ్ని ప్రేమిస్తాం. ఖచ్చితంగా ఉపయోగంలేని వాడ్ని ఎవ్వడూ ప్రేమించడు.





**గురువు మీద మాకు అఖండమైనటువంటి, అచంచలమైనటువంటి భక్తి ఉంది!**

నా శ్రాద్ధం! గురువు మీదేంలేదు. గురువు ఇచ్చేటటువంటి అనుగ్రహాల మీద ఉంది మీకు. గురువు దగ్గర మీకు చెప్పేటటువంటి విద్య లేకపోతే, గురువు మిమ్మల్ని ఉద్ధరించలేకపోతే అసలు వాడి జోలికే వెళ్ళరు మీరు.

ఉద్ధరించలేని గురువేం చేస్తాడు? అడుక్కుతింటాడు. అంతేకదా!

### ఆ అడుక్కుతినే గురువులేంచేస్తారు?

శిష్యుల ప్రకారం నడుస్తూ ఉంటారు. శిష్యులకి ఏది కావాలో అదే చెప్తారు. శిష్యులు చేసేటటువంటి తప్పుని ఎత్తి చూపరు. పరస్పరం భావయంతః ఒకళ్ళనొకళ్ళు భలేగ మోసం చేసుకుంటూ ఉంటారు.

సినిమాల్లో చూపిస్తారు చూసారావాళ్ళు, కౌగలించుకుంటారు. మళ్ళా మనకు తెలీదేమో, నిజంగా కౌగలించుకొంటున్నారు అనుకుంటామేమో అని కౌగలించుకుంటూ వాళ్ళు ఏంచేస్తారు? "వెధవ వాడేదో ప్రేమించాం అనుకుంటున్నాడు" అని ప్రక్కనున్న వాడికెవరికో ఓసారి కన్ను అలా నొక్కి తీస్తారు. అంటే ఇదంతా నటనలే.

ఈ గురు, శిష్య సంబంధాలు అంతే. గురువు అలా చెప్పి ఏమనుకుంటాడు వాణ్ణి మోసగిస్తున్నానని. శిష్యుడేమనుకుంటాడు గురువు పేరుమీద నేనేదో చేసుకుంటున్నానని. తేడా అర్థమవుతోంది కదా!

ఈ మోసగించుకోవటం అనేది మీరు మానేయండి. ఖచ్చితంగా సంబంధ బాంధవ్యాలలో ఉన్నటువంటి ఇచ్చి పుచ్చుకోవటం అనేటటువంటి దాన్ని స్పష్టంగా గుర్తుంచుకోండి. ఏ సంబంధ బాంధవ్యమైనా అంతే.

ఈ స్నేహితుడు నాకు చాలా మంచివాడు! ఎందుకు ఆ స్నేహితుడు చాలా మంచివాడు? నువ్వు చెప్పిన దానికి తందానా అంటాడు. నువ్వేదో చెప్తే అది తప్పన్నాడనుకో ఇంక వాడు స్నేహితుడేకాదు, "వాడు అలా అంటాడా, వాడు వెధవ!" అర్థమైందా?

అంచేత మొట్టమొదట నేను చెప్పింది, బాధ్యత.

రెండోది వ్యవస్థ.

మూడోది మానసికస్థితి. రిచ్‌నెస్ అనేటటువంటి మానసిక స్థితి మీలో రావాలి.

తరవాత ఆ మానసిక స్థితి దేనివల్ల వస్తుంది? కాలాన్ని శ్రమను కరెక్ట్‌గా ఉపయోగించుకోగలగటం. ఇవి ఇప్పుడు ఇవాళ చెప్పినటువంటి పాయింట్స్.

మళ్ళీ దిన్ని చెప్తున్నాను గుర్తుంచుకోండి.

మొట్టమొదట మీరు నేర్చుకోవాల్సిందేమిటంటే వ్యవస్థ. ఫస్ట్ ఆర్గనైజేషన్.

కరెక్ట్‌గా లైన్లో కూర్చోవాలి, లైన్లో నడవాలి. ఏమి చేసినా.

మిలట్రీకి మనకీ అదే తేడా! మిలట్రీ ఖచ్చితంగా సక్సెస్‌ఫుల్ అవుతుంది. ఏదైనా మనం చేయలేనప్పుడు, చేతకాక చేతులు ఎత్తేస్తే ఎవర్ని దింపుతాం మనం? మిలట్రీని దింపుతాం. మిలట్రీని దింపగానే మనకి తెలుసు గ్యారంటీగా ఎంత పెద్ద గందరగోళం అయినా కంట్రోల్ అయిపోతుందని.

ఏమిటట మిలట్రీకి మనకీ తేడా? అర్థమవుతోంది కదా!

అంచేత ఇది మీరు నేర్చుకోవలసింది. అది నేర్చుకుని వెళితే మీరు ఎక్కడున్నా సక్సెస్ అవుతారు. నేను మీ వెనకాతల ఉండక్కర్లే. నేను ఎక్కడ మీ వెనకాతల ఉండాల్సి వస్తుంది అంటే, మీరు జారుతూ ఉంటే, తప్పు చేస్తున్నారు మీరు ఇక్కడ అని చెప్పాల్సి ఉంటుంది.

ఇంకొకటి ఏం చెప్పాను?

రిచ్‌గా ఉండేటటువంటివాడు ఏమీ అడుక్కోడు.

He never ask. ఇస్తాడు.

అంచేత ప్రేమ కావాలి!

ఏం చెయ్యాలి, ప్రేమకావాలి అన్నవాడు. ప్రేమలేదు. నువ్వు ముందు ప్రేమించు!

నువ్వు ఏది ఇస్తావో ప్రకృతి అదే నీకు ఇస్తుంది. అంచేత నువ్వు ప్రేమరాహిత్యం అయినటువంటి స్థితిలో జీవిస్తున్నావు అంటే అర్థం ఏమిటన్నమాట, నువు ఖచ్చితంగా ప్రేమించటంలేదు. నువు హక్కుని కోరుతున్నావు. ప్రేమ ఒక్కదానిని You can't demand.

అందుకే పాపం బిజినెస్ పీపుల్ ప్రతీదానికీ ఉద్యోగస్తుల్ని పెట్టుకోగలరు. కానీ వాళ్ళ పెళ్ళాల్నీ, వాళ్ళ పిల్లల్నీ ప్రేమించడానికి **వాళ్ళ** బదులు ఇంకోకళ్ళని పెట్టమను? ఏమో! ఆ రోజూ వస్తుందేమో నాకు తెలీదుకానీ, **అసంభవం** కదా **అది**. చెయలేం అది.

ప్రేమ అనేది దానంతట అది రావలసిందే తప్ప, నువ్వు అడుగుతే వచ్చేది దయ అవుతుంది, జాలి అవుతుంది.

ఎప్పుడూ కూడా జాలిని ఖచ్చితంగా భరించకండి. అది గూడా అలవాటు చేసుకోండి

మీరు. జాలివద్దు మనకి. మన మీద ఎవ్వరూ జాలిపడవద్దు.





ఓ సినిమా చూశాను నేను అమితాబచ్చన్‌ది. మగాడు అనుకుంటా తెలుగులో తీశాడు. బాంబే ఒడ్డున చిన్న కుర్రాడు బూట్ పాలిష్ చేస్తూ ఉంటాడు. వాడు బూట్ పాలిష్ చేస్తూ ఉంటే ఒకడు ఇలా డబ్బు విసురుతాడు. నిజంగా జరిగిన కథే అది. హాజీ మస్తాన్ కథే అది. హాజీ మస్తాన్ ఎవడో తెలుసు కదా! ఎవరు హాజీమస్తాను? అతని ఫొటో ఎవడూ చూసి ఉండడు. కానీ అతని పేరు అందరికీ తెలుసు. ఇందిరాగాంధీ కూడా అతని పార్టీలకు వెళ్ళేదని అనుకునేవారు.

వాడి చరిత్ర ఏమిటీ అంటే బూట్ పాలిష్ చేసేవాడు చిన్నప్పుడు. బూట్ పాలిష్ చేస్తూ ఉంటే ఓ ఇద్దరు వ్యక్తులు కారు దిగివచ్చారు. బూట్ పాలిష్ చేయించుకొని, వాణ్ణి చూసి జాలిపడి, పది రూపాయల నోటు విసిరి ఉంచుకో అంటారు. తను తీసుకొనే రూపాయో ఎంతో తప్ప మిగతావి వద్దంటాడు.

ఆ ప్రక్కనున్నవాడు వాడో పెద్ద స్మగ్లరు. దాన్ని అబ్జర్వ్ చేసి, వాడు చెప్తాడు, "వీడ్ని జాగ్రత్తగా గమనించు, వీడు ఖచ్చితంగా చాలా గొప్ప వాడవుతాడు."

***ఆ కేరక్టరు! ఉందా మీకా కేరక్టరు? ఎవడైనా ఉత్తినే ఇచ్చేస్తే అడుక్కునేదా!***

లాటరీ టికెట్టు గురించి చెప్పానుకదా, లాటరీలు అభివృద్ధి చెందుతున్న దేశంలో అడుక్కునే వాళ్ళు ఎక్కువుంటారు. ఎంచేత, వాడో రూపాయి, వాడో రూపాయి, వీడో రూపాయి, మీ రూపాయలేగా వాడు తీసిచ్చేది.

***అంటే అర్థమేమిటి?***

నువు శ్రమపడకుండా, ఇంకోళ్ళ శ్రమను నేను ఉపయోగించుకొంటాను అనేటటువంటి నీచత్వము ఉన్నంత వరకూ అడుక్కునే వాళ్ళ సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. మనం ఆ నీచత్వం నుంచి బయటపడదాం.

యూత్‌కి కావలసినటువంటి, నేర్చుకోవలసినటువంటి, పౌరుషం. మీకు చదువు వచ్చినా రాకపోయినా

ఏం ఫర్వాలేదు ఇది ఉండాలి.

కాని మాకు చాలా అభిమానం ఉంది మాష్టారు, అంచేత **మేం అడుక్కుతినం**, అది చేయం, ఇది చెయ్యం, అంచేత **ఆకలితో** చచ్చిపోతాం!

అంతకంటే పరమ మూర్ఖులు ఎవరూ ఉండరు. అవసరమైనప్పుడు అడుక్కో!

నెపోలియన్ పేరు విన్నారు కదా! ఎవడు నెపోలియను?

ఒక పొట్టివాడు వస్తూవుంటాడు, జెటీవీలో. నెపోలియన్ వాడి పేరు. జెటీవీలో ఒక పొట్టివాడు. ..వాదా అని?

ఎవడు నెపోలియను? పేరు విన్నారా నెపోలియను పేరు?

ఫ్రెంచిలో ఒక విప్లవాన్ని తీసుకొచ్చినటువంటి, చాలా పొట్టివాడు. వాడూ పొట్టివాడే నెపోలియను కూడా. అతను చిన్నప్పుడు చాలా, డబ్బుకి దానికి ఇది లేక ఏదో అప్పు చేసి తింటూవుండేవాడు. తను ఎవరి దగ్గరయితే అప్పుచేశాడో, వాళ్ళకి ఇరవైనాలుగు సెంట్సు ఎంతో బాకీ పడ్డాడు. తీర్చలేదు. అయిపోయాడు, నెపోలియను అయిపోయాడు. రాజయిపోయాక ఆ దేశాన్ని, ఎక్కడవుతే తను చదువుకొన్నాడో చిన్నప్పుడు, ఆ దేశాన్ని కూడా గెలుచుకొని వెళ్ళాక, ఆవిడ దగ్గరకి వెళ్ళాడు. "అప్పుడు నేను నీ దగ్గర అప్పు పెట్టాను నేను, అది తీర్చు!" అది గుర్తుంచుకోవడం గొప్ప ముందు. తీర్చటం తరవాత సంగతి. ఇక్కడ ఆ దారమ్మట ఎందుకులే వెళ్ళటం మనం? మిగిలింది ఏదో మిగిలిందిలే,

ఆ మానసిక స్థితి. అర్థమవుతోందా ఆ మానసికస్థితి? అంచేతే నెపోలియన్ గొప్పవాడయ్యాడు.

ఎగ్గొట్టాలి అనుకోలేదు, లేదు అప్పుడు పాపం. అతని దగ్గర నిజంగానే లేదు. తిన్నాడు, అప్పు చేసే తిన్నాడు. ఆవిడ దయ మీదే బ్రతికాడు. అదీ తప్పులేదు.

బ్రతకాలి. బ్రతక్కపోతే నువ్వు గ్రో ఎలా అవుతావ్. కాని గ్రో అయ్యాక నీ అభివృద్ధికి
కారణమయినటువంటి వాళ్ళ గురించి మర్చిపోకు. అంచేత కృతజ్ఞత. ప్రతీ దానికీ కృతజ్ఞత.

ఇవి మీరు గుర్తుంచుకోండి. వీటిని డిస్కస్ చేసుకోండి.

***అంచేత మీకు పెట్టుబడి ఏమిటి?***

శ్రమ, సమయము.

***చేయవలసింది ఏమిటి?***

"వ్యవస్థ" మొట్టమొదట.
తరవాత "బాధ్యత".
తరవాత "మానసిక స్థితి".
**తరవాత "కృతజ్ఞత".**

ఈ హెడ్డింగ్స్‌లో మీరు డిస్కస్ చేసుకొని వ్రాయండి. ఇవాళ చెప్పిందంతా మీరు వ్రాసాక, ఒక పెర్సనల్ నోట్సులాగా తయారుచేయండి. తయారుచేసుకున్న తరవాత నాకు చూపించండి. ఎప్పుడు తయారు చేసుకొంటే అప్పుడు చూపించండి. సరేనా?

స్వస్తి.





**తెలుసుకుందాం ........**

## పద్దెనిమిది పురాణాలు

| | | |
|---|---|---|
| 1. భాగవత పురాణము | 2. భవిష్య పురాణము | 3. మత్స్య పురాణము |
| 4. మార్కండేయ పురాణము | 5. బ్రహ్మ పురాణము | 6. బ్రహ్మాండ పురాణము |
| 7. బ్రహ్మ వైవర్త పురాణము | 8. వాయు పురాణము | 9. వరాహ పురాణము |
| 10. వామన పురాణము | 11. విష్ణు పురాణము | 12. అగ్ని పురాణము |
| 13. నారద పురాణము | 14. పద్మ పురాణము | 15. కూర్మ పురాణము |
| 16. స్కాంద పురాణము | 17. లింగ పురాణము | 18. గరుడ పురాణము |

వీటి వరుసను తెలియజేసే శ్లోకము :

**భ ద్వయం మద్వయం చైవ బ్రత్రయం వ చతుష్టయమ్।**
**అనాపకూస్క లింగాని పురాణాని నిబోధత ॥**

**'భ' కారము - 2, 'మ' కారము - 2, 'బ్ర' కారము - 3,**
**'వ' కారము - 4, అ - నా - ప - కూ - స్క - లిం - గ.**

## అష్ట దిక్కుల గాలులు

**1. ఈశాన్యదిక్కు గాలి:** మధుర మనోహరంగా ఉండి సమధాతువు చేస్తుంది. శీతపైత్యము, కఫ, స్తంభ, కంపవాతాలను పోగొడుతుంది. నేత్రరోగాన్ని, రక్తపైత్యాన్ని కలుగజేస్తుంది. జఠరదీప్తిని ఇస్తుంది.

**2. తూర్పు గాలి:** ఉప్పగా, మధురంగా ఉంటుంది. విదాహాన్ని పుట్టిస్తుంది. కఫ, పైత్యాలను, ఉబ్బురోగము, వాతరోగాలను ఎక్కువ చేస్తుంది.

**3. ఆగ్నేయదిక్కు గాలి:** గాలి జిగటగాను, వేడిగాను ఉండి, నేత్రాలకు హితవుగా ఉంటుంది.

**4. దక్షిణదిక్కు గాలి:** వాత, పిత్త, కఫాలను పోగొట్టి మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది.

**5. నైరుతిదిక్కు గాలి:** మేహమును, తాపాన్ని పుట్టిస్తుంది. సర్వరోగాలను కలిగిస్తుంది.

**6. పశ్చిమదిక్కు గాలి:** వెగటుగా ఉండి ఎక్కువ వేడిచేస్తుంది.

**7. వాయవ్యదిక్కు గాలి:** కారంగా, చేదుగా ఉంటుంది.

**8. ఉత్తరదిక్కు గాలి:** స్వాదుగా, జిగటగా, చల్లగా ఉంటుంది. ధాతువులకు బలం కలిగిస్తుందిగాని, శీత పైత్యాన్ని పుట్టిస్తుంది.

(ఫేనులు, ఎయిర్ కూలర్ల నుండి వచ్చే గాలికి కూడా ఈ లక్షణాలు వర్తిస్తాయి.)

# గుప్తవిద్య - ఒక పరిచయం

పేజీలు: 108.

వెల: రు. 45.00

వివేకానందకంటే ముందే పశ్చిమదేశాలకు భారతీయ ఆధ్యాత్మికత యొక్క ప్రభను చూపించిన మేడమ్ బ్లావెట్స్కీ అనే ఒక దివ్య చేతనత్వం, రాజవిద్యా రాజగుహ్యం అయిన ఈ ఆధ్యాత్మిక విద్యను 'సీక్రెట్ డాక్ట్రిన్ లేదా గుప్తవిద్య' అనే పేరుతో అందించారు. ఇటువంటి రహస్యమయ 'సీక్రెట్ డాక్ట్రిన్'పై 1995 జనవరి, ఫిబ్రవరి నెలల్లో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన ఉపన్యాసాలలోని ప్రారంభ ఉపన్యాసాలకు అక్షరరూపమే ఈ

"గుప్తవిద్య - ఒక పరిచయం"

ప్రక్క పేజీలోని చిరునామా నుండి ఈ పుస్తకాన్ని పొందగలరు.

## ముఖ్యాంశాలు:

**గుప్తవిద్య - ఈనాటి ఆవశ్యకత**

- ఆధ్యాత్మిక జగత్తులో వచ్చిన అద్భుతమైన మార్పు
- చేతనత్వపు పరిణామంలో శ్రీకృష్ణావతారపు భూమిక
- మహాభారతంలో ద్రోణాచార్యుని పాత్ర
- ఋషి పరంపర ప్రయత్నాలు
- ఆధ్యాత్మికత పాఠ్యాంశము - చతుర్దశ భువనాలు

**గుప్తవిద్యను అర్థం చేసుకోవడానికి**

- ఎదురయ్యే సమస్యలు
- సహాయపడే త్రయీవిద్య
- నిద్రాస్థితి ప్రాముఖ్యత
- మానసిక లక్షణాలు
- షరతులు
- నియమాలు
- మనోభూమి - అనుగ్రహం

**గుప్తవిద్య అవతరణకు**

- మానసిక స్థితులు
- ప్రయోగశాల - మానవ శరీరం
- సంస్కారాలను నాటుకోవడం
- యజ్ఞమయ జీవితం
- సమయం ఆసన్నమయింది
- ప్రయోగాలు చేయాల్సిన దిశ

**గుప్తవిద్యను ఉపయోగించుకోవడానికి**

- 2, 3, 4 సంఖ్యలపై అవగాహన
- పదాల యొక్క విశాలత్వంపై అవగాహన
- చతుర్విధ పురుషార్థాలపై అవగాహన
- సీక్రెట్ డాక్ట్రిన్ 3, 4 భాగాలు
- ఎదురయ్యే అవాంతరాలు





ఆధ్యాత్మికత అనే పదానికి చాలా చాలా నిర్వచనాలు, చాలా చాలా వివరణలు, explanations ఎవరికి తగ్గట్టు వారు, ఎవరి స్థాయికి తగ్గట్టు వారు, ఎవరి కృషిని బట్టి వారు చెప్పుకుంటూ వస్తారు.

కుండలినీ సాధనే మా లక్ష్యమని కొందరు, మంత్రసాధనే మా లక్ష్యమని కొందరు, మోక్షమూ, ముక్తీ మా లక్ష్యమని కొందరు, ఇలా రకరకాలయిన లక్ష్యాలతో రకరకాలయినటువంటి భావాలతో ఆధ్యాత్మికతలోనికి అడుగు పెడుతున్న ఈ తరుణంలో ఆధ్యాత్మికవిద్య యొక్క అసలైన లక్ష్యానికి తనదైన వైజ్ఞానిక దృక్పథంలో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన వివరణే,

# ఆధ్యాత్మిక విద్య లక్ష్యము - అనుగ్రహ మాలామంత్రము

పేజీలు: 108.

వెల: రు. 35.00

## ముఖ్యాంశాలు:

**ఆధ్యాత్మిక విద్య - లక్ష్యము, అపోహలు**

- ప్రాచీన భారతావని ప్రభ
- ఆధ్యాత్మికత లక్ష్యము
- ఆధ్యాత్మిక రంగంలో ఉన్న అపోహలు
- విశ్వశ్రేయస్సుకే ఆధ్యాత్మిక విద్య

**గురుతత్వము - అవగాహన, అపోహలు**

- గురువు అనుగ్రహం - శిష్యుడి ప్రయత్నం
- సర్వవ్యాపి అయిన గురువు
- గురువును దర్శించే విధానం
- గురువు యొక్క సర్వసమర్థత

**అనుగ్రహ మాలామంత్రము**

- ఆధ్యాత్మికత యొక్క లక్ష్యాన్ని అందించే అనుగ్రహ మాలామంత్రము

**సాధనా విధానం**

- 24 గంటలూ సాధన
- సాధనలోని తీవ్రత
- ఓంకార సాధన
- స్థల ప్రదక్షిణ

పై రెండు పుస్తకాలకు

పి. సీతారాముడు,
విశ్వకర్మ పబ్లికేషన్స్, శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద, భీమవరం - 534 002,
ప.గో. జిల్లా.

R.N.I. No. APTEL 06225 / 1 / 1 / 99 - TC

బహ్మాజ్ఞానం అంటే ప్రపంచంలో
ఉన్నటువంటి కష్టాలను భరించలేక,
పలాయనవాదులు ఈనాడు
కోరుకునేటటువంటి ముక్తి కాదు.
రారాజులు రాజ్యం చేయటానికి
ముందు నేర్చుకునేటటువంటి విద్య
ఒకప్పుడు బ్రహ్మాజ్ఞానం.

ఋషులు కూడా వాళ్ళ పిల్లల్ని, బ్రహ్మజ్ఞానం నువు నేర్చుకున్నావా? ఎలా తెలుస్తుంది నీకు అంటే, రాజు దగ్గరకు వెళ్ళమనేవారు. ఎంచేత?

ఆ కాలపు రాజులు, దాన్ని ప్రాక్టీస్ చేసి
రాజ్యం చేసేవారు. అంచేత ఆ
రాజ్యంలో ఎక్కడా, ఏ విధమైనటు
వంటి అల్లర్లు ఉండేవి కాదు. ఎవరికి
ఏ విధమైనటువంటి రోగాలు వచ్చేవి
కాదు, కర్మ సంబంధమైనవి తప్ప.
వాడు చేసుకున్నవవి, దానికి ఎవడేం
చేస్తాడు?

సూర్యవిజ్ఞానము తెలుసున్నటువంటి
రాజుల చరిత్రలో, ఇది గ్యారంటీ. ఆ
రాజు ఏదన్నా అన్నాడనుకోండి, అది
జరగాల్సిందే. జరిగి తీరాల్సిందే, అంతే
అది. మీకు కూడా ఆ స్థాయి గ్యారంటీగా
వస్తుంది.

డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ

Printed Book Packet
Containing Periodical

To
..............................
..............................
..............................
..............................

From:
Swarnayugamu,
Indra Computers, Sriram Chits Complex,
Near: Nataraj Theatre, Bhimavaram - 534 002,
W.G. Dt. Ph. 35911 (R).

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 సెప్టెంబరు 2000 సంచిక - 3 రూ. 10/-

పవిత్రీకరణ ఆచమనం

ఘంటానాదము ప్రాణాయామము

## సర్వతోముఖ విజయానికి ఆధ్యాత్మికత అందించే 5 సూత్రాలు (పంచోపచార పూజావిధానము)

న్యాసము



డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

ఈ సంచికలో పాఠకులకు తెలియజేస్తున్న విషయాలు, 1999, మే నెల 11 - 17 తారీఖులలో జరిగిన యూత్ మెంబర్స్ కేంప్‌లో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఈనాటి యువతకు కోటీశ్వరులు కావాలనే లక్ష్యాన్ని ప్రబోధిస్తూ అందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తూ "ఐశ్వర్యము యొక్క మానసికస్థితి" అనే అంశంపై ఇచ్చిన ఉపన్యాసాలలోనివి.


**స్వర్ణయుగము**

విడి ప్రతి: రూ. 10.00
సంవత్సర చందా: రూ. 120.00



చందా పంపించవలసిన చిరునామా:

పి. సీతారాముడు,
ఇంద్రా కంప్యూటర్స్,
శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 002.
ప.గో. జిల్లా.
ఫోన్: 35911 (రెసిడెన్స్)


## శ్రేయోభిలాషులకు, అభిమానులకు విజ్ఞప్తి

ప్రస్తుతము 330 మంది చందాదారులతో 28 పేజీలను కలిగివున్న స్వర్ణయుగము పత్రికను డిశంబరు 2000 లోగా 2000 మంది చందాదారులతో 64 పేజీలు, మల్టీకలర్ ముఖచిత్రంతో పాఠకులకు అందించాలనే లక్ష్యాన్ని చేరుకోవటానికిగాను, మీ సంపూర్ణ సహాయ, సహకారాలను అందిస్తూ, సాధ్యమైనంత ఎక్కువమంది సభ్యులను పత్రికకు చేర్పించవలసినదిగా ప్రార్థన.

ఎడిటర్


Printed, Published and Owned by
P. Sita Ramudu and Printed at Bhavana Offset
Printers, Vijayawada and Published
at 50, Venugopal Nagar, Guntur - 4, A.P.
Editor: P. SITA RAMUDU

Administrative Office:
SWARNAYUGAMU,
Indra Computers, Sriram Chits Complex,
Near: Nataraj Theatre, Bhimavaram - 534 002,
W.G. Dt. Ph. 35911 (R).





భూమిపై స్వర్గావతరణ!
వేద సంస్కృతి పునర్జాగరణ!!
శాంతి, సుఖము, సంపద అందరికీ!!!

# స్వర్ణయుగము

సంపుటి - 1 సెప్టెంబరు 2000 సంచిక - 3


## ఐశ్వర్యము యొక్క మానసికస్థితి

"భారతీయులు వజ్రాలతో గోళీకాయలు ఆడుకుంటూ, మాకు ఏమీ లేదని ఏడుస్తూవుంటారు" అని శ్రీరామకృష్ణ పరమహంస చెప్పేవారట.

భారతీయ ఆధ్యాత్మిక రంగంలోని విధి విధానాలు మనిషి యొక్క సర్వతోముఖ అభివృద్ధికి తోడ్పడతాయి. సాధకుడు ఆధ్యాత్మిక మార్గంలో పురోగమిస్తూవుంటే, అతని భౌతికజీవితంలో ఆ ఉన్నతి కన్పించాలి. దీనిని గురించే మాస్టారు, " చెట్టుకి ఎరువువేస్తే చుట్టుప్రక్కల ఉండే కలుపు మొక్కలు కూడా బాగా పెరుగుతాయి కదా!" అంటూవుంటారు. కాని అనేకమంది సాధకుల యొక్క జీవితాలలో సకలైశ్వర్య సంపన్నుడు అయిన ఆ పరమేశ్వరుని ఐశ్వర్యపు ఛాయలు కనిపించక పోవటానికి కారణం, ఆధ్యాత్మిక ప్రయాణానికి తొలిమెట్టు అయిన ఐశ్వర్యము యొక్క మానసికస్థితి వారిలో లేకపోవటమే.

జీవితానికొక ఉన్నత లక్ష్యము, ఆ లక్ష్యసాధనకై అవసరమైన వ్యవస్థ, బాధ్యతాయుత జీవితం, విశాల దృక్పథం, నిర్విరామ కృషి, కృతజ్ఞత మొదలైన లక్షణాలతో ఆధ్యాత్మికతలోకి అడుగుపెట్టినప్పుడు మాత్రమే సాధకుడు వివిధ అర్చనా విధానాలు, మంత్రజపాలు, సూర్య నమస్కారాలు, స్వాధ్యాయాలు, ధ్యానాలు మొదలైన వాటిని సవ్యంగా ఉపయోగించుకుంటూ తన జీవిత స్వర్ణయుగపు ఉషోదయ కాంతులను దర్శించటం ప్రారంభిస్తాడు.

# పంచోపచార పూజావిధానము

**పవిత్రీకరణ:**

మంత్రోచ్చారణతో పాటు నీటిని శిరస్సు మీద, శరీరం మీద చల్లుకోవాలి.

ఓం అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా
యః స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శుచిః
ఓం పునాతు పుండరీకాక్షః, పునాతు పుండరీకాక్షః పునాతు

**ఆచమనం**

ప్రతి మంత్రంతో పాటు చెంచాతో నీటిని త్రాగాలి.

ఓం అమృతోపస్తరణమసి స్వాహా ।
ఓం అమృతాపిధానమసి స్వాహా ॥
ఓం సత్యం యశః శ్రీర్మయి శ్రీః శ్రయతాం స్వాహా ॥।

**శిఖావందనము**

కుడిచేతి ఐదు వేళ్ళు కలిపి శిఖ యొక్క స్థానాన్ని తాకాలి.

ఓం చిద్రూపిణి మహామాయే దివ్యతేజః సమన్వితే ।
తిష్ఠ దేవి శిఖామధ్యే తేజవృద్ధిం కురుష్వమే ॥

**ప్రాణాయామము**

ప్రాణాయామాన్ని ఈ క్రింది మంత్రాలను ఉచ్చరించిన పిదప చేయాలి.

ఓం భూః ఓం భువః ఓం స్వః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యమ్। ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ఓం ఆపోజ్యోతి రసోమృతమ్ బ్రహ్మ భూర్భువః స్వః ఓం॥

**న్యాసము**

ఎడమ అరచేతిలో నీరు తీసుకుని, కుడిచేతి అయిదు వేళ్ళను దానిలో తడిపి చెప్పబడిన చోట మంత్రోచ్చారణతో బాటు స్పృశించాలి.

| | |
|---|---|
| ఓం వాఙ్మే ఆస్యేస్తు | (నోరు) |
| ఓం నసోర్మే ప్రాణోస్తు | (రెండు ముక్కు రంధ్రాలు) |
| ఓం అక్ష్ణోర్మే చక్షురస్తు | (రెండు నేత్రాలు) |
| ఓం కర్ణయోర్మే శ్రోత్రమస్తు | (రెండు చెవులు) |
| ఓం బాహ్వోర్మే బలమస్తు | (రెండు భుజాలు) |
| ఓం ఊర్వోర్మే ఓజోస్తు | (రెండు తొడలు) |
| ఓం అరిష్టాని మేంగాని తనూస్తన్వామే సహసన్తు | (శరీరం అంతటా) |



# పూజావిధానంతో వ్యవస్థీకృత జీవితం



- మనకున్న ఫండమెంటల్ వనరులు
  5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు
- కర్మేంద్రియ, జ్ఞానేంద్రియాల ఉపయోగాన్ని నేర్పే పూజావిధానం

దేనిని గురించి మనం మాట్లాడుకుంటున్నామో అర్థమయింది కదా!

We want to become Rich.

రిచ్ అంటే మన ఉద్దేశ్యం ఏమిటి? డబ్బుండటం, అంతేనా?

అలోచనల్లో రిచ్‌నెస్ రావాలి!
ఇంకోకళ్ళ దగ్గర అడుక్కోకూడదు!
సమయాన్ని, శ్రమను ఉపయోగించుకోవాలి!
వ్యవస్థకి ప్రాముఖ్యత ఇవ్వాలి!

నిన్న మీరు కూర్చున్న విధానానికి, మరి ఇవాళ కూర్చున్న విధానానికి తేడా ఉంది కదా! ఈజ్ ఇట్ నాట్ బెటర్? అది అలా ప్రతీచోటా కంటిన్యూ అవ్వాలి. ప్రతీది ఒక ఆర్డర్‌లో ఉండాలి.

"అందరూ అవ్యవస్థితంగానే ఉన్నారు మాష్టారు!"

అందరూ అలా ఉండటం మనకి కావాలి. అందరూ బాగా చదువుకుంటే మనకి ఇబ్బందే. అంతేకదా! అంచేత మనం వ్యవస్థగా ఉందాం. మిగతా వాళ్ళని వ్యవస్థగా ఉండమని చెప్పొద్దు. వాళ్ళు గూడా వ్యవస్థగా అయిపోతే మనకి కాంపిటీషను. అంతేకదా!

**మనం చేసేటటువంటి ప్రతీ పని, ప్రతీ మాటా కూడా**
**ఒక ఆర్గనైజ్డ్ వేలో ఉండాలి.**

అది పూజావిధానం అంటే అసలు. ఈ ఆర్గనైజేషను అనేది పూజావిధానం ద్వారా నేర్చుకోవాలి. మీ దగ్గరున్నటువంటి వనరుల్ని ఉపయోగించుకోవటమే పూజావిధానం.

మీ దగ్గర ఒక కోటి రూపాయలు ఉన్నాయి. చాలా ఫేమస్ ఫైవ్ స్టారు హోటలు కెళ్ళారు. గ్యాస్ట్రిక్ ట్రబుల్ ఉంది, ఏం తింటారక్కడ? తింటే? ఫినిష్, విలవిలలాడి పోతారు. అంచేత డబ్బు.కాదక్కడ ముఖ్యం. దాన్ని ఉపయోగించుకునే వనరులు.

మీకున్నటువంటి వనరుల్ని ఉపయోగించుకోనేటటువంటి ఎబిలిటీ మీకు ఉందా అని?

| | |
|---|---|
| మనకి ఎన్ని వనరులు ఉన్నాయి?<br>ఒక మనిషిగా ఎన్ని వనరులు ఉన్నాయి?<br>ఎన్ని? ఎన్నున్నాయి? | **మనకున్నటువంటి అద్భుతమైనటువంటి వనరులు ఫండమెంటల్‌గా ఐదు ఉన్నాయి. ఐదే, ఆరోది లేదు. ఐదు జ్ఞానేంద్రియాలున్నాయి, ఐదు కర్మేంద్రియాలున్నాయి.** |

ఇవి దాటి మీరు వెళ్ళగలరా?

ఎనీ నాలెడ్జి యూ గెట్ మస్ట్ బీ బేస్డ్ ఆన్ దీస్ ఫైవ్. (మీరు నేర్చుకునే ప్రతీ జ్ఞానము ఈ ఐదింటి మీదే ఆధారపడివుంటుంది.) అంతేగా! ఎనీ రియాక్షన్ యూ డు ఫర్ ఇట్, అది కూడా ఈ ఐదింట మీదే ఆధారపడి ఉంటుంది.

ఏమిటా ఐదు?

| కర్మేంద్రియాలు | జ్ఞానేంద్రియాలు |
|---|---|
| గుదా ద్వారం | ముక్కు |
| జననేంద్రియం | నాలిక |
| కాళ్ళు | కన్ను |
| చేతులు | చర్మం |
| నాలిక | చెవులు |

మనం పూజలో వాటిని ఉపయోగించుకోవటంలో ఫండమెంటల్‌కి వెళ్ళిపోతాం. ఫండమెంటల్‌గా ఒక మనిషి జీవిస్తొన్నప్పుడు వాడికి ఉన్నవి ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు. వీటిని బాగా ఉపయోగించుకొన్నవాడు ఎదుగుతాడు. వీటిని బాగా ఉపయోగించుకోనివాడు ఎదగలేడు. అంచేత ఫండమెంటల్‌గా మనం అక్కడ ఎదుగుతాం. దాన్నే పంచోపచార పూజ అని చెప్పారు మనవాళ్ళు. కాని ఆ పూజ ఎందుకు చేస్తున్నామో తెలియకపోయేసరికల్లా ఏమైంది, వేస్ట్ అన్పిస్తోంది. అంతేగా.

అంచేత ఆ పూజావిధానంలో ఉన్నటువంటి డెప్త్ మీకు అర్థమవ్వాలి. అప్పుడది పూజావిధానం అవదది,

THAT BECOMES A PRACTICAL



# మనస్సుపై ఆహారము యొక్క ప్రభావము



- మనస్సును మార్చే మందు ఆహారము
- ప్రసాద వితరణ యొక్క వైజ్ఞానికత

ఐదు ఇంద్రియాలని ఎప్పుడైతే మనం ఉపయోగించుకోవడం మానేసి, అవి మనల్ని ఉపయోగించు కోవడం మొదలెట్టాయో మన జీవితం గందరగోళం అవుతోంది.

ఈ ఇంద్రియాలు ఎలా ఉపయోగించుకోవడం మొదలెట్టాయి?

ఆకలేస్తోంది, ఆహారం తీసుకోవాలి. కదా! మీకు న్యూస్ పేపర్లో ఒక ఐటమ్ పడింది, మీకు గుర్తుందో లేదో ఈ మధ్యనే పడిందది. పీవీ నరశింహారావు ప్రైమ్ మినిష్టరుగా ఉన్నప్పుడు, ఆయన వంటవాడొకడు ఉన్నాడు. ఆయనేం తింటాడో, ఆయనకేది ఇష్టమో వాడు పేపరుకు లీక్ చేశాడు. అతన్ని ఉద్యోగం నుంచి తీసేశారు.

తెలుసా ఎందుకు తీసేశారో? ఆయన ఏం తింటే ఏంటట? ఎందుకు తీసేయటం?

తీసేసారు కదా, కారణం తెలుసా ఏమిటో?

ఆయన ప్రొద్దున్నే కాకరకాయ రసం త్రాగుతాడు. ఇంకా ఏదో, అదే ఏదో రాశాడు. ఏం తప్పు చేశాడు అందులో? ప్రైమ్ మినిష్టరు కాకరకాయ రసం త్రాగకూడదా? లేకపోతే ఆయనకు డయాబిటీస్ ఉంది, హార్ట్ ట్రబుల్ ఉంది అని తెలియదా మనుష్యులకి. అందరికీ తెలుసుగా! అసలు హెల్త్ యాస్పెక్ట్‌లోనే గదా అసలు ఆయన పెట్టే బేడా సర్దుకుని ఆయన వచ్చేస్తున్నాడు. వచ్చేస్తూ ఉంటే ప్రైమ్ మినిష్టర్ వంటవాడు సరే ఏదో లీక్ చేశాడు, అది మనకి అనవసరం. కానీ నేనడిగిన ప్రశ్న అర్థం అవుతోంది గదా మీకు. ఏంటక్కడ మేజిక్, కేవలం ఆ విషయం మీదే వాణ్ణి తీసేశారు అన్నది. తెలుసు గదా మీకు. పేపర్లో గూడా పడింది.

కారణం ఏమిటంటే, మీ ఫుడ్ హేబిట్స్ తెలుస్తే మీ మనస్సును
మార్చేయ్యొచ్చు అది తెలీదు చాలా మందికి, అది తెలుసుకుంటే?

మీకు చాలా మందికి తెలీదు, పెద్దపెద్ద డెసిజన్సు మీద డెసిజన్సు డిన్నర్‌లో వస్తాయి. పెద్ద పెద్దవాళ్ళు ఈ పార్టీ డిస్కషన్సు అవీ చేసి బేరసారాలు జరుగుతాయే,

దేనికి పిలుస్తారు? లంచ్‌కో, డిన్నర్‌కో పిలుస్తారు.

ఏం వాళ్ళు మీటింగ్ వేసుకుని మనలాగా మాట్లాడుకోవచ్చు గదా, ఎందుకు లంచ్, డిన్నరు?

**వెళ్ళే వాళ్ళకి తెలుసు, చెప్పేవాళ్ళకి తెలుసు, ఆహారం వల్ల ఖచ్చితంగా మన మనస్సులు మార్చేయవచ్చు అని.**

మరి ఆ సైన్సు మీకు తెలిసింది అనుకోండి, బావుంటుందా, బావుండదా?

అంచేత ఆ సైంటిఫిక్ యాస్పెక్ట్స్‌ని ఉపయోగించుకొని ఎవరైనా ప్రసాదం పేరుతో మీ మనస్సులకి కావలసినటువంటి స్ట్రెస్ ఇస్తే ఆ ప్రసాదానికి ఎంత విలువిస్తారు మీరు?

అందుకని నువు ప్రసాదాన్ని కళ్ళ కద్దుకొని తింటావు! ఈ సైన్సు మీకు అర్థమయితే ఎవరో తినమనక్కర్లేదు, నువ్వే కళ్ళకద్దుకొని తింటావ్! క్రిందపడితే ఏరుకొని మరీ తింటావ్!

మాత్ర, డోసు ఉందనుకో, క్రింద పడిపోయింది ఒక మాత్ర లేదా రెండు మూడు మాత్రల డోసు, మాత్ర క్రింద పడిపోయింది ఏం చేస్తాం?

అంచేత ప్రసాదం క్రింద పడిపోతే ఏం చేస్తావ్?

**చచ్చినట్టు తీసుకుతింటావ్. అది గౌరవం వల్ల ఏం కాదు. దేనివల్ల? ఆ విలువ తెలియటం వల్ల.**

ఆహారం ద్వారా మనస్సుని మార్చవచ్చు, ఖచ్చితంగా ఆహారం ద్వారా మనస్సుని మార్చవచ్చు
అందువల్లే పూర్వకాలంలో బయటతినేవాళ్ళు కాదు.
ఎంచేతంటే, ఆహారము ఖచ్చితంగా మనస్సు మీద ప్రభావము చూపిస్తుంది.

"మరి మాకేం ప్రభావం చూపించటంలేదు మాష్టారు!"

నిండా మునిగిన వాడికి చలేంటి?

తెల్లటి గోడ ఉంటే, ఏమో ఎక్కడ మచ్చ పడుతుందో అని ఈ బట్ట ఇక్కడ తగలకూడదు, ఆ బట్ట అక్కడ తగలకూడదు అని వాడు సర్దుకొంటాడు. దానికి ఏం పేరుపెట్టాం మనం? మడి అని పేరు పెట్టాం. ఇప్పుడు కూడా తెల్లటి బట్టలు వేసుకొన్నవాడు మడిగానే ఉంటాడు. మీరు కావాలంటే బస్సుల్లో అక్కడా చూడండి. ఎందుకు మడిగా ఉంటాడు, వాడు మడిని దీక్షగా తీసుకోలేదు కదా!

మన ట్రెడిషన్స్‌లో ఉన్నటువంటి ఆ సైంటిఫిక్ యాస్పెక్ట్స్‌ని ఉపయోగించుకోవడం మొదలుపెట్టాలి.



# చేతనత్వ విజ్ఞాన కేంద్రాలు మన దేవాలయాలు

- ప్రతి రోజూ దేవాలయానికి వెళ్ళే అలవాటు
- ప్రాథమిక విషయాలు తెలుసుకుని దేవాలయాలకు వెళ్ళాల్సిన ఆవశ్యకత

పూజావిధానంలో ఉన్నటువంటి వెరైటీ మనకు తెలియటంలేదు, డెప్త్ మనకు తెలియటంలేదు. డెప్త్ తెలియదు కదాని ఆ దేవాలయాలు అన్నిటినీ మూసేశారనుకోండి మీరు, ఏమవుతుంది, మళ్ళీ అంత అద్భుతమైనటువంటి సిస్టమ్‌ని మీరు డెవలప్ చేసుకోలేరు.

అంచేత మొట్టమొదట మీరు ఏం చేయాలి?

**దేవాలయాలకి వెళ్ళాలి. అందుకే ఆల్ రిచ్ ప్యూపుల్ గో టూ ఎ టెంపుల్. వాళ్ళకి తెలియకేం కాదు, తెలిసే వెళతారు వాళ్ళు.**

కాని తెలుసునని ఎందుకు చెప్పరు? తెలుస్తే, నువు చదివేసుకుంటే! ఇది ఇంపార్టెంటు క్వెచ్చను, పరీక్షల్లో గ్యారంటీగా వస్తుంది అని తెలిసిందనుకో, మీరేం చేస్తారో తెలీదుకాని, నేను మాత్రం ఇంకొకళ్ళకి చెప్పను. నాకు ముందే తెలుసని పరీక్షయిపోయాక చెప్తాను, అది వేరే విషయం. కదా! అంచేత దేవాలయానికి వెళ్ళటం మిస్‌కాకండి, అందుకు చెప్పేది.

చదువుకుందామని ఎల్‌కేజీలో జాయినయ్యారు. మొదటిరోజు వెళ్ళి వచ్చారు. కొంచెం వస్తుందా, రాదా మీకు? రెండో రోజు, ఇంకాస్త వస్తుంది. మూడో రోజు ఇంకాస్త వస్తుంది.

మరి మీరు దేవాలయాలకు అలా వెళ్తున్నారా?

అందుకనే ఋషులు దేవాలయాలకి వెళ్ళకుండా ఉండకండి, ప్రతీరోజు వెళ్ళి తిరిగి రమ్మని రూల్ పెట్టారు. విద్యాలయాలకు వెళ్ళకుండా ఉండకండి అంటే తప్పా? వెళ్ళకపోతే ఏం చేస్తున్నాం మనం పిల్లల్ని? మరి దేవాలయాలకి వెళ్ళకపోతే ఏం చేసుకోవాలి మనం? చావగొట్టి చెవులు మూయాలి. కాని ఎప్పుడు? అక్కడ చదువు ఉంటే.

విద్యాలయాల్లో చదువు చెప్పకపోతే అప్పుడు ఎక్కడికెళ్తాం మనం? ట్యూషన్స్ పెట్టించుకొంటున్నాం, చదువుకొంటున్నాం మనం. అంచేత దేవాలయాల్లో మనకి చదువు చెప్పకపోతే ఏం చేయాలి, మనం ట్యూషన్స్ పెట్టించుకోవాలి. మన దేవాలయాలు మనమే నిర్మించుకోవాలి. అంతే తప్ప సిస్టమ్‌ని వదులుకుంటే ఎట్లా? అర్థమవుతోందా తప్పు ఎక్కడ జరుగుతోందో?

అంచేత ప్రతిరోజు దేవాలయానికి వెళ్ళటం పాయింట్‌గా మార్చుకోండి.

కాని గుడ్డిగా చేయకండి.

కాని నువ్వు దేవాలయానికి వెళ్ళినరోజు నుంచి నాకేం లాభం అని అడిగావనుకో, ఏం అనుకోవాలి మిమ్మల్ని?

"ట్యూషన్ మాష్టారు, అబ్బో, ఆయన అద్భుతంగా ఫిజిక్స్ చెప్తాడు" అని వెళ్ళావు.

ఫిజిక్సు వచ్చేస్తుందా నీకు మొదటిరోజే?

నీకు పాత్రత లేదనుకో, అసలు ఫిజిక్సు అంటే ఏంటో తెలియదు, ఏమీ తెలియకుండా వెళ్ళిపోయి రాలేదంటే? ఫిజిక్సులో ఇంక అంత అద్భుతమైనటువంటి టీచరు లేడు అని పేరు అతనికి. ఫండమెంటల్స్ లేకుండా నువు ఫిజిక్సు నేర్చుకోవడానికి వెళ్ళావనుకో, ఏం చెప్తాడు నీకు? ఏం చెప్తాడసలు? ఫండమెంటల్స్ చెప్పటానికి టైమ్ ఉండదు కదా!

అంచేత ఫండమెంటల్స్ నువు నేర్చుకొని వెళ్ళాలి.

మరి దేవాలయాలకి ఏం ఫండమెంటల్స్ మనం తీసుకెళ్తున్నాం?


కొబ్బరికాయలు! ఎందుకు తీసుకెళ్తామో తెలియదు,
పువ్వులు! ఎందుకు తీసుకెళ్తామో తెలియదు.
కర్పూరం! ఎందుకు తీసుకెళ్తామో తెలియదు.
ఊదొత్తులు! ఎందుకు తీసుకెళ్తామో తెలియదు.

కాని ఇవంతా తీసుకెళ్ళటం గ్యారంటీ కదా! మన ఏన్షియంట్స్ rigid rules frame చేసేసి ఎంత అద్భుతమైనటువంటి సిస్టమ్‌ని అందించినా, మీకు పంచపూజ అంటే ఏంటో తెలియదు! దేవాలయాల్లో దేవుడు ఏం చేస్తాడో తెలియదు! పూజారి ఏం చెప్తున్నాడో తెలియదు! ఎలా ఉంటుందంటే, ప్రాక్టికల్సు క్లాసుకి ఏప్రాను అవీ తీసుకొని, డిసెక్షను బాక్సు పెట్టేసుకొని, అంతా తీసుకెళ్ళి అక్కడ పెట్టేసుకొని బయటకెక్కడకో, ఏ సినిమాలకో వెళ్ళిపోతామన్నమాట. మనం చేస్తోన్నదది.

అంచేత దేవాలయాల్లో మొట్టమొదట ఫండమెంటల్స్ నేర్చుకుని వెళ్ళాలి. ప్రసాదం ఎప్పుడు తింటున్నారు మీరు, ఎప్పుడిస్తున్నాడు ఆయన ప్రసాదం? పూజంతా అయిపోయిన తరవాత. అంటే ప్రసాదం అన్నది is the last step to change your mind. అంటే మొత్తం యిప్పుడు, రిచ్‌నెస్ అంటే ఏమిటి? స్టేట్ ఆఫ్ మైండ్ అని చెప్పాను కదా!

అంచేత మీ మానసికస్థితిని మార్చుకోవటమే పూజావిధానం.





# పవిత్రీకరణ

**ఒకే పనిపై మనస్సుని నిలపటం**

పూజావిధానంలో మొట్టమొదట దేనితో స్టార్ట్ చేస్తున్నాం? 5 పూజావిధానాలే ఉన్నాయనుకొంటే, పవిత్రీకరణతో స్టార్ట్ చేస్తున్నాం.

పవిత్రీకరణంతో స్టార్ట్ చెయ్యటం అంటే?

క్లాసుకి వెళ్ళాలి! నిద్ర లేచి, కళ్ళు పుసులున్నాయి, బట్టలు మార్చుకోలేదు, తల దువ్వుకోలేదు, క్లాసుకి వెళ్ళిపోయాడు, "అబ్బా!" అలా మీ ఫ్రెండు ఎవడైనా వచ్చాడనుకోండి, నువ్వు ఏం అంటావ్ వాడ్ని? ఒప్పుకుంటారా, ఒప్పుకోరా? "ఫర్వాలేదు, రేపట్నుంచి నేనూ అలాగే వస్తాను అంటారా?" అనవు కదా మరి!

అంచేత మొట్టమొదట స్టెప్ ఏమిటి?

**పవిత్రీకరణ! YOU SHOULD BE PURE.**

ప్యూర్‌లో ఇంకో మీనింగ్ కూడా ఉంది. ఉప్పు ఉంది, కిలో ఎంత ఇప్పుడు ఉప్పు? 5 రూపాయలో, ఏడు రూపాయలో ఎంతో ఉంది ఇప్పుడు. 20 పైసలు నాకు గుర్తు. కాని మేం కెమిస్ట్రీలో ఉప్పు యూజ్ చేస్తాం, కిలో 785 రూపాయలు. అదే ఉప్పు. అంతకంటే పెద్ద ఇదేం కాదు.

ఏమైంది, ఎందుకు దాని క్వాలిటీ, అంతగా కాస్ట్ పెరిగిపోయింది?

**బికాజ్ ఇటీస్ ప్యూర్. అంచేత రిచ్‌నెస్ కావాలి అంటే ప్యూరిటీ ఉండాలి.**

785 రూపాయలు పెట్టి ఉప్పు కొనటం ఏమిటి అని బయటవాడు అంటాడు. కెమిస్ట్రీ లేబ్ వాడు అనడు. ఎందుకు అనడు? వాడికి దాని ఉపయోగం ఉంది.

క్వాలిటీ కాదు, ఉపయోగం ముఖ్యం. ఇంట్లో మళ్ళీ ఆ ఉప్పు వేసుకోముగా।

అంచేత నీకు క్వాలిటీ కావాలి అంటే, నీ స్టాండర్డ్ పెరగాలి. 785 రూపాయలు కిలో ఉన్నటువంటి ఉప్పు నువు వాడేటటువంటి స్థాయికి నీ నాలెడ్జి పెరగాలి కదా. బయటవాళ్ళకి అదేం ఉపయోగపడదు. మళ్ళా అందులో అల్ట్రా ప్యూర్‌లనీ, సూపర్‌ప్యూర్‌లని రకరకాల ప్యూర్‌లు. మళ్ళా ఇప్పుడిప్పుడే కంప్యూటర్ ప్యూర్ అనీ వస్తుందేమో, ఇంకా రాలేదనుకోండి.

అంచేత నీ స్టాండర్డ్ పెరగాలి అంటే, నీ స్టాండర్డ్ దేనిమీద ఆధారపడి ఉంటుంది?

**నీ ప్యూరిటీ మీద ఆధారపడి ఉంటుంది. అంచేత ఫస్ట్ స్టెప్ అది.**

సరే, ఆ ప్యూరిటీ ఏదో జనరల్‌గా, ఇలా నీళ్ళు పోసి ఇలా చేసేశాం. సరే, అది ప్రక్కన పెడదాం ఇట్ ఈజ్ జస్ట్ సింబాలిక్ ట్రీట్‌మెంట్. లెక్చరరు వస్తాడు, క్లాసులో మాట్లాడుకొంటున్న వాళ్ళందరూ సడన్‌గా సైలెంటు అయిపోయి మొట్టమొదట చేసే పని ఏమిటి? నోట్ బుక్ తెరుస్తారు, పెన్ను తీసి ప్రక్కన పెడతారు. అంటే ఏమిటి? They are ready to write. అంచేత

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపివా
యస్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతర శుచిః

అంత వరకు మీకు చిరంజీవి పిక్చరేదో వచ్చిందనో,... అయినా ఈ మధ్య చిరంజీవి సినిమాలేం రావటంలేదే! ఇప్పుడు అసలు హీరో ఎవడు? నాగార్జునా? మరి I should be in tune with time కదా! అంచేత చిరంజీవి ఎగ్జాంపులు ఇవ్వకూడదు. అంచేత నాగార్జున పిక్చరు గురించో దేని గురించో క్లాసు అయిపోయాక వెళ్ళాలని మాట్లాడుకుంటున్నారు. క్లాస్ స్టార్ట్ అయ్యాక మీ మనసులో నాగార్జునుడే ఉన్నాడనుకోండి, అప్పుడు?

అంచేత ఏం చేయాలి మీరు క్లాసు స్టార్టవగానే? అంత వరకు ఉన్నటువంటి ఆలోచనలన్నిటినీ గూడా ప్రక్కకు పెట్టాలి. అదీ పవిత్రీకరణం అంటే.

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాన్ గతోపివా - ఏ అవస్థలో ఉన్నా, నాగార్జున గురించి మాట్లాడుకొంటున్నామో, వాళ్ళ గురించి మాట్లాడుకొంటున్నామో, షేర్ మార్కెట్లు గురించి మాట్లాడుకొంటున్నామో, రేపు ఎక్కడికి వెళ్ళాలనుకొంటున్నామో అవంతా మానేసి, లెక్చర్ వినాలి.

మనం దేవాలయానికి ఎందుకు వెళ్తున్నామో ఇప్పుడు అర్థమయింది కదా,

WE WANT TO CHANGE OUR MIND, OUR CONSCIOUSNESS TO BECOME RICH.
RICH IN ALL TERMS. RICH IN KNOWLEGE.

రిచ్ అంటే ఉత్తినే, ఈ డబ్బు రిచ్‌నెస్ అసలు రిచ్‌నెస్సే కాదు. అంచేత ఆ టోటాలిటీ ఆఫ్ రిచ్‌నెస్, ఆ Totality of richness లో మళ్ళా వెరైటీలు చెప్పారు. రిచ్‌నెస్‌లో 33 కోట్ల వెరైటీస్ ఉన్నాయి.

ఒక వెరైటీ మనకు తెలుసు అంతే, డబ్బు సంపాదించి ప్రక్కన పెట్టుకోవడం. డబ్బయితే సంపాదించేస్తారుగాని, ఉపయోగించుకోవడం చాలా మందికి రాదు.



అంచేత అపవిత్రః పవిత్రోవా అర్థమయింది కదా. అంచేత ఆ స్టేట్ ఆఫ్ మైండ్ మీకు ప్రతీ చోటా రావాలి. ఇప్పుడు మీరు డిస్కస్ చేసుకుంటున్నారు. డిస్కస్ చేసుకొంటూ, నేను మా కాలేజీ స్టాఫ్‌లోనే చాలా చోట్ల చూస్తాను, మీటింగు పెడతాడు ప్రిన్సిపాలు. అసలు సాధారణంగా ఒక నిముషం చాలు మీటింగు డిసైడ్ చేసుకోవడానికి. 5 గంటలు దెబ్బలాడుకుంటారు. ఏ డెసిజనూ రాదు, చివరికి వెళ్ళిపోతారు.

ఎంచేత?

**ఒక టాపిక్‌లోంచి ఒక టాపిక్, ఒక టాపిక్‌లోంచి ఇంకొక టాపిక్‌కి డీవియేట్ అవుతాం.**

మీరు డిస్కస్ చేసుకొంటున్నపుడు కూడా ఈ పాయింట్ గుర్తుంచుకోండి. ఎవరైనా డైవర్ట్ అవుతూంటే ఏం చెప్పాలి,

అపవిత్రః పవిత్రోవా. నువ్వు డైవర్ట్ కాక!

చివరికి ఎలా డైవర్ట్ అవుతారు, అందరి ఇళ్ళల్లో సంగతి నాకు తెలీదు కాని, మా ఇంట్లో నేను చాలా సార్లు చూశాను. హాయిగా, కమ్మగా వండుకున్నాం. తింటూవుంటారు. ప్రక్కింటి వాళ్ళింట్లో ఏదో జరిగింది, దాని గురించి వీళ్ళు మాట్లాడుకొంటున్నారు. మాట్లాడుకొంటూ, మాట్లాడుకొంటూ టెంపర్సు రైజ్ అయిపోతాయి.

ఇంతా చేస్తే డిస్కషన్ ఏది, ప్రక్కింటి వాళ్ళది. పోనీ మీ ఇంట్లో సబ్జెక్ట్ మీద ఏదో మీరు కొట్టుకొంటే నో ప్రాబ్లమ్, పోనీలే అని అనుకోవచ్చు. వాళ్ళింతకీ ఏమిటి అది, "ప్రొద్దున మేడ మీద ఎక్కినపుడు వాడు ఏం చేశాడు? సిగరెట్టు కాలుస్తున్నాడా, కాల్చలేదా? వాళ్ళమ్మకి చెప్పాలా వద్దా?" అనుకుందాం, ఇదీ డిస్కషను.

అపవిత్రః పవిత్రోవా సర్వావ.. వద్దవి. అంచేత మీ కాన్సెప్ట్, మీ మనస్సుని అలా ఉంచుకోండి.

**ఏ టాపిక్ మీరు డిస్కస్ చేస్తున్నారో, ఆ టాపిక్ మీదే మీ మనస్సు ఉండాలి.**
**టాపిక్ డైవెర్ట్ కాకూడదు. అసలు ఫండమెంటల్ ప్రిన్సుపుల్ అది.**

ఏది చదువుతున్నారో, ఏది నేర్చుకుంటున్నారో, దాని వేపు నుంచి మీరు డైవర్ట్ కాకూడదు.

కాని ప్రస్తుతం ఏమిటి,

మేం అన్ని యాంగిల్సులోంచి చూస్తాం అని డైవర్ట్ అయిపోతారు.

"చూడండి అన్ని యాంగిల్స్‌లోనూ! చూసే విషయాన్ని గమనించుకోండి!"

ఇది మంచి అడ్వైజే కదా. అది ఫస్ట్ స్టెప్.

# ఆచమనం

## మనస్సు, వాక్కు, కర్మల ఏకీకరణ

## (త్రికరణ శుద్ధి)

పవిత్రీకరణ తరువాత ఆచమనం.

**ఆచమనం అంటే నీళ్ళు తీసుకొని మూడుసార్లు మనం మనస్సు వాక్కు కర్మల్ని కలుపుతాం.**

**మనో వాక్కాయ కర్మలు! దాన్ని మనం ఏమని చెప్తాం, త్రికరణశుద్ధి అంటాం.**

త్రికరణశుద్ధి అంటే,

నాకు ఇంజనీర్‌ని అవ్వాలని ఉంది. అదేమిటి, మనస్సులో కోరిక.

ఎవడైనా వస్తే నోటితో ఏం చెప్తాను, వాడెవడో మన బంధువో ఎవడో, వాడికి ఇంజనీరింగ్ అంటే ఇష్టం లేదనుకుందాం. అంచేత మనం నోటితో ఏం చెప్తాం? వాడితో గొడవ రాకుండా ఉండటానికి "నాకు ఇంజనీరింగ్ అంటే ఇష్టం లేదు" అని చెప్తాం. మనస్సులో ఏం వుంది కోరిక, ఇంజనీరింగ్ చదవాలని ఉంది.

చేతలు - ఇంజనీరింగ్ చదవాలి అని ఉన్నవాడు దేని మీద కాన్‌సన్‌ట్రేట్ చేసుకోవాలి, అపవిత్రః పవిత్రోవా అన్నప్పుడు, కేవలం ఇంజనీరింగ్ యాస్పెక్ట్స్ మీదే కాన్‌సన్‌ట్రేట్ చేసుకోవాలి. దేనిమీద మనం కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాం? సబ్జెక్ట్ తప్ప మిగతావన్నీ ఇంట్రస్టింగ్‌గా ఉంటాయి. నేను ఎప్పుడూ చూస్తాను, ఆశ్చర్యం! నాకు చాలా ఇంట్రస్టది, కాని ఆ క్లాసెస్ స్టార్టవగానే బోరుకొడుతుంది. అంచేత కర్మ చేయాలన్పించదు.

అంచేత ఈ మూడూ చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

"నాలుగు గంటలు పాటు నేను కూర్చుని చదువుతాను" నోటితో చెప్పావు,

అది అంటున్నప్పుడే మనసులో నీకు తెలుసు, నేనేం కూర్చుంటాను నాలుగు గంటలు అని. ఆ ఫీలింగు రాదా మీకు? నాకొస్తుంది.

నాలుగుగంటలు పాటు కూర్చుని చదువుకుందాం, పరీక్షలూ అని ఇది చెప్తూ అమ్మకి, లేకపోతే ఎవరికో, మీ ఫ్రండ్సుకో, "ఇంక ఇక్కడ్నుంచి అంతే, ఇంకేముందబ్బా, four hours, 8 to 12 దంచిపారేద్దాం!" దంచిపారేద్దాం అంటున్నప్పుడే మీ మనస్సులో ఏం వచ్చింది, "తొమ్మిది గంటలకి శ్రీకృష్ణ ఉంది కదా", సండే అయితే, "అంచేత పోనీలే!"



అప్పుడు అనుకోగానే ఏం చేస్తున్నావన్నమాట, మనసులోనే నువు నిర్ణయించు కొంటావ్, "సరేలే 8 టూ 12 వద్దు. 9 టూ 10 బ్రేక్." అప్పుడు అనుకోము. కాని గేప్ ఇచ్చుకుందాంలే.

ఏం జరిగిందక్కడ?



**మీ వాక్కుకి, మనస్సుకి లింకు పోతోంది. అందువల్ల మీ అనేక కోరికలు తీరటం లేదు.**

**స్పిరిట్యువలిజమ్ ఇచ్చే గ్యారంటీ ఏమిటంటే, మీరు ఆలోచించినది సత్యముగా ఉంటే అది ఇన్‌స్టెంట్‌గా రిజల్ట్సు ఇస్తుంది.**

కంప్యూటర్ టెక్నాలజీలో ఇ-మెయిల్ అవీ చేస్తూవుంటాం. ఇ - మెయిల్ పంపించగానే, అక్కడ ఏం ఫ్లాష్ అవుతుంది, Your message has been instantly delivered. ఎంతదూరంగా ఉన్నా గూడా అది అప్పటికప్పుడు డెలివరీ అయిపోతుంది.

మా సిస్టర్ నన్ను అడుగుతూ వుంటుంది,

"నువు ఇన్ని కబుర్లు చెప్తూవుంటావు కదా అన్నా, మరి నాకు మారుతీ కారు కావాలి అనుకొంటే వచ్చేస్తుందా?"

"ఖచ్చితంగా వచ్చేస్తుంది" అన్నాను.

"అంబాసిడర్ అయితే బాగుంటుంది ఏమో అన్నా మనం నలుగురం ఉన్నాం కదా, మారుతీలో పట్టం."

ఏం జరిగింది?

బట్టలు కొనటానికి షాపుకి వెళ్తాం. ఎందుకు కొనలేం తొందరగా? ఏమౌతోంది అక్కడ? మీరు నిర్ణయించుకోలేకపోతున్నారు.



ఈ ఫికిల్ మైండెడ్‌నెస్సే మన జీవితాలలో ప్రతీ అడుగునా వస్తోంది. దీన్ని సవరించుకోండి మీరు. అదే ఆచమనం అంటే. ఆ ఫికిల్ మైండెడ్‌నెస్ ఉండకూడదు.

ఏదైనా ఒకటి నిర్ణయించుకున్నాం అనుకోండి, ఖచ్చితంగా నిర్ణయించుకొండి. నేను అందుకే చాలా సార్లు ఏం చెప్తాను, నాకు బ్లూకలర్‌లో ఫలానా రేట్‌లో ఉండే బట్ట కావాలి. అది చూపిస్తాడు, కొంటాను, వచ్చేస్తాను. ఇంక ప్రక్కనేం ఉందో చూడను, చూస్తే అలాగే మారుతుంది. ఎందుకు మారవు, రకరకాల

వెరైటీస్ ఉంటాయి. కాని ఈ హేబిట్ కనుక మీరు చేసుకున్నారు అనుకోండి, బట్ట ఏదైనా ఒకటే కదా, చూడడానికి అందంగా ఉంటే చాలు, అందంగా ఉన్నా, అన్ని రకాలు అందంగానే ఉంటాయి.

**ఈ అపవిత్రః పవిత్రోవా, ఆచమనం ఇది వరకు మీకు అలవాటులో లేవు. అంచేత ఇది మీరు నేర్చుకోండి అన్నాను. ఇప్పుడు అర్థమౌతోందా, దేవాలయాలకి వెళ్లటం ఎందుకు అది చాలా ఇంపార్టెంటో. ప్రతీసారి మీరు చెక్ చేసుకుంటారన్నమాట.**

కంప్యూటర్‌లో సేవ్ అని కొడుతూవుంటాం మనం. ఎందుకు? పోతుంది లేకపోతే. అంచేత ఈ ఐడియాస్ అంతా మనం నిత్యజీవితంలో కన్‌ఫ్యూజ్ అయిపోతాం. ఎంచేతంటే అందరూ ఇలా జీవించలేరుగా!

"మాష్టారు, వాళ్ళలా చెప్తూనే ఉంటారు లేవయ్యా! అది ఎలా కుదురుతుంది, అసంభవం!"

"కుదిరిన వాళ్ళు ఉన్నారు! మీరు ఇది కుదుర్చుకోవాలి."

అంచేత రెండోది ఏమిటి, మనోవాక్కాయ కర్మలలో, చెప్పింది చెప్పినట్టు చేయటం.

అంచేత ఇక్కడ కొచ్చినప్పుడు నేను ఏం చెప్తున్నాను, మీ టైమ్ వేస్ట్‌చేసుకోకండి, నేను చెప్పినవి డిస్కస్ చేసుకోండి. వ్రాసుకోండి దాన్ని, ఫైల్ చేయండి. వ్రాసిన తరవాత ఒక అద్భుతమైనటువంటి బుక్‌గా మారితే, అసలా పుస్తకాన్నే మీరసలు, హౌటూ బికమ్ రిచ్, ఆ బుక్ చాలు, to become rich.

కాని ఆ కాన్సెప్ట్స్ క్లియర్‌గా ఉండాలి కదా, పుస్తకంలో కాయితం మీద ఉంటే లాభం లేదు. మీ జీవితాలలో, మీ బుర్రల్లోకి ఈ ప్రిన్సుపుల్స్ వెళ్ళిపోవాలి.

**నువు కూర్చున్నప్పుడు ఆ కుర్చీ అక్కడ కరెక్టుగా లేకపోతే నువు భరించగలిగావనుకో దాన్ని, నువు గ్రో అవలేవు. అంటే అడ్జస్టమెంట్ మెంటాలిటీ వచ్చేసింది కదా.**

---

ఎడ్జస్ట్‌మెంటాలిటీ ఏ క్షణంలో అయితే వచ్చిందో, ఆ క్షణంలో యువర్ డౌన్ ఫాల్ స్టార్ట్స్ (నీ పతనం ప్రారంభమవుతుంది), ఎడ్జస్ట్‌మెంట్ ఉండకూడదు.

ఇంకొకళ్ల ఇంటికెళ్ళి సర్దుతానన్నావనుకో మరి చాలా ప్రమాదాలొస్తాయి. "నేను భరించలేను, అమ్మా అలా ఉంచేను!" మళ్ళా ఆ ఫూలిష్‌నెస్ వద్దు. అది ఎంత వరకూ వెళ్ళాలి, కేవలం మీ పెర్సనల్ వరకే.

మళ్ళా మీ ఇంట్లో మీ అన్నదమ్ములు వాళ్ళకి మీరేం నేర్పక్కర్లేదు.
వాళ్ళ జీవితాన్ని వాళ్ళని జీవించనీ!
మీరు మీ జీవితాలను మార్చుకొంటే వాళ్ళే మీ దగ్గర కొచ్చి, "నువు ఎలా
మారావు" అని అడుగుతారు. అది కావాలి కాని,
"నేను చాలా విన్నాను, చాలా బాగా చెప్పారు, నువు చెయి!"
అర్ధమవుతోంది కదా, మళ్ళా అది చాలా జాగ్రత్తగా చూసుకోండి.



ఇదంతా ఎడ్వర్టయిజ్ చేసుకోవటానికి కాదు. నేను చెప్పాను కదా, మంచి విషయాలు మీకు అర్థమైపోతే, రాజవిద్యా - రాజగుహ్యం అని భగవద్గీతలో చెప్తాడు, Keep it as secrete. ఎందుకు అందరికీ చెప్పటం? నువు ఆలోచించు, చేయగలిగితే చేయి. చేయిలేదు, గొడవలేదు. నువు చేయటం మొదలెట్టి చేయకపోతే నిన్ను వెక్కిరిస్తారు. అది ఇంకా చాల ప్రమాదం. కదా!

అంచేత రెండో స్టెప్ ఎక్కడకొచ్చాం మనం, ఆలోచనలు, మాటలు, చేతలు, స్ట్రీమ్ లైన్ అవ్వాలి.

ఇది స్ట్రీమ్ లైన్ అయినటువంటి వ్యక్తి జీవితంలో పైకి వస్తాడా, పైకి రాడా?
మరి అది నేర్చుకోవాలి ఎక్కడ. దేవాలయాల్లో అది నేర్పబడుతుంది.

కాని అది చేస్తున్న పురోహితుడికీ తెలీదు అది నేర్చుకొంటున్నానని. వచ్చిన గొడవ అది. వాడు ఏం చూస్తాడంటే నువు ఎంత వేస్తావు దక్షిణ అని చూస్తాడు తప్ప ఇది పట్టించుకోడు.

**కాని అది తెలుసున్నటువంటి వాడి ముందు రాజులు కూడా బలాదూరే.**

**రాజులు కూడా పురోహితులు దగ్గరికి అందుకు వచ్చేవారు.**

**ఎంచేత? వాళ్ళకి ఈ స్ట్రీమ్ లైనింగ్ చేసేటటువంటి టెక్నిక్ తెలుసు.**

మొట్టమొదట ఏమిటి, అపవిత్రః పవిత్రోవా. అంటే ఏ సబ్జక్ట్ మనం నేర్చుకోబోతున్నామో, ఏ టాపిక్ మనం నేర్చుకోబోతున్నామో, డిస్కస్ చేసుకొంటున్నప్పుడు ఆ పీరియడ్‌లో ఆ టైమ్‌లో, మీ ఇంట్లో కూడా టాపిక్ డైవర్ట్ కానివ్వకండి. ఏది మాట్లాడుతున్నా, ఏది డిస్కస్ చేస్తున్నా బీ టూ ద పాయింట్. టూ దీ పాయింట్ ఉండం మనం. ఎప్పుడూ రౌండ్ ద పాయింట్ ఉంటాం. అంచేతే ఈ డిస్కషన్సు రిజల్ట్సురావు. నిజంగా డిస్కస్ చేసుకొంటే ఐదారు మాటల్లో రిజల్టు వచ్చేస్తుంది.

టూ ది పాయింటు. ఆ టూ ది పాయింటు అనేదాన్నే అపవిత్రః పవిత్రోవా అన్నారు వాళ్ళు.

ఆచమనం ఏం చెప్తోంది?

టూ ది పాయింటు ఉన్నప్పుడు నువు ఏదైనా ఒక మాట చెప్తే, ఆ మాటకి మీ యొక్క ఆలోచన్లకి, మీ యొక్క చేతలకి మధ్య సంబంధం ఉందా లేదా చూస్కోండి. ఇది ప్రతీ రోజు నువు పూజావిధానంలో గుర్తుచేసుకుంటావన్నమాట.

ఎంచేత గుర్తుచేసుకోవాలి?

ఇది గుర్తుచేసుకోకపోతే చుట్టుప్రక్కల వాళ్ళు నిన్ను గంగలో దింపేస్తారు. అక్కడ నుంచి మీరు జాగ్రత్త పడాలి. అంతే తప్ప ఉత్తినే ఆచమనం చేసి కూర్చుంటే ఏం లాభం? ఆచమనాలు మిగుల్తాయి అంతే. దాహం కూడా తీరదు. కదా! అంచేత అర్థమయిందా ఇప్పుడు,

అపవిత్రః పవిత్రోవా,
తరవాత ఆచమనం.

# శిఖాబంధనము

## అవసరమైన ఆలోచనల అవతరణ (సేకరణ)

పవిత్రీకరణ, ఆచమనం తరవాత శిఖాబంధనం.

అంటే శిరస్సు మీద చేతివేళ్ళు కలిపి పెట్టుకుంటాం. శిఖాబంధనం! దాని అర్థం ఇంకొడు నెత్తి మీద చెయి పెట్టకుండా మా తలమీద చేయి పెట్టకుంటాం అని కాదు. కాని అలా చూసుకున్నా మంచి అలవాటేకదా! ఆ పెట్టేదేదో మన మీదే పెట్టుకోవచ్చు.

*ఇక్కడ శిఖాబంధనం అంటే అర్థమేమిటంటే,*

---

*నువ్వు ఏ టాపిక్ డిస్కస్ చేసుకొంటున్నావో దాని గురించి ప్రపంచంలో ఏం ఐడియాజ్ ఉన్నాయి!*

**ఏదైనా ఒక టాపిక్ అది రీసెర్చి చేయాలి అంటే మొదట ఏం చేస్తాం అంటే లైబ్రరీకెళ్తాం. లైబ్రరీకెళ్ళిన తరవాత అసలు ఎవడైనా దాని గురించి ఏమైనా చూశాడా, చూస్తే ఏం చేశాడు అని దాన్ని సర్వే చేస్తాం. అది శిఖాబంధనం అంటే.**

---

చేయిపెట్టేస్తాం, ఊహించుకోమంటాం, ఏం ఊహించుకొంటున్నారు, ఏ కిరణం వస్తోంది? ఏం రావు. కాని ఇవి ఎందుకు జరుగుతున్నాయి, కనీసం ఆ ఫాక్ట్స్ ఉన్నాయి అని అయినా తెలుస్తోంది.

ఆ రోజు మీకు ఏదో ప్రొబ్లమ్ ఉంటుంది, మీరు అప్పుడు దేవాలయానికి వెళ్ళి ఈ కర్మకాండ చేస్తే మీకు ఖచ్చితంగా దానికి సంబంధించిన Intution డెవలప్ అవుతుంది.

మనం ఏదైనా డిస్కస్ చేస్తున్నప్పుడు ఇన్ట్యూషన్ రావడం ఏమిటి అని చాలా మంది నమ్మరు. మిగతా వాళ్ళకి అది వస్తుందో లేదో నేను చెప్పను కాని, ముఖ్యంగా టీచర్సుకి ఆ ఎక్స్‌పీరియన్స్ చాలా ఈజీగా వస్తుంది. వాళ్ళ ఇంట్లో చదువుకొంటూవుంటాడు. ఏదో టఫ్ పేరాగ్రాఫో ఏదో వస్తుంది. ఆ పిల్లలకి ఎలా చెప్పాలని ఆలోచించుకొంటాడు కాని, సేటిస్ఫేక్టరీ ఏం ఉండదు. క్లాసుకి టెన్షన్‌తోనే వెళతాడు. ఆ పాయింటు చెప్పాల్సి వస్తుంది, రానే వస్తుంది. ఠకామని దానికి అద్భుతంగా తనే వివరించుకొని చెప్పేస్తాడు. అసలు ఇంత బాగా నేను ఎలా చెప్పాను అని అతనికే ఆశ్చర్యం వేస్తుంది.

*అది శిఖాబంధనం అంటే.*

SOMETHING DESCENDS.



మనం ప్రిపేర్ అవలేదు. అది మరి ఎక్కడ్నుంచి వచ్చిందది? వచ్చింది అన్నది ఫేక్టే. ఆ యాంగిల్లో ఉన్నవాళ్ళ అందరి జీవితాల్లోనూ వస్తుంది. కావాలని ప్రాక్టీసు చేసుకొన్నవాళ్ళకి ఆ టాలెంటు ఇంకా ఎక్కువవుతుంది. కదా! అదీ శిఖాబంధనం.

మొట్టమొదట మీరు ఏం చేసుకోవాలి, ఏ ప్రొబ్లమ్ మీరు డిస్కస్ చేస్తున్నారో దానికి మీ దగ్గర ఉన్నటువంటి మెటీరియల్‌తో వెతుక్కోండి. వెతుక్కున్న తరవాత సేటిస్ఫేక్టరీ ఆన్సర్ రాదు. అప్పుడు కనక మీరు దాని గురించి డిస్కషన్ మొదలెడితే ఆన్సర్ వస్తుంది.

డిస్కస్ చేసుకోపోతే రాదు డిసెంట్ కాదు. కనీసం ఇద్దరయినా మాట్లాడుకోవాలి. ఈ ఐడియాతో ఉన్న గ్రూపుంటే ఆ డిసెంట్ వస్తుంది. ఈ ఐడియాతో కూర్చున్న గ్రూపుండాలి. లేకపోతే వాళ్ళు నాశనం చేసేస్తారు, చివరికి టాపిక్ డైవెర్ట్ అయిపోతుంది, ఏదో చోటకి వెళ్ళిపోతుంది,

*కాని ఈ యాంగిల్‌తో ఒక దేవాలయంలో పదిమంది కూర్చుని ఇది చేస్తే ఏమవుతుంది?*

ఖచ్చితంగా డిసెంట్ వస్తుంది. అంటే ఏమిటన్న మాట, ఇన్ట్యూషన్. ఇన్నర్ ప్రొబిన్స్. కాని ఆ ఇన్నర్ ప్రొబిన్స్ రావటానికి ముందు మీరు రెండు కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయాలి. ఏమిటా రెండు కండిషన్సు,

<u>మొదటిది</u> - డిస్కషన్ టాపిక్ తప్ప మిగతాదేది మీ మనసులోకి ఆ క్షణంలో రాకూడదు. ఫిజిక్సు చదువుతున్నప్పుడు ఫిజిక్సు చదవండి. కెమిస్ట్రీ చదువుతున్నప్పుడు కెమిస్ట్రీ చదవండి. భోంచేస్తున్నప్పుడు భోంచేయండి. అపవిత్రః పవిత్రోవా అంటే అర్థం అది. ఏది ఎప్పుడు మీరు చేస్తున్నారో, దాన్ని జాగ్రత్తగా చేయండి. దానికే ఏం చెప్తారు, ఒకే సమయంలో ఒకే పని చేయండి. రెండు పనులు చేయకండి. అది చాలా బాగా చేయటానికి ప్రయత్నం చేయండి.

<u>రెండవది</u> - మనస్సు, వాక్కు, ఆచరణ, దానికి ట్యూన్‌లో ఉండాలి.

అవి ట్యూన్‌లో ఉన్నప్పుడు ఖచ్చితంగా ఇన్ట్యూషన్ డౌన్ అవుతుంది. మీరు డిస్కస్ చేసుకొంటున్నప్పుడు చూడండి, మీకు చాలా ఐడియాస్ వస్తాయి. ప్రతి వాళ్ళకి వస్తాయి ఐడియాస్. రకరకాల ఎగ్జాంపుల్స్ నోట్లోంచి అలా ఫ్లో అవుతాయి. అంచేత గ్రూప్ డిస్కషను చాలా అవసరం. కాని దేవాలయంలో వాళ్ళు చిద్రూపిణీ మహామాయీ అని చెప్పుకొని అసలు డిస్కషను మానేస్తారు. నోరు మూసుకుని కూర్చుంటారు. ఏం లాభం?

ఇప్పుడు ఇవి మూడయ్యాయి కదా! పవిత్రీకరణ, ఆచమనం, శిఖాబంధనం.

*ఈ మూడింట్లో కూడనిదికాని, పనికిరానిది కాని, మీ జీవితాలకి ఉపయోగపడనిది కాని ఏదైనా ఉందా, అన్నీ చాలా ఉపయోగపడేవేనా?*

అందుకని పంచపూజని ప్రతీరోజు నిద్రలేవగానే స్నానం చేశాక చేసుకోవాలి. అంచేత ఆఫీసుకు వెళ్లే ముందు మీరు ఇది చేసుకోవాలి. ఆఫీసో, కాలేజీయో, స్కూలో లేకపోతే ఇవాళ ఏం చేయబోతున్నారో దాని ముందు.

# ప్రాణాయామము

## అదనపు సామర్థ్యాన్ని సంపాదించటం




నాలుగవది, శిఖాబంధనం తరవాత ప్రాణాయామం.

చాలా సార్లు మీ జీవితాలలో బరువు అదీ ఎత్తివుంటారు. ఒక్కొక్కసారి మనం ఎత్తగలిగే దానికంటే కొంచెం ఎక్కువ బరువు ఎత్తాల్సి వస్తుంది. మామూలుగా ఎత్తుతాం, కదలదు. అప్పుడు ఊపిరి బిగపట్టి ఎత్తుతాం.

ఎప్పుడైనా చూశారా అది మీరు? ఎందుకు ఊపిరి బిగబెట్టి ఎత్తుతారు?

అంచేత ఐడియాస్ వచ్చాయి, ఆలోచనలన్నీ దిగిపోయాయి, ఇంక దాన్ని ఇంప్లిమెంట్ చేయడానికి మీ దగ్గర స్ట్రెంత్ లేదు.



**తనకున్న స్ట్రెంత్‌తో వాటిని ఇంప్లిమెంట్ చేసేవాడు రిచ్ అవడు.**

**చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. వాడికున్న ఎబిలిటీకంటే వాడు ఎక్కువవుతే రిచ్ అవుతాడు తప్ప, తనకున్న ఎబిలిటీతో రిచ్ అవలేడు.**

ఉదాహరణకి ఎక్సర్‌సైజే ఉంది, మిగతావాళ్ళ కంటే వాడు బోడీఎనర్జీలో రిచ్. ఏంచేత? మామూలు వ్యక్తులు ఎత్తగలిగిన దానికంటే వాడు ఎక్కువ ఎత్తగలుగుతున్నాడు.

అంచేత మనం ఏం చేస్తున్నాం?

మిగతా చెత్తంగా ఆలోచించటం మానేసి కూర్చున్నాం.
ఆలోచించే దానిమీద మనోవాక్కాయ కర్మల్ని ఏకాగ్రత చేశాం.
దాన్ని ఇలా చేద్దాం, బిజినెస్ మొదలెడదాం అని ఏదో ఇన్స్యూషన్ డౌన్ అయింది.

మంచి ఆలోచనలన్నీ చేసుకుంటాడు. చేయడు. ఎందుకు చేయడు అంటే "మాష్టారు, ఎండగా ఉంది!"



అంచేత ఏం చేయాలి మీరు?

**ఎక్స్ట్రా ఎనర్జీ తెచ్చుకోవాలి.**

ఎక్స్ట్రా ఎనర్జీ ఎలా డెవలప్ అవుతుంది మనిషిలో?

ప్రాణాయామము అదీ చేస్తే ఇంటిలిజెన్సీ డెవలప్ అవుతుంది అని చెప్తారు కదా. ప్రాణాయామము చేస్తే ఇంటిలిజెన్సీ ఎందుకు డెవలప్ అవుతుందో అనేదానికి అనేక రకాలైనటువంటి ఎగ్జాంపుల్స్, లాజిక్కులు చెప్తారు మనకి. ఆ డీటైల్డ్ థీరీలో మనం వెళ్ళక్కర్లేదు కాని, ప్రాణాయామం చేయాలి.

ప్రాణాయామం అంటే ఏమిటి?

**గాలి లోపలికి వెళ్ళాలి, గాలి బయటకి రావాలి.**

ఇది మొదట్నుంచి ప్రాక్టీసు ఉంటే ఆ పని చేస్తున్నపుడు దాన్ని మీరు ఉపయోగించుకోగలరు. అంతే తప్ప నాకు బలం కావాలి అని చెప్పి ఆ రాయి ఎత్తమన్నప్పుడు వీడు ఎక్సర్‌సైజు చేయటం మొదలెట్టాడనుకోండి, ఏమవుతుంది?

అంచేత మీకు ఎక్స్ట్రా ఎనర్జీ లైఫ్ కావాలి అనుకుంటే ఖచ్చితంగా ప్రాణాయామం must become a part of your life.

చేయము!
You can't become rich. There is no other way.
మీకు అది కావాలి అనుకుంటే మీరు ప్రాణాయామం చేయాల్సిందే.

ఎందుకు ప్రాణాయామం చాలా ఇంపార్టెంటు?

**ఇంటిలిజెన్స్ డెవలప్ అవుతుంది.**

ఆ ఇంటిలిజెన్సుతో పాటు ఇంకా చాలా లాభాలున్నాయి, దాని వెనకాతల చాలా లాజిక్కులు ఉన్నాయి. అవంతా నేనిప్పుడు చెప్పదల్చుకోలేదది. దాన్ని చెప్పదల్చుకుంటే, దాని గురించి మనకి తెలుసున్నవి చెప్పుకోవాలి అంటేనే కొన్ని వందల పుస్తకాలు సరిపోవు. కాని అది చేయటం చాలా మంచిది అని తెలుస్తే చాలు కదా!

అంచేత ఏం చేస్తారు మీరు?

ఎడం ముక్కులోంచి గాలి పీల్చుకుంటాం, కుడి ముక్కులోంచి గాలి వదుల్తాం.
కుడి ముక్కులోంచి గాలి పీల్చుకొంటాం, ఎడంవేపు నుంచి గాలి వదుల్తాం.

ఇలాగే ఎందుకు చేస్తాం?

మన దగ్గర రెండు సెట్స్ ఆఫ్ ఆపరేటస్‌లు ఉన్నాయి. ఒకటి జ్ఞానేంద్రియాలు, ఇంకొకటి కర్మేంద్రియాలు. వీటినేగా మనం ఉపయోగించుకోవాలి.

పరీక్షలు ముందు పిల్లలు టెన్షన్‌తో వచ్చేసి మేం చదువుకొంటున్నాం, బుర్రకెక్కటం లేదు అంటారు. అప్పుడు ప్రాణాయామం చేస్తే బుర్రకెక్కుతుందా? సంవత్సరం బిగినింగ్ నుంచి మీరు ప్రాణాయామం చేస్తూవుంటే ఆ టైమప్పుడు, పరీక్షలు ముందు దానికి ఉపయోగం కనిపిస్తుంది.

"రెండు రోజులు చేస్తాం, పది రోజులు మానేస్తాం. అందువల్ల మేం చేయటం లేదు మాష్టారు, లేకపోతేనా! "

పోనీ రెండు రోజులైనా చేయండి, పదిరోజులు మానేస్తే మానేశారు. ఇవాళ ఒక్కపూటే చేయండి పోనీ. చెప్పిన రోజే చేయండి. కనీసం ఏదో ఒకటి జరుగుతుంది కదా!

కాని రెగ్యులర్‌గా చేసుకుంటే అది? చాలా అద్భుతం!

రెగ్యులర్‌గా చేస్తే ఎన్ని సార్లు చేయాలి?

భోజనంచేయాలి. కదా! ఒక్క మెతుకు తినేసి చాలు, భోజనం అయిపోయింది అని వెళ్ళిపోతావా? లావెక్కిపోతామని వెళ్ళిపోయేవాళ్ళూ ఉన్నారు. కాని తరవాత వాళ్ళు చాలా ప్రోబ్లమ్స్ ఫేస్‌చేస్తారు. కాని అప్పుడైనా ఒక మెతుకు కాదనుకుంటా. కనీసం ఎన్ని మెతుకులు తింటారమ్మా మినిమమ్? ఐదు ముద్దలు మినిమమ్ కదా!

మరి ఇంత ఎఫెక్ట్ ఇచ్చే ప్రాణాయామం ఎంత చేయాలమ్మా? రోజుకు ఎంత సేపు చేయాలి?

అవర్స్ అండ్ అవర్స్, అవర్స్ అండ్ అవర్స్ చేయాలి. ఏదైనా అంతేకదా!

మరి అది నేను చేయలేను మాష్టారు!

**యూ కెనాట్ బికమ్ రిచ్ (నువు రిచ్ అవలేవు)!**

నేను చెప్పాను కదా, ఐ కెనాట్ గివ్ యూ ఏ షార్ట్‌కట్. మీరు చేసుకోవాలది. మీరు చేయలేదు, నేను ఇంత మీకు చెప్పానుకదా, మీరు చేయలేదనుకోండి, దానికేముంది కబుర్లు మిగుల్తాయి.

అంచేత కబుర్లు కాదుగా రిచ్ అవటానికి కావలసింది. అంచేత ఇప్పుడు మీరు ఈ రోజు నుంచి ఈ క్షణం నుంచి ఏం చేసుకోవాలి, డీప్ బ్రీతింగ్ అలవాటు చేసుకోవాలి మీరు. ఒకళ్ళ నొకళ్ళు మొట్టికాయ మొట్టుకొంటూ ఉండాలి. ఆ ఊపిరిపీల్చుకొంటున్నావా అంటే వీళ్ళు సడన్‌గా ఊపిరి పీల్చటం ఏమిటని ప్రక్కవాడు గాభరా పడిపోతాడు.

ఊపిరిపీల్చటం అంటే మన ఉద్దేశ్యం ఏమిటి? మామూలు షాలో బ్రీతింగ్‌చేయకండి.

ఈ షాలో బ్రీతింగ్ వల్ల వచ్చేటటువంటి ప్రమాదాలు ఏమిటంటే పిల్లలు టెక్స్ట్ బుక్స్ చదవటం మానేశారు. బ్రీతింగ్ లేదు. డెప్త్ లేదు.

**బ్రీతింగ్‌లో డెప్త్ ఉంటే సబ్జెక్ట్‌లో కూడా డెప్త్ వస్తుంది. డీప బ్రీతింగ్, ఎంత డీప్ బ్రీతింగ్ ఉంటుందో, అంత డీప్‌గా సబ్జెక్ట్‌లోకి నువు వెళ్ళగలవు.**



అంచేత నువు డీప్ బ్రీతింగ్ అలవాటు చేసేసుకున్నావనుకో, నాచురల్‌గా నువు ఏ సబ్జెక్ట్‌లోకి అయినా ఆటోమాటిక్‌గా డీప్‌గా వెళ్ళగలవు.

బలంఉన్నవాడు ఏ పని చేసినా బలంగానే చేస్తాడు. తెలివి ఉన్నవాడు ఏ పని చేసినా తెలివితేటలుగా చేస్తాడు. అంచేత బ్రీతింగ్ మార్చుకోండి మీరు.

బ్రీతింగ్ మార్చుకోవడం అంత ఈజీ కాదు మాస్టారు!

టూ బికమ్ రిచ్ ఈజ్ నాట్ ఈజీ (రిచ్ అవటం కూడా అంత ఈజీ కాదు)।

అంచేత నిజంగా మీకు ఆ కోరికలు ఉంటే ఇవాళ నుంచి మీరు డీప్ బ్రీతింగు తక్షణమే, ఇప్పట్నుంచే మీరు పీల్చుకోవటం ప్రాక్టీసు చేసేయ్యొచ్చు. చప్పుళ్ళేం చేయక్కర్లే మీరు. మాట్లాడుతూ డీప బ్రీతింగ్ చేసుకోవచ్చు.

**మామూలుగా గాలి పీలుస్తున్నారు కదా, ఆ పీల్చుకొనేదేదో ఇంకొంచెం ఎక్కువసేపు పీల్చుకోండి.**

కాని ప్రాణాయామం టెక్నిక్ ఏమిటి అనేది చెప్పాను కదా, ఎడమ వేపు నుంచి పీల్చి కుడివేపు వదలటం, కుడివేపు నుంచి పీల్చి ఎడమవైపు వదలటం. ఇది గంటలు గంటలు చేయటం మంచిది.

కాని ఇవాళ గంటలు గంటలు చేసేస్తే, రేపు చెస్ట్‌లోనో, లంగ్‌లోనో పెయిన్ వస్తుంది. అంతేగా! బేలన్స్‌డ్‌గా, ప్రాక్టికల్‌గా చేయండి. కాని నా పెర్సనల్ అనుభవం ఏమిటీ అంటే రోజుకి, యూ కెన్ స్టార్ట్ విత్ 144. రోజుకి 144 ప్రాణాయామాలతో మీరు మొదలెట్టేయవచ్చు. అందుకే యోగశాస్త్రాలలో దాన్ని అధమ ప్రాణాయామము అన్నారు. అధమం అంటే ఏమిటన్న మాట, పరమ పరమ నీచ నికృష్ట అదేదో ఉందే అది, అదన్న మాట. అది మనకి చాలా ఎక్కువయిపోతుంది.

నేను చెప్పిన ఇదంతా మర్చిపోయి, కేవలం అది మాత్రమే మీరు చేయగలిగారనుకోండి, ఖచ్చితంగా మీ లైఫులు మారిపోతాయి. మీ లైఫ్‌లో డెప్త్ వస్తుంది. జీవితంలో లోతులేని వాళ్ళకే ఈ జీవితం రోత పుడుతుంది. లోతున్నవాళ్ళకి రోతపుట్టదు. వాడికి ఇంకా ఇంకా బావుంటుంది.

"జీవితం మీద రోత పుడుతోంది!"

అంచేత రోత పుడుతోంది అంటే అసలు మీకు లోతుగా గాలి వెళితే కదా ఎక్కువయ్యేది.

ఏదో అసలు అది ఖర్మకాలి గాలి దానంతట అది వెళుతోంది కాని, లేకపోతే మనం ఎప్పుడో ఆపేసి ఉండేవాళ్ళం. లక్కీ ఏమిటంటే అది మన కంట్రోల్‌లో లేదు. లేకపోతే "ఛా! వెధవ గాలి! వెధవ ఊపిరి పీల్చుకోవటం! ప్రతిరోజూ ముక్కులోంచి గాలి వెళుతోంది, పుట్టిన దగ్గర్నుంచి ఈ ఖర్మేనా" అని మనకు విసుగొచ్చి పీల్చుకోవటం ఆపేసేవాళ్ళం. లక్కీ ఏమిటంటే అది మన కంట్రోలులో లేదు. అర్థమైంది కదా! అంచేత అలాంటి పిచ్చి పిచ్చి ఆలోచనలు, వాటన్నిటికీ గూడా అద్భుతమైనటువంటి మందు ఏమిటి?

ప్రాణాయామము

# న్యాసము

**ఇంద్రియాలను సవ్యంగా ఉపయోగించుకోవటం**

ఐదవది, ప్రాణాయామం తరవాత న్యాసము.

ఇప్పటి వరకు మనం ఏం చేశాం?

ఒకే విషయం గురించి మాట్లాడటం,
మనోవాక్కాయ కర్మలు నేర్చుకున్నాం.
ఒక ఆలోచన డిసెంటు చేసుకున్నాం.
ప్రాణాయామంతో ఎక్కువ స్ట్రెంత్ డెవలప్ చేసుకున్నాం.

న్యాసంలో ఏం చేస్తాం?

మన 5 ఇంద్రియాలను - ముక్కు, కన్ను, చెవి, నోరు, చేతులు, కాళ్ళు - వీటిని ముట్టుకుంటాం. అంటే ఏమిటి? ఈ అయిదూ గూడా కరెక్టుగా, ఆ పనికి మాత్రమే యూజ్ చేసుకోవాలి. ఎంచేత?

కొన్ని చేతులతో చేసేడటువంటి పనులుంటాయి; వ్రాయటం లాంటివి.
కొన్ని కాళ్ళతో చేసే పనులుంటాయి, ఏదో దేనికో వెళ్ళటం లాంటివి.

అంచేత న్యాసము చేస్తున్నప్పుడు మీరు ఆ రోజు చేయాల్సిన పనులన్నిటినీ గూడ ఇంక స్ట్రీమ్ లైన్ చేసుకోవాలి.

కళ్ళు దేనికి ఉపయోగిస్తాం?

ఎడ్గర్‌కేసీ బుక్స్ ఏవో ప్రింటవుట్ తీశాం. అంచేత ఇవాళ న్యాసం ఏమిటి, మన కళ్ళు దేని మీద ఉండాలి? ప్రింటవుట్స్ మీద ఉండాలి. ఉదాహరణ అర్థమయింది కదా!

చెవులు దేని మీద ఉండాలి?

ఏ విషయం మీద మనం మాట్లాడుకుంటున్నామో దాని మీద ఉండాలి. మీరు చెవులు కాస్త జాగ్రత్తగా ఓపెన్ చేసుకుంటే మీరు రోడ్డు మీద నడుస్తున్నప్పుడు, దానికి సంబంధించినటువంటి విషయాలు



మీకు తెలుస్తాయి. అలవాటవుతే మీకు తెలుస్తుందది. Nature says అని చెప్తూంటాం దాన్నే. ప్రకృతి చెప్తూవుంటుందని. నేచర్ సేస్. న్యాసము కరెక్టుగా ఉంటే ప్రకృతి అనుక్షణమూ మీకు అందిస్తూ వుంటుంది,

న్యాసము అంటే,

కళ్ళు ఉపయోగించుకోండి కరెక్టుగా!
చెవులు ఉపయోగించుకోండి కరెక్టుగా!
చేతులు ఉపయోగించుకోండి కరెక్టుగా!

చాలామంది చేతలు కరెక్టుగా ఉండవు. స్లిప్స్‌వర్డ్‌గా వ్రాస్తారు. అక్కడొకటి, ఇక్కడొకటి, ఇక్కడొకటి. వ్యవస్థ రైటింగులో కూడా ఉండాలి. నోట్ మేకింగులో కూడా ఉండాలి. లేదు, తరవాత దాన్ని వ్యవస్థీకృతం చేసుకోండి. చేతులు, నడక, అన్నీ.

ఈ అయిదు ఎవరైతే చేయగలరో, వాళ్ళు ఏం అవుతారో అవరో?
అంత అద్భుతమైనటువంటి విజ్ఞానాన్ని పెట్టుకొని దాన్ని మానేసిన వాళ్ళని ఏం అనాలి?

త్యాగమూర్తులు అనాలి.

**ఎంచేతంటే ఈ అవకాశాన్ని నువు త్యాగం చేసుకొంటున్నావు కదా. ఇది అర్థమైంది కదా. అంచేత మనం త్యాగమూర్తులు కావద్దు. అంతా మనమే నేర్చేసుకుందాం.**

LET US GROW RICH IN ALL ASPECTS OF LIFE.

**(జీవితం యొక్క అన్ని రంగాలలోనూ ఐశ్వర్యాన్ని పొందుదాం!)**

ఇంక మీరు డిస్కస్ చేసుకోండి. డిస్కషన్ ఏం చేసుకోవాలి? నేను ఏం చెప్పానో కాదు. మీ లైఫ్‌లో మీరు ఏ ఏ స్టేట్‌లో ఉన్నారో, వీటిని ఎలా ఉపయోగించుకోవాలో డిస్కస్ చేసుకోండి.

యాజే స్టూడెంటుగా నువ్వు వీటిని ఎలా ఉపయోగించుకొంటావు? అది డిస్కస్ చేసుకోండి. అంతే తప్ప టైమ్ వేస్ట్ చేసుకోకండి. జనరలైజ్డ్ థియరీ ఇది. ఎంచేత? ఒక పర్టిక్యులర్ అని చెప్పలేదుగా నేను. ప్రిన్సుపుల్స్ మాత్రం అన్నీ కరెక్టే, ఇవి డిస్కస చేసుకోండి.

ఇప్పుడు ఈ దృష్టికోణంతో ఆ పూజావిధానాన్ని చూడండి. కాని దేవాలయాల్లో 16 స్టెప్స్ చేయిస్తున్నారు. అయిదే కాదు. అంటే ఇంకా ఇన్ డెప్త్ స్టడీ అన్నమాట. అక్కడ జరుగుతోన్నది షోడశోపచార పూజ. నేను ఇక్కడ పంచోపచార పూజేగా చెప్పాను. సరే ఇంక డిస్కస్ చేసుకోండి.

You form your own groups.

స్వస్తి.

# కుండలినీ మహా విజ్ఞానము

**హిందీ మూలం :** మహాక్రాంతిదర్శి, వేదమూర్తి తపోనిష్ఠ , యుగద్రష్ట, గాయత్రీ మంత్రద్రష్ట

**పండిత శ్రీరామశర్మ ఆచార్య**

**తెలుగు అనువాదం : శ్రీ డి.వి.ఎన్.బి. విశ్వనాథ్**

**పేజీలు : 200** **వెల : 24.00 (పోస్టేజి ఖర్చులతో కలిపి)**

## విషయావళి:

1. కుండలినీ సాధన ఎందుకు, ఏ ప్రయోజనం కొరకు?
2. గాయత్రి, సావిత్రి, కుండలినీ మహాశక్తి
3. కుండలినీ సాధనతో ప్రాణాగ్ని ప్రజ్వలనం
4. ఆత్మవిజ్ఞాన సాధన యొక్క రహస్య తత్వజ్ఞానం
5. యోగము యొక్క రహస్యము - సిద్ధికి పరికరములు
6. కుండలిని పంచముఖాలు - పంచశక్తి ప్రవాహాలు
7. ప్రాణశక్తి యొక్క కళేబరము ఈ కాయపంజరము
8. షట్చక్రాల బోనులో ఖైదీ-చేతనా మహాసాగరం
9. ఏడు రత్నకోశముల రాశి ఈ దైవ శరీరం
10. కుండలినీ వశీకరణ-బ్రహ్మచేతన క్రియాకలాపం
11. కుల కుండలినీదేవి-కందమూల నివాసినీ
12. కుండలిని ఒక ప్రచండ ప్రాణశక్తి
13. తీసుకోవటం తేలికే, ఇవ్వటం కష్టం
14. దివ్యశక్తులతో నిండిన కుండలిని - చక్ర సముదాయం
15. సర్పిణీ జాగరణ - శక్తి యొక్క ఊర్ధ్వగమనం
16. నవసృజనం కోసం సాధనా పరాక్రమం
17. భారతవర్ష కుండలినీ పరివర్తన ప్రక్రియ
18. కుండలినీ సాధన యొక్క మర్మం - అవసరమైన మార్గదర్శనం



# నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు

మహాక్రాంతిదర్శి, వేదమూర్తి తపోనిష్ఠ , యుగద్రష్ట, గాయత్రీ మంత్రద్రష్ట

**పండిత శ్రీరామశర్మ ఆచార్య** రచనల నుండి

సంకలన కర్త

**డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ**

**పేజీలు : 142** **వెల : 18.00 (పోస్టేజి ఖర్చులతో కలిపి)**

## ఏకాదశ పుష్పాలు:

**ప్రథమ పుష్పము :** ఆలోచనా విధానములోని మార్పు పరిస్థితులను మారుస్తుంది

**ద్వితీయ పుష్పము :** ఆలోచనా విధానంలో క్రాంతి (కామధేనువు - కల్పవృక్షము - పరసువేది)

**తృతీయ పుష్పము :** నేటి యుగపు వాంఛ - ప్రతిభా పరిష్కారము మరియు సమయదానము

**చతుర్థ పుష్పము :** యుగశక్తిగా గాయత్రి అవతరణ - ప్రజ్ఞావతరణ

**పంచమ పుష్పము :** ఉపాసన - సాధన - ఆరాధన

**షష్ఠమ పుష్పము :** గాయత్రి - సావిత్రి - కుండలిని

**సప్తమ పుష్పము :** గాయత్రీ మంత్ర మహాత్మ్యము

**అష్టమ పుష్పము :** గాయత్రీ శక్తిధారలతో సంబంధము పెట్టుకొనుటకు అనుష్ఠాన - పురశ్చరణ సాధనలు

**నవమ పుష్పము :** యజ్ఞవిధానము యొక్క వైజ్ఞానికత

**దశమ పుష్పము :** గాయత్రి విద్య మరియు మేధా యజ్ఞములు

**ఏకాదశ పుష్పము :** తీర్థ పరంపర పునరుద్ధరణ - శక్తి పీఠ స్థాపన

ఈ రెండు పుస్తకాలకు

**పి. సీతారాముడు,**
**విశ్వకర్మ పబ్లికేషన్స్, శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,**
**నటరాజ్ థియేటర్ వద్ద, భీమవరం - 534 002,**
**ప.గో. జిల్లా.**

R.N.I. No. APTEL 06225 / 1 / 1 / 99 - TC

## భారతదేశం పేదరికంలో ఉండటానికి కారణం మనమే

మనదేశం పేదరికంలో ఉండటానికి కారణం మనమే కారణం కాని దేశంకాదు. దరిద్రం అనేది మనస్సులో ఉంటుంది కాని, బయట ఉండదు. మన దేశంవాళ్లకి అవకాశాలు తక్కువ అని కొందరంటారు. అది సత్యంకాదు.

మనం అవకాశాలను వినియోగించుకునే సద్బుద్ధిలేని తెల్వం అనేది సత్యం. అక్కడ మార్పు రావాలి.

తెల్లజాతివారు ఒళ్ళువంచి ఇంటిపని, బయటపని చేసుకుంటారు. ఇంకొకడు చేయిస్తేగాని పనిచేయడు భారతీయుడు. ఉద్యోగానికో, జీతానికో, వ్యాపారంలో లాభానికో తల అమ్ముకుంటే కాని పనిచేయటానికి వళ్ళు వంగదు.

దీనినే బానిసబుద్ధి అంటారు.

తన పెత్తనానికి తనను వదిలిపెడితే అన్నిటినీ సమర్థించుకొని ప్రభువులాగ నిలబడతాడు తెల్లవాడు. భారతీయుడిని తన పెత్తనానికి తనను వదిలిపెడితే పడుకుంటాడు.

ఇంకొకడు తంతాడని భయంవుంటేగాని పనిచేయడు.

దివ్యభవనంలాంటి బంగళా కట్టించి ఇచ్చినా బూజు దులుపుకునేందుకు, నేల చిమ్ముకునేందుకు బుద్ధిపుట్టదు భారతీయుడికి. రోడ్డుమీద విస్తరాకులు విసిరి పారెయ్యటానికి, పిల్లల్ని మలమూత్రాదులకి బాటలో కూర్చోబెట్టడానికి జంకని జంతుబుద్ధి మనది. (చీకటి చాటున పెద్దవాళ్ళం కూడా అదేపని చేస్తాం.) పేదరికానికి అర్థం యిదే అయితే నిస్సందేహంగా మనం పేదవాళ్ళమే.

అనగా సుఖజీవనం మీద నమ్మకం లేని చిత్రమైన జాతి మనది.

ఇంతకీ భారతీయ పౌరుడికి సంస్కారమైన సుఖజీవనానికి కావలసిన దీక్ష లేదు. సరియైన అభిరుచి లేదు. ఉన్న పరిస్థితితో గర్వపడే లక్షణం ఉన్నంతసేపూ మనజాతికి ఇతరదేశాల ఔన్నత్యం ఎన్నడూరాదు. దేశం బాగుండాలని, ఊరు బాగుండాలని, వీధి బాగుండాలని, ఇల్లు బాగుండాలని మోజుండాలి. దానికి తగ్గ స్వయంబోధమైన క్రమశిక్షణము అలవాటు చేసుకోవాలి. ఈ రెండూ తప్ప మన దారిద్ర్యానికి మూడో కారణం లేదు. ఈ రెండింటిని కప్పిపుచ్చుకోడానికి అనేక రాజకీయ, ఆర్థిక, సాంఘిక, మత, ఆధ్యాత్మిక ప్రేలాపాలను ప్రేలుతూ ఉండటం మనకి పరిపాటి అయిపోయింది.

- కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య

From:
Swarnayugamu, Near: Nataraj Theatre, Bhimavaram - 534 002, W.G. Dt. Ph. 35911 (R).


స్వర్ణయుగము

వైజ్ఞానిక
ఆధ్యాత్మిక
మాసపత్రిక

భూమిపై స్వర్గావతరణ!
వేద సంస్కృతి పునర్జాగరణ!!
శాంతి, సుఖము, సంపద అందరికీ!!! రూ. 10/-

సంపుటి - 1 అక్టోబరు 2000 సంచిక - 4

# మానవ జీవితముపై విశాల విశ్వపు ప్రభావము



ఈ సంచికలో తెలియజేస్తున్న విషయాలు 28.8.94న డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు 50, వేణుగోపాల్‌నగర్, గుంటూరులో జ్యోతిర్విద్యపై ఇచ్చిన నోట్సులోనివి. ఎంతో ఆదరంతో ఈ నోట్సుని అందజేసిన శ్రీ ఎమ్.ఎస్.కె. నారాయణరావుగారికి (కన్వీనర్, విశ్వార్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్, గుంటూరు) ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఎడిటర్.

విషయ సూచిక


1. మానవజీవితంపై విశాల విశ్వపు ప్రభావము 3
2. గ్రహముల ఆధారభూత తత్వములు 10
3. గ్రహములు - **PLANETS** 14



స్వర్ణయుగము చందా

| | | |
|---|---|---|
| విడి ప్రతి | : | రూ. 10.00 |
| 3 నెలలకు | : | రూ. 30.00 |
| 6 నెలలకు | : | రూ. 60.00 |
| సంవత్సర చందా | : | రూ. 120.00 |

చందా పంపించవలసిన చిరునామా

పి. సీతారాముడు,
ఇంద్రా కంప్యూటర్స్,
శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 002, ప.గో. జిల్లా.
ఫోన్: 35911 (రెసిడెన్స్)

Printed, Published and Owned by P. Sita Ramudu and Printed at Bhavana Offset Printers, Vijayawada and Published at 50, Venugopal Nagar, Guntur - 4, A.P. Editor: P. SITA RAMUDU

Administrative Office:
SWARNAYUGAMU,
Indra Computers, Sriram Chits Complex,
Near: Nataraj Theatre, Bhimavaram - 534 002,
W.G. Dt. Ph. 35911 (R).







డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.


# మానవ జీవితముపై విశాల విశ్వపు ప్రభావము

భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఏకాదశోధ్యాయములో విశ్వరూప దర్శనము కలుగజేస్తూ, తనను తాను "కాలోస్మి" అని పరిచయం చేసుకుంటాడు. ప్రళయస్థితిలో అంతా స్థిరముగా ఉంటుంది. ఏ ప్రకంపనలు, ఏ విధమైనటువంటి శక్తిధారల ప్రవాహములు ఉండవు. ఈ స్థితినే వేదాద్రి మహర్షిగారు "The Static State" అన్నారు. ఈ గాఢ, ప్రకృతి మొత్తము లీనము అయిపోయే నిద్రాస్థితి-ప్రళయస్థితి ఎక్కడో ఒక మూల "ఏకోహం బహుస్యామా" అనే భావ తరంగాలు ఒక అతి చిన్న పిల్ల తెర వలె వీస్తుంది. ఈ చిన్న గతి నుండి - జగతి పుట్టుకొస్తుంది (గతి నుండి పుట్టినది). అందువల్లనే కాబోలు ఆది శంకరాచార్యుల వారు "శివ శక్త్యా యుక్తో యతి భవతి" అన్నారు (Dynamic state). భూమి యొక్క ప్రతి క్రియాకలాపము ఒక నిర్ధారిత ప్రణాళిక ద్వారా మార్గదర్శనము చేయ బడుతోంది. కాని దీనిని సాధకులు మాత్రమే గుర్తిస్తారు. పదార్థము వెనకాతల శక్తిధారలు కలయటం, విడిపోవటం స్పష్టంగా గుర్తిస్తాడు. ఈ విశాల జగన్నాటక రంగంలో తెర వెనక, "పదార్థమును" నడిపించే సుదూర విశ్వ భాగముల నుండి ఉత్పన్నమై, భూమి మీదకి "నవథా" శక్తిధారలుగా ఉప్పొంగి ప్రవహించే తరంగాల క్రమానుగత మార్పును గమనిస్తూ, వాటిలో తిరిగి ఉత్పన్నమయ్యే చిన్న చిన్న శక్తిధారలను, వాటి ఉత్పత్తి - పతనాన్ని గుర్తించ గలుగుతాడు. సమయమనే తాళము చెవిని ఉపయోగించి జీవిత సమస్యలను నివారించుకోగలుగుతాడు. ఆకాశము నుంచి మన మీద ప్రసరించే ఈ శక్తిధారల ప్రభావమును అర్థము చేసుకొని సాధకుడు "త్రికరణశుద్ధి"తో Right action in right time చాలా సులభంగా చేయగలుగుతాడు. ఈ స్థితినే శ్రీకృష్ణుడు "యోగః కర్మసుకౌశలం" అన్నాడు.

## వేదాలకు కన్ను జ్యోతిర్విద్య

పరమ గురువుల నుండి వేదవిజ్ఞానము గ్రంథరూపమున అక్షరత్వము దాల్చినది. దాని వివరణమునకై బ్రాహ్మణకములు, ఆరణ్యకములు, ఉపనిషత్తులు, వేదాంగములు పుట్టినవి. వేదాంగములు ఆరును వేదమునకు అవయవములు వంటివి. అందు జ్యోతిర్విద్య కన్ను వంటిదని చెప్పబడినది. నేత్రమునకును, సూర్యునకును గల సంబంధముతోనే జ్యోతిర్విద్య ప్రారంభింపబడినది.

## పురుషసూక్తములోని సంవత్సరమూర్తి వర్ణన

పురుషసూక్తమున వసంతము, గ్రీష్మము, శరద్ఋతువుల వర్ణన ఉన్నది. సంవత్సరములో ఉత్పత్తి అయ్యే వృక్షజీవులు, గ్రామ్యములు - అరణ్యకములగు జంతువులు - బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర ధర్మములతో ఉద్భవించే మనుష్యులు విశ్వరూపుడయిన సంవత్సరమూర్తి దేహభాగములుగా చెప్పబడినది. అహోరాత్రములు - తెల్లని, నల్లని పార్శ్వములగా భూగోళమెట్లు పరిభ్రమించుచున్నదో చెప్పబడినది. వసంత ఋతువు ఈ సృష్టి యజ్ఞమునకు నెయ్యిగా, గ్రీష్మము సమిథగా సూర్యాగ్ని హోత్రము మండుచుండగా శరద్ ఋతువులో హవిస్సుగా జీవులకు ధాన్యము ఎట్లు పండునో చెప్పబడినది.

## సుపర్ణసూక్తములోని సంవత్సర చక్రపు వర్ణన

సుపర్ణసూక్తమున 360 డిగ్రీల సంవత్సర చక్రము, 720 డిగ్రీల (360 సూర్యోదయములు, 360 సూర్యాస్తమయములు) సంవత్సర చక్రము వివరింపబడినది. 12 అరలుగల మాసముల (30 డిగ్రీలు) చక్రము, 6 అరల (60 డిగ్రీల) ఋతు చక్రము వర్ణింపబడినది. ఇంతేగాక పంచారము, పంచపాదము అనబడు మరియొక (72 డిగ్రీల) సంవత్సర చక్రము ఋతు చక్రముగా వర్ణింపబడినది. దీనినుండి పంచ భూతముల ఆధారముగా పంచేంద్రియములతో పితృదేవతలు, జీవుల దేహవ్యూహములను సృష్టించు చున్నారు.

పన్నెండు పూర్ణిమలు, పన్నెండు అమావాస్యలు గల సూర్యాత్మకమైన సంవత్సర స్వరూపము గాయత్రీ అనే
24 అక్షరముల పాటగా వర్ణింపబడినది.

**మానవుని ప్రజ్ఞకు - ప్రకృతి యందలి దేవతలనబడు ప్రజ్ఞలకు నడుమ "చంద్రుడు ద్వారము".**
**అమావాస్య ఆ ద్వారమును తెరచునట్టి ఘడియ", అని యజుర్వేద వివరణమయిన శతపథ**
**బ్రాహ్మణమున వర్ణింపబడినది.**

(అందువల్లనే ప్రతీ అమావాస్యకు సాధకుడు ఉపవాసముండి
తన విశిష్ట ద్వాదశరాశి గ్రహస్థితులను అనుసరించి పూర్తిగా వ్యక్తిగతమైన సాధనను చేస్తూ,
సమిష్టిగా భూమండలమును శాసిస్తోన్న
శక్తిధారలను గుర్తించే ప్రయత్నము చేయాలి.)



## జ్యోతిర్విజ్ఞానములోని కొన్ని ముఖ్య అంశములు:

1. మన సౌరకుటుంబములోని తారకాగణముల ప్రోగు జంబూద్వీపమనబడును. దీనికి పైన వరుసగా లక్ష ద్వీపము, కుశద్వీపము, క్రౌంచద్వీపము, శాకద్వీపము, శాల్మల ద్వీపము, పుష్కర ద్వీపము అని 6 సౌరకుటుంబములు ఉన్నవి. ఈ ఏడింటిని సప్తద్వీపములనిరి.
2. అందు జంబూద్వీపము 9 ఖండములుగా విభజింపబడినది. అవి భరత ఖండము, ఇంద్ర ఖండము, చేరు ఖండము, గభస్తి ఖండము, నాగ ఖండము, తామ్ర ఖండము, వారుని ఖండము, సౌమ్య ఖండము, గంధర్వ ఖండము. భూమి కేంద్రముగా 9 గ్రహముల లోకములును, కక్ష్యలను ఇందు వివరింపబడినది.
3. అహోరాత్రములు, శుక్ల కృష్ణ పక్షములు గల రెండు సగముల భూప్రయాణము అర్థనారీశ్వరుని దేహములుగా కొన్ని కథలలోను, అశ్వనీ దేవతల దేహముగా కొన్ని కథలలోను వర్ణింపబడినది.
4. జీవుల గర్భధారణము కలిగించు సందర్భమున సంవత్సర పురుషుడు దక్ష ప్రజాపతిగా చెప్పబడెను. గ్రహములు, చంద్రుడు గమనము చేయుచున్నట్లు కనిపించు గగన మార్గము నక్షత్రములను పేర 27 సమ భాగములుగా చేయబడినవి. ఈ భాగములు దక్షుని 27 పుత్రికలు.
5. ప్రతి మాసములో చంద్రుని కొలతలను బట్టి 30 తిథులు ఉండును. అందు అమావాస్య, పూర్ణిమ అనునవి ప్రకృతి దేవి జీవరాశులను గర్భమున ధరించుటకు ఋతుకాలము, పర్వకాలము (Menstruation and ovulation period). దీనిని బట్టే స్త్రీ దేహములందు ఋతుకాలము, గర్భధారణ కాలము ఏర్పడుచున్నవి. కనుకనే ఆరోగ్యవంతురాలగు మానవస్త్రీకి మిగిలిన 28 తిథులు / దినములు ఋతుకాలము.
6. 28 తిథులలో 14 శుక్ల పక్ష చంద్రునకు (సృష్టి కారణములు), 14 కృష్ణ పక్ష చంద్రునకు (జీవుల ప్రళయమైన మృత్యువునకు కారణములు) సంబంధించినవి.

విస్తారమైన మహాకాలము కూడ యిలాగే ఏర్పడుతుంది. అది మన్వంతరము అనబడుతుంది.
14 మన్వంతరములు ఒక సృష్టికి పగలు. అటుపైన 14 మన్వంతరములు ఆ సృష్టికి రాత్రి.
పగటి మన్వంతరములు ఒక్కొక్క మనువుచే పరిపాలింపబడును.
ఒక్కొక్క మన్వంతరమున 71 మహాయుగములుండును.
ఒక్కొక్క మహాయుగమున 4 యుగములుండును.
అందు కలియుగము 4,32,000 సంవత్సరములు.
కలియుగమునకు రెట్టింపు ద్వాపరము,
3 రెట్లు త్రేతాయుగము,
4 రెట్లు కృతయుగము.
జ్యోతిర్విజ్ఞానము ఈ యుగధర్మములను తెలుపును.

Secrete Doctrine పై లెక్కలను ఈ క్రింది విధముగా తెలుపుచున్నది.

| | |
|---|---|
| కృతయుగము ... ... ... ... ... ... ... | 17,28,000 |
| త్రేతాయుగము ... ... ... ... ... ... ... | 12,96,000 |
| ద్వాపరయుగము ... ... ... ... ... ... ... | 8,64,000 |
| కలియుగము ... ... ... ... ... ... ... | 4,32,000 |
| మహాయుగము ... ... ... ... ... ... ... | 43,20,000 |
| | x 71 |
| 71 మహాయుగములు ఒక మనువు పరిపాలనా కాలము ..... | 30,67,20,000 |
| | x 14 |
| 14 మనువుల పరిపాలనా కాలము లేక 994 మహాయుగములు కాలము ..... | 429,40,80,000 |
| ప్రతి మనువు పరిపాలనా కాలానికి మధ్య ఉండే 6 మహా యుగసంధుల కాలము ..... | 2,59,20,000 |
| 14 మనువులు యొక్క మొత్తము పరిపాలనా కాలము ఒక కల్పము. ఇదే బ్రహ్మ యొక్క ఒక పగలు ..... | 432,00,00,000 |
| బ్రహ్మ యొక్క ఒక రాత్రి ..... | 423,00,00,000 |
| బ్రహ్మ యొక్క ఒక రోజు ..... ..... | 864,00,00,000 |
| | x 360 |
| బ్రహ్మ యొక్క ఒక సంవత్సరము ..... | 3,11,040,00,00,000 |
| | x 100 |
| బ్రహ్మ యొక్క ఒక 100 సంవత్సరములు కాలము లేక మహాకల్పము ..... ..... | 31,10,40,00,00,00,000. |

## 14 మనువుల పేర్లు:

| | |
|---|---|
| స్వాయంభువ మనువు, | సూర్య సావర్ణిక మనువు, |
| స్వారోచిష మనువు, | దక్ష సావర్ణిక మనువు, |
| ఉత్తమ మనువు, | బ్రహ్మ సావర్ణిక మనువు, |
| తామస మనువు, | చంద్ర సావర్ణిక మనువు, |
| రైవత మనువు, | ధర్మ సావర్ణిక మనువు, |
| చాక్షుష మనువు, | రేచ్య మనువు, |
| వైవస్వత మనువు, | భేచ్య మనువు. |




సంవత్సర కాలములోని 12 పూర్ణిమలు, 12 అమావాస్యలు మనిషి జీవితములోని 24 గంటల (అక్షరముల) గాయత్రీ గానముగా తెలుపబడినది.

7. ఛాందోగ్యోపనిషత్తులో వేదాంగ జ్యోతిష్యము యొక్క 3 విభాగములు చెప్పబడినవి.
   - (a) రాశి విద్య: స్వర్గములో ఉన్న ప్రజ్ఞల వివరణ (12 Hierarchies)
   - (b) జ్యోతిర్విద్య: ప్రకాశ జ్ఞానము (Planetary Light)
   - (c) నక్షత్ర విద్య: (Wisdom of the Arcs of the ecliptic)

8. పంచకోశ నిర్మితమే ఈ ప్రపంచము. అవి (i) అన్నమయ (ii) ప్రాణమయ iii) మనోమయ (iv) విజ్ఞానమయ (v) ఆనందమయ కోశములు. సాధారణముగా ఈ కోశముల మధ్యనున్న మూడవది అయిన మనోమయ కోశమును రెండు భాగములుగా విభజిస్తారు. అవి (a) సగుణ మనస్సు. (b) నిర్గుణ మనుస్సు.


మనిషి లేక సాధకుడి వికాసక్రమము భూమి వికాసక్రమము మీద ఆధారపడి ఉంటుంది. పృథ్వి మిగతా గ్రహాలను Globes అనే పదాలతో గుర్తిస్తారు. మన పృథ్వి 7 globes series లో ఒకటి. ఇటువంటి ఏడు Globes ల series ని శృంఖల అంటారు. 7 Globes ల శృంఖలలో పృథ్వి సఘనమైనది. పృథ్వి శృంఖలలో ఉన్న 7 globes క్రింది విధముగా ఉంటాయి. 2 సగుణ మానసిక తలములో, 2 ప్రాణమయ తలములో, 3 అన్నమయ తలములో ఉంటాయి.




చిత్రములో A, B Globes సగుణ, ప్రాణమయ తలములో ఉన్న గోళములు. C అన్నమయ లేక భౌతిక జగత్తులోని గోళము. D భౌతిక గోళము (భూమి). ఇంత వరకు ABCD గోళములు భౌతిక జగత్తులోనికి తీసుకువెళ్ళే గోళములు. అదే విధముగా భౌతిక కక్ష్యలోని E గోళము (బుధుడు), F గోళము (ప్రాణమయ), G గోళము సగుణ మానసిక తలములోని గోళము. హిందూ పురాణాలలో ఈ 7 గోళాలను ద్వీపాలు అని పేర్కొన్నారు. వీటి పేర్లు Page 5 లో ఉన్నవి.

ఒక శృంఖలలో 7 గోళాలు ఉన్నప్పటికీ ఒక కాలంలో ఒక గోళమే సక్రియంగా ఉంటుంది. మిగతా ఆరు సుప్తావస్థలో ఉంటాయి. ఇలాగ ఒక్కొక్క గోళము సక్రియమగుట - సుప్తావస్థకు వెళ్ళుట ఒక పరిక్రమ (Round) అని పిలుస్తాము. ఇటువంటి 7 పరిక్రమలు ఒక శృంఖలాకాలాన్ని తెలుపుతాయి. ఇటువంటి 7 శృంఖలాకాలాలు "ఒక పరిణామక్రమ వికాస కాలాన్ని" తెలుపుతుంది (Scheme of Evolution).

దిగువ యిచ్చిన బొమ్మలో పృథ్వి వికాస క్రమ కాలము చూపబడినది Earth Scheme.




పైన చూపిన విధముగా మొత్తము Earth Scheme లో

**4 ఆనందమయ గోళములు,**

**8 విజ్ఞానమయ గోళములు,**

**12 నిర్గుణ మనోమయ గోళములు,**

**12 సగుణ మనోమయ గోళములు,**

**8 ప్రాణమయ గోళములు,**

**5 అన్నమయ గోళములు ఉంటాయి.**

అన్నమయ తలము లేక భౌతిక తలములో 5 గోళములు ఉంటాయి కనుకనే దీనిని ప్రపంచము అన్నారు. Earth Scheme లో మనము (Descent) అన్నిటికంటే క్రిందనున్న 4వ Chain లోని భూగ్రహము మీద ఉన్నాము గనక మనిషిలో 5 యింద్రియములు పనిచేస్తున్నాయి. ఇదే గాయత్రి యొక్క పంచ ముఖములు, అనేక పంచకాల ఉనికి రహస్యము.

పైన చూపిన బొమ్మలో ఒక విశిష్టత గోచరిస్తుంది. అదే మనోమయతలములో ఉన్న 24 గోళములు. ఇందులో 12 సాత్విక గాయత్రీ శక్తులు, 12 తాంత్రిక గాయత్రి శక్తులుగా అభివర్ధించబడ్డాయి. అందువల్ల గాయత్రీ మంత్రము సగుణోపాసన నుంచి నిర్గుణోపాసన ద్వారా ఆనందమయ బ్రాహ్మీ స్థితికి తీసుకుని వెళ్తుంది. ఇది Earth Scheme లకు (బహు వచనము గమనించండి) సంబంధించిన గాయత్రీ మంత్రము. ఇంకొక గాయత్రీ మంత్రము ఒకే Earth Scheme రూపొందింప బడుతుంది. 49 గోళాలలో సమానంగా 24వ గోళము పూర్తయ్యే సరికి Decending Evolution నుంచి Ascending Evolution లోకి మారుతుంది. ఒక్కొక్క గోళములో జీవపరిణామము ఒక అక్షరము ద్వారా సూచించబడుతుంది. ఈ విధంగా 24 అక్షరాలలో ఈనాటి వరకు ఖనిజ, జంతు, వృక్ష, మానవ పరిణామ క్రమములు సంపాందించిన జ్ఞాన, విజ్ఞాన సారము నిబిడీకృతమై ఉంటుంది. ఆ 24 అక్షరములే గాయత్రీ మంత్రము.



ఒక సౌర కుండలములో 10 Schemes of Evolutions ఉంటాయి. వాటి వివరములు క్రిందన ఇవ్వబడినవి.

| వరుస సంఖ్య | స్కీమ్ (Scheme) | శృంఖల (Chain) | పరిక్రమ (Round) | భౌతిక గ్రహ ముల సంఖ్య | Note |
|---|---|---|---|---|---|
| I | వల్కన్ | 3 | 6 | 1 | Earth స్కీమ్ కంటే తక్కువ స్థాయి కలది. |
| II | శుక్రుడు | 5 | 7 | 1 | అన్నిటి కంటే ఎక్కువ ప్రగతి చెందిన స్కీమ్. |
| III | పృథ్వి | 4 | 4 | 3 | కుజుడు, పృథ్వి, బుధుడు. |
| IV | బృహస్పతి | 3 | 2 | 1 | బృహస్పతి మీద ఇంకా జీవ సంచారము లేదు. కాని దాని ఉపగ్రహాల మీద ఉన్నాయి. చాలా ఉచ్ఛస్థాయికి వెళ్తుంది. |
| V | శని | 3 | ? | 1 | నెమ్మదిగా పరిణతి చెంది ఉచ్ఛస్థాయికి వెళ్తుంది. |
| VI | వరుణుడు | 3 | ? | 1 | |
| VII | ఇంద్రుడు | 4 | ? | 3 | |
| VIII | పేరు లేదు | | | 0 | |
| IX | పేరు లేదు | | | 0 | |
| X | పేరు లేదు | | | 0 | |

ఇంత వరకు మనము చదువుకున్నది ఆకాశములో, అనంత సుదూర ప్రాంతముల నుంచి వచ్చే శక్తిధారలు. ఇవన్నీ సప్తఋషి మండలము ద్వారా భూమిపైకి సూర్యుని ద్వారా, నవగ్రహముల ద్వారా చేరతాయి. ఈ బ్రహ్మాండీయ చేతనా తరంగాలను (filtered) గ్రహించశక్తిగలది క్రింది మూడు చక్రములలో ఉన్నది. దీనినే శాంభవీ శక్తిగా పేర్కొంటారు. రుద్ర గ్రంథి భేదనము వల్ల సాధకుడు ఆ స్థాయికి చేరుకుంటాడు. గాయత్రి శక్తిధారలలో దీని బీజమంత్రము "క్లీం". దుర్గా సప్తశతిలో "క్లీం" ప్రథమ చరిత్ర. దివ్య జ్ఞాన సమాజములో దీనిని Third Out pouring అంటారు (Man Visible and Invisible - P 24. The three outporings). చిత్రములో దీనిని 4 భాగములు గల చక్రములోంచి క్రిందకు వస్తూ వెడల్పవుతున్న నల్లని గీత ద్వారా సూచించారు. ఇందులోకి వైష్ణవీ శక్తి మధ్య ఉన్న చక్రము ద్వారా క్రిందన కలుస్తుంది. క్రమంగా ఈ రెండవ out pouring పరిణామక్రమంలో ఆధ్యాత్మత వైపు మళ్ళీ అన్నమయ, ప్రాణమయ, సగుణ మనోమయ తలాలను దాటి మూడవ శక్తి అయిన బ్రాహ్మీ శక్తిధారలను ఆకర్షించుకుంటుంది. ఇక్కడ విష్ణుగ్రంధి భేదన జరుగుతుంది. అనాహతచక్రము, విశుద్ధ చక్రము, అజ్ఞాచక్రము జాగృతమవుతాయి.

ద్వాదశరాశి చక్రము ప్రభావాన్ని ఇక్కడ సాధకుడు అనుభవిస్తాడు. గ్రహముల ప్రభావము నుంచి ముక్తుడవుతాడు. బ్రాహ్మీశక్తి ప్రభావము వల్ల మెల్లి మెల్లిగా మొదటి out pouring ప్రభావం వల్ల బ్రహ్మ గ్రంధి భేదన జరుగుతుంది. బ్రహ్మాండీయ చేతనత్వములో ఇతర సౌరమండలములు, ఇంకా సుదూర ప్రాంతముల నుండి వచ్చే, ప్రస్తుతము అనుభవముకు రాని దివ్య శక్తి తరంగాలను Penial gland, Pituitary gland, Centre in the medulla oblongata ద్వారా పట్టుకుంటాడు.

# గ్రహముల ఆధారభూత తత్త్వములు

ప్రతి సౌరకుటుంబము ఒక వ్యక్తిగత Unit (వేరుగా ఉండే). సూర్యుడు కేంద్రముగా ఉన్న 10 సౌర కుటుంబాలలో 70 గ్రహముల ఉనికి ఆధ్యాత్మిక పథములో ఉన్న వ్యక్తికి ఒక సవాలులాంటిది. నిజముగా సూర్యుడు చుట్టూ గ్రహములు తిరుగుతున్నవి. గ్రహముల చుట్టూ సూర్యుడు కాదు అని గుర్తుంచుకొనవలయును.

**సూర్యుని చుట్టూ గ్రహములు తిరిగే కార్య కారణ సంబంధాన్ని అనేక దీక్షలలో తెలుపుతారు. ఇదే దీక్ష యొక్క మొదటి పెద్ద రహస్యము.**

అప్పుడు మానవుడు Zodiac (రాశి చక్రము) యొక్క కేంద్ర సూర్యునితో సంబంధము పెట్టుకుని 12 ఇతర రాశులతో పరిభ్రమిస్తున్న కేంద్రీయ సూర్యుని గురించి తెలుసుకుంటాడు. ఆ తరువాత స్థాయిలో మన ఆకాశగోళము, అనేక పాలపుంతలలో ఉన్న సూర్యుని చుట్టూ తిరుగుతూ, ఇవన్నీ కూడ విశ్వమండలము యొక్క జ్యామితీయ కేంద్రము (Geometrical Centre) ను తెలుసుకుంటాడు.

ఆకాశగోళము (Space Globe), విరాట్ పురుషుడు అభివృద్ధి చెందుతున్న గుడ్డులాంటిది (హిరణ్యగర్భుడు). తల్లి గర్భములో పెరుగుతున్న పిండములాంటివాడు. ఏదో ఒక రోజు అతను చేసిన "DELIVERY" వల్ల అతని శరీరము నుండి అనేకానేక విశ్వములు జన్మిస్తాయి.

**14 మనువుల చరిత్రను సాధకుడు చంద్రుని తిథులుగా తన జీవితములో గుర్తించవచ్చు**

సూర్య చంద్రులను 12 రాశులలో పెట్టవచ్చు కనుక 12 వర్గముల 14 చంద్ర తిథులను అధ్యయనము చేయగలడు. అదే విధముగా 12 వర్గముల మన్వంతరముల తేడాలను COSMIC PLANE లో గుర్తించవచ్చు.



ఇంకా వివరణములకు సాధకుడు తన లగ్నమును 12 రాశులలో ఒక్కొక్క దానిలో ఎలా ఉంటుందో గుర్తించగలుగుతాడు. LAW OF CORRESPONDENCE ప్రకారము (AS ABOVE SO BELOW) పై నియమాన్ని మన్వంతరాలకు వర్తింపజేస్తే 144 విభిన్న మన్వంతరాల వర్గములు "SUPRA COSMIC PLANE" లో SIMULTANEOUS గా ఉండటం గమనించవచ్చు. పురాణాలలో ఇవ్వబడిన భవిష్యవాణులు తెలుసుకొనుటకు ఇది జ్యోతిశ్శాస్త్ర తాళము చెవి. ఈ జ్యోతిశ్శాస్త్ర తాళము చెవి లేకుండా అకాశములో మన కొరకు వ్రాసి ఉంచబడిన గ్రహ, రాశి, నక్షత్ర సమన్వయాల లిపితో ఉన్న జ్యోతిశ్శాస్త్ర మహత్ గ్రంథమును చదువుకొని సాధకునికి, మానవులకు అందచేయబడే దైవీ ప్రణాళికలను గుర్తించలేము.

**మొత్తము సృష్టి యొక్క TIME TABLE ను మహాకల్పము అంటారు.**

కల్పమనగా ఒక పెద్ద RITUAL యొక్క PRACTICAL విశేషములు. కల్పము యొక్క నియమములను నియమించేది "కార్మిక నియమము". ఈ మొత్తము క్షేత్రములో ROUTINE తప్పకుండా ఉండటానికి ఉపయోగపడే శక్తిని సత్యము అంటారు (The Law of Existence). అంతర్గతముగా ఉండి Periodical గా అభివ్యక్తి పరిచే శక్తిని RITA అంటారు. (సత్యము యొక్క లయముగల సంగీత స్వరూపము).

ప్రతి చంద్రమాన నెల, పితరులకు ఒక రోజు. అమావాస్య వారి అర్థరాత్రి. మొదటి పాదము అష్టమి వారి ఉషోదయము. పూర్ణిమ వారి మధ్యాహ్నము. కృష్ణపక్ష అష్టమి సాయంత్రము. అమావాస్య మళ్ళీ రాత్రి అవుతుంది. ఇది మానవులకు పితరులకు గల సంబంధాన్ని తెలుపుతుంది. తల్లిగర్భములో ఉండే చంద్రమాన నెలలు 4 పాదములుగా విభజించారు. ప్రతి పాదము సుమారు 7 రోజులుగా ఉంటుంది. ఈ 7 రోజులలో చంద్రుడు 90 డిగ్రీలు తిరుగుతాడు. Fertilisation జరిగిన ఒక వారము తరువాత తల్లిగర్భములో స్థిరపడిన జీవుడు కాలమానములో మార్పు గమనిస్తాడు. ఇది సౌరమానమును పాటించి గర్భములో 3/4 వంతు సంవత్సరముంటాడు. Delivery అయిన తరువాత మిగిలిన పాదమును భూమిమీద పూర్తిచేస్తాడు. ఇక్కడ మళ్ళా Time Scale మారుతుంది. మిగిలిన పాదములోని ప్రతిరోజు ఒక సూర్య సంవత్సరముగా expand అవుతుంది. ఇదే జీవుని భూమి మీద జీవన కాలము. జన్మ పొందిన మొదటి 90 రోజులలో గ్రహరాశుల ప్రభావము వ్యక్తి యొక్క 90 సంవత్సరములను నిర్ణయిస్తుంది. ఈ 90 సంవత్సరముల కాలములో శనిగ్రహము రాశిచక్రమును 3 సార్లు తిరుగుతుంది. సాధారణంగా అందువల్ల 30వ సంవత్సరము పుట్టినప్పుడున్న సూర్యస్థితిని తెలుపుతుంది. కనుక ఆ రోజు దీక్షకు చాలా అనుకూలమైన కాలము. ఆ రోజు మనిషి జన్మ మృత్యు చక్రము నుండి బయటపడి శిష్యత్వము వైపునకు, ఆధ్యాత్మిక లక్ష్యసాధనకు అడుగులు వేయుట మొదలెడ్తాడు. ఈ సాధన పూర్తి అవటానికి ధ్యాన ప్రక్రియను ఉపయోగించుకోవాలి.

**అమావాస్య ముందు రోజు, అమావాస్యనాడు, పూర్ణిమ ముందురోజు పూర్ణిమనాడు కేవలము ద్రవపదార్థములనే స్వీకరించాలి. సిద్ధాసనములో కూర్చుని ప్రాణాయామ, ధ్యానములను చేయవలయును. ధ్యానములో అమావాస్య పూర్ణిమల ఆధ్యాత్మిక ఉద్దేశ్యము, ఆధ్యాత్మిక మార్గములో వాటి విశిష్టత గురించి ఆలోచించాలి. అమావాస్యనాడు పూర్ణిమ మీద ధ్యానము, పూర్ణిమనాడు అమావాస్య ధ్యానము చేయగలగాలి. వీటి అంతరార్థమును ధ్యానించి తెలుసుకోవాలి.**

## విశిష్ఠ ధ్యాన పద్ధతులు:

ముందు మనము ఆధ్యాత్మికతలోని, ప్రకృతిలోని ముఖ్యమైన "CORRESPONDENCES" తెలుసుకోవాలి.

1. భూమి - మానవుని భౌతిక శరీరము (అన్నమయ కోశముతో సహా)
2. చంద్రుడు - (ఇతను ఒక గ్రహానికి blind) - మనస్సు
3. సూర్యుడు - (ఇతను ఇంకొక గ్రహానికి blind) - చేతనత్వము లేక ఆత్మ. వృద్ధి చెందుతున్న చంద్రుడు మానసిక అభివృద్ధి తెలుపుతాడు. అందువల్ల ఆధ్యాత్మికతలో చీకటి పెరుగుచున్నది అనుకోవచ్చు. అందువల్ల అంతఃచేతనత్వమునకు అది అమావాస్యనే కదా! అమావాస్యనాడు సాధకుని మనస్సు అంతర్ముఖస్థితిలో పూర్ణిమను ధ్యానిస్తుంది.

## మొదటి ధ్యానము:

అమావాస్య ముందరరోజు, అమావాస్యనాడు ద్రవపదార్థాలు మాత్రమే తీసుకుని, సుఖాసీనుడై వెన్నెముకను నిటారుగా ఉంచుకుని భూమధ్యము మీద ధ్యానము చేయవలె. కొంతసేపయిన తరువాత మణిపూరక చక్రము మీద ధ్యానము చేసి అక్కడున్న చేతనత్వము క్రమక్రమంగా ఆజ్ఞా చక్రములో స్థాపించాలి. ఈ ధ్యానము ద్వారా తనలోని ప్రాణప్రవాహము మీద (Astral Matter) నియంత్రణ లభిస్తుంది.

ఇదే ప్రకారము పూర్ణిమనాడు చేసినపుడు సాధకునికి అన్నమయ కోశ (Etheric Double) అయస్కాంత శక్తి ప్రవాహము మీద పూర్తి నియంత్రణ ఏర్పడుతుంది.

మొదట్లో ఈ స్థాయిల మీద ఇతర రోజులలో ధ్యానము కుదరదు. ముఖ్యముగా సూర్య చంద్రులు 90 డిగ్రీలు ఎడమగా ఉన్నప్పుడు అస్సలు కుదరదు. ఈ విధముగా అమావాస్య, పౌర్ణిమలనాడు ధ్యానము చేస్తూవుండగా, కామ, క్రోధ, లోభములను నియంత్రణలో ఉంచుకున్నంత మేరకు సాధకుడు అన్నమయ, ప్రాణమయ, మనోమయ కోశముల మీద పూర్తి అధికారాన్ని సంపాదించుకుంటాడు.

## రెండవ స్థాయి ధ్యానము:

ఇప్పుడు సాధకుడు "వ్యక్తిగత సూర్యుడు" స్థితికి చేరుకుంటాడు. అతడు పుట్టినప్పుడు ఉన్న సూర్యుడు, చంద్రుని పరిక్రమలకు స్పందిస్తాడు. చంద్రుడు తన జన్మ సూర్యుడుగా ఉన్న రాశిలో కలసినప్పుడు లేక 180 డిగ్రీల దూరములో ఉన్నప్పుడు, ఈ రెండు రోజులు ధ్యానము చేయాలి. ఈ రోజులు సాధకుని వ్యక్తిగత అమావాస్య, పౌర్ణిమలు.

ఈ విధంగా ఈ Conjunctions - Appositions, అంటే అమావాస్య, పౌర్ణమిలు సాధకుని మీద ప్రభావము చూపవు. (నిత్య పూర్ణిమ ?).



## మూడవ స్థాయి ధ్యానము:

ఇప్పుడు తన జన్మ జాతకచక్రంలో ఉన్న చంద్రునితో సూర్యుడు కలిసినపుడు లేక 180 డిగ్రీల దూరముగానున్న రోజులలో ధ్యానము చేయాలి. ఈ స్థాయిని "వ్యక్తిగత చంద్రస్థాయి" అంటారు. దీని వల్ల జాతకములో చంద్రుని ప్రభావము నశిస్తుంది.

## నాల్గవస్థాయి ధ్యానము:

దీనినే "వ్యక్తిగత లగ్నధ్యానము" అని కూడ అనవచ్చు. ప్రతినెల చంద్రుడు తన లగ్నములోకి వచ్చినరోజు, 180 డిగ్రీలు దూరముగా వెళ్ళిన రోజున ఈ ధ్యానము చేయవలె. త్వరలోనే చంద్రుడు లగ్నము మీద తన ప్రభావాన్ని చూపించటము మానేస్తాడు.

## ఐదవ స్థాయి ధ్యానము:

సూర్యుడు లగ్నముతో కలసినరోజు, 180 డిగ్రీలు దూరముగా వెళ్ళిన రోజు ధ్యానము చేయుటవల్ల త్వరలో సూర్యుడు లగ్నము మీద తన ప్రభావాన్ని చూపించుట మానేస్తాడు.

## అతి ప్రముఖ ధ్యానము - స్వ గురు దర్శన ధ్యానము:


జాతకములో గురువు (బృహస్పతి) ఏ రాశిలో ఉన్నాడో, ఆ రాశికి సంబంధించిన చక్రము మీద ధ్యానము చేయాలి. అతి త్వరలో సాధకునికి తన గురుదేవుల సాక్షాత్కారము లభిస్తుంది.

## తీసుకోవలసిన జాగ్రత్తలు:

(i) బృహస్పతి-శని, కుజుడు, ఇంద్రుడు లేక వరుణుడితో కలిసివున్న లేక AFFLICT అయి వున్న ఆ రాశికి సంబంధించిన చక్రము మీద ధ్యానము చేయరాదు.

(ii) అలాగే శని ఉన్న రాశి కాని, Transit లో శని ఉన్న రాశి నిర్దేశించే చక్రముల మీద ధ్యానము చేయరాదు.

(iii) పైన చెప్పిన పరిస్థితులు ఉన్నప్పుడు, ఏ విధమైనటువంటి APPLICTION లేని గ్రహము ఉన్న రాశి తెలియజేసే చక్రమును ధ్యానించవలె. ఈ విధానాన్ని అనుసరిస్తే అతి సులభమైన మార్గము గుండా రాజయోగసాధన చేయించే గురువు అనుగ్రహానికి మీరు పాత్రులయి సాధనలో వేగముగా బలము పుంజుకుంటారు. ఈ క్షణము నుంచి సాధకుడు ఈ సౌరమండలములోని అన్ని గ్రహముల ప్రభావము నుంచి విముక్తి పొందుతాడు. ఇప్పటినుంచి తన వ్యక్తిగత సాధన మానివేయాలి. గురువు చెప్పిన విధానాన్నే పూర్తిగా అనుసరించాలి. ఈ స్థితికి రాకముందు చేసే సాధనా కాలములో తను తీసుకునే ఆహారపు పరిమాణము కంటే విశేషగుణములకు (Quality) ప్రాముఖ్యత నివ్వాలి. తరచూ స్నానము చేయుట, అధికముగా నీరు తాగుట మంచిది. తను ఏ రాశికి సంబంధించిన చక్రసాధన చేస్తున్నాడో దానికి సంబంధించిన ఆహారము రంగు, గుర్తు (Symbol) దాని GLYPH (సాంకేతిక స్వరూపము), సంఖ్య, శబ్దము ఉపయోగించుకుంటూ ఉంటే, ఈ సాధన సమ్మాజాలనంత త్వరగా తన గురు సమక్షములో నిలబెట్టుంది.




## 1. సూర్యుడు (The Sun)

సూర్యుని తత్వము బ్రహ్మాండ, సౌర, గ్రహతలములలో ఉంటుంది. అందుకే సూర్యునిని త్రైవిద్యా అంటారు. COSMIC సూర్యుడు కాలచక్ర గమనములో సమయానుసారము "అ" శబ్దము యొక్క శక్తి వల్ల ఉద్భవిస్తాడు. అనేక గోళాకృతులు ధరిస్తాడు. సౌరతలములోకి దిగినప్పుడు "ఉ" శబ్దము యొక్క శక్తిని ఉపయోగించుకుంటాడు. "మ" శబ్దశక్తి అతని గోళమును కాంతితో కప్పివేసి గ్రహస్థాయికి తీసుకొస్తుంది. ఈ మూడు శబ్దముల కలయిన భగవంతుని నామముగా గుర్తింపబడినది. మొదటి శబ్ద ప్రభావము దివ్యమయినది. రెండవ శబ్దము సౌరమండలానికి, మూడవ శబ్దము చంద్రమండలానికి సంబంధించినది. మొదటి దానిని "అగ్ని"(IGNITION), రెండవ దానిని "సవిత" (CREATING OR RADIATING), మూడవ దానిని "సోమ" (REFLECTION) అంటారు. మనకు కనిపిస్తున్న సూర్యగోళము "ఐతరేయ" రహస్యము ద్వారా (OBJECTIVITY) SOLAR SUN యొక్క (సవితా) గ్రహస్థాయిలో ప్రతిబింబము మాత్రమే.

సూర్యుని ఈ మూడుస్థాయిలు ఏడేడు ఉపస్థాయిలకు లోనవుతాయి. ఏడు ఉపస్థాయిలకు మూడు సమూహములు విరాట్ పురుషుని శరీర భాగములుగా సమకూరుతాయి. అలాగె మానవుని శరీరములో కూడ జరుగుతుంది. "త్రిసప్త సమిధః కృతః". మనకు కనిపిస్తున్న సూర్యగోళము సూర్యుని భౌతిక శరీరము. సవిత సూర్యుని మనస్సు. అగ్ని సూర్యుని ఆత్మ.



సూర్యుని వలనే భూమికి నాలుగు దిశలు ఏర్పడుతాయి. ఈ నాలుగుస్థితుల వల్ల భూమి మీద చతుర్విధ క్రియాకలాపాలు ఏర్పడతాయి. అందుకే సూర్యుని "A BODY OF FOUR SIDES" అంటారు. తూర్పు, పశ్చిమము, ఊర్ధ్వము (MID - HEAVEN), అధోస్థానము (NADIR) ఈ నాలుగు ఒక SET. అలాగె HORIZONTAL PLANE లో EAST, SOUTH, WEST, NORTH కలిపి ఒక SET.

ఈ విధముగా సూర్యుడు ఒక విధముగా 3 భాగములు కలిగి, ఇంకొక విధముగా 4 భాగములు కలిగిన RADIATING PRINCIPLE గా గుర్తించవచ్చు. 3+4=7, 3x4=12 అవుతాయి.

పృథ్వి యొక్క అయస్కాంత ధృవములు సూర్యశక్తి వలన ఉద్భవిస్తాయి. ధృవ నక్షత్రము నుంచి వచ్చే ఒక సూర్య శక్తి, సూర్యుని నుంచి వచ్చే వేరొక సూర్యశక్తి కిరణములు భూమి యొక్క జ్యామితీయ కేంద్రము వద్ద సమకోణాలలో కలుస్తాయి. దీని వల్ల "EMERGENSE OF RAISED CURRENTS" ఏర్పడతాయి (ఉత్తానపాద). భూమి యొక్క గమనము సూర్యుని చుట్టూ, అలాగె తన అక్షము మీద తాను తిరగటం, భూమి చుట్టూర ఒక "INDUCED ELECTRIC CHARGE" తయారు చేస్తుంది. ఈ "ETHERIC CURRENTS" భూమి చుట్టూర తిరిగి రెండు ధృవాల దగ్గర చేరతాయి. ఈ "ETHERIC CURRENT" పృథ్వి యొక్క అన్నమయ కోశము. ప్రకృతిలో కనిపించె సప్త విభజన సూర్యుని వలన ఏర్పడుతుంది. సాధకుడు ఉచ్ఛస్థాయికి చేరుకొనుట సూర్యకేంద్రము విప్పారితేనే జరుగుతుంది.

పృథ్వి మీద ఉన్న సూర్యకేంద్రమును "శంభాల" అంటారు. మనిషి యొక్క సూర్యకేంద్రము సహస్రారము. వ్యక్తిగత, ప్రపంచ సూర్యకేంద్రములు పరస్పర సంపూరకాలు. సూర్య, చంద్రులు విష్ణువు యొక్క కుడి ఎడమ కన్నులు అని చెప్పబడతాయి. శారీరకంగా ఎడమ, కుడి కన్నుల నిర్మాణము ఒకేలాగ ఉన్నా, ఆధ్యాత్మిక శరీర నిర్మాణము ప్రకారము రెండు కన్నులలోను చాలా తేడా ఉన్నది. మనిషిలో సూర్య, చంద్ర శక్తిధారలను ప్రవహింప చేసుకొనగలిగే నాడులను పింగళ, యిడ నాడులంటారు. పింగళ కుడి కన్నుతో సంబంధము కలిగివుంటుంది. కుడి కన్ను మీద ధ్యానము చేసి పింగళా నాడిని చైతన్యము చేయవచ్చును. యిడానాడి ఎడమ కన్నుకు సంబంధించినది. సుషుమ్న రెండింటి మధ్యన అజ్ఞాచక్రముతో సంబంధము కలిగివుంటుంది. పురాణాలలో వీటినే గౌరి, లక్ష్మి, సరస్వతులుగా వర్ణించారు. సుషుమ్నా శిరస్సున ఉన్న కేంద్రము నుంచి మూలాధారము వరకు నిటారుగా ఉంటుంది. సూర్య శక్తిధార Head Centre వద్ద మొదలెట్టి సుషుమ్న నుంచి Deviate అయి ఎడమవైపుకు వెల్తుంది. చంద్రుని శక్తిధార కుడివేపుకు మళ్ళుతుంది. ఇది అజ్ఞాచక్రము వద్ద కలసి విడిపోయి, తల్లక్రిందులయి మళ్ళీ విశుద్ధి చక్రము వద్ద కలుస్తుంది. అక్కడ మళ్ళీ రెండవసారి తల్లక్రిందులవుతాయి. చివరికి మూలాధారము వద్ద కలుస్తాయి. దృష్టిని మాత్రమే లెక్కలోకి తీసుకుంటే మనిషి యొక్క రెండు కళ్ళు సూర్యుని ద్వారా పరిపాలించబడతాయి. కాళ్ళు దృష్టితో సంబంధము కలిగివుంటాయి. (వృషభము - మీనము). (గురు పాద స్పర్శ - గురు నేత్ర అనుగ్రహము). కంటి జబ్బులు, కాళ్ళ జబ్బులు సాధారణంగా కలసివుంటాయి. కాళ్ళు సూర్యుని యొక్క వినాశక శక్తిని పీల్చుకుంటాయి. కళ్ళు సూర్యుని సృజనాత్మక శక్తిని పీల్చుకుంటాయి.

సూర్యుడు విశ్వకర్మ అల్లుడు. విశ్వకర్మ సూర్యుని తలపైన 7 చోట్ల జుట్టు ఉంచి గొరిగిస్తాడు. అంటే విశ్వవ్యాప్తముగా ప్రచండ తేజస్సుగల సూర్యుడిని గ్రహస్థాయిలోనికి తీసుకుని వచ్చి 7 కిరణములకు

మాత్రమే LIMIT చేయబడ్డాడు. అవి 1. సుషుమ్నా, 2 హరికేశ, 3. విశ్వకర్మన్, 4. విశ్వత్రయాబస్, 5. సన్నద్ధ, 6. సర్వావసు, 7. స్వరాజ్ - ఈ ఏడు కిరణములు విశిష్టస్థాయి చేతనత్వము కొరకు ఉపయోగిస్తారు. సుషుమ్నా కిరణములు చంద్రుడిని కాంతివంతుడిని చేయటానికి ఉపయోగపడుతుంది. ఈ కిరణమునే యోగులు కూడా చాలా జాగ్రత్తగా కాపాడుకుంటారు.

సౌజ్ఞ (Symbol), ఛాయ (Shadow) సూర్యుని ఇద్దరు భార్యలు. యముడు సౌజ్ఞ ద్వారా సూర్యునికి పుట్టిన కొడుకు. అతడు ఆకాశము, Solar system యొక్క తేజోవలయ పరిధిని నిర్ణయిస్తాడు. ఛాయకి బదులుగా వేరొకరి వల్ల శని సూర్యుని పుత్రుడు. సూర్య రథమునకు అరుణుడు సారధి. ఇతనికి శరీరములోని పై సగము మాత్రమే ఉన్నది. సూర్యోదయమప్పుడు పృథ్వికి చేరే ఆధ్యాత్మిక కిరణమే అరుణుడు. 0కి 1కి మధ్యనున్న సంఖ్య సూర్యునికివ్వబడినది.

## 2. చంద్రుడు (Moon) :

మన సౌర కుటుంబములో చంద్రుని ఉనికిని గుర్తించుట కష్ట సాధ్యము. ఈ ఉపగ్రహము పూర్వులు గుర్తించిన భవ్యమయిన "COSMIC MOON PRINCIPLE" ప్రతిబింబము మాత్రమే. ఈ COSMIC దేవత యొక్క కిరణములన్నిటిని స్వీకరించే స్థాయికి మన పృథ్వి ఇంకా ఎదగలేదు. మన సౌరమండలము కూడా గ్రహముల స్థాయిలో ఈ COSMIC PRINCIPLE ను ఆకర్షించి కేంద్రీకరించగలిగే గ్రహశరీరము తయారు చేసే స్థాయికి ఎదగలేదు. మన భౌతిక సూర్యుడు ఆధ్యాత్మిక సూర్యుని ప్రతిబింబము. ఈ ప్రతిబింబమగుట చంద్రుని వల్లనే సంభవము.

పృథ్వి యొక్క ఉపగ్రహముగా చెప్పబడే చంద్రుడి యొక్క "PRESIDING COSMIC DETY" ని సోముడు అని వైదిక ఋషులు అన్నారు. సోమ మన సౌరమండలపు మనస్సయితే చంద్రుడు ఆ మనస్సు నుంచి బహిర్గతమయ్యాడు. మన పృథ్వి యొక్క BRAIN CELLS తయారగుటకు అతనే కారకుడు. పంచకోణ నక్షత్రము మీద సోమ ప్రభావము వల్లనే మన సౌరమండలములో విజ్ఞానమయ తలము (INTUITION) ఆవిర్భవించింది. సౌరమండలములో పంచేంద్రియాలు నిర్మాణమవుతున్నప్పుడు (గ్రహాల రూపములో) సోమ బుధ గ్రహతత్వ నిర్మాణానికి కారకుడయ్యాడు. తరువాత అదే బుధగ్రహముగా రూపుదాల్చినది. అందుకే పురాణాలలో బుధుడిని చంద్రుని కొడుకుగా కీర్తించారు.

మొదట ఉచ్ఛతర సిద్ధాంతములు బృహస్పతి ద్వారా క్రిందకు దిగుతాయి. భౌతిక సిద్ధాంతములు చంద్రుని కిరణముల ద్వారా పైకి లేపబడతాయి. ఈ రెండింటి కలయిక వల్ల బుధుడు పుడతాడు (తారా శశాంకము). వర్తమానములో సోమ Principle రెండు సమూహాలుగా పనిచేస్తుంది. పృథ్వి మీద చిన్న చిన్న పనులను చంద్రుని వల్లను, పెద్ద బాధ్యతలను సౌర కుంటుంబమంతా ఇంద్రుడి (NEPTUNE) వల్లను పూర్తి చేస్తున్నాడు. ఫలదీకరణము, అండవృద్ధి, విత్తనములు మొలకెత్తుట, మస్తిష్క కణముల నిర్మాణము, సగుణ మనస్సు (LOWER MIND), సముద్రము యొక్క ఆటుపోటుల నియంత్రణ చంద్రుడు చేస్తాడు. మానసిక చేతనత్వములో ఆధ్యాత్మికతను నాటుట, ఆధ్యాత్మిక జన్మ పొందించుట, అంతఃకరణ నిర్మాణము, <u>సామూహికముగా కలసి ఆధ్యాత్మికతను అనుభవించ గలిగే జీవాత్మల సమూహములను సంగీతము ద్వారా యోగము కలిగించుట ఇంద్రుని పరిధిలోకి వస్తాయి.</u>



చంద్రుడు సాధకుని "తీసుకోగలిగే" సామర్ధ్యాన్ని తెలుపుతాడు. **<u>ఇంద్ర చంద్రుల కలయిక సూక్ష్మ జగత్తుకి ద్వారముగా పనిచేస్తుంది.</u>** దక్ష ప్రజాపతి చంద్రునికి క్షయరోగము వచ్చును అని శపించాడు. శివుడు శాపము నుంచి రక్షించుటకు చంద్రుడిని తన శిరస్సు మీద ఆభరణముగా ధరిస్తాడు. అంటే చంద్ర కిరణ ప్రభావము భౌతిక జగత్తులో UPS AND DOWNS CREATE చేస్తుంది. SEX అధిగమించిన పూర్ణయోగికి చంద్ర కిరణము ఆధ్యాత్మిక ఆహారముగా మారుతుంది. వృద్ధి చెందుతున్న చంద్రుడు వృక్షముల మీద సక్రియ ప్రభావాన్ని చూపిస్తాడు. అందువల్ల నాటుట శుక్లపక్షములో జరగాలి. కాని భూమి క్రిందన పెరిగే దుంపజాతిని కృష్ణపక్ష ఆరంభంలో నాటాలి.

పిల్లులకి చంద్రునికి రహస్యమయ సంబంధము ఉన్నది. చంద్రుని అయస్కాంత శక్తిని అవి ఆకర్షిస్తాయి. అందుకే కొన్ని ఆధ్యాత్మిక సంస్థలలో ధ్యానసమయమున పిల్లులను ఉంచుతారు. దీనివల్లే పిల్లులకు పవిత్రత ఆపాదించబడినది. కాని హిందువులలో పిల్లి PSYCHIC DEVELOPMENT ఇస్తుంది అని ఎక్కువగా ఉపయోగించరు. ఒక విచిత్ర తథ్యము ఏమిటంటే పిల్లి కళ్ళు చంద్రుని అన్ని కళలను చూపిస్తుంది.

## 3. కుజుడు (MARS) :

కుజుని ధైర్య, సాహస శక్తి సాధకుని అవరోధాలు తొలగించటానికి ఉపయోగపడాలి. కుజుని ఆధ్యాత్మికత సుబ్రహ్మణ్యస్వామి ద్వారా తెలుపబడుతుంది. ద్వంద్వములు అన్నియు కుజుడి ద్వారా సాధింపబడతాయి. సాధకుని జంతు సంబంధీ గుణాలను అధిగమించటానికి ఉపయోగపడతాడు. కుజుడు మూలాధారమును, SPLEEN కేంద్రమును పరిపాలిస్తాడు. ఉచ్ఛ ఆధ్యాత్మిక స్థాయిలో వరుణుడితో కలిసి (URANUS) కుజుడు సహస్రాన్ని పాలిస్తాడు. **<u>కుజ వరుణుల సంయోగముతో శంఖాలతో సంబంధము ఏర్పరచుకొనవచ్చును.</u>**

మొత్తము పరిణామక్రమము శక్తి (పురుషుడు, కుజుడు), సౌందర్యము (స్త్రీ, శుక్రగ్రహము) మధ్య సమన్వయము సాధించుటయే. వృషభ-వృశ్చిక రాశుల మధ్య ఉన్న ఘర్షణ, మేష-తుల రాశుల మధ్య ఎదిగే సంతులన సమన్వయమే మానవజాతి చరిత్ర. ఈ కారణాల వల్లనే (ఇంకా అనేక కారణాలతో పాటు) ఉచ్ఛతమ దీక్షా సమారోహాలలో స్త్రీ యొక్క ఉనికి ఆవశ్యకతను తెలుపుతుంది. CHRISTIANITY కుజగ్రహము ద్వారా పరిపాలింపబడుతున్నది. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు కుజుడి ఋణాత్మక కంపనాల వల్ల వస్తాయి. సుబ్రహ్మణ్యస్వామి ఆరాధన దీనిని సవరిస్తుంది. షణ్ముఖుని చేతిలో ఉన్న బల్లెము మనిషి అధోమార్గాన్ని అవరోధిస్తుంది. అంకుశము క్రమశిక్షణ తెలుపుతుంది. కుజుని శక్తి, శరీరములో ఉన్న షట్చక్రములను నిద్రలేపగలిగే శబ్ద తరంగాల శక్తి - "శ-ర-వ-ణ-భ-వ". ఈ మంత్రద్రష్ట ఋషి అగస్త్యుడు. అనేకమంది సాధకులను ఈ మంత్ర తరంగాల ద్వారా ఉచ్ఛస్థాయికి తీసుకెళ్ళారు. ఆరు గుణములను అధిరోహించి, షట్చక్రముల ద్వారా బహిర్గతమయ్యే సాధకుని వ్యక్తిత్వము రాశి చక్రమును జంటలుగా ఆవిర్భవింపజేస్తుంది. ధ్యానము చేయుటకు ఒక అతి పవిత్రమైన సంకేతము ఉన్నది. అదే ఒకే బిందువు నుంచి ఉద్భవించే ఆరు చేతులు గల CROSS.

## 4. బుధుడు (MERCURY):

*ఊర్ధ్వలోకాలకి, క్రిందలోకాలకి మధ్య సమన్వయకర్త బుధుడు.*

మనిషిలో ఉన్న భౌతిక శక్తి త్రిభుజముల శక్తిని (మూలాధార, స్వాధిష్టాన, మణిపూరక) ఉచ్ఛశక్తుల త్రిభుజముగా మార్చుట (సహస్రార, అజ్ఞ, ఇంద్రుని జన్మస్థలము) బుధుని పని. విశుద్ధి చక్రము దిగువ త్రిభుజముతో సంబంధము కలిగివున్నది. అనాహత చక్రము ఎగువ త్రిభుజముతో సంబంధము కలిగివున్నది. హృదయము, గొంతుకలో ఉన్న కేంద్రములు బుధుని కార్యక్షేత్రములు. VOCAL CARDS శబ్దోచ్చారణను నియంత్రణ చేస్తాయి. ఊపిరి తిత్తులు శ్వాసకు కారణము. శబ్దము యొక్క జన్మస్థానము హృదయము. మనిషి శబ్ద ఉచ్చారణ హృదయములో "నేను" (I AM) అనే చేతనత్వము ద్వారా ఉద్భవిస్తుంది. అక్కడ నుండి అజ్ఞాచక్రమునకు ప్రయాణించి "ముద్ర"గా అనువదింపబడుతుంది. అక్కడ బుధుని యొక్క శక్తితో ఆలోచనలుగా స్పందన పొంది స్వరపేటిక ద్వారా భాషారూపము దాల్చుతుంది. సాధారణ మానవుల మాట్లాడే విధానము ఇదే. మనిషి మాట్లాడుచున్నప్పుడు అతని నిశ్వాస సూర్యచక్రమును పైకి లాగుతుంది. ఇదే బుధుని యొక్క దిగువ త్రిభుజముతో సంబంధము. అందువల్లనే వాక్ ద్వారా మనిషిని పై త్రిభుజమునకు కొనిపోవచ్చును. దీనినే వాక్ నియంత్రణ లేకుండా ఆధ్యాత్మిక సాధనలో నిజమైన ఉన్నతి పొందలేము అనుటకు కారణము. దీనికి ముఖ్యమైన STEPS,

- ✦ మంచి ఆలోచనలను బయటకి ఉచ్చరించుట. అనవసరమయిన విషయములలో మౌనము దాల్చుట.
- ✦ రెండవ మెట్టు ఆలోచనలకు శబ్దములకు మధ్య CORRECT సమన్వయము ఏర్పరుచుట.
- ✦ మూడవ మెట్టు ఇతరుల గురించి ఆలోచననలోగాని, మాటలలోకాని ఏ విధమైన "JUDGEMENT" తీసుకొనకుండా ఉండుట.
- ✦ నాల్గవ మెట్టు తన ఆలోచనలను విశ్లేషణ చేసి సవ్యమయిన, ఉత్సాహ పూరితమైన సరిపడే మాటలు ఉపయోగించుకొనటం నేర్చుకొనుట.

అప్పుడే మంత్రము పనిచేయుట మొదలెడుతుంది. ప్రతి శబ్దము యొక్క ఉత్పత్తి స్థానము దైవీ సంకల్పములో ఉన్నది(COSMIC WILL). దైవీ సంకల్పము మానవుని బుద్ధి తలమును స్పందింపజేస్తుంది. అక్కడ "నేను" మాట్లాడాలి అనే భావన ఉత్పన్నమవుతుంది. శ్వాసశక్తి వల్ల విశుద్ధ చక్రము సక్రియమవుతుంది.

బుద్ధితలము కంటే క్రింద తలములలో ఉచ్చరింపబడే శబ్దము బుధుని ద్వారా పరిపాలింపబడుతుంది. ఉచ్ఛలోకాలనుంచి తిన్నగా దిగివచ్చే "ముద్రలు" (IMPRESSIONS) బృహస్పతికి సంబంధించినది. బుధ-బృహస్పతుల ఈ సంబంధమే మిధున-ధనస్సు రాశుల ఎదురు ఎదురుగా ఉండటము తెలుపుతుంది.

బ్రహ్మాండీయ తలములో (COSMIC LEVEL) బుధుని యొక్క HIGHER COUNTERPART యొక్క సాకార రూపమే నారదుడు. మనిషిలోని పై త్రిభుజము దిగువ త్రిభుజముల మధ్య ఉన్న DOUBLE LINK వల్ల ఏర్పడే అతి విశుద్ధ వాక్ ఉచ్చారణ వీణగా గుర్తింపబడుతోంది. ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ తలాలలో బుధునితో సంబంధము ఏర్పరిచే "CHANNELS" యే ఆ వీణ యొక్క తీగలు.



నారదుడు ఏడవ తలములో ఉన్న నారాయణునితో DIRECT ACCESS కలిగి ఉన్నాడు. నారదుడు ఆ తలము నుంచి భూతలమునకు ఇచ్చానుసారము రాగలడు. మాట మానవుని దిగువ తలములలో ఉన్నప్పుడు అది వ్యక్తిగత అభిప్రాయములను ఏర్పరచి భేదాభిప్రాయాలు, చర్చల వల్ల ద్వేషకారణమవుతుంది. అందుకే నారదుడిని కలహ భోజనుడని అంటారు. అదే నారదుడు శబ్దములలో బృహస్పతి ప్రభావము తీసుకొని వచ్చి భగవంతుని నామము యిచ్చే గురువుగా పరిణతి చెందుతాడు. నారద అనే COSMIC PLANET కిరణములు ధృవ నక్షత్రము గుండా బుధునకు చేరతాయి. మన సౌర మండములోని ధృవనక్షత్రము 7వ తలమైన నారాయణ స్థాయికి, నారదుని ద్వారా దీక్ష పొంది ముక్తిపొందింది.

## 5. బృహస్పతి (JUPITER) :

*పదార్థములు ఒక వ్యవస్థలో సరిగా పెట్టినప్పుడు శక్తి ఉద్భవిస్తుంది. అటువంటి వ్యవస్థీకరణ చేయగలిగే శక్తిని మన వేదిక ఋషులు "అపూర్వము" అన్నారు. బృహస్పతి ఈ శక్తిని పరిపాలిస్తాడు.*

బృహస్పతి యొక్క "HIGHER COUNTER PART" ను COSMIC తలములో "శక్ర" అంటారు. ధనము కూడ ARRANGEMENT చేసే శక్తి గనుక దానిని కూడ బృహస్పతే పరిపాలిస్తాడు. శ్వేతాశ్వముపై కత్తి చేతిలో పూని దిగివచ్చే కల్కి అవతార శక్తి, గ్రహములన్ని తిష్యా నక్షత్రములో కలిసినప్పుడు వస్తాడు. ఇది బృహస్పతికి ఉచ్ఛరాశియైన కర్కాటకరాశిలో ఉన్నది. శబ్దశక్తితో బృహస్పతి ఆకాశమును ఉత్పత్తి చేస్తాడు.

శబ్ద సమూహ ప్రవాహము బృహస్పతి ద్వారా స్వరపేటిక వరకు బుధుని పర్యవేక్షణలో జరుగుతుంది ఈ PROCESS నే సరస్వతి అంటారు. నాదములు సమూహములుగా ఏర్పడి శబ్ద స్వరూపము ఏర్పడి వాక్య నిర్మాణము జరుగుట అనే ప్రక్రియ హస్తా నక్షత్రములో ఉన్న ఒక COSMIC INTELLIGENCE ద్వారా జరుగుతుంది. ఈ COSMIC PRINCIPLE నే గణపతి అంటారు (LORD OF GOUPINGS). బృహస్పతి చెడు ప్రభావములను గణపతి ధ్యానము వల్ల పోగొట్టుకొనవచ్చును.

FICUS RELIGIOSA అనే పవిత్ర వృక్షము సేవించుతే బృహస్పతి చెడు ప్రభావము పోతుంది.

కొన్ని ఆలోచనలు ఒక విశేషక్రమములో కొన్ని తథ్యములతో, కొన్ని సంఘటనలతో ఒక కథగా అమర్చి చెపితె అతి బ్రహ్మాండమైన శక్తిధారలను ఉత్పత్తి చేయవచ్చును. మన పురాణ, ఇతిహాసాలలో ఈ విజ్ఞానమే ఉపయోగించినారు. అంతేగాక సంఖ్య, అధ్యాయముల అమరిక బ్రహ్మాండ, సౌర, గ్రహ పరిస్థితులకు అనుగుణ్యముగా వాడబడినది. అందుకే అవి వేలాది వేల సంవత్సరములయినా ఈనాటికి ప్రాముఖ్యతను అపాదించుకున్నవి. ఉదాహరణకు రామాయణములోని 24,000 శ్లోకములు సంవత్సరములోని 24 ముఖ్య పర్వములతో సంబంధము గలిగి ఉన్న గాయత్రీ ఛందస్సుతో రచియింపబడినది. భాగవతము రాశిచక్రము ననుసరించి 12 అధ్యాయములుగా రచియింపబడినది. సాధకులకు బృహస్పతి మౌనము యొక్క శబ్ద శక్తితో సహకరిస్తాడు.

*మూలాధారములో బృహస్పతి భౌతిక ధనమును పరిపాలిస్తే*
*బుద్ధితలములో బృహస్పతి ఋతుంభర ప్రజ్ఞను యిస్తాడు.*

## 6. శుక్రుడు (VENUS) :

పృథ్వి మీద పరిణామక్రమములో సూర్యుని తరువాత శుక్రగ్రహమే ప్రాముఖ్యత సంతరించుకుంది. శుక్రగ్రహము పృథ్వి మీద ప్రేమ, సౌందర్యము, సంతులన ఇస్తుంది. సాధారణ తలములో సౌందర్యము ఆకృతుల ద్వారా (SHADES) తెలుసుకోబడుతుంది. అందువల్ల శని-శుక్రుల కలయిక దిగువ తలాలలో రూపములు లేక అవధులు కలిగిస్తుంది. ఆకృతులను ఛేదించి విస్తరించే శక్తి కుజుడు ఇస్తాడు. అందువల్ల శుక్రుని ప్రేమ కుజుని EMOTION వల్ల CLOUDED అయిపోతుంది. ఆకృతుల పునర్ వ్యవస్థీకరణ వరుణ గ్రహము (URANUS) చేస్తుంది. అందువల్ల శుక్ర-వరుణుల కలయిక మంచి ఆకృతులను తయారుచేస్తుంది. శుక్ర-బుధుల కలయిక వల్ల ప్రేమలో సంతులన ఏర్పడుతుంది. శుక్ర-బృహస్పతుల కలయిక వల్ల వ్యవస్థీకరణ శక్తి వల్ల సౌందర్యము ప్రస్ఫుటితమవుతుంది. శుక్ర-ఇంద్రుల కలయిక వల్ల పవిత్ర ప్రేమను అనుభూతి చెంది సాధకుడు బ్రహ్మాండ చేతనత్వములో (COSMIC CONSCIOUS-NESS) జీవించగలుగుతాడు.

ఈనాటి పరిణామక్రమ స్థాయిలో కుజుడు ప్రభావములోని శుక్రుడు కనిపించడు. వ్యక్తి, వస్తువు, సిద్ధాంతము మీద ఆధారపడని ప్రేమ కనిపించదు. పరిణామక్రమానికి ఇది చాలా అవసరము. దిగువ తలాలు ఆకృతి కారణముగా స్పందించి, దిగువ వాహక శరీరాలలో ప్రతిస్పందన కలుగజేస్తాయి. అందువల్ల మనిషి వస్తువుల వ్యవస్థీకరణలోని శక్తిని గుర్తించగలుగుతాడు. అప్పుడు ఓ అందమైన ఆకృతి ఉనికి మాత్రము చేత ఉచ్ఛతలాలలో పునర్వ్యవస్థీకరణ చేయగలుగుతుంది. మన గ్రహ LOGOS కి పృథ్వి అన్నమయ కోశము. బుధుడు మనోమయ కోశము, శుక్రుడు ప్రాణమయ కోశముగా ఏర్పడ్డారు. ఈ కారణాల వల్లే పృథ్వి తన ధృవాల ప్రభావముతో మిధున - ధనస్సు రాశుల క్రియాకలాపాలను పరిపాలిస్తుంది. శుక్రుడు ఒక వైపు మిధున - వృషభరాశులను రెండవ వైపు తులా - మకరరాశులను నియంత్రణ చేస్తాడు. బుధుడు ఈ క్రియాకలాపాల మధ్య వారధిగా పనిచేస్తాడు. భౌతిక తలములో రూపము లేకపోయిన అందమైన ఆకృతుల గురించి ఆలోచంచటము సాధకుడు మొదలెట్టినపుడు ధ్యానము (బుధ - శుక్ర కలయిక) ఏర్పడుతుంది. ముక్తికి దారి ద్రవ్య - స్వరూపము నుంచి (MATTER - FORM) , ఆలోచన - స్వరూపము (THOUGHT - FORM) కు ఎదుగుట. దీని విపరీత ప్రక్రియే సృష్టి కారణము. శుక్రుని భౌతిక తలములో సౌందర్యము ప్రతి ఆకరర్మణ: మానసిక జగత్తులో సౌందర్యము మీద ప్రేమ, అధ్యాత్మిక జగత్తులో ప్రేమే సౌందర్యముగా మారుతుంది.

శుక్రుడు మానవుని రంగులను చూచు సామర్థ్యమును పరిపాలిస్తాడు. ETHERIC LEVEL లో రంగు ఆకృతికి ఆధారము. రంగు కాంతిని భౌతిక జగత్తుకు తీసుకువస్తుంది. శుక్రుడు అన్ని రంగుల స్పందన కలిగి ఉండటము వల్ల శ్వేతవర్ణుడయ్యాడు. కాని మనిషి తెలుపురంగును నీలముగా చూస్తాడు. అందుకే భగవంతుడ్ని నీలి వర్ణముగా గుర్తిస్తాము. శుక్రుడు రంగుభేదము చేయగలిగే సామర్థ్యము యిస్తే వెలుతురుకు ప్రతిస్పందించే సామర్థ్యము సూర్యుడిస్తాడు. ఈ అన్ని ప్రభావములను చంద్రుడు నియంత్రణ చేస్తాడు. ఈ ప్రభావములన్నీ గుర్తించుటకు భూమి ఒక తెరవలె పనిచేస్తుంది. శుక్రుని చెడు ప్రభావాన్ని తీసి వేయటానికి అమల అనే మంత్రము పనిచేస్తుంది. శుక్రుని నుండి వచ్చే అతి ఉచ్ఛస్థరీయ స్పందనలు సనత్‌కుమారుని వల్ల వస్తాయి.



## 7. శని (SATURN) :

శనిగ్రహము ఒక LIMITATION కల్పిస్తుంది. కాని ఈ LIMITATION దిగువ చేతనత్వానికి ఒక రక్షణ కవచముగా పనిచేస్తుంది. సరియైన స్థితి సాధకునకు రానంత వరకు ఈ గ్రహప్రభావము లేకపోవుట చాలా ప్రమాదకరము. మనిషిలో TIME SENSE శని పరిపాలిస్తాడు. మనిషికి నిరీక్షణ తన LIMITATION వల్లే ఏర్పడుతుంది. శని ప్రభావము వల్ల మనిషికి ఆలస్యము, నిరాశ, అడ్డంకులు ఏర్పడుతాయి. ఆలస్య మంటే తను ఊహించే కాలవ్యవధి "ELONGATE" అగుట. నిరాశ అనుకున్నది అనుకున్నప్పుడు జరగక పోవుట. అడ్డంకు తన ప్రగతిని బాహ్యకారణమేదో అడ్డుకుంటుంది అనకొనుట. ఈ విధముగా మనిషి అనుభవము సంపాదించుటయేగాక నిరీక్షించగలగటం నేర్చుకుంటాడు. కుజుడు విత్తనములు నాటింప చేస్తే శని కోతకాలమును, విధానమును నిర్ణయిస్తాడు. సరియైన కాలము వచ్చేవరకు శని సాధకుని మీద కాల వ్యవధిని నిర్ణయిస్తాడు. సాధకుడు ఈ రహస్యమును తెలిసికొని శని అందించే అనుభవాలను మనస్ఫూర్తిగా స్వీకరిస్తే ఆ గ్రహప్రభావము నుంచి ముక్తుడవుతాడు. సాధకునిలో శని బుధుడితో పాటు విశుద్ధ చక్రము మీద ప్రభావము చూపిస్తాడు. మనో వాక్కాయ కర్మల మీద నియంత్రణకు కారణమవుతాడు. శని కాలగమనాన్ని నిర్ణయిస్తాడు. చంద్రుని దైనిక గమనము శని యొక్క సంవత్సర గమనానికి సమానము. సూర్యుని యొక్క నిత్య గమనము శని యొక్క నెలసరి గమనానికి సమానము. అంటే సూర్యుని మాసములో ఒక రోజు శని చేతనత్వములో ఒక నెలకి, చంద్ర చేతనత్వ తలములో 1/12 వ వంతుకి సమానము. ఇక్కడ మనిషి పునర్జన్మ చక్రీయక్రమ రహస్యము చెప్పబడినది. ఎందువల్లననగా చంద్రుడు జీవాత్మలను పృథ్వి మీదకు తెస్తాడు. శని వాటిని మృత్యువు ద్వారా తీసుకొనిపోతాడు. సూర్యుడు జీవింపజేస్తాడు. విశిష్ట గణనము ద్వారా అనేక పూర్వజన్మలను గురించి లెక్కించవచ్చు. నాడి మండలము మీద శనిగ్రహ ప్రభావమున్నది. త్రిభుజాకారములో సమాన దూరములో పెట్టిన 3 నల్లని చుక్కల మీద ధ్యానము, 'శమ్' అనే మంత్రధ్యానము శని దుష్ఫలితాలను తీసేస్తుంది. శమీ వృక్షపు ఆకులు, వేళ్ళు శని స్పందనను సాధకునికి అనుకూలముగా మారుస్తుంది.

## 8 వరుణుడు (URANUS) :

ఈ మధ్యకాలములోనే ఈ గ్రహప్రభావము మానవజాతి సమూహముల మీద కనిపించుచున్నది. ఒక SENSE ORGAN DEVELOP అయితే PLANETORY KINGDOM లో దాని COUNTERPART గుర్తింపబడుతుంది. URANUS రేడియో ధార్మికతను నియంత్రణ చేస్తుంది. RADIUM గుర్తించుట ఖనిజ-మానవ జాతులలో URANUS ప్రభావము మొదలైనదని తెలుపుతోంది. ఈ గ్రహము SPASS CONSCIOUSNESS పరిపాలిస్తుంది. అంతరిక్ష విజ్ఞానము, అద్వైత దర్శనము ఈ గ్రహ అనుగ్రహము వల్ల సంభవము. ప్రకృతిలోని శక్తులను COSMIC PLANE ద్వారా శబ్దమువల్ల నియంత్రణ చేయుట ఈ గ్రహ ప్రభావము వల్ల మనిషి నేర్చుకుంటాడు. Master C.V.V. ఈ శతాబ్దపు మొదటిలో ఈ మార్గమున CANOPUS అనే నక్షత్ర ప్రభావము వల్ల దీక్ష ఇవ్వబడ్డాడు. అగస్త్య ఋషి ఈ యోగము మీద అధికారము కలిగి ఉన్నాడు. వైజ్ఞానికులు ఈ గ్రహ ప్రభావము వల్ల మిత్రా అనే, వరుణ అనే COSMIC కిరణములను గురించగలుగుతారు. ఈ గ్రహప్రభావం వలన SEX లో అనియంత్రణ, వివాహములలో సాంప్రదాయకత

లోపించటము, నీతిలేని కొత్త ధర్మములు జన్మించి, నశించిపోవుట క్రింది స్థాయిలో జరుగుతుంది. ఆధ్యాత్మిక స్థాయిలో క్రొత్త ధర్మముల స్థాపన జరిగి అతి ఉచ్ఛ సాధన చేసే సముదాయాలు ఏర్పడతాయి.

## 9. ఇంద్రుడు (NEPTUNE):

మన PLANETORY LOGOS కు శుక్రుడు ఆత్మ అయినట్టే మన సోలార్ SOLAR LOGOS కు ఆత్మ ఇంద్రుడు. ఇంద్రుని యొక్క HIGHER COUNTERPART వేన అనే గంధర్వుడు. నిజానికి ఇంద్రుడు గ్రహము కాదు. ఐదు సౌరమండలాలను GROUP CONTACT లో ఉంచే HIERARCHY కేంద్రము అది. ఆ గ్రూపుకు చెందినదే మన సౌరకుటుంబము కూడా. ఇంద్రుడు చెందే HIERARCHY ని MUSICAL HIERARCHY గా చెప్పవచ్చు. SUPRA COSMIC PLANE లో శబ్ద తరంగాల వ్యవస్థని ఇంద్రుడు నియంత్రణ చేస్తాడు. నారదుడు, వేన, ఇంద్రుడు ఈ HIERARCHY కి చెందినవారే. మన సౌరమండలములో శబ్ద తరంగాలను సంగీతపరంగా అమర్చుట ఈ గ్రహము బృహస్పతి - శుక్రగ్రహముల ద్వారా ఇప్పటి వరకు చేసినది. 24 సిద్ధులు మన సౌరమండలములో ప్రవేశించిన తరువాత ఈ గ్రహము బహిర్గతమైంది (EXTERNALIZED). శుక్రగ్రహవాసులు ఈ గ్రహమును ముందు గుర్తించారు. దానికి కారణము వారు COSMIC GROUP CONTACT యోగములో ముందు నుంచి TRAINING అగుటయే. ఆ తరువాత బృహస్పతి ఈ GROUP CONTACT ని పొందాడు. ఆ తరువాత కుజుడు తప్ప అన్ని గ్రహాలు శిక్షణ పొందాయి. పృథ్వి తరువాతనే కుజుడు ఈ జ్ఞానాన్ని పొందాడు. ఈ విధానము వల్ల ఉపగ్రహాలు ఏర్పడుట, వాటిని కొన్ని విశిష్ఠ కిరణాలను ఉపయోగించుటకు జరుగుతుంది. పృథ్వి మీద అతి కొద్ది మంది ఈ గ్రహకిరణములకు స్పందించగలరు. శుక్రగ్రహము ఈ దీక్ష పొందినప్పుడే పృథ్వి మీద దీనిని బుద్ధుడు సనత్కుమారుని సహాయంతో పట్టుకొనగలిగాడు. కృష్ణభగవానుడు ఈ ఇంద్ర కిరణము మీద పరిపూర్ణ నియంత్రణ కలిగి అవతరించాడు. శరీరము వదిలే ముందు కృష్ణుడు మైత్రేయ ఋషికి NEPTUNIAN LINK ఏర్పరిచాడు.

**చాలా మందికి తెలియని రహస్యమేమిటంటే ఏడవ తలము నుంచి ఒక PRINCIPLE గా అవతరించిన శ్రీకృష్ణభగవానుడు ఇంకా వెనక్కి తిరిగివెళ్ళలేదు.**

కృష్ణుడు నుంచి నేర్చుకున్న ఈ యోగమును మైత్రేయుడు భాగవతము పేర విదురునకు చెప్పెను. అందుచేత నిజానికి బుద్ధుడు ఈ యోగము పొందిన రెండవ వ్యక్తి. ఈ గ్రహ ప్రభావము వలన సంగీతము ఆహారముగాను, రోగ నివారణ శక్తిగాను రూపొందుతుంది. దీని ప్రభావము వలన నిద్రలో సాధకుడు జ్ఞానాన్ని పొందగలుగుతాడు. 21వ సంవత్సరము తరువాత సాధకునకు బరువైన ఆహారము అవసరము ఉండదు. త్వరలో నీరు, పాలు, స్వల్ప పరిమాణ ఆహారంతో జీవించగలుగుతాడు. GROUP CONTACT ఈ గ్రహప్రభావము తెలుపుతుంది.

ఈ గ్రహప్రభావం వలన వృక్ష, జంతు వికాసక్రమం మీద సంగీత ప్రభావమును గుర్తించుటయే గాక దానిని ఉపయోగించుకొనుట విశ్వమంతా వ్యాపిస్తుంది. URANUS (వరుణుడు) సామాజిక, స్థూల, అన్నమయ శరీరాల (స్థూలగ్రహములు కూడ) విస్తృత సమూహాల మీద ప్రభావాన్ని చూపిస్తే, NEPTUNE



(ఇంద్రుడు) సామూహిక Sub-Conscious, E.S.P., తంత్ర విద్యల మీద తన ప్రభావాన్ని, గుత్తాధికారాన్ని చూపిస్తాడు. మత్తుమందుల ప్రభావము, ఆల్కాహాలును ఉపయోగించుట, SPIRIT MEDIUMSHIP, PSYCHIC ABNORMALITIES "SPIRITUAL CRIMES" వల్ల గురువుల శాపము అని గుర్తించవచ్చును.

## 10. రాహుకేతువులు:

ఇవి చంద్ర, పృథ్వీ గ్రహ పథములు INTERSECT అయ్యే రెండు సెంటర్లు. ఈ కేంద్రాలలో పృథ్వి, సూర్య, చంద్రగ్రహముల త్రయీవిధ అయస్కాంత శక్తులు కేంద్రీకృతమవుతాయి. అందుచేత ఈ కేంద్రములో సంబంధమున్న ఏ గ్రహమయినా పృథ్విని ఒక విశిష్ట విధంగా ప్రభావితము చేస్తుంది. రాహు సంబంధము చాలా ధనాత్మకమైనది, మంగళకరమైనది. కేతువుతో సంబంధము ఋణాత్మకమైనది, దుష్ట ప్రభావాన్ని చూపిస్తుంది. ఆధ్యాత్మిక జగత్తులో వీటితో సంబంధమున్న ఏ గ్రహమైనా సాధకుడు తన స్థాయిని చాలా ఎక్కువగా పెంచుకొనుటకు, కాలచక్రగతిని విపరీత దిశలో త్రిప్పుటకు ఉపయోగపడుతుంది. గ్రహములను ముఖ్యముగా సాధకుడు గుర్తుంచుకొనవలయును. సూర్యునితో రాహువు CONJUCTION, సహస్రారములో స్పందనలు కలుగజేస్తాయి. కేతువుతో సంబంధము మూలాధారాన్ని ప్రభావితం చేస్తాయి. చంద్ర, రాహువుల సంబంధము PENIAL GLAND మీద ప్రభావాన్ని చూపిస్తుంది. చంద్ర, కేతువుల సంబంధము SPLEEN CENTRE మీద ప్రభావాన్ని చూపిస్తుంది. తన తోక మీద నిటారుగా నిలుచున్న పాము మీద ధ్యానము వీటి చెడు ప్రభావాన్ని తీసివేస్తుంది. కుడి నుండి ఎడమవేపుకు వ్రాసే అన్ని భాషలను ఈ రెండు గ్రహాలు ప్రభావితం చేస్తాయి.

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి ఉపన్యాసములకు అక్షరరూపం

| సమర్పణ | ప్రాథమిక సాధనలు | షట్చక్ర జాగరణ |
|---|---|---|
| సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వ సమర్థుడు అయిన గురువు యొక్క అవగాహన, షోడశ కళలను ఉపయోగించుకుంటూ దత్త నమస్కారాలు ద్వారా ఆయన యొక్క అనుగ్రహాన్ని పొందేవిధానం. | ఓంకారము, అనుగ్రహ మాలామంత్రము, స్థల ప్రదక్షిణ, ప్రాణాయామము, గాయత్రీ మంత్ర జపము, శ్రీ గురు పాదుకా స్తవము, శ్రీ దత్త స్తవము, నెక్ ఎక్సర్‌సైజెస్, ఖేచరీ ముద్ర, గురు ధ్యానవిధానము, శ్రీ గుర్వష్టకము. | సూర్య కిరణ శోషణ - వికిరణ, అథర్వ వేదీయ సూర్యోపనిషత్తు, సూర్య నమస్కార విధానము, కృష్ణయజుర్వేదీయ అక్ష్యుపనిషత్, సౌందర్య లహరి, నాభి దర్శనము, దశావతార సాధన, మత్స్య కూర్మావతార సాధన. |
| పేజీలు: 64. వెల: రు. 15.00. | పేజీలు: 80. వెల: రు. 15.00. | పేజీలు: 68. వెల: రు. 15.00. |

ఫై పుస్తకాలకు

పి. సీతారాముడు,
విశ్వకర్మ పబ్లికేషన్స్, శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద, భీమవరం - 534 002,
ప.గో. జిల్లా.